# ప్రజావిముక్తి

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు), తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార పత్రిక

సంపుటి:5 సంచిక:3 సెప్టెంబర్ - జనవరి, 2021


విషయ సూచిక


1. తెలంగాణలో ప్రజా వెల్లువ
2. కరోనా మహమ్మారులు
3. వికారాబాద్ అడవుల్లో విఎల్ఎఫ్
4. ఆదివాసి ప్రజలకు దక్కని న్యాయం
5. సిద్ధాంత వ్యాసం
6. నల్లజాతీయులపై దాడులు
7. డాక్టర్ సలహా
8. అమరుల జీవిత చరిత్రలు
9. భీమాకోరేగాం
10. పోరాట వార్తలు


## వ్యవసాయక విప్లవం ద్వారానే రైతాంగానికి నిజమైన విముక్తి

### నూతన వ్యవసాయ చట్టాలను ఎత్తివేసే వరకు సమరశీల పోరాటం కొనసాగించాలి

### ఎర్రకోటపై జెండా ఎగుర వేయడం రైతుల విజయం

### బీజేపీ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల దోపిడీకి అనుకూలంగా తీసుకు వచ్చిన మూడు నూతన వ్యవసాయక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న రైతాంగానికి అండగా ఉందాం

### రైతాంగం కొనసాగిస్తున్న ఉద్యమానికి భయపడిన మోడీ సర్కార్ నూతన వ్యవసాయ చట్టాలను తాత్కాలికంగా వాయిదా వేయడం రైతాంగ విజయం

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు, విద్యుత్ బిల్లుల సవరణ చట్టానికి వ్యతిరేకంగా సుమారు 8 నెలలకు పైగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం కేంద్ర ప్రభుత్వంతో అలుపెరగని పోరు సలుపుతున్న భారత రైతాంగానికి, వారికి అండగా నిలిచిన సమస్త శక్తులకు, సంస్థలకు మావోయిస్టు పార్టీ విప్లవ జేజేలు చెపుతున్నది.



భారత ప్రభుత్వం తన నయా ఉదారవాద ఆర్థిక విధానాలలో భాగంగానే సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను ఈడేర్చే మన దేశ దోపిడీ పాలకులు మోడీ సర్కార్ అన్నదాతల డిమాండ్లను పెడచెవిన పెట్టి జూన్ 3వ తారీకున కేంద్ర క్యాబినేట్ ఆమోదాన్ని పొందాయి. పార్లమెంట్ ఉభయ సభల్లో సెప్టెంబర్ 17న లోక్ సభ, 20న రాజ్య సభలు ఆమోదించాయి. సెప్టెంబర్ 27న రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దీంతో ఈ ఆర్డినెన్స్ చట్టాలుగా మారాయి. ఈ చట్టాలను భారత రైతాంగం నిర్ద్వందంగా వ్యతిరేకించింది. ఢిల్లీ శివార్లలో ఈ చట్టాలను ఉపసంహరించుకోవాలని మహా ధర్నా చేస్తున్నారు. ఎర్రకోటపై రైతాంగం జెండాను ఎగురవేసి తమ సత్తాను చాటుకున్నారు.


**కార్పొరేట్ అనుకూలమైన ఈ మూడు చట్టాల గురించి పరిశీలించే ముందు మన దేశ స్థితి, రైతాంగ స్థితిగతుల్ని, వ్యవసాయ విధానాలను పరిశీలిద్దాం.** ÷ఈ దేశానికి అన్నదాత రైతన్న. నేటి వ్యవస్థలో ఆ రైతు పిడికెడు గింజలకోసం దేవులాడే స్థితి, ఆరుగాలం కష్టపడి, సంవత్సర శ్రమ ఫలితంగా ఇంటికొచ్చిన పంటకు గిట్టుబాటుధర లభించక, పెట్టిన ఖర్చు పొందకపోవడం, అతివృష్టులు, అనావృష్టుల కన్నా అతిపెద్ద సంక్షోభం నేటి రైతు దుస్థితికి ఈ పాలకుల రైతు వ్యతిరేక విధానాలే ప్రధాన కారణం! మన ప్రియమైన భారతదేశం అత్యధిక జనాభా గల దేశాల్లో ప్రపంచంలోనే రెండవది. మన దేశ జనాభా 140 కోట్లు. భూమి, శ్రమశక్తి, జీవనదులు వ్యవసాయం చేయటానికి అనువైన ఉష్ణోగ్రతలు కలిగి, సుసంపన్న సహజ వనరులు పుష్కలంగా ఉన్నా ఒక ట్రోపికల్, సబ్ ట్రోఫికల్ దేశము. ఇది బహుళజాతుల, తెగల దేశం. అత్యధిక ప్రజానీకం వ్యవసాయంపై ప్రధానంగా ఆధారపడి జీవిస్తున్నారు. అందుకనే అంతస్సారంలో ఇది రైతాంగ ప్రజా రాశుల దేశం. మన దేశం మన ప్రజలు ఒక గొప్ప విప్లవకర సంప్రదాయానికి మహోజ్వల సాంస్కృతిక వారసత్వానికి వారసులు.


























రాస్తారోకోలో పాల్గొన్న ఆదివాసీలు



























వేల సంవత్సరాల పాటు భారత సమాజంపై పెత్తనం చెలాయించిన భూస్వామ్య విధానం హిందూ బ్రహ్మణవాద భావజాల ప్రాతిపదికపై నిర్మితమై కట్టు దిట్టమైన కులవ్యవస్థ పునాది గల భూస్వామ్య వ్యవస్థ. ఈ దేశాన్ని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఆక్రమించుకోవడంతో వలస-అర్థ భూస్వామ్య వ్యవస్థగా మారిపోయింది. మన దేశం రెండు శతాబ్దాల పాటు వలస వాదంలో మగ్గింది. దేశ వ్యాప్తంగా సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు, భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాలు ఉవ్వెత్తున లేచి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని కుప్ప కూలిపోయే స్థితికి నెట్టివేశాయి. దీనితో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తమ విశ్వాస పాత్రమైన ఏజెంట్లు దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, బడా భూస్వామ్య వర్గాలకు 1947 ఆగస్టు 15 అర్ధరాత్రి అధికారాన్ని అప్పగించి తెర వెనకకు వెళ్ళారు. స్వాతంత్ర దేశంగా ప్రకటించినప్పటికీ అంతస్సారంలో అది బూటకపు స్వాతంత్ర్యమే. వాస్తవానికి అది నయావలస రూపంలోని సామ్రాజ్యవాద పరోక్ష పాలన దోపిడి అజమాయిషీ కింద ఉండే అర్ధవలస-అర్ధభూస్వామ్య దేశంగా మారిపోయింది. ఈ దళారీ నిరంకుశ, బడా బూర్జువాలు, బడా భూస్వామ్య పాలకులు సామ్రాజ్యవాదులకు విశ్వాస పాత్రులుగా సేవ చేస్తూనే దేశాన్ని దోపిడి చేస్తున్నారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్, డబ్ల్యూటిఓ సామ్రాజ్యవాదుల అంతర్జాతీయ సంస్థల ఆదేశాల ప్రకారం దేశ ప్రజలను దోపిడి చేస్తూ దేశాన్ని, ప్రజలను తాకట్టు పెడుతున్నారు.

అధికార మార్పిడి తర్వాత ముఖ్యంగా ప్రపంచీకరణ నేపధ్యంలో కార్పొరేట్ కంపెనీల దృష్టి మన దేశ వ్యవసాయ ఉత్పత్తులపై, వ్యవసాయంపై పడింది.

దేశంలో 39 కోట్ల 46 లక్షల ఎకరాల సాగుకు అనువైన భూమి ఉంది. ఇందులో 21 కోట్ల 56 లక్షల ఎకరాల భూమి నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద బోర్లు, చెరువుల క్రింద వ్యవసాయ సాగు జరుతున్నది. 2019-20 సంవత్సరంలో 29 కోట్ల టన్నుల ధాన్యాలను పండించారు. దేశంలో 12 కోట్లకు పైగా రైతులున్నారు. సన్న, చిన్నకారు రైతులు 10 కోట్లకు పైగా ఉన్నారు. వీరిలో దారిద్ర్యరేఖకు దిగువన 23 శాతం రైతులు బతుకుతున్నారు. భూసంస్కరణల నాటకాలు జరిగినప్పటికీ 70 శాతంగా ఉన్న సన్న, చిన్నకారు రైతుల వద్ద భూమి 37 శాతం మాత్రమే ఉంది. మధ్యతరగతి రైతుల వద్ద 12 శాతం భూమి ఉంది. భూస్వాముల ధనికరైతులు, కార్పొరేట్ల చేతుల్లో 51 శాతం భూమి ఉంది. వీళ్ళ భూముల్ని 70 శాతం వరకు కౌలు రైతులతో వ్యవసాయం చేయిస్తుంటారు.

దున్నే వారికే భూమి అనే సూత్ర ప్రాతిపదికన జరగాల్సిన సమూల భూ సంస్కరణల స్థానంలో కార్పొరేట్లకు ఉపయోగపడే ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాలను ప్రోత్సహించడానికి అనేక చర్యలు చేపట్టారు. మొదటగా వారు ఫోర్డ్, రాక్ ఫెల్లర్ ఫౌండేషన్, ప్రపంచ బ్యాంకు, ఇతర సామ్రాజ్యవాద ఏజెన్సీల అవసరాలకు, పథకాలకు అనుగుణంగా వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. ఈ చర్యలకు కొనసాగింపుగా 1960 మధ్యకాలంలో పంజాబ్ మరి కొన్ని ప్రాంతాల్లో హరిత విప్లవం పేరుతో సామ్రాజ్యవాదుల సరుకులకు బందీ అయి ఉండే మార్కెట్‌ను సమకూర్చి పెట్టారు. ఈ హరిత విప్లవం ప్రతికూల ఫలితాలు త్వరలోనే పైకి తేలనారంభించాయి. సామ్రాజ్యవాదుల సరుకులకు మార్కెట్లో లాభాలు పెరుగుతూ పోయాయి. దీనితో కొత్తగా పుట్టుకొచ్చిన బడా పెట్టుబడిదారుల అనుకూల భూస్వామ్యులు, కార్పొరేట్లు, పెద్ద భూస్వాములు మినహా రైతాంగంలో అత్యధిక సంఖ్యాకులు దివాళా తీశారు. 1991 ప్రపంచీకరణ ఆర్థిక విధానాలతో రైతు మరింత పరాదీనుడయ్యాడు. 1995లో ప్రపంచ వాణిజ్య సంస్థతో వ్యవసాయ ఒప్పందాలు కుదుర్చుకోవడంతో వ్యవసాయం లాభసాటి కాకుండా పోయింది. 2013లో జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రుల స్థాయిలో జరిగిన సమావేశం ప్రభుత్వ ధాన్య సేకరణ విధానానికి 5 సంవత్సరాలలో ముగింపు పలకాలని నిర్ణయించింది. తాజాగా తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాలతో రైతును పెనం నుండి పొయ్యిలో పడేసింది.

విద్యారంగం నుండి మొదలు విద్యుత్, ఉక్కు, గనులు, వివిధ రకాల పరిశ్రమలు, వ్యవసాయరంగం వరకు అన్నింటిని పాలకులు ఒక పథకం ప్రకారం కార్పొరేట్ శక్తులకు దారదత్తంగా ప్రైవేటీకరణ (కార్పొరేటీకరణ) చేస్తున్నారు. ఇప్పుడు దేశ వ్యవసాయ సంస్కరణలు అంతర్జాతీయ కార్పొరేట్ వ్యవసాయంలో భాగంగానే కార్పొరేట్ల ఒత్తిడి మేరకు జరుగుతున్నాయనేది నిర్వివాదాంశం. ఇప్పుడు నరేంద్రమోడీ గతంలో ఎన్నడు లేనంతంగా కార్పొరేటీకరణ వేగాన్ని పెంచాడు. వ్యవసాయరంగంలో మోడీ మూడు కొత్త ఆర్డినెన్స్‌లను తెచ్చాడు. కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నాడు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు కార్పొరేట్ సంస్థలను బలోపేతం చేస్తూంటే అవి బిజెపి, ఆర్ఎస్ఎస్‌లకు ఆర్థిక దన్నునిస్తున్నాయి.

ఈ రోజు ప్రపంచంలో 70 శాతం భూముల్లో వ్యవసాయం కార్పొరేట్లు మాత్రమే చేస్తున్నారని ఆక్స్‌ఫామ్ అంతర్జాతీయ భూముల అధ్యయన కేంద్రం నివేదికను ఇటీవల విడుదల చేసింది. కార్పొరేట్-కాంట్రాక్టు వ్యవసాయం చిన్న, మధ్య తరగతి రైతులను నిర్లక్ష్యం చేస్తుంది. ఏకపంట సాగును కార్పొరేట్ వ్యవసాయం ప్రోత్సహిస్తుంది. భూసారం తగ్గి పంట దిగుబడులు తగ్గుతాయి. దీనితో పాటుగా జీవవైవిధ్యం నాశనమవుతుందని అనేక రకాల పిట్ట జాతులు, భూమికి కావాల్సిన సూక్ష్మ క్రిములు నశిస్తాయని తెలిపింది. క్రిమిసంహారక మందులు, ఎరువులు ఎక్కువ వాడకంతో పర్యావరణం నశించి భూతాపం కూడా పెరుగుతున్నది. తక్కువ కాల పరిమితిలో ఎక్కువ లాభాపేక్ష కార్పొరేట్ల లక్ష్యం. తనకు ఆశించిన లాభార్జన జరుగకపోతే భూమిని బీళ్ళుగా మార్చటం లేదా ఫ్లాట్స్‌గా అమ్ముకుంటారు. దీనితో ఆహార భద్రత సమస్య ఏర్పడుతుంది. కార్పొరేట్ వ్యవసాయంలో వ్యవసాయ ఉత్పత్తి, పంపిణీ గొలుసు తెగిపోయే ప్రమాదముంది. దీనికి విరుద్ధంగా చిన్నకారు రైతు తనకు నేలపై గల మమకారంతో, తరతరాల నుండి వచ్చే వ్యవసాయ అనుభవాలతో వ్యవసాయాన్ని నమ్ముకొని, లాభ నష్టాలకు ఓర్చి వ్యవసాయాన్ని కొనసాగించి సాంద్రమైన నేలను భవిష్యత్ తరాలకు

అందిస్తాడు. ఈ విధానం మన దేశంతో పాటు చైనా, వియత్నాం, క్యూబా, ఆఫ్రికా తదితర దేశాల్లో కొనసాగుతున్నది.

ఈ చిన్నపాటి కమతాల సంఖ్య ప్రస్తుతం తగ్గిపోతున్నదని ఆక్స్‌పామ్ నివేదిక తెలియజేసింది. యూరప్‌లో, అమెరికాలో గత 40 సంవత్సరాలుగా కార్పొరేట్ అగ్రిమెంట్ షరతులకు చిన్న రైతులు బలైపోతూ భూమిని కార్పొరేట్లకు వదిలేసి వ్యవసాయ రంగం నుండి తప్పుకుంటున్నారు. మన దేశంలో వ్యవసాయ ఖర్చులు పెరగడంతో రైతులు సొంత ఊళ్ళను వదిలి పట్టణాలకు వలసలు వెళ్తున్నారు. అప్పుల బాధతో రోజుకు సగటున 18 మంది సన్నకారు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మరో వైపు మన దేశంలో శతకోటీశ్వర్ల సంఖ్యతో పాటుగా వారి సంపద గడచిన 10 సంవత్సరాలలో 10 రెట్లు పెరిగింది. 2018-19 సంవత్సరాల్లో వీరి మొత్తం ఆదాయం 24 లక్షల 42 వేల కోట్ల రూపాయలు. ఇది ఆ సంవత్సరపు భారత దేశ బడ్జెట్ కంటే ఎక్కువనీ ఆక్స్‌పామ్ నివేదిక తెలియజేసింది. ఈ ఆర్థిక అసమానత కనీస వేతనం పొందుతున్న ఒక కార్మికుడు 941 సంవత్సరాలు నిరంతరాయంగా పనిచేస్తే గానీ ఒక గార్మెంట్స్ కంపెనీ సిఈఓ ఆదాయాన్ని చేరుకోలేడు.

**కార్పొరేట్లకు రక్షణ కల్పిస్తూ రైతుల మౌలిక రక్షణను తొలగిస్తున్న మూడు ప్రమాద నూతన వ్యవసాయ ఆర్డినెన్స్‌లను, కొత్త విద్యుత్ బిల్లు గురించి తెలుసుకుందాం:-**

**1. 1955 నిత్యావసర చట్ట సవరణల ఆర్డినెన్స్** :-నిత్యావసర వస్తువుల చట్టం ద్వారా నిత్యావసర వస్తువుల సరఫరాను, ధరలను నియంత్రించే అధికారం ప్రభుత్వానికి ఉంది. తద్వారా పెద్ద ఎత్తున సరకులను నిల్వచేసే బ్లాక్ మార్కెటీర్లపై చర్య తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. పంట కోయగానే మార్కెట్‌లో ఏదో ఒక ధరకు తెగనమ్మాల్సిన స్థితిలో రైతులు ఉన్నారు. ఉత్పత్తి అయిన సరుకును నిల్వ ఉంచుకోవడానికి గానీ, వర్షం, చీడపీడల నుండి రక్షించుకోవడానికి గానీ వీరికి అవకాశం లేదు. పైగా, పంట కోయగానే వీరు బాకీలను తీర్చాల్సి ఉంటుంది. తిరిగి వేసే పంటకు విత్తనాలు, ఎరువులు తదితర ఉపకరణాలను కొనాల్సి వస్తుంది. మార్కెట్‌లో కొనుగోలు దారులు, దేశ, విదేశీ కార్పొరేట్ సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడి కలిగి ఉండడంతో వీరు మార్కెట్‌లో వ్యవసాయోత్పత్తులు రాగానే అతి తక్కువ ధరకు కారు చౌకకు కొంటారు. ఇలా కొన్న సరుకును మార్కెట్‌లోకి రాకుండా దాచి కృత్రిమ కొరతను సృష్టిస్తారు. రైతుల నుండి ఒకసారి సరుకు వ్యాపారస్థుల వద్దకు చేరిన తరువాత అత్యధిక ధరలకు అమ్ముతారు. ఇది వారి వ్యాపారం.

ఇటువంటి చట్టాన్ని సవరిస్తూ తెచ్చిన ఈ ఆర్డినెన్స్‌లోని సెక్షన్ మూడు ప్రకారం కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే బియ్యం, గోధుమలు లాంటి ఆహార ధాన్యాలు, పప్పు ధాన్యాలు, ఆలుగడ్డలు, ఉల్లిగడ్డలు, నూనె గింజలు, వంట నూనెలను నియంత్రించవచ్చు. ప్రత్యేక సందర్భంలో మాత్రమే గత 12 నెలల సగటు ధర ఉద్యాన ఉత్పత్తుల ధరలు 100 శాతం పెరిగినప్పుడు, యుద్ధం జరిగినప్పుడు మాత్రమే ప్రభుత్వ జోక్యానికి ఈ సెక్షన్ అనుమతిస్తుంది.

దీనర్థం సామాన్యులు ఆహారంగా తినే బియ్యం, గోధుమలు, జొన్నలు, రాగులు లాంటి ధాన్యాలు, పప్పు ధాన్యాలు నూనె గింజలు, ఆలుగడ్డలు, ఉల్లి గడ్డలు ఇక నిత్యావసర వస్తువులుగా చలామణి కావు, వీటి ధరలను ఇక ప్రభుత్వం ఏ మాత్రం నియంత్రించదు. గత సంవత్సరం సగటు ధరతో పోల్చినప్పుడు వీటి ధరలను ఒకటిన్నర రెట్లు పెంచుకోవడానికి అదే ఆలుగడ్డ, ఉల్లిగడ్డలు, ఇతర కూరగాయలు, పండ్ల ధరలు రెట్టింపు రేటుకు పెంచి అమ్ముకొని అడ్డగోలు లాభాలు పొందే అవకాశం వ్యాపారస్థులకు ఈ సవరణ చట్టం వీలు కల్పిస్తుంది. ఒక మాటలో చెప్పాలంటే ఇది సరుకును కొని మార్కెట్‌లోకి రానివ్వకుండా దాచిపెట్టుకునే వాడికి, బ్లాక్ మార్కెట్‌లో అమ్మి, ఇటు రైతుల్ని, అటు వినిమయ దారులను దోచుకోవటానికి లైసెన్స్ ఇస్తుంది. దీనర్థం గోధుమ పిండి ధర కిలో రూ.24 నుండి రూ.36కు పెంచి అమ్మవచ్చు. ఇలాంటి అవకాశాన్ని ఈ ఆర్డినెన్స్ వ్యాపారస్థులకు అందిస్తుంది. ఈ ధరల పెంపు ఉత్పత్తి ఖర్చులతో సంబంధం లేదు.

**2. మండి (మార్కెట్) సమితులు, ఏపియంసి (వ్యవసాయోత్పత్తులు, వాణిజ్యం, వ్యాపారం), (ప్రోత్సాహం, సౌలభ్యం కోసం) చట్ట సవరణ ఆర్డినెన్స్-2020. ఈ ఆర్డినెన్స్‌ను రైతులకు "ఆదాయ బరోసా" ఇచ్చేదిగా పిలుస్తూ రైతుల్ని మభ్య పెడుతోంది. ఈ ఆర్డినెన్స్ రైతుల ఆదాయానికి వాస్తవంగా ఎలాంటి హామీ ఇవ్వదు.** ÷ మండి సమితులు, వ్యవసాయోత్పత్తుల మార్కెట్ కమిటీ చట్టం వ్యాపారం చేసేవారికి రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రభుత్వానికి అధికారాన్ని ఇస్తుంది. తద్వారా వ్యాపారస్తులు, బ్రోకర్లు, రుణాలు ఇచ్చే వారు, కంపెనీలు, షాపింగ్ మాల్స్ వారు మోసం చేయకుండా రైతులకు రక్షణ కల్పిస్తుంది. ఈ చట్టం కింద దాదాపు 6500 మండి మార్కెట్లు ఉన్నాయి. వీటి సబ్ యూనిట్లతో సహా 28000 మార్కెట్‌లు పని చేస్తున్నాయి. మార్కెట్‌లో వీరిని అడ్డగోలుగా రిజిస్టర్ కానివ్వకుండా రక్షిస్తుంది. వీరు కొనే ఉత్పత్తులపై కొంత పన్నును విధిస్తుంది. చట్ట వ్యతిరేక కొనుగోలు దారులపై పెనాల్టి వేస్తుంది. మార్కెట్ బయట వ్యవసాయోత్పత్తుల కొనుగోళ్లను నిషేధిస్తుంది. ధరలను నియంత్రిస్తుంది. వ్యాపారస్తుల మోసాలను నియంత్రిస్తూ రైతులను రక్షిస్తుంది. టోకు, చిల్లర ధరల మధ్య ఎక్కువ తేడా లేకుండా నియంత్రిస్తుంది. అయితే, ఈ వ్యవస్థలో కొన్ని వైఫల్యాలు ఉన్నాయి. ఉత్పత్తి అయిన వ్యవసాయోత్పత్తుల్లో సగం కన్న తక్కువగా ఈ చట్టం కింద ఏర్పాటు చేసిన మార్కెట్‌లో అమ్ముడవుతున్నాయి. మిగతా ఉత్పత్తులు మార్కెట్ బయట అమ్మకాలు జరుగుతున్నాయి. ఈ మార్కెట్‌లలో ఉద్యోగస్థులపై అవినీతి ఆరోపణలు ఉంటున్నాయి. సౌకర్యాల కొరత, నిల్వ సౌకర్యాలు, అప్రజాస్వామ్య యాజమాన్య పద్ధతుల ఆరోపణలు ఈ కమిటీలపై ఉంటున్నాయి. ఒక్కో సారి వ్యవసాయోత్పత్తుల ధరలు బాగా పడిపోయినప్పుడు మార్కెట్ ఫీజు అమ్మే వస్తువులపై వసూలు చేసే మార్కెట్ ఫీజును రైతులు భారంగా భావిస్తున్నారు. ఈ లోపాలను సరిదిద్దే బదులు ప్రభుత్వం ఈ కొత్త ఆర్డినెన్స్ తీసుకు వచ్చింది.

రైతులు తమ ఉత్పత్తులను అమ్మేందుకు, కంపెనీలు కొనుక్కునేందుకు స్వేచ్ఛ ఉండాలని ఈ ఆర్డినెన్స్ చెప్తుంది. వ్యవసాయోత్పత్తుల అమ్మకం కొనుగోళ్ళలో ప్రభుత్వం జోక్యం చేసుకోరాదనీ ఈ ఆర్డినెన్స్ చెప్తుంది. అందువల్ల, ఈ కంపెనీలు తమకు కావాల్సిన ఉత్పత్తుల్ని రిజిస్టర్ అయిన మార్కెట్ ప్రాంతంలోనే కొనాల్సిన అవసరం లేదని, వారు బయట ఎక్కడైనా కొనవచ్చని ఈ ఆర్డినెన్స్ నిర్దేశిస్తుంది. కంప్యూటర్ సేవల ద్వారా దేశంలోని అన్ని మార్కెట్‌లతో లింక్ ఏర్పరుస్తుందని, అంతర్ రాష్ట్ర వ్యాపారంపై ఎటువంటి ఆటంకాలు ఉండవని కూడా ఈ ఆర్డినెన్స్ నిర్దేశిస్తుంది. దీనర్థం ఇప్పుడు కంపెనీలు తమ కొనుగోళ్ళను కొనసాగించటానికి ప్రైవేట్ మార్కెట్ యార్డులను ఏర్పర్చుకోవచ్చు. ఈ మండిల కొనుగోళ్ళలో ఎలాంటి ప్రభుత్వ నియంత్రణ ఉండదు. అన్ని గ్రామాల్లో ఈ కంపెనీలు తమ ఏజెంట్లను నియమించుకుంటాయి. ఫలితంగా, మద్దతు ధరకు తోడు ప్రభుత్వాలు ఇచ్చే అన్ని రకాల బోనస్‌లు, రాయితీలు, ఇతర రక్షణలు రైతులు ఈ చట్టం వల్ల కోల్పోవాల్సి వస్తుంది. కార్పొరేట్లు ఈ మార్కెట్‌లో కొనేవాటికి ఏ పన్నులు కట్టాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ సేకరణ గురించి కూడా భయపడాల్సిన అవసరం లేదు. అందువల్ల, వీరు రైతుల్ని బలవంతంగా తక్కువ ధరకు అమ్మేలా చేస్తారు.

ఈ కంపెనీలు వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు, దిగుమతులను కూడా నిర్వహిస్తాయి. ఈ కంపెనీలు కొన్న సరుకుకు వెంటనే చెల్లించాల్సిన అవసరం కూడా లేదు. మూడురోజుల గడువు వరకు చెల్లింపులను ఆపవచ్చు వీరు మధ్య దళారీలను, రైతు ఉత్పతుల సమీకరణ దారులుగా (అగ్రిగేటర్లుగా) లేక రైతు ఉత్పత్తి దారుల సంస్థలుగా నియమించుకోవచ్చు. వీరు ఆయా ప్రాంతాల్లో శక్తి వంతులుగా ఉంటారు. వీరు ఎలక్ట్రానిక్ వాణిజ్య ఎక్స్చేంజ్‌లను కూడా ఏర్పర్చుకుంటారు. అందువల్ల వీరు బ్రిటీష్ వలస పాలన కాలంలో జమీందార్లుగా స్థానికంగా శక్తివంతులై వ్యవసాయోత్పత్తుల కొనుగోలు వాణిజ్యాలను నియంత్రించగల్గుతారు.

**వీటన్నింటిపై ప్రభుత్వానికి ఎలాంటి నియంత్రణ ఉండదు.**

ఇవన్నీ ''ఒకే దేశం, ఒకే మార్కెట్'' అనే పేరుతో చేయబడుతున్నాయి. వీటినే కంపెనీలు కూడా డిమాండ్ చేస్తున్నాయి. ఈ చట్టం ద్వారా కొనసాగే అన్ని కొనుగోళ్ళు, అమ్మకాలపై ప్రభుత్వ నియంత్రణ ఉండదు.

"ఆదాయ గ్యారెంటీ" అనే పేరుతో ఈ ఆర్డినెన్స్ తేబడింది. "ఇక్కడ మనం ప్రశ్నించాల్సింది ఎవరి ఆదాయానికి గ్యారెంటీ?" ఈ ఆర్డినెన్స్‌లో నిర్దేశించిన విధంగా ఎలక్ట్రాన్ ప్లాట్‌ఫాంతో కూడిన మండీలలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు లేక ఉత్పత్తి సమీకరణ దారులు (అగ్రిగేటర్లు లేక మధ్య దళారీల నెట్‌వర్క్ వలన వ్యాపారస్థులు/ కొనుగోలు దారులు నిర్ణయించిన ధరకు రైతులు కట్టుబడి ఉండాల్సి వస్తుంది. రైతులు తమకున్న అమ్మే స్వేచ్ఛను రక్షించుకునే అవకాశం ఉండదు. ఈ ఆర్డినెన్స్ అమలులోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పని చేస్తున్న ప్రభుత్వ మార్కెట్లు నిర్వీర్యం అయిపోతాయి. తోడేలు ముందు కట్టేసిన మేకలాగా రైతులు ప్రైవేట్ మండిల్లో అమ్ముకోవాల్సిన విధిలేని పరిస్థితి రుద్దబడుతోంది.

అమ్మకం, కొనుగోలు వివాదాలు కోర్టు వరకు వెళ్ళవు. ఈ ప్రైవేట్ మార్కెట్ యార్డుల యాజమాన్యం నియమించిన కమిటీకీ వివాద పరిష్కారానికి వెళ్ళాల్సి ఉంటుంది.

**3. ఒప్పంద సాగు (కాంట్రాక్ట్ ఫార్మింగ్) ఆర్డినెన్స్:** దీనిని "రైతు ధరల గ్యారెంటీ ఒప్పంద సాగు, సేవల (సాధికారం, రక్షణ) ఆర్డినెన్స్ 2020గా" కూడా పిలుస్తున్నారు.

దీని పేరులోనే ధర గ్యారెంటీ అని ఉంది. రైతులు వ్యవసాయ వ్యాపార సంస్థలతో, శుద్ధి పరిశ్రమలతో, టోకు వ్యాపారస్థులతో, ఎగుమతి దారులతో, పెద్ద రిటైల్ సంస్థలతో, పెద్ద చిల్లర వ్యాపారస్తులతో, సాగు సేవలకు భవిష్యత్‌ల సాగు ఉత్పత్తులతో వ్యాపారం ఏర్పాటు చేసుకునేందుకు ఈ ఆర్డినెన్స్ హక్కు కల్పిస్తుందని చెప్తోంది. ఇది అన్ని ఆహార పంటలకు, పశుగ్రాసానికి, పత్తికి ఈ చట్టం అమలవుతుంది.

అయితే ఆచరణలో కంపెనీ యాజమాన్యాలకు రైతులతో ఒప్పందాలను కుదుర్చుకోవడానికి ఈ చట్టం అధికారాలను కల్పిస్తుంది. తద్వారా, వ్యవసాయోత్పత్తికి ఖరీదైన ఉపకరణాలను, పరికరాలను కంపెనీ నుండే కొనేలా ఒప్పందం అవకాశం కల్పిస్తుంది. కంపెనీకి అనుకూలమైన రేటుకే రైతులు ఒప్పుకునేలా చేస్తుంది. కంపెనీ ఆంగీకరించిన ధరకు కూడా ఎన్నో నియమాలు ఉంటాయి. ఈ నియమాల ద్వారా కంపెనీలు కొనాల్సిన ఉత్పత్తిని అంగీకరించిన రేటుకు విధిగా కొనాల్సిన అవసరం ఉండదు. ఫలితంగా, మధ్య వర్తికి వివాదం వెళ్ళాల్సి వుంటుంది. ఈ మధ్యవర్తి ఇన్‌స్పెక్టర్ రూపంలో ఉంటాడు. ఈ ఇన్‌స్పెక్టర్ ఒప్పందం అమలులో వచ్చే లోపాల ఆధారంగా సమస్యలపై నిర్ణయిస్తాడు. తద్వారా, కంపెనీ తప్పని సరిగా అంగీకరించిన రేటుకు కొనాల్సిన పరిస్థితి నుండి ఈయన తప్పించుకోటానికి కారణాలను చూపెడతాడు. ఈ ఒప్పందం కింద రైతు నగదుతో ఉపకణాలను కంపెనీ నుండి కొనాల్సి ఉంటుంది. దీనర్థం తమ భూముల్ని తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ లోపల రైతులు ఒప్పందానికి కట్టుబడి ఉండాల్సి వస్తుంది. తన ఉత్పత్తిని బహిరంగ మార్కెట్‌లో రేటు అధికంగా ఉన్నప్పుడు అమ్మకుండా కంపెనీకే అమ్మాల్సి వస్తుంది. ఇదే సమయంలో కంపెనీ రేటు బహిరంగ మార్కెట్ కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు కంపెనీ చేత ఒప్పంద రేటుకు రైతు అమ్మలేడు. ఇన్‌స్పెక్టర్ పరోక్ష సహాయంతో ఏదో కారణంతో కంపెనీ ఒప్పుకున్న రేటుకు తప్పని సరిగా కొనాల్సిన స్థితి నుండి తప్పించుకుంటుంది. ముఖ్యంగా, కాంట్రాక్టు సరుకు ఎక్కువ

కాలం నిల్వ ఉండనిది అయితే కంపెనీ కొనకపోతే రైతు భారీగా నష్టపోవాల్సి ఉంటుంది. ఈ వివాదాలు తరచుగా వస్తుంటాయి. ఇక్కడ మనం ప్రశ్నించాల్సింది రైతు ఒప్పంద సాగు ద్వారా పంట సాగుకు పోవాలా? లేక కోర్టుకు పోవాలా? అందువల్ల వ్యవసాయోత్పత్తుల్లో వచ్చే అన్నిరకాల రిస్క్ భారాన్ని.... అంటే పంటల వైఫల్యం వల్ల, చీడపీడల తాకిడి వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాలన్నింటిని రైతే భరించాల్సి ఉంటుంది. అయితే కంపెనీ మాత్రం ఉత్పత్తికి కావాల్సిన అన్ని ఉపకరణాలను అప్పటికే అమ్మి ఉంటుంది. ఫలితంగా ఈ ఆర్డినెన్స్ కంపెనీలు అమ్మే అన్ని ఉపకరణాలకు ధర గ్యారెంటీ ఉంటుంది. రైతులకు మాత్రం ఏ గ్యారెంటీ ఉండదు.

**4. ఈ మూడు ఆర్డినెన్స్‌ల సామూహిక దుష్పలితాలు:-** 1) పెద్ద కంపెనీలు వ్యవసాయోత్పత్తుల కొనుగోళ్ళను నియంత్రిస్తాయి. ప్రభుత్వానికి వీటిపై ఏ నియంత్రణ ఉండదు.

2) కంపెనీలు కోరుకున్నట్లుగా తమకు కావాల్సిన వ్యవసాయోత్పత్తులను గ్యారెంటీగా ఉత్పత్తి చేయించుకోగలవు కాని, ఉత్పత్తిలోని రిస్కు భారాన్ని పూర్తిగా రైతులే భరించాల్సి ఉంటుంది. దీని వలన బ్రిటిష్ వలస పాలన కాలంలో నీలిరంగు ఉత్పత్తి రైతులు పూర్తిగా నాశనం అయినారు. ఈ చరిత్ర కాంట్రాక్ట్ సాగు వల్ల మరోసారి పునరావృతం అవుతుంది.

3) ఒకసారి ఈ ఆర్డినెన్స్‌ల వ్యవస్థ పూర్తిగా నిలదొక్కుకున్న తర్వాత కంపెనీలు కొంటున్నాయనే కుంటి సాకుతో ప్రభుత్వం మద్దతు ధరల నిర్ణయం, ప్రభుత్వ సేకరణ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది. అఖిల భారత కిసాన్ పోరాట సమన్వయ కమిటీ మద్దతు ధరను (సి2×50%) అన్ని పంటలకు నిర్ణయించాలని, ఆ ధరకు కొనాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ 22 పంటలకే కేంద్రం మద్దతు ధరలను నిర్ణయిస్తుంది. వీటిలో 20 పంటలు ఆహారానికి సంబంధించినవి. ఇవి వరి, గోధుమ, జొన్న లాంటి 7 ముతక ధాన్యాలు, 6 పప్పు ధన్యాలు, 7 నూనె గింజలు, కొత్త చట్టాల నేపథ్యంలో ఇవన్ని నిత్యావసర వస్తువుల చట్టం కింద రావు. ఇందువల్ల వీటి ధరలను, వ్యాపారాన్ని నిర్ణయించడంలో ప్రభుత్వ పాత్ర ఏమీ ఉండదు. బహుశ, జూట్, పత్తి పంటలకు మాత్రమే కనీస మద్దతు ధర నిర్ణయ వ్యవస్థ కొనసాగవచ్చు.

4) ఒకసారి వ్యవసాయోత్పత్తుల సేకరణ ఆగిపోవడంతో ప్రభుత్వ నిల్వలు కొనసాగవు. ప్రజా పంపిణీ వ్యవస్థ ఉండదు. దీనికి బదులుగా నగదు బదిలీ వస్తుంది. ఉపాధి హామీ పథకం కింద ఇప్పటికే నగదు బదిలీ లోపాలు, అవినీతిని చూస్తున్నాం. అందువల్ల రాబోయే దుష్పరిణామాలను ఊహించుకోవచ్చు.

5) ఉపకరణాల సరఫరాలో ఒకసారి కంపెనీ పరిధిలోకి మారడంతో ప్రభుత్వం వీటి సరఫరా నుండి క్రమంగా తప్పుకుంటుంది. ముఖ్యంగా విత్తనాలు, ఎరువుల సరఫరా నుండి తప్పుకొని వీటిని పూర్తిగా కంపెనీలకే అప్పగిస్తుంది. వెంటనే లేక ఆలస్యంగానైనా సాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా కూడా ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలకే అప్పగించబడుతుంది. ఈ నేపథ్యంలో రైతుల ప్రధాన కోరిక "లాభసాటి అయిన వ్యవసాయం, సుస్థిర సాగు పరిస్థితులు" పూర్తిగా అంతరించిపోతాయి.

6) ఒకసారి సాగు ప్రక్రియలు కంపెనీల నియంత్రణలోకి పోయిన తర్వాత ఆ కంపెనీలు ప్రమాదకరమైన జన్యుమార్పిడి విత్తనాలతోపాటు సస్యరక్షణ మందులను కూడా తమకు ఇష్టమొచ్చినట్లుగా ప్రవేశ పెడుతాయి, ప్రోత్సహిస్తాయి. ఇవి పర్యావరణాన్ని దెబ్బతీయడాన్ని పట్టించుకోవు. ఏ పంటలు వేయాలో, ఏ పంటలు ఏమేర వేయాలో కూడా కంపెనీలే నిర్ణయిస్తాయి. ఈ మార్పులన్నీ ఆహార సంక్షోభానికి దారీ తీస్తాయి. మరోసారి ఆహారం కోసం ఇతర దేశాలపై ఆధారపడే దుస్థితి ఏర్పడుతుంది.

7) భూమిలేని పేద రైతులు పెద్ద ఎత్తున నష్టపోవాల్సి వస్తుంది. పాలుకు తీసుకున్న, కౌలుకు తీసుకున్న వారు నష్టపోవాల్సి వస్తుంది. ఒకసారి సాగు నియంత్రణ కంపెనీల చేతిలోకి పోయిన తరువాత కంపెనీలే ఏ పంటను సాగు చేయాలో నిర్ణయిస్తాయి. వీరు అందించే సాంకేతికంతో ఉత్పత్తి చేయాల్సి ఉన్నందున ఖరీదైన ఉపకరణాలను కంపెనీ నుండి కొని వాడాల్సి ఉంటుంది. ఇప్పుడు పట్టణ ప్రాంతాల్లో వలస కార్మికులుగా పని చేస్తున్న పేద రైతులు, కౌలు దారులు తమ శ్రమతో మిగుల్చుకున్న మొత్తాలతో ఉపకరణాలను ఇప్పటిలాగా ఏ మాత్రం కొనుక్కోలేరు. తద్వారా వీరు తమ జీవానాధారాన్ని కోల్పోవాల్సి వస్తుంది. క్రమంగా ఈ మార్పులన్నీ పెద్ద ఎత్తున సాగు భూములు ఏకఖండ యాజమాన్యానికి "రైతు ఉత్పత్తి దారుల సంస్థ"ల పేరుతో అప్పగించాల్సి ఉంటుంది.

8) ఈ మార్పుల వల్ల సాగు నష్టదాయకంగా మారడంతో రైతులు తీర్చలేని రుణాలతో భూమి నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్ళాల్సి ఉంటుంది.

**5. 2020 కొత్త విద్యుత్ బిల్లు :-** గ్రామీణ విద్యుత్ రంగంలో ఎక్కువ విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు లేవని మోడీ ప్రభుత్వం ప్రకటించింది. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థిక భారం పడుతుందని, అందువల్ల నిధుల కొరత వల్ల అవి సాంకేతిక పరంగా అభివృద్ధి పర్చుకోలేకపోతున్నాయని ప్రకటించింది ప్రభుత్వం. ఇది విద్యుత్ ట్రాన్స్ మిషన్ నష్టాలకు కూడా దారి తీస్తుందని ప్రకటించింది.

వాస్తవం ఏమిటంటే, ఈ విద్యుత్ రంగంలో ఎన్నో రకాల ఆర్థిక అవకతవకలు జరుగుతున్నాయి. రైతుల కోసం అందిస్తున్న విద్యుత్ రాయితీల మొత్తాల్ని రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ శాఖకు అందించడం లేదు. ఇదే విధంగా, వివిధ ప్రభుత్వ శాఖలు పోలీస్ స్టేషన్‌లతో సహా పెద్ద ఎత్తున విద్యుత్ సంస్థకు బాకీలు పడుతున్నాయి. ఇదంతా విద్యుత్ నష్టాలను పెంచుతుంది. కార్పొరేట్లు వినియోగించే విద్యుత్‌కు ఎక్కువ రేటు చెల్లించాలని ప్రభుత్వం ఆశిస్తుంది. ఇదే సమయంలో వ్యవసాయ

ఇతర రంగాలకు రాయితీతో కూడిన విద్యుత్ సరఫరా చేయాలని ఆశిస్తుంది. అయితే, ఎంతో కాలంగా సీఐఐ, ఫిక్కి లాంటి వ్యాపార సంస్థల సంఘాలు పరిశ్రమల నుండి లభించే అధిక మొత్తాలను వ్యవసాయ రంగానికి, ఇతర రంగాలకు రాయితీగా ఇచ్చే విధానాన్ని ఆపాలని కోరుతున్నారు. అందువల్ల, ఇప్పుడు సబ్సిడీ పొందే విద్యుత్ వినియోగదారులందరు విద్యుత్ సరఫరాకు పూర్తి ఛార్జీలను చెల్లింప చేయాలని తద్వారా పరిశ్రమలకు చౌక విద్యుత్ ఇవ్వాలని ఇప్పుడు ప్రభుత్వం భావిస్తుంది.

అదానీ, అంబానీలు విద్యుత్ ఉత్పత్తి రంగంలో ప్రధాన ఉత్పత్తి దారులు. వీళ్ళ లాభాలకోసం విద్యుత్ బిల్లు 2020ని తెచ్చారు. అందుకు గాను రైతాంగానికి ఇస్తున్న ఉచిత విద్యుత్ స్థానంలో మీటర్లు పెట్టాలని నిర్ణయించింది. దేశంలో మొత్తం 25 కోట్ల స్మార్ట్ మీటర్ల తయారీ ఆర్డర్ రిలయన్స్‌కు దక్కింది. ఈ మీటర్ల వల్ల అంబానీకి కనీసం రూ. 50 వేల కోట్లు లాభం చేకూరనుందని ఆర్థిక వేత్తల అంచనా.

ఈ నేపథ్యంలో వినియోగదారులందరికీ సరఫరా చేసిన విద్యుత్‌కు ఫుల్‌ఛార్జీ చెల్లించాలని విద్యుత్ బిల్లు నిర్దేశిస్తుంది. ఆ తర్వాత ప్రభుత్వం రాయితీగా ఇచ్చే మొత్తాలను ఆయా వినియోగదారుల బ్యాంకు ఆకౌంటులలో డిపాజిట్ చేయాలని నిర్దేశిస్తుంది. ఈ విధానం కుక్కింగ్ గ్యాస్ సరఫరాలో అమలవుతుంది.

దీనితో నెల నెల స్లాబ్‌ల వారీగా చెల్లిస్తున్న పద్ధతి అంతమౌతుంది. గృహ వినియోగదారులు తక్కువ విద్యుత్ వినియోగించే పేద కుటుంబాలు ఇకపై నామమాత్రపు ఛార్జీలతో విద్యుత్‌ను పొందలేరు. అలాగే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా ఆగిపోతుంది. వినియోగదారులు అందరూ నిర్ణయించిన గరిష్ట విద్యుత్ రేటునే నెలనెలా చెల్లించాల్సి ఉంటుంది. ఈ రేటు యూనిట్‌కు 10 రూపాయల పైనే ఉంటుంది. ఈ బిల్లు ద్వారా ముందుగానే చెల్లించి విద్యుత్‌ను వాడే పద్ధతిని (ప్రీపెయిడ్ మీటర్స్) ప్రవేశ పెడుతుంది. ముందుగానే చెల్లించిన మొత్తం బ్యాలెన్స్ అయిపోగానే విద్యుత్ సరఫరా దానంతట అదే ఆగిపోతుంది. మళ్ళీ కనెక్షన్ తీసుకోవాలంటే పెద్ద ఎత్తున జరిమానా చెల్లించాల్సి వుంటుంది. గుర్తించిన నేరస్తుల్ని కోర్టు విచారణ లేకుండా నేరుగా జైలుకు పంపించే అవకాశం ఉంది.

ఇది రైతులు, గ్రామీణ పేదలు, చిన్న వ్యాపారస్థులు, దుకాణదారులు, గృహ వినియోగ దారులపై అతి పెద్ద దాడి. ఇదే సమయంలో ఈ బిల్లు పెద్ద కంపెనీలకు నేరుగా భారీ లాభాలను అందిస్తుంది.

**యూటర్న్‌తో రైతులను మోసం చేసిన కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ :–** కేంద్రం తెచ్చిన వ్యవసాయ చట్టాలను మొదట వ్యతిరేకించిన టీఆర్ఎస్ పార్టీ తిరిగి సమర్థిస్తూ రైతాంగాన్ని మోసం చేసి కార్పోరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడదానికి కేసీఆర్ కంకణం కట్టుకున్నాడు.

ఎన్‌డీఏ నుండి అఖాళీదళ్ పార్టీ ఈ చట్టాలను వ్యతిరేకిస్తూ నిష్క్రమించడం చేస్తే, అధికారంలో ఉండి భారత్ బంద్‌లో సంపూర్ణంగా పాల్గొన్న టీఆర్ఎస్ పార్టీ వైఖరి మరింత దృష్టిని ఆకర్షించింది.

నిజానికి ఈ చట్టాలు ఆర్డినెన్స్ రూపంలో జారీచేయబడ్డనాటి నుండి, పార్లమెంట్‌లో బిల్లులుగా ప్రవేశపెట్టి రాష్ట్రపతి సంతకంతో చట్టాలుగా రూపొందే క్రమాన్నంతా టీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకించింది. పార్లమెంట్‌లో ఎంతో సూత్రబద్దంగా వ్యవహరించినట్లు గత డిసెంబర్‌లో బంద్ సందర్భంగా టీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ నిప్పులు కురిపించాడు. ఢిల్లీ పై ఇక యుద్ధమే అంటూ గాండ్రించాడు.

ఈ యుద్ధ శంఖారావానికి నేపథ్యం దుబ్బాక ఉప ఎన్నికల్లో ఓడిపోవడం, జీఎచ్ఎంసీ ఎన్నికల్లో చతికిలపడడం, బీజేపీ వచ్చే ఎన్నికల నాటికి ప్రధాన ప్రత్యర్థిగా ఎదుగుతుందేమోననే ఆందోళనలో ఉండగానే ఈ చట్టాలు అంది వచ్చిన ఆయుధాలయ్యాయి. ఎక్కడైనా అమ్ముకోవచ్చుంటే తెలంగాణ రైతు ఢిల్లీ వెళ్ళగలడా, కార్పొరేట్స్‌కి వ్యవసాయాన్ని అప్పగిస్తారా అంటూ టీఆర్ఎస్ పరపతి తగ్గుతున్న సంకేతాలను పూర్వపక్షం చేసే ప్రయత్నాలను బలంగా చేశారు. హైదరాబాద్ కేంద్రంగా అఖిలపక్షం నిర్మాణం చేసి ఢిల్లీపై దండుగదుదాం అంటూ నినాదాలు ఇచ్చారు. మంత్రులందరూ రోడ్లమీదికి వచ్చారు. ముఖ్యమంత్రి తనయుడు కాబోయే ముఖ్యమంత్రిగా ప్రచారంలో వున్న తారకరామారావు కర్షకుడు కావాలా? కార్పొరేట్స్ కావాలా అంటూ రోడ్డుపై నినాదించాడు. ఇది అంతం కాదు. ఆరంభం అన్నాడు. స్వంత పత్రికలో ప్రచారంతో పాటు మంత్రులతో సహా టీఆర్ఎస్ మేధో వర్గమంతా ప్రధాన పత్రికల్లో ఈ చట్టాలకు వ్యతిరేకంగా రాతలు రాశారు.

దీనితో టీఆర్ఎస్ పార్టీపై రైతాంగానికి ఏదో ఆశ చిగురించింది కాని ఆ యుద్ధమేఘాలు నిప్పులు కక్కుతూ ఢిల్లీవైపు దూసుకెళ్ళాల్సింది తుస్సుమని ఫామ్‌హౌజ్ ముందే పేలవంగా కూడా పేలలేదు ఇంతలోనే యూటర్న్ చర్చలు మొదలయ్యాయి. ప్రధాన మీడియా, సోషల్ మీడియా నిండా యూటర్న్ ముచ్చట్లే.

కేసీఆర్ ఒంటరిగా చేసిన ఓ డిల్లీ పర్యటన తర్వాత 15 రోజులకి రాష్ట్ర వ్యవసాయ రంగ సమీక్ష పేరుతో జరిపిన సమావేశం పిదప అసలు కథ బయట కొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం వ్యాపార సంస్థకాదు. ఇక నుండి రైతుల యొక్క పంట కొనుగోళ్ళు ఉండవు. కేంద్ర చట్టాలననుసరించి రైతులకు ఎక్కడైనా అమ్ముకునే స్వేచ్ఛ ఉన్నదని, ఆ చట్టాలను అమలు చేయక తప్పదని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించాడు. రైతుల కోసం దేవుడితోనైనా కొట్లాడుతా అన్న సీఎం కేసీఆర్ ఢిల్లీలో కొట్లాడకుండానే చట్టాలకు సై అంటున్నాడు.

కేంద్ర చట్టాలకు పూర్తిగా పచ్చజెండా ఊపడమే కాదు రాష్ట్రంలో తన ఆలోచన నుండే రూపుదిద్దుకున్న నియంత్రిత సాగుపద్ధతిని కూడా రద్దుపరుస్తున్నట్టు ప్రకటించాడు. డిమాండ్ వున్న పంటలనే

పండించాలని, రాబడి ఎక్కువ ఉండేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రైతులను బెదిరించి మరీ నియంత్రిత సాగు విధానాన్ని అమలు పరిచింది. దాంట్లో భాగంగానే సన్నరకం వడ్లు పండించాలని సీఎం స్వయంగా చెప్పడంతో లక్షల ఎకరాల్లో సన్నవి సాగైనా కూడా కొనుగోలుకు ప్రభుత్వం చేతులెత్తేయడంతో రైతుల చేతుల్లో సున్నమే మిగిలింది.

నియంత్రిత సాగు ఒక దశలో నిర్బంధసాగు అనిపించేంతగా రైతు బంద్‌ను నిలిపివేస్తామని రైతుల్ని బెదిరించి మరీ పంటలు వేయించింది. తీరా మోడీ- అమిత్‌షాలు కేసీఆర్ అవినీతిని బయటకు తీసి జైళ్ళో పెడుతామని బెదిరించడంతో భయంతో కేంద్ర చట్టాలకు అనుకూలంగా పెద్ద యూ-టర్నే తీసుకున్నారు. ఢిల్లీపంచన చేరిపోయాడు.

నిజానికి భౌగోళిక తెలంగాణ కోసం నిలబడిన టీఆర్ఎస్ పార్టీ, దాని నాయకత్వానికి కార్పొరేట్ల పట్ల బీజేపీ కంటే భిన్నమైన వైఖరి ఏమీ లేదు. తను రాజకీయంగా బలహీనపడుతున్నానేమో అని అనుకున్న ప్రతి సందర్భంలో గోబెల్స్ ప్రచారంతో ప్రజాపక్షం వహించినట్లు వాగాడంబరాన్ని ప్రదర్శిస్తుంది. విలువలను, విశ్వసనీయతను ఈ దేశంలో పార్లమెంటరీ పార్టీలు ఏనాడో కోల్పోయినవి.

ఇలా గుట్టుచప్పుడు కాకుండా చేసిన యూటర్న్‌లు ఎన్నో ఉన్నాయి. దళిత ముఖ్యమంత్రి యూటర్న్, దళితులకు 3 ఎకరాల భూమి యూటర్న్, కేజీ టూ పీజీ యూటర్న్, ఇంటికో ఉద్యోగం యూటర్న్, నీళ్ళు, నిధులు, నియామకాలు యూటర్న్ ఇంకా ఎన్ని యూటర్న్‌లను చూడాల్సి ఉందో!

కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ యూటర్న్ తీసుకున్న ప్రజలు మాత్రం వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీపై తిరగబడుతున్నారు, ప్రతిఘటిస్తున్నారు. తెలంగాణ ప్రజానీకానికి తిరగబడడం, మర్లబడడం, తుపాకులు పట్టుకొని పోరాడడం తెలంగాణ ప్రజలకు ఉన్న లక్షణం వారసత్వం. కేసీఆర్ వారి వందిమాగాదులు వాళ్ళ మోసకారి తనంతో ప్రజల పోరాటాలను ఆపలేరు. ప్రజలు పాలకులకు తగిన బుద్ధి చెప్పక మానరు.

**నూతన వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ, అలుపెరుగని పోరాటం కొనసాగిస్తూ ఢిల్లీ ఎర్రకోటపై జెండాను ఎగరవేసిన భారత రైతాంగం**

కేంద్రం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు, విద్యుత్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సుమారు 8 నెలలకు పైగా భారత రైతాంగం, వివిధ సెక్షన్ల ప్రజలు అలుపెరుగని పోరాటం కొనసాగిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం జూన్ 5, 2020న మూడు వ్యవసాయ బిల్లులకు సంబంధించి ఆర్డినెన్స్‌లు తెచ్చి సెప్టెంబర్ 27, 2020న చట్టాలు చేశారు. చట్టాల రూపకల్పనలో కనీస బూర్జువా ప్రజాస్వామిక విలువలు కూడా పాటించలేదు. ప్రతిపక్షాల, రైతుల అభిప్రాయాల్ని తీసుకున్నది లేదు. ఐఎంఎఫ్ అధికార ప్రతినిధి క్వారీ రైస్ ఈ చట్టాలను సమర్థిస్తూ ప్రకటన చేశాడు. ప్రపంచ మార్కెట్ శక్తులు ఈ విధానాలను ఎన్నో దశాబ్దాలుగా ప్రతిపాదిస్తూనే ఉన్నాయి. వీటికి తలొగ్గని ప్రభుత్వాలు ఈ దేశంలో ఏవీ లేవు.

నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా మొదటగా పంజాబ్‌లో వ్యతిరేక నిరసనలు, పోరాటాలు మొదలై హర్యానా, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాను రాను ఉత్తర, దక్షిణ్ రాష్ట్రాలలోని రైతులు, కార్మికులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజాస్వామిక వాదులు, క్రీడాకారులు, సైనికులు సంఘీభావంగా దేశంలోని అన్ని ప్రాంతాలలో అన్ని సెక్షన్ల ప్రజలు నిరసన ఉద్యమాల్లో పాల్గొనడం ద్వారా విశాల ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకున్నది. పంజాబ్‌లో అంబాని యొక్క రెండు వేల జీయో టవర్లను రైతులు ధ్వంసం చేశారు. 40 రైతు సంఘాల నేతృత్వంలో వేలాది మంది రైతులు నవంబర్ 27న ఢిల్లీకి చేరారు. ఢిల్లీ సరిహద్దు లోని సింఘు, టిక్రీ, పల్వాల్, ఘాజీపూర్, నోయిడా, షాజహాన్పూర్‌లలో బుకారి మైదానంలో గత రెండు నెలలకు పైగా నిరసలను రైతులు తీవ్రమైన ప్రతికూల వాతావరణ పరిస్థితులను లెక్క చేయకుండా కొనసాగించారు. వాతావరణ పరిస్థితుల్లో సైతం రైతులు ఉద్యమంలో పాల్గొంటూ ఉండడం చరిత్రలో నిలిచిపోయింది. ఆడా, మగా, ముసలి, ముతకా, పిల్లా జల్లా అనే తేడా లేకుండా వేలాదిగా ఆరుబయట పండుకుంటూ తిండి, నిద్రలకు ఇబ్బందులు పడుతూ వ్యవసాయ చట్టాలను రద్దుపరిచే వరకు అక్కడి నుండి కదలమని పోరాటాన్ని సాగిస్తున్నారు.

తరలివస్తున్న రైతాంగాన్ని ఢిల్లీ సరిహద్దుల్లోనే నిలిపివేసేందుకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పోలీసు బలగాలను దింపింది. ముళ్ళ తీగలు, ఇనుప కంచెలు, బారికేడ్లు, బారీ కంటైనర్లు, సిమెంట్ దిమ్మెలు, పెద్ద పెద్ద ఇనుప గొలుసులు, వాటర్ కెనాన్లు, పెద్ద పెద్ద గొలుసులు, బాష్పవాయువు గోళాలతో శత్రు సేనలను నిల్వరించే విధంగా వేలాదిగా ట్రాక్టర్లతో వస్తున్న రైతులపై విచక్షణారహితంగా ఉపయోగిస్తూ, పెద్ద ఎత్తున లాఠీ చార్జీ చేశారు. వందలాది మంది రైతులు గాయపడ్డారు. ఇప్పటికీ 200 మందికి పైగా రైతులు చనిపోయారు. కార్మికులు, ప్రజాసంఘాలు, విద్యార్థులు, రచయితలు, కళాకారులు, ఆర్థిక నిపుణులు, హక్కుల సంఘాలు కార్పొరేట్ అనుకూల చట్టాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి లేఖలు రాశారు. సైనికులు, క్రీడాకారులు తమకు లభించిన పద్మశ్రీ, పద్మభూషణ్, శౌర్య లాంటి అవార్డులను వెనుకకు ఇచ్చేస్తామంటూ రైతులకు బాసటగా నిలుస్తున్నారు. భవిష్యత్తు ప్రజాస్వామిక ఉద్యమాలకు స్ఫూర్తిని నింపుతున్నారు. వారు చేస్తున్న ఉద్యమానికి వస్తున్న, వచ్చిన ప్రత్యక్ష, పరోక్ష మద్దతు వారి నిరసనలకు వన్నె తెస్తున్నది.

**రైతాంగ ఉద్యమానికి అంతర్జాతీయ సంఘీభావం:-** ఢిల్లీ సరిహద్దులో రైతాంగం సాగిస్తున్న వీరోచిత పోరాటానికి దేశీయంగానే కాదు, అంతర్జాతీయంగా కూడా పెద్ద ఎత్తున సంఘీభావం వెళ్ళు విరుస్తోంది. మోడీ ప్రభుత్వ నిరంకుశ వైకరి పట్ల సర్వత్రా విమర్శలు

వెల్లు వెత్తుతున్నాయి. అన్నదాతల పట్ల బిజెపి ప్రభుత్వం అమానుష వైకరిపై ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్, ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ భారత్‌లో రైతాంగ పోరాటంపై స్పందిస్తూ నిరసన తెలిపే హక్కు ప్రజలకు ఉందని అన్నారు. అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా తదితర దేశాలకు చెందిన ఎంపీలు రైతాంగంపై మోడీ ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండించారు. విదేశాల్లోని ప్రవాస భారతీయులు, మానవ హక్కుల గ్రూపుల ఆధ్వర్యాన పలుచోట్ల సంఘీభావ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. రైతు ఉద్యమ వార్తలు విదేశీ పత్రికల్లో ప్రముఖంగా రావడం విశేషం.

**బీజేపి ఆర్ఎస్ఎస్ దాని మద్దతుదారుల దుష్ప్రచారం-చర్చలు :-** మరోవైపు వివిధ స్థాయిల్లోని బిజెపి-సంఘ్‌పరివార్ బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదులు, వాళ్ళ తాభేదార్లు రైతు ఉద్యమంపై బురద జల్లుతూ దెబ్బతీసేందుకు ఎన్నో రకాల తప్పుడు ప్రచారాలు ప్రయోగిస్తున్నారు. ప్రధాన మంత్రి, ఆయన మద్దతుదారులు ఈ చట్టాలు రైతాంగానికి అత్యంత ప్రయోజనకరమైన వని ఎదురుదాడి చేస్తున్నారు. ఈ ఉద్యమంలో ఖలిస్తాన్ తీవ్రవాదులు, మావోయిస్టులు, విదేశీశక్తులు, ఉన్నారని వీరంతా రైతులు కాదనీ తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేశారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేయడానికి కుట్రలు పన్నారు. రైతు ఉద్యమకారులపై నిర్బంధాలను అమలు చేస్తున్నారు. రైతు నాయకుల కదలికలను కట్టడి చేయడం కోసం లక్షల రూపాయల బాండ్లను అడుగుతున్నారు. జర్నలిస్టులను వేదిస్తున్నారు.

2020 అక్టోబర్ 14న మొదలై 2021 జనవరి 22 వరకు మొత్తంగా 11 దఫాలుగా చర్చలు జరిగాయి. మొత్తంగా జరిగిన 11 దఫాల చర్చల్లో కేంద్ర ప్రభుత్వం రైతులకు స్పష్టమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించలేదు. కానీ పదేపదే రైతులతో చర్చలు జరుపుతామని చెబుతుంటారు. కొత్తగా తెచ్చిన వ్యవసాయ చట్టాలను రద్దు చేయమని మొదటి నుండి కూడా రైతు ఉద్యమం కోరుతున్నది. రద్దు చేయడం కుదరదని సవరణల గురించి చర్చిద్దామని అంటారు. రైతు ఉద్యమం పట్టుసడలనీయకుండా నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో చర్చలపేరుతో కాలం సాగదీస్తూ సాచివేతను ప్రదర్శిస్తున్నారు. రైతులపై తప్పుడు కేసులు పెడుతూ నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ విచారణలతో వేధిస్తూ, అణచివేతను ఉపయోగిస్తూ, మరో వైపు దుష్ప్రచారం సాగిస్తూ రైతు ఉద్యమంపై ప్రత్యక్ష, పరోక్ష దాడులను చేస్తూ ఉద్యమాన్ని బలహీనం చేసే ప్రయత్నం చేస్తున్నారు. చర్చల ప్రహసనం, పనికి మాలినదిగా, కాలయాపన చేసేదిగా, వంచించేదిగా తయారయింది. ఇక రైతులకు మరో దారి లేక నిర్బంధాన్ని ఎదుర్కొంటూనే ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. అణచివేతలు, వేధింపుల వలన ఈ ఉద్యమంలో ఇప్పటి వరకు 200 మందికి పైగా రైతులు చనిపోయారు. రైతుల పట్ల ప్రభుత్వానికి బాధ్యత లేకుండా పోయింది. కోర్టు తమకు అనుకూలంగా ప్రవరిస్తుందనే నమ్మకంతో కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరితో ప్రవర్తిస్తూ కోర్టుకు వెళ్ళండి కోర్టు ఏమి చెబితే అది చేస్తామనీ నమ్మబలుకుతున్నది. అందరితో చర్చలు జరపం అంటూ, కొంత మందితోనే జరుపుతామంటూ చీలికలు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. చట్టాలు రద్దు కుదరదని కరాఖండిగా చెబుతూ బాధ్యత రహితంగా ప్రవర్తిస్తున్నారు.

సుప్రీంకోర్టు నల్గురితో కూడిన కమిటీ వేసింది. చిత్రమేమిటంటే ఆ కమిటీలో ఉన్న నల్గురికి నలుగురు రైతు చట్టాలను సమర్థించిన వారే. ఒకరు మాత్రం రైతుల పక్షమే ఉంటానని ఆ కమిటీలో ఉండనని చెప్పాడు. రైతులు కోర్టు వేసిన కమిటీని తిరస్కరించారు. ప్రభుత్వంతోనే చర్చిస్తామని ప్రకటించారు. ప్రధానమంత్రి ఈ చట్టాలను రైతులకు బహుమతి అని అన్నాడు.

రైతుల పేరు చెప్పి కార్పొరేట్లకు ఈ చట్టాలను బహుమానంగా ఇస్తున్నారు. అప్పటివరకు పదకొండు సార్లు చర్చల పేరుతో కాలయాపనకు, రైతాంగాన్ని చీల్చే కుట్రకు, నిర్బంధానికి ప్రయత్నించిన కేంద్ర ప్రభుత్వం రిపబ్లిక్ డే 26 రోజున మరింత పెద్ద కుట్ర చేసింది. రిపబ్లిక్‌డే రోజున అధికార కవాత్‌కు ప్రత్యామ్నాయంగా ట్రాక్టర్లతో రైతాంగం కవాత్ నిర్వహిస్తామని రైతు ఉద్యమకారులు ముందు నుంచే ప్రకటనలు జారీ చేశారు. విభిన్న భావజాలాలు ఉన్న 40 రైతు సంఘాల ప్రతినిధులు ముక్త కంఠంతో ఆందోళన కార్యక్రమాన్ని క్రమశిక్షణతో ముందుకు తీసుకుపోయారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలకు పాల్పడిన రైతు ఉద్యమం సంయమనాన్ని ప్రదర్శించింది. రిపబ్లిక్ డే నాడు తలపెట్టిన రైతాంగ కవాతుకు ప్రభుత్వం ఎన్నెన్నో ఆటంకాలు కల్పించింది. పోలీసు అనుమతిని నిరాకరించింది. రైతులు కోర్టుకు వెళ్ళిన తర్వాత కోర్టు అనుమతి ఇచ్చింది. ట్రాక్టర్ల సంఖ్య మీద కవాతు మార్గం మీద ఆంక్షలు విధించింది. ఈలోగా కుట్రపూరితంగా ప్రభుత్వం రైతు ఉద్యమంలోకి సంఘ్‌పరివార్ శక్తులను ప్రవేశపెట్టి విధ్వంసాలు సృష్టించారు. ప్రభుత్వం అనుమతించిన మార్గంలో సాగిన సంయుక్త కిసాన్ మోర్చా కవాతుకు అడుగడునా ఆటంకాలు కలిగించారు. ర్యాలీకి ట్రాక్టర్ తోలుకుంటూ వస్తున్న రైతుపై పోలీసులు కాల్పులు జరపడంతో రైతు చనిపోయాడు. అయినా నిర్బంధాన్ని ధిక్కరిస్తూ రైతు కవాతు ముందుకు వెళ్లింది. మిలిటరీ, పారామిలిటరీ, పోలీసు బలగాలలో రైతుల కొడుకులే ఉండడం, రైతులపై ప్రభుత్వం కాల్పులకు పాల్పడితే తమ ప్రభుత్వానికే ముప్పుగా భావించడంతో రైతులకు పోలీసు బలగాల సహకారం లభించడంతో రైతులు తమ జెండాను ఎర్రకోటపై ఎగరవేసి రైతు తన సత్తాను చాటాడు. దేశం నలుమూలలా పీడిత ప్రజలకు, రైతులకు పోరాట మార్గాన్ని చూపించారు. ఇది రైతుల విజయం.

మరోవైపు పాలకవర్గాలు, పాలకవర్గ అనుకూల ప్రచార సాధనాలు ఎర్రకోటపై జెండా ఎగురవేయడాన్ని జాతీయ జెండాను అవమానపరిచారని రైతులపై దుష్ప్రచార దాడిని ఎక్కుపెట్టారు. ఈ దుష్ప్రచారం చేస్తున్న వాళ్ళెవ్వరూ కూడా వ్యవసాయ చట్టాల దుర్మార్గాన్ని ప్రశ్నించడం లేదు. రైతులను ఇంతకాలం పెద్ద ఎత్తున హింసించిన పెదవి విప్పని ఈ పాలకవర్గ పెద్దలు ఇప్పుడు హఠాత్తుగా రైతుల హింస గురించి ఇల్లెక్కి అరుస్తున్నారు. ఈ దుర్భర నేపథ్యంలో రైతాంగం

కొనసాగించిన చర్యలు ఎర్రకోటపై జెండా ఎగరవేయడం సమర్థనీయమే. జూన్ నుంచి ప్రారంభమైన రైతు ఉద్యమం నవంబర్ 26న ఢిల్లీ సరిహద్దుల్లో ప్రదర్శన ప్రారంభించి ఒక మలుపు తిరిగితే, రిపబ్లిక్ డే పరిణామాలతో మరొక మలుపు తిరిగింది.

రైతు ఉద్యమం కేవలం వ్యవసాయాన్ని కార్పొరేటీకరించవద్దన్న డిమాండ్‌తో, మద్దతు ధర గ్యారెంటీ కోసమో పరిమితం కాలేదు. ఇది అంతకు మించి సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలకు, మోడీ సర్కార్ ఫాసిస్టు కార్పొరేట్ అనుకూల ఆదిపత్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్నది. ఈ దేశాన్ని కార్పొరేట్ల చేతుల్లో బందీగా మార్చే విధానాలను ప్రతిఘటిస్తున్నది.

**క్రోని కాప్టలిస్టులు-కార్పొరేట్లు-అంబానీ, అదానీల చరిత్ర :-** అంబానీ, అదానీల ముందు నరేంద్రమోడీ మోకరిల్లాడు. ఒకప్పుడు దేశ రాజకీయార్థిక చర్చలలో టాటా, బిర్లాల పేర్లు వినబడినట్లుగా ఢిల్లీ రైతుల నిరసన ప్రదర్శనల్లో భాగంగా అంబానీ, అదానీ పేర్లు వినబడుతున్నాయి. టాటా, బిర్లా, అంబాని, అదానీలు ఒంటరి వ్యక్తులు కారు. వారు ఈ దేశ ఆర్థిక వ్యవస్థను తమ గుప్పెట్లో పెట్టుకొని తద్వారా విధాన నిర్ణయాలను, రాజకీయాలను శాసిస్తున్న వ్యాపారవేత్తల, పారిశ్రామిక వేత్తల సమూహానికి ప్రతినిధులు. వీరు అధికారంలో ఉన్న పాలక పార్టీల ద్వారా తమకు అనుకూలమైన నిర్ణయాలు చేయించుకుంటారు. ఆ నిర్ణయాల ద్వారా తమ ఆర్థిక బలాన్ని మరింత పెంచుకొని, రాజకీయ వేత్తలకు ఆర్థిక వనరులను సమకూర్చేవారుగా మారుతారు. రాజకీయ నాయకులతో అవినాభావ సంబంధం నెరపుతూ తమ వ్యాపార, ఆర్థిక ప్రయోజనాలకు అనుకూలమైన పాలన నిర్ణయాలు, విధానాలు అమలులోకి వచ్చేటట్టు చూస్తారు. ఎన్నికల సమయంలో ఒక రాజకీయ పార్టీకి, ఒక ప్రధాన మంత్రి అభ్యర్థికి వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టి అధికారంలోకి రాగానే పదివేల కోట్ల రూపాయలు ప్రతిఫలంగా సంపాదించిన వ్యాపారవేత్తలు ఉన్నారు. అంబానీ, ఆదానీలు ఈ విధంగా వేల, లక్షల కోట్లు సంపాదించారు. ఇటువంటి దళారీ నిరంకుశ పెట్టుబడిదార్లను కొందరు సామాజిక విశ్లేషకులు ఆశ్రితపెట్టుబడిదారులు ( క్రోని కాపిటలిస్టులు) అనీ పిలుస్తున్నారు.

క్రోని కాపిటలిజం అంటే పాలన యంత్రాంగంతో సన్నిహిత సంబంధం ద్వారా తమ వ్యాపార ప్రయోజనాలను నెరవేర్చుకునే పెట్టుబడిదారీ వ్యాపార పద్ధతి అని అర్థం. 1980 తర్వాత బహుళ ప్రచారంలోకి వచ్చిన క్రోనీ కాపిటలిజం అనే మాటకన్నా చైనా విప్లవ క్రమంలో మావో సే టుంగ్ ప్రతిపాదించిన బ్యూరాక్రటిక్ బూర్జువాజీ అనే పదబంధం ఎక్కువ సరిపోతుంది. రాజకీయాధికారాన్ని అండగా పెట్టుకొని పెట్టుబడిదారులుగా మారినారు. తన పెట్టుబడిదారి కార్యకలాపాలను సాగించే వారిని కాప్రడార్ బ్యూరాక్రటిక్ బూర్జువాజీ అనీ నిరంకుశ దళారీ పెట్టుబడిదారీ అనీ అంటారు. నిరంకుశ పెట్టుబడిదారులు ద్రవ్య-పెట్టుబడి యుగంలో అటు సామ్రాజ్యవాదంతో ఇటు భూస్వామ్యం తో మిలాకత్ అయ్యి తమ మనుగడను కొనసాగిస్తున్నారు.

ఈ దళారీ నిరంకుశ పెట్టుబడిదారులు బ్రిటీష్ వలస కాలం నుంచే పుట్టి, పెరిగి వాళ్ళ ప్రభుత్వంతో సన్నిహితంగా ఉంటూ పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి చెందారు. అధికార మార్పిడి తర్వాత పార్లమెంటరీ ఎన్నికల రాజకీయాలు, ప్రభుత్వ కార్యక్రమాల కాంట్రాక్టు పద్ధతి విపరీతంగా పెరిగిన తర్వాత ఆ వర్గాల ప్రాధాన్యత బలం మరింత పెరిగాయి. అన్ని పాలక పార్టీలతో సన్నిహిత సంబంధం నెరపుతూ, అన్ని పార్టీలకు ఎన్నికల నిధులు సమకూర్చుతూ, ఎవరు అధికారానికి వచ్చిన తమకు అనుకూలమైన విధానాలు, నిర్ణయాలు, చర్యలు కార్యక్రమాలు అమలు చేయించుకుంటూ, తాము బలపడుతూ, అందులో కొంత భాగాన్ని రాజకీయ వేత్తలకు ముడుపులుగా చెల్లిస్తూ వచ్చాయి. విదేశీ ప్రభుత్వాలతో, బహుళజాతీ సంస్థలతో ఒప్పందాలు, ప్రభుత్వం ప్రజాధనంతో స్థాపించే భారీ పథకాలు, నీటిపారుదల, విద్యా, వైద్య, ఆరోగ్య, రవాణా రహదారులు వగైరా అన్నీ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రవేశించి ప్రభుత్వాధికారాన్ని అడ్డం పెట్టుకొని దోసుకుంటున్నారు.

గత మూడు దశాబ్దాలుగా అధికారాన్ని కొనసాగించిన కాంగ్రెస్ పార్టీ వ్యాపార, పారిశ్రామిక వర్గాల అక్రమాలకు కన్నతల్లిగా వ్యవహరించింది. తర్వాత అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలన్నీ కూడా కార్పొరేట్ వర్గాలతో సన్నిహితంగానే కొనసాగుతున్నాయి. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లోనే నరేంద్రమోడీ కార్పొరేట్లతో సన్నిహిత మైత్రి నెరపి పెట్టుబడిదారుల పెరుగుదలకు రాచబాటలు వేశాడు. దాన్ని ఆకర్షణీయ గుజరాత్ అభివృద్ధి నమూనాగా ప్రచారం చేసుకున్న మోడీ ప్రధాన మంత్రిగా అధికారంలోకి వచ్చిన తరువాత ఆ నమూనాను మరింత విస్తరించాడు. దీనితో మోడీ ప్రభుత్వ పాలనలో దేశంలో శతకోటీశ్వరుల సంఖ్య ఇబ్బడి, ముబ్బడిగా పెరిగిపోయింది. మోడీ ప్రభుత్వ విధానాలు శతకోటీశ్వర్లలను పెంచాయి. వారు చేసిన అనేక ఆర్థిక అక్రమాలను చట్టపరంగా శిక్షించకుండా కాపాడాయి. దేశ వనరులను వారికి అప్పనంగా అప్పగించాయి. మాటల్లో దేశభక్తి, చేతల్లో దేశాన్ని తాకట్టు పెట్టాడు. పెట్టుబడిదారుల అక్రమాలను అడ్డుకోవడానికి ఉన్న కనీస చట్టాలను, విధానాలను మోడీ ప్రభుత్వం బలహీనపరిచి రద్దు చేసింది.

మోడీ ప్రభుత్వ విధానాల పర్యవసానంగా దళారీ నిరంకుశ పెట్టుబడిదారులైన అంబానీ, అదానీల ఆస్తులు లక్షల కోట్లుగా, గుట్టల్లుగా పెరిగిపోయాయి. 2014 లో 23 బిలియన్ డాలర్లు (ఒక లక్షా డబ్బై వేల కోట్లు) గా ఉండిన ముఖేష్ అంబాని ఆస్తీ మోడీ మొదటి పాలన కాలంలో పూర్తయ్యే నాటికి 2018 చివరికి 55 బిలియన్ డాలర్ల (నాలుగు లక్షల కోట్లు) కు ఎగబాకింది. 2020 అక్టోబర్ నాటికి అది 88.7 బిలియన్ డాలర్లకు (ఆరు లక్షల అరవై ఐదు వేల కోట్లు ) పెరిగింది. గౌతమ్ ఆదానీ ఆస్తి 2014లో 2.6 బిలియన్ డాలర్లు (19 వేల కోట్ల రూపాయాలు) ఉన్నదల్లా 2018 చివరికి 11. 9 బిలియన్ డాలర్ల ( 87 వేల కోట్ల రూపాయల)కు 2020 అక్టోబర్ నాటికి 25.2 బిలియన్ డాలర్ల ( ఒక లక్ష 84 వేల కోట్ల రూపాయల)కు చేరింది.

**ముఖేష్ అంబానీ, అదానీల అక్రమాల చరిత్రను సంక్షిప్తంగా చూద్దాం :-** ముఖేష్ అంబానీ తండ్రి ధీరుబాయి అంబానీ అత్యంత సాధారణ దిగువ మధ్యతరగతి చిరుద్యోగిగా మొదలై క్రమంగా వస్త్ర వ్యాపారంతో ప్రారంభించి కాంగ్రేస్ పార్టీతో సన్నిహిత సంబంధాల సహాయంతో పాలియెస్టర్, పెట్రోకెమికల్స్, విద్యుత్ శక్తి పరికరాలు, చిల్లర వర్తకం, వినోద సేవలు, ప్రచార సాధనాలు, డిజిటల్ సేవలు, వంటి అనేక రంగాలకు విస్తరించాడు. తన వ్యాపార సామ్రాజ్యం విస్తరిస్తుంటే కొడుకును అమెరికాలో చదువు మానిపించి తన దగ్గర పెట్టుకొని రాజకీయ సంబంధాలలో రాజకీయ వేత్తలను వాడుకొని వ్యాపారాన్ని విస్తరించడంలో శిక్షణ ఇచ్చాడు. తండ్రి చనిపోయిన తర్వాత తమ్ముడితో ఆస్తి తగాదా వచ్చినా, అది ముదిరి పంపకాలు జరిగినా, అప్పటికే గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ ఉన్న కాలంలో గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్, ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కమీషన్ వంటి ప్రభుత్వ సంస్థలను దోచి ముకేష్ అంబానీకి వేలకోట్ల రూపాయల ఆస్తులను అప్పగించాడు. ఆ దోపిడి చట్టాల నివేదికలను కాగ్ ఎన్నో సార్లు విప్పి చెప్పింది. అలా పెరిగిన వ్యాపార సామ్రాజ్యంలో ఇవాళ పాలీమర్లు, రసాయనాలు, పాలియెస్టర్లు, పెట్రోలియం, చిల్లర వర్తకం, రవాణా సర్వీసులు, ప్రధాన రహదారుల మీద భోజన శాలలు, హోటళ్ళు, ఆహార పదార్థాలు, లూబ్రికెంట్లు, వస్త్రాలు, చిల్లర దుకాణాలు, సూపర్ మార్కెట్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వజ్రాభరణాలు, దుస్తులు, పాదరక్షలు, డిజిటల్ సేవలు, ప్రచార మాధ్యమాలు, సమాచార సంబంధాల సేవలు వంటి ఎన్నో విభాగాలు ఉన్నాయి. ఒక్క జియో మొబైల్ సేవలకే తాజా గణాంకాల ప్రకారం నలభైకోట్ల వినియోగదారులున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇవ్వాళ దేశమే ముఖేష్ అంబానీ సొంత ఆస్తిగా ఉన్నది.

ప్రత్యర్థుల మార్కెట్లను ఆక్రమించుకోవడం కోసం జియో తన సేవలను తక్కువ ధరకు అమ్మడంతో ప్రత్యర్థి కంపెనీలు దెబ్బతిన్నాయి. దీనితో రిలయన్స్ జియో ముఖేష్ అంబానీ ఆస్తుల పెరుగుదలలో జియో చేసిన దోహదమే ఎక్కువ అనీ చెప్పవచ్చు.

మోడీకి మరొక సన్నిహిత అంతరంగిక మిత్రుడు గౌతమ్ అదానీ. గుజరాత్‌లో మోడీ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అదానీ ఆస్తులు ఐదువందల రెట్లు పెరిగాయి. అదాని ఆస్తులు 2.6 బిలియన్ డాలర్ల నుండి తాజాగా 2020 అక్టోబర్ నాటికి అవి 25.2 బిలియన్ డాలర్లకు చేరాయి. మోడీ పాలన తొలి నాలుగు సంవత్సరాలలో జరిపిన విదేశీ పర్యటనల్లో భాగంగా అదానీ 15 అంతర్జాతీయ వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకున్నాడు. రక్షణ, రవాణా, విద్యుత్ శక్తి రంగంలో అదానీకి కాంట్రాక్టులు దక్కాయి. మోడీ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ఆస్ట్రేలియా పర్యటన సందర్భంలో అక్కడ 15.5 బిలియన్ డాలర్ల (ఒక లక్ష పద్నాల్గు వేల కోట్ల రూపాయాలు) విలువైన కార్మికేల్ గనుల కాంట్రాక్టును సంపాదించాడు. అదానీ తన సొంత డబ్బుతో కాకుండా స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఇచ్చిన ఒక బిలియన్ డాలర్ల రుణంతో అదానీ ఆ గనులను చేజిక్కించుకున్నాడు. ఆ గనుల విషయంలో అనేక అక్రమాలు జరిగాయని, పర్యావరణ సమస్యలు ఉన్నాయని ఆస్ట్రేలియాలో గత 5 సంవత్సరాలుగా ప్రజాందోళనలు జరుగుతూనే ఉన్నాయి.

అసలు విషయమేమంటే అదానీ వ్యాపార సామ్రాజ్యమంతా ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకి, అసలు ఎగ్గొట్టడానికి వీలుగా తీసుకున్న రుణాలతో నిర్మాణమయిందే. 2015 నాటికి అదాని గ్రూపు కంపెనీలన్నిటికీ కలిపి 92,000 కోట్లు అప్పులున్నాయని సొంత పత్రాలే చూపుతున్నాయి. క్రెడిట్ స్విస్ అనే అంతర్జాతీయ సలహా సంస్థ అదానీ గ్రూపు "ఒక రుణ గ్రస్త గృహం" అని ప్రకటించింది.

అంటే మరెవరు కొత్త రుణాలు ఇవ్వకూడదనీ అర్థం. కానీ మరుసటి సంవత్సరమే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వందకోట్ల డాలర్ల రుణం మంజూరు చేసింది. అంతే కాదు 2017 నాటికి కంపెనీ లెక్కల ప్రకారమే అదానీ పవర్ అనే కంపెనీ 53 వేల కోట్ల రుణభారంతో ఉంది. మోడీ అధికారంలోకి రాగానే అనేక అక్రమాల ద్వారా అదానీ అప్పులను నిరర్థక ఆస్తులు, తిరిగిరానీ అప్పులు అనే జాబితాలో లేకుండా చేశాడు. ఇలా మోడీ సాయంతో అదానీ సాగించిన అక్రమాల జాబిత కూడా చాలా పెద్దది. ఇప్పుడు దేశ వ్యాప్తంగా రైతులను దోచుకోవడానికి 9 వేల ధాన్యగోడౌన్స్ నిర్మాణం చేశాడు.

ఇలా బహుళజాతి సంస్థలు వారి దళారీలైన భారత కార్పోరేట్లు చాలా కాలంగా భారత దేశపు భూమి మీద కన్నువేసి ఉన్నారు. సువిశాలమైన భూములను ఆక్రమించి విశాల భూ క్షేత్రాలుగా మార్చి వ్యాపార పంటలు పండించటం, సాధారణ ఆహార ధాన్యాలను, కూరగాయలను, ఫలపుష్పాలను మార్కెట్ సరుకులుగా మార్చడం, అగ్రో ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయడం వారి లక్ష్యం చిల్లర వర్తకంలో ఇప్పటికే గణనీయమైన మార్కెట్ వాటా సంపాధించుకున్న అంబానీ వ్యవసాయోత్పత్తుల చిల్లర వర్తకంలో గుత్తాధిపత్యానికి కలలు కంటున్నాడు. అగ్రో ప్రాసెసింగ్ రంగంలో డజన్ల కొద్ది కంపెనీలను ఇప్పటికే రిజిస్టర్ చేసిన అదానీ వేర్‌హౌసింగ్, కోల్డ్ స్టోరేజీ వంటి రంగాలలోకి దిగాడు. వారి కోర్కెల మేరకు భారత వ్యవసాయరంగాన్ని పూర్తిగా వ్యాపారీకరించడానికి గుత్తాదిపత్యాన్ని స్థాపించడానికి వీలు కల్పించే ఈ మూడు చట్టాలను మోడీ ప్రభుత్వం తయారు చేసింది.

ఈ మూడు చట్టాలను రద్దు చేయాలని రైతులు చేస్తున్న ఆందోళన కేవలం రైతాంగ ప్రయోజనాల కోసం మాత్రమే కాదు. ఈ దేశ వ్యవసాయోత్పత్తులను, వ్యవసాయ మార్కెట్లను, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాను, నిల్వలను, పంపిణీని, చివరికి భూములను కార్పొరేట్ల

*(మిగతాది 50వ పేజీలో.....)*

# తెలంగాణలో ప్రజా వెల్లువ - శత్రు దాడి

దేశవ్యాప్త విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంలో భాగంగా తెలంగాణలో కూడా సమాధాన్ వ్యూహాత్మక దాడి బహుముఖంగా కొనసాగుతుంది. ఇక్కడ ఎల్ఐసి ఆపరేషన్స్ అన్వయింపు చూస్తే డెవలప్ దశలో వుంది. ప్రస్తుతం పూర్తి విజయం కోసం శత్రువు అనేక దాడి పథకాలు రూపొందిస్తున్నాడు. రాష్ట్రంలో పాలక వర్గ పార్టీలపై ప్రజల్లో కసిరగులుతూ ఉంటే, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) దళాలు తెలంగాణలో క్రియాశీలకంగా పనికి పూనుకొన్నాయి. పార్టీ నాయకత్వం కోసం ఎదురు చూస్తున్న ప్రజలు పార్టీ పట్ల ఆకర్షితులు కావడం గమనించిన ప్రభుత్వం పార్టీని అడ్డుకోవడానికి తీవ్రమైన నిర్బంధకాండకు దిగింది.

ఈ నేపథ్యంలోనే టీఆర్ఎస్ ప్రభుత్వం క్రూర నిర్బంధాన్ని తీవ్రతరం చేస్తుంది. ఈ ప్రక్రియలో ఫాసిస్టు పాలకుల ఆదేశాల మేరకు విప్లవోద్యమ ప్రాంతంలో డీజీపి స్వయంగా పర్యవేక్షిస్తూ ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ పోలీసుల ద్వారా ఎడతెరిపి లేకుండా పెద్ద ఎత్తున దాడులు కొనసాగిస్తున్నారు. అందులో భాగంగానే ఎన్‌కౌంటర్లు, బూటకపు ఎన్‌కౌంటర్లు అరెస్టులు, దుష్ప్రచారం, బలగాల మోహరింపులు, సంయుక్త ఆపరేషన్లు, ఏరియా డామినేషన్లు, సంస్కరణలు, రోడ్ల నిర్మాణాలు, కమ్యూనికేషన్ల విస్తరణ, బలోపేతం చేస్తూ అనేక రకాల అణిచివేత పద్ధతులను అమలు పరుస్తున్నారు.

### సంక్షిప్తంగా శత్రువు అణిచివేత ఎత్తుగడలు

తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా 2017 నాటికి 3, 50,03,674 మంది జనాభాకు గాను 45,817 మంది పోలీసులు వుండగా, ప్రస్తుతం సివిల్ + ఆర్మ్‌డ్ కలిపి 65,159 మంది పోలీసులు తెలంగాణలో పని చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కమిషనరేట్లతో కలిపి 18 కమిషనరేట్లు, 28 జిల్లా సూపరింటెండెంట్స్, 13 ఆర్మ్‌డ్ /టీఎస్ ఎస్పి/ ఎస్‌పిబి హెడ్ క్వార్టర్స్ వున్నాయి. అన్ని విభాగాలకు చెందిన 164 సబ్‌డివిజన్లు, 185 సర్కిల్ కార్యాలయాలు వుండగా, 538 పోలీసు స్టేషన్స్ వున్నాయి. 2017 నాటికి సివిల్ విభాగంలో కానిస్టేబుల్ నుండి డిజీపీ వరకు 29,290 మంది పోలీసులు వుండగా ఆ తరువాత జరిగినా రిక్రూట్ మెంట్‌తో ప్రస్తుతం 34,334 మంది పోలీసులు వున్నారు. ఆర్మ్‌డ్/ ఎస్‌పిబీల సంబంధించి 2017 నాటికి 16,625 మంది వుండగా, రిక్రూట్ తర్వాత 30,825 మంది పోలీసులు వున్నారు. సివిల్+ఆర్మ్‌డ్ కలిపి 65,159 మంది పోలీసులు తెలంగాణలో పని చేస్తున్నారు. ( ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గణాంకాల పుస్తకం నుండి)

పైన పేర్కొన్న లెక్కల్లో గ్రేహౌండ్స్ తదితర ప్రత్యేక బలగాలున్నాయి. పోలీసు స్టేషన్స్ కాకుండానే తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ -మహారాష్ట్ర సరిహద్దులలో మావోయిస్టు పార్టీ కార్యక్రమాలు నియంత్రించడానికి, ప్రాజెక్టుల నిర్మాణాల రక్షణ కోసం సిఆర్‌పిఎఫ్, కోబ్రా బలగాల క్యాంపులు అదనంగానే ఉన్నాయి. అవి రాష్ట్ర పరిధిలో పేర్కొన లేదు. ఇప్పటికీ ఇంకా నిరుద్యోగాన్ని ఆసరా చేసుకొని పోలీసుల భర్తీలను పూర్తి చేయడానికి 12 దఫాలుగా రిక్రూట్‌మెంట్ చేసుకుంటూనే వున్నారు. బ్లూకోట్స్, షీటీమ్స్, లేక్ పోలీసు, డ్రోన్స్.... ఇలా అనేక రకాల విభాగాలను ఏర్పాటు చేస్తున్నాడు. వీటి మూలంగా సిబ్బంది కొరతతో తీవ్రమైన పని ఒత్తిడి పెరుగుతుందని పోలీస్ కానిస్టేబుల్స్, అధికారుల రిక్రూట్‌ను ఇంకా పెంచుతున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం జిల్లాల, మండలాల భౌగోళిక మార్పులు జరగడంతో ప్రభుత్వ, పోలీసు పాలనా యంత్రాంగాల అడ్మినిస్ట్రేషన్ పెరిగింది. ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసు కార్యాలయాలు, అధికారులు కేంద్రీకరించబడ్డారు. గతంలో విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి ప్రత్యేకంగా ఓఎస్‌డీలను కేటాయించబడి విప్లవోద్యమం దెబ్బతిన్న తర్వాత రద్దు చేశారు. తిరిగి ఇప్పుడు ఓఎస్‌డీలను మళ్ళీ పునర్ నియమించారు. సాధారణంగా ఉండే పోలీసు అధికారులతో కలిపి ఇద్దరి చొప్పున ఏఎస్‌పి, డీఎస్‌పీలను నియమించారు. వీరే కాక ఇంటలీజెన్సీ అధికారులను కూడా కేటాయించారు. విప్లవోద్యమాన్ని నిర్మూలించిన అనుభవం వున్న రిటైర్డ్ అధికారులను మళ్ళీ తాత్కాలిక ప్రాతిపధికన నియమిస్తున్నారు. ఇందులో సాంకేతిక నిపుణులు కూడా వుంటారు.

తెలంగాణలో మావోయిస్టు పార్టీ మళ్ళీ బలపడుతుందని టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం దాడులకు పూనుకుంది. ముందుగా ప్రజా సంఘాలపై దాడులకు దిగారు. ప్రజలకు, ప్రజా పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న ప్రజా సంఘాల క్రియాశీలక నాయకత్వాన్ని , కార్యకర్తలను 20 మందికిపైగా అరెస్టులు చేసి జైల్లో పెట్టారు. వందలాది మంది సంఘ నాయకులను, మిలీషియాను, ప్రజలను అరెస్టులు చేసి జైళ్ళలో బందించారు. మావోయిస్టు భావజాలాన్ని ప్రచారం చేస్తూ ప్రజా సంఘాలను బలోపేతం చేయడం, పార్టీలోకి రిక్రూట్ చేయడం, పార్టీఫండ్ వసూల్ చేయడం, మందుగుండు సామాగ్రిని చేరవేయడం, వంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు చేపడుతున్నారంటూ అక్రమ కేసులు పెట్టి అన్‌లాపుల్ యాక్టివిటీ ప్రివెన్సీ యాక్ట్ (యుఏపిఏ)ను మోపుతున్నారు. మావోయిస్టులకు సహకరిస్తున్నారని అక్రమ ఆరోపణలు మోపుతూ చట్టబద్ద (లీగల్) ప్రజా సంఘాలపై రాజ్యాంగ విరుద్దంగా నిషేధం విధించారు. సంఘాల్లో పని చేస్తున్న వారందరి పేర్లను మీడియాలో బహిరంగా ప్రకటనలు చేసి హెచ్చరిస్తున్నారు. ప్రజాస్వామిక బద్దంగా పోరాడుతున్న ప్రజలను భయానికి గురి చేస్తున్నారు.

మరోపక్క ప్రజా సంబంధాలను దెబ్బతీసి పార్టీని ప్రజల నుండి వేరు చేయడానికి విప్లవ రాజకీయాలను పలచన చేయడం, మావోయిస్టు

పార్టీపై ప్రజలకున్న విశ్వాసాన్ని బలహీన పరచడం, పార్టీపై, నాయకత్వంపై విషపూరిత దాడికి దిగుతున్నారు. దేశం ఆర్థికంగా చాలా అభివృద్ధి చెందిందని, ప్రజాస్వామిక దేశంలో విప్లవానికి తావులేదని మానసిక యుద్ధంలో భాగంగా రాజకీయంగా, సైద్ధాంతికంగా ఉద్దేశ్యపూరిత దుష్ప్రచారంతో దుమ్మెత్తి పోస్తున్నారు. నక్సలిజం లేకపోవడంతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే సంక్షేమ రంగంలో అభివృద్ధి శర వేగంగా దూసుకు పోతుందని, మావోయిస్టుల మూలంగా 30 సంవత్సరాల రక్త చరిత్రను అనుభవించి వెనుకబడి పోయిందని, తెలంగాణ ప్రజల కోపాగ్నికి గురై ప్రాణభయంతో రాష్ట్రం వదిలి పారిపోయిన వాళ్ళు తిరిగి మళ్ళీ తెలంగాణలో విధ్వంసానికి పాల్పడడం ద్వారా భయోత్పాతాన్ని సృష్టించి అభివృద్ధిని అడ్డుకోవడానికి వస్తున్నారని ఎవరూ వారికి సహకరించవద్దని, మావోయిస్టులు వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని లేదంటే చట్టబద్ధ చర్యలు తీసుకుంటామని పోలీసులు గ్రామాల్లో ప్రజా మీటింగ్‌లు ఏర్పర్చి భయానికి గురిచేస్తున్నారు.

గ్రామాలలోని ప్రజలు పోలీసుల అబద్ధపు ప్రచారాన్ని నమ్మకుండా దళాలకు ఆశ్రయాన్ని కల్పిస్తున్నారు. కూంబింగుకు వచ్చిన పోలీసులను, గ్రామాలపై పోలీసుల దాడులను, ఫారెస్టు అధికారుల దాడులకు, అరెస్టులకు వ్యతిరేకంగా పలు గ్రామాలలోని ప్రజలు తిరగబడుతున్నారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో అద్దాల తిమ్మాపూర్, తొక్కిగూడ, చోరుపల్లి, మంగి పాతగూడెం, గ్రామాల్లోని ప్రజలు రాళ్లతో, కర్రలతో తిరగబడ్డారు. ప్రజలు దళాలను పోలీసుల దాడుల నుంచి రక్షించుకోవడం, ఆహారాన్ని సమకూర్చడం చేస్తున్నారు. దళం గ్రామంలోకి వెళ్లినప్పుడు గ్రామ ప్రజలంతా దళమును ఆహ్వానిస్తూ మీటింగ్స్‌లో పాల్గొంటున్నారు. ఇది తెలిసిన ప్రభుత్వం, పోలీసులు కంగుతిని మావోయిస్టు పార్టీ ప్రభావం తగ్గక పోగా రోజు రోజుకు మరింత బలపడుతూ ఉండడంతో దుష్ప్రచార దాడికి పూనుకున్నాడు.

కడంబ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భాస్కర్ డైరి దొరికిందని దానిలో కీలక సమాచారం దొరికినట్లుగా ప్రచారం చేస్తూ ఆ డైరీలో "గత జూన్ నుంచి అక్టోబర్ వరకు మన వాళ్ళపై 5 సార్లు దాడి తప్పిందని, కాండ్లమడుగులో సెప్టెంబరు 23న ఆంబుష్ నుంచి తప్పించుకున్నాం, పార్టీకి సహకరించేందుకు ప్రజలు భయపడుతున్నారని, తెలంగాణ వ్యాప్తంగా ప్రజలకు సమస్యలున్నా పోరాడే పరిస్థితి లేదు, మెజారిటీ ప్రజలకు కొత్త , భూములు దొరకడం, మూడు పంటలు పండటం, ఆర్థికంగా కొంత వెసులుబాటు ఉండడంతో పార్టీ అవసరం అంతగా లేదు" అని భాస్కర్ రాసుకున్నట్లుగా అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. వ్యాపారులు, ఇంజనీర్లు, డాక్టర్లను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి అక్రమంగా చందాలు వసూలు చేస్తున్నారని, అమాయక గిరిజనులను తెలంగాణలోకి పంపి బలి పశువులను చేస్తున్నారని, పార్టీకి సహకరిస్తున్న ఆదివాసీ ప్రజలతో అవసరాలు తీరిన తర్వాత ఇన్‌ఫార్మర్ల పేరుతో చిత్రహింసలు పెట్టి చంపుతున్నారని, ఆదివాసీ ప్రజా సంఘాల పేరుతో, ప్రజాస్వామిక పరిరక్షణ కమిటీల పేరుతో కరపత్రాలు పోస్టర్లు పేపర్ ప్రకటనలు, సోషల్ మీడియా ద్వారా ఎస్ఐబీ పోలీసులు పెద్ద ఎత్తున దుష్ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ విషపూరిత ప్రచారాన్ని బూర్జువా మీడియా మరింత హైలెట్ చేస్తూ ప్రభుత్వాలను, పోలీసులను రెచ్చగొడుతూ అణచివేతలో భాగం పంచుకుంటుంది.

కేంద్ర కమిటీ నాయకత్వం గణపతితో పాటు ఇంకా కొంత మంది వయస్సు పైబడి, అనారోగ్యాలతో, వైరుధ్యాలతో లొంగిపోతున్నారని, నాయకత్వం విలాసవంతమైనా జీవితం గడుపుతున్నారని, నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకొని కుట్రపూరిత ప్రచారం కొనసాగిస్తున్నారు.

దుష్ప్రచారంతో పాటు శత్రువు సాయుధ దాడి కూడా తీవ్ర స్థాయిలో పెరిగింది. గెరిల్లా జోన్‌ను అభివృద్ధి చేసే ప్రక్రియలో దళాలు ప్రజల సంఘటిత శక్తిని బలోపేతం చేస్తుండడాన్ని అభివృద్ధి నిరోధక టీఆర్ఎస్ ప్రభుత్వం సవాల్‌గా తీసుకొంది. దళాలను నిర్మూలించడానికి అణిచివేత ఆపరేషన్లు చేపట్టి నిర్బంధాన్ని తీవ్రంగా పెంచింది. సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వరుసగా ఉద్యమ ప్రాంతాలలో స్వయంగా డీజీపీ అసిఫాబాద్, ములుగు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలను పర్యటించి సాయుధ దాడులకు దిశ నిర్దేశం చేసాడు. కొమరం భీం అసిఫాబాద్ జిల్లాలో 5 రోజులు అక్కడే మకాం వేసి అడవుల్లో వేలాది బలగాలను మోహరించారు. ఆగస్టు నుండి అక్టోబర్ వరకు మూడు నెలల కాలంలో దళాలపై...ఫైరింగ్‌లు చేశారు. నాలుగు ఘటనాల్లో 8 మంది కామ్రేడ్స్‌ను పట్టుకొని క్రూరంగా చిత్రహింసలు పెట్టి బూటకపు ఎదురుకాల్పుల పేరిట కాల్చి చంపారు. మొత్తంగా 10 మంది కామ్రేడ్స్‌ను హత్య చేశారు. 5 ఎన్‌కౌంటర్లు జరిగాయి. అదిలాబాద్, మంగి ఏరియా రంబాదేవి అనే మహిళను మావోయిస్టు పేరుతో మాయం చేసి దళంలోకి భర్తీ అయ్యిందని ప్రచారం చేశారు. ఇంకా చాలా చోట్ల మకాంలను శత్రువు చుట్టుముట్టడాన్ని ముందుగానే గమనించి దళాలు బయట పడ్డాయి.

బూటకపు ఎన్‌కౌంటర్లు, ఫైరింగ్‌లు, శత్రువు బలగాల మోహరింపులు, అరెస్టులు, విప్లవోద్యమ ప్రాంతాలలో పోలీసు అధికారుల పర్యటనలు, ప్రత్యేక సమావేశాలు, కార్డెన్ సెర్చ్‌లు, చెకింగ్‌లు దుష్ప్రచారాలు మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు హాట్ టాపిక్‌గా మార్చి ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టించి గందరగోళానికి గురి చేస్తున్నారు.

నిఘా వ్యవస్థను విస్తృతం చేశారు. ప్రతి పల్లెలో ఇన్‌ఫార్మర్ నెట్‌వర్కును బలోపేతం చేస్తూనే సీసీ కెమెరాలు తప్పని సరి చేస్తున్నారు.

ప్రతి గ్రామాన్ని సమావేశ పరచడం (ముఖ్యంగా వలస ఆదివాసీ గూడాలను) మావోయిస్టుల సమాచారం ఇచ్చేలాగా ఒత్తిడి తేవడం చేస్తున్నారు.

మన వద్దకు వచ్చే కోరియర్లను రహస్యంగా అరెస్టు చేసి అప్రువర్‌గా మార్చుకొంటున్నారు. వారి ద్వారా మనకు తీసుకు వస్తున్న ఫ్రూట్స్,

డ్రైఫ్రూట్స్, మెడిషన్, ఇతర తిండి పదార్థాలలో (విషం కలిపి ఇస్తున్నారు.) వీటి మూలంగా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు కలుగవచ్చు లేదా వెంటనే చనిపోవచ్చు. ఈ మధ్యకాలంలో అక్టోబర్‌లో వాజేడు-వెంకటాపురం దళంపై ఇలాంటి విష ప్రయోగమే జరిగింది. ఫలితంగా అనారోగ్యాలకు గురి అయ్యారు.

స్మార్ట్ ఫోన్‌లలో బ్యాక్ గ్రౌండ్ వీడియో రికార్డర్స్ యాప్ ద్వారా మనకు ఏ మాత్రం అర్థం కాకుండానే రికార్డు చేస్తున్నారు. వీటి మూలంగా మనం వుండే లొకేషన్‌తో పాటు మన ఇమేజెస్ శత్రువుకు షేర్ చేస్తున్నారు.

భూస్వామ్య, బడా పెట్టుబడి దారులు, సామ్రాజ్యవాదుల సూపర్ లాభాల కోసం నూతన ఆర్థిక విధానాలు వేగంగా ప్రవేశిస్తున్నాయి. వాటికి దోపిడీ పాలక వర్గాలు పార్లమెంటులో చట్టాలకు సవరణలు చేస్తూ చట్టబద్ధత కల్పిస్తున్నారు. వీటిని అమలు చేయడం పాలకుల తక్షణ కర్తవ్యం. కాబట్టి దోపిడి విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న మావోయిస్టు పార్టీని, ప్రజల తరుపున పోరాడుతున్న సంఘాలను, ప్రజా స్వామిక వాదులను  నిర్మూలించడం దోపిడీ పాలక వర్గాల ఉమ్మడి లక్ష్యం. పాలక పార్టీల మధ్య ఎన్ని వైరుధ్యాలు, కుమ్ములాటాలు వున్నా ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి ఒకే అవగాహన కలిగి ఐక్యమవుతున్నారు. అందులో భాగంగానే నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం, ఆయా రాష్ట్రాల్లో అధికారములో వున్న పాలక పార్టీల ప్రభుత్వాలు ఏకమై సమాధాన్-2022 వ్యూహాత్మక దాడిని విజయవంతం చేయడానికి 2020 నవంబర్ మొదటి వారం నుండి 2021 జూన్ వరకు 10 నెలల కాలపు ఒక నిర్ధిష్ట ప్రణాళికను రూపొందించుకొన్నాయి. 1) పార్వడ్ డిఫెన్స్ ఏరియా, 2) ఫీల్డ్‌పోర్టి ఫికేషన్, 3) ఫైనల్ ప్రొటెక్టివ్ ఫైర్, 4) ఫైర్ ఆండ్ మాన్యువర్, 5) మజిల్ వెలాసిటి, 6) ఆపరేషన్ ప్లాన్, 7) రియర్ గార్డ్ పొజిషన్, 8) సప్ల మెంటరి పొజిషన్, 9) షాక్ యాక్షన్, 10) విత్ డ్రాయల్

ప్రధాన గెరిల్లా బేస్‌గా వున్న దండకారణ్యాన్ని దెబ్బతీయడానికి ముందుగా దండకారణ్యంకు ఆనుకొని వుండి మద్దతునిస్తున్న బలహీనమైనా జోన్‌లను పూర్తిగా దెబ్బతీసి పార్వర్డ్, విత్‌డ్రాయల్‌కు అనుకూల ప్రాంతాలను ఎంచుకొని పార్వర్డ్, విత్‌డ్రాయల్ పద్ధతులను అనుసరిస్తూ ఆపరేషన్స్ ప్రారంభిస్తాడు. తెలంగాణ నుండి ఈ ఆపరేషన్ కొనసాగుతుందని కూడా ప్రకటించారు. అందుకు తెలంగాణను ఒక భాగంగా ఎంచుకొన్నాడు.  ఈ నిర్ణీత పథకాలను అమలు పరచడానికి 2020/అక్టోబర్/04వ తేదీనా తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ పోలీసు ఉన్నత అధికారులు ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ డిజీపీ మహేందర్‌రెడ్డి కేంద్ర, హోం మంత్రిత్వ శాఖ సీనియర్ సలహాదారు, విజయ్‌కుమార్ టీజీ, సీజీకి చెందిన సిఆర్‌పిఎఫ్ డీజీ ఐజీలు, ఇంటలీజెన్సీ అధికారులు ఎస్‌పీలు పాల్గొన్నారు. జాయింట్ ఆపరేషన్స్, సమన్వయం ఇంటలీజెన్సీ సమాచారం ఇచ్చిపుచ్చుకోవడం, సహాయ సహకారాలు అందించుకోవడం, అన్నీ రకాల లాజిస్టిక్స్‌లతో పాటు ఆర్థిక వనరులను అడ్డుకొవడం, వంటి అంశాలపై చర్చించుకున్నారు. నిర్ణయం ప్రకారం తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ బార్డర్ గ్రామం భట్టిగూడెం వద్ద తెలంగాణ బలగాలపై 5 వేల మంది కోబ్రా, డిఆర్‌జీ, గ్రేహౌండ్స్ బలగాలతో మకామ్‌పై దాడికి వచ్చారు. ప్రజల మద్దతుతో తెలంగాణ బలగాలు ఆ దాడి నుండి తప్పించుకున్నాయి. దీనితో ఆ గ్రామ ఆదివాసి రైతును కాల్చి చంపారు. 6గురు ఆదివాసులను జైళ్ళో బందించారు.

ఈ మధ్య కాలంలో తెలంగాణలో పీఎల్‌జీఏ బలగాలు చేసిన దాడిలో ఒక గ్రేహౌండ్ కానిస్టేబుల్ గాయపడ్డాడు. ఒక హోం గార్డును, భూస్వామి, వ్యాపారి, ఇన్‌ఫార్మర్ అయిన టీఆర్‌ఎస్ నాయకుడు బిశ్వేర్‌రావును ఖతం చేశారు. అసిఫాబాద్ జిల్లాలో అద్ధాలతిమ్మపురం, పొచ్చర్ల గ్రామాల ప్రజలు కూంబింగ్‌కు వచ్చిన గ్రేహౌండ్స్ బలగాలు ప్రజలపై దాడికి దిగడంతో ప్రజలు రాళ్ళతో దాడి చేస్తూ వెంటబడి తరిమారు.

కూంబింగ్‌కు వచ్చిన గ్రేహౌండ్స్ బలగాలు భద్రాద్రి కొత్తగూడెం చెన్నాపురం అడవుల్లో మరో గ్రేహౌండ్స్ టీమును మావోయిస్టులుగా భావించి కాల్పులు జరపడంతో ఎస్‌ఐ చనిపోయాడు. ఆదిలాబాద్ అడవులల్లో కూంబింగ్ చేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ దాడి భయంతో గుండెపోటుతో చచ్చిపోయాడు. సమాధాన్, ప్రహార్ పేరుతో తెలంగాణలో తీవ్ర నిర్బంధాన్ని కొనసాగిస్తున్నప్పటికీ ప్రజలు భయపడకుండా దళాలకు రక్షణ కల్పిస్తున్నారు. నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు.

తెలంగాణలో పార్టీని అణచివేశామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత కొన్ని సంవత్సరాలుగా బీరాలు పోయాయి. కానీ పార్టీ కృషి ద్వారా 2020 సం.లో ప్రభుత్వాలు, పోలీసులు కంగుతినడమేగాక, ఈ సంవత్సరం 'మావోయిస్టులు మళ్ళీ తెలంగాణలో క్రియాశీలకం అయినట్లుగా' జాతీయ...ప్రభుత్వ మీడియా కూడ గుర్తించక తప్పలేదు. దీనితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగూడెం కేంద్రంగా నూతన పోలీసు ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పరచి మావోయిస్టు రహిత రాష్ట్రంగా రూపొందిస్తామని చెబుతూ మావోయిస్టుల ప్రభావాన్ని అంగీకరించక తప్పలేదు. ప్ర

**ప్రజల సృజనాత్మక శక్తి పట్ల గౌరవం చూపాలి. వారి అభిప్రాయాలను జాగ్రత్తగా వినాలి. వారిలో ఒకడిగా మసలుకోవాలి. అతడికి ఆవగింజంత స్వార్థం కూడా వుండకూడదు. తన పాత్రను ఎక్కువ చేసి చూడకూడదు. ప్రజల కోసం నిజాయితీగా పని చేయాలి. లూషన్ ఈ చైతన్యాన్ని గురించి ఇలా వివరించాడు: 'నేను ప్రజల కోసం తలవొంచి ఒక ఎద్దులా సేవ చేస్తాను'. వినయం అంటే అదే.**

**కామ్రేడ్. మావో**

# మా తండ్రి, మా నాయకుడు

**(కోలకతా నుండి బెంగాలీలో ప్రచురితమయ్యే మహిళా త్రైమాసిక పత్రిక 'సమకాలీన్ ప్రతిబిధాన్'లో 2001లో ప్రచురితం.)**

1962లో భారత-చైనా యుద్ధ పరిణామాల ఫలితంగా జైలు శిక్ష అనుభవించి మా నాన్న తిరిగి వచ్చినప్పుడు, నా దృష్టి నేను తనలో మునుపెన్నడూ చూడని ఒక విషయం మీదికి పోయింది - ఒక విధమైన అరాటం అని చెప్పుకోవచ్చు. తను ఏదో కొత్త దాన్ని అన్వేషిస్తున్నారు అనిపించేది. 1964లో తనకు మొదటిసారి గుండె పోటు వచ్చింది. అప్పటి నుండి దినమంతా తనకు ఇష్టమైన ఆరాం కుర్చీలో వాలిపోయి రాస్తూ, చదువుతూ వుండేవారు. ఆయన తరచుగా గ్రామాల్లోకి కూడా వెళ్తూ వుండేవారు. ఇంట్లో కూడా ఆయనను కలవడానికి పలు రకాల మనుషులు గుంపులు గుంపులుగా వచ్చేవారు. ముఖ్యంగా విద్యార్థులు, యువకులు వచ్చేవారు. వాళ్లెవరినీ మేం గతంలో చూసి వుండలేదు. ఆయనతో చర్చించే క్రమంలో ఆయన మన దేశాన్ని విప్లవీకరించడం గురించి నిండా కలల్లో మునిగిపోయి వున్నారని నాకర్థమైంది. మనదేశ నిర్దిష్ట పరిస్థితులకు మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానాన్ని సరైన పద్ధతిలో అన్వయిస్తే ఇది నిశ్చయంగా జరిగి తీరుతుందని ఆయన గట్టిగా చెప్పేవారు. ఈ లక్ష్యం కోసం ఆయనకు కొత్త రకపు మనుషుల అవసరం వుండింది. ఎటువంటి మనుషులంటే మరణ భయాన్ని జయించిన వాళ్లే కాదు, తమ వ్యక్తిత్వాన్ని స్వయంగా విప్లవీకరించుకుంటూ రైతులూ, కార్మికులతో ఏకం కాగలిగిన వాళ్లు.



కొద్ది రోజుల తర్వాత నేను పది మంది యువ 'కాకాలు' (నేను వాళ్లను అలా పిలిచేదాన్ని) తమ ఇండ్లూ వాకిళ్లనూ, పరిచితులనూ, పరిధులనూ, చదువు సంధ్యలనూ, కెరియర్లనూ వదులుకొని గ్రామాల్లో విప్లవ క్షేత్రాన్ని సిద్ధం చేయడానికి బయలుదేరి వెళ్లడాన్ని చూశాను. ఇది నేను నేర్చుకోదగిన చాలా పెద్ద విషయం. నేను ఈ భారత విప్లవ నావికులను అర్థం చేసుకోవడం, గౌరవించడం నేర్చుకున్నాను.

1967 లో నక్సల్బరీ తిరుగుబాటు జరిగింది. కామ్రేడ్ బాబూలాల్ విశ్వకర్మ అమరుడయ్యాడనే సమాచారం మా నాన్నకు చేరినప్పుడు తన ప్రియమైన కామ్రేడ్‌ను కోల్పోయిన గాఢమైన దుఃఖమూ, ఆ కామ్రేడ్‌పై గర్వమూతో కూడిన విచిత్రమైన భావనతో కలగలిసిన క్షోభగా వుండిందాయనకు. ఆయన తన గదిలో మెల్లగా పచార్లు వేస్తూ కామ్రేడ్ బాబూలాల్ గురించి నాతో ఒక వ్యాఖ్య చెప్పి, రాసిచ్చారు.

కొంతకాలం తర్వాత కామ్రేడ్ పంచాది కృష్ణమూర్తి మా యింటికి వచ్చారు. కొంత కాలం వుండిపోయారు. ఉద్యమం దేశంలోని అనేక ప్రాంతాల్లో వ్యాపిస్తున్నది. 1969వ సంవత్సరం. నాన్న వ్యాకులపడుతుండేవారు. తను మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లాలని ఆరాటపడుతున్నారని నాకూ, మా అమ్మకూ అర్థమయ్యేది. కానీ ఆయన జబ్బు మనిషి. తనకు ప్రతిరోజూ అనేక సార్లు ఛాతీలో భయంకరమైన నొప్పి వచ్చేది. తరుచుగా తనకు పేథిడిన్ తీసుకోవాల్సి వచ్చేది. శ్వాస నాళంలోకి ఆక్సిజన్ పెట్టాల్సి వచ్చేది. అటువంటి పరిస్థితిలో ఆయన కోసం ఆశ్రయం ఏర్పాటు చేయడం కష్టం. అయినప్పటికీ ఆయన తరచుగా కోల్‌కతా వెళ్లేవారు. జూన్ 18న తను ఇల్లు విడిచి వెళ్లిపోయిన తర్వాత చాలా రోజుల వరకూ ఆయన గురించి మాకే సమాచారమూ లేదు. అప్పుడు మాకు తను మళ్లీ ఒకసారి ఇంటిని వదిలేసి తన ప్రియమైన కామ్రేడ్లతో కలిసి యుద్ధ మైదానంలో వున్నారని అర్థమైంది. అప్పుడు నేను పదవ తరగతి చదువుతున్నాను. మా చెల్లి ఎనిమిదవ తరగతిలో వుంది. తమ్ముడు మూడవ తరగతి చదువుతున్నాడు.

కాలం గడిచిపోయింది. ఒకరోజు పోలీసులు ఇంటిని సోదా చేయడానికి వచ్చారు. అమ్మ మాతో 'వీళ్లు మనల్ని అరెస్టు చేయవచ్చు, భయపడాల్సిన అవసరమేమీ లేదు' అని చెప్పింది. వాస్తవానికి వాళు మా చరాస్తులు జప్తు చేసుకున్నారు. తర్వాత కూడా పలుసార్లు పోలీసులు మా యింటిని సోదా చేయడానికి వచ్చేవారు. అటువంటి ప్రతి సందర్భంలో అమ్మ మొదట వాళ్లను సెర్చ్ వారంట్ అడిగేది. తర్వాత వాళ్ల సర్వీసు రివాల్వర్లను ఇంటి బయటే వుంచమనేది. (ఎందుకంటే వాళ్లు మా యింటి ఏదో ఒక గది నుండి అకస్మాత్తుగా రివాల్వర్ జప్తు చేయకుండా వుండడానికి.)

1970, 71 మధ్యలో మేం నాన్నతో రహస్యంగా కలిసేవాళ్లం. పార్టీ ఆ ఏర్పాట్లు చేసేది. ఆ రకంగా నేను ఆఖరిసారిగా తనను 1971 ఫిబ్రవరిలో కలిసాను.

నేను 1972 జనవరిలో ప్రీ మెడికల్ విద్య కోసం కోల్‌కతా వచ్చాను. జూలై 17న ఇద్దరు పోలీసులు మా హాస్టల్‌కు వచ్చారు. వాళ్లు నాన్న అరెస్టయ్యారని చెప్పి, నన్ను లాల్‌బజార్ పోలీసు హెడ్‌క్వార్టర్‌కు రమ్మన్నారు. ఇప్పుడిక నా గుర్తింపు రహస్యం కాదు. కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా వుండే మా సీనియర్ విద్యార్థి నన్ను పరిహాసం చేసేవాడు. ఉదయం పదకొండు గంటలకు నేను లాల్‌బజార్ వెళ్లాను. కేంద్రీయ కారాగారంలో నాన్నను కల్సాను. నాకు అక్కడ ఎక్కడా ఆక్సిజన్ సిలిండర్ కనబడలేదు. ఆయన ఫలానా జబ్బుతో ఇబ్బంది పడుతున్నట్టుగా అనిపించలేదు. కానీ ప్రభుత్వం ఆయనను ప్రాణాలతో వుండనివ్వదని మా ఇద్దరికీ అనిపించింది. అందుకని మాకు ఆఖరు క్షణం కోసం వేచిచూడాల్సి మాత్రమే మిగిలింది.

మా అమ్మ, చెల్లి, తమ్ముడు నాన్నను చూడడానికి సిలిగురి నుంచి వచ్చారు. మేం ఆయనను జైలులో రెండు, మూడు సార్లు కల్సాం. నాన్న అమ్మతో ఎన్ని రోజులు ఇక్కడ వుండి పోతావు? సిలిగురికి తిరిగి వెళ్లడం మంచిదన్నాడు.

జూలై 25న మేం తనను ఆఖరిసారి కలిసాము. జూలై 28న ఉదయం 8 గంటలకు పోలీసులు మళ్లీ ఒకసారి మా హాస్టల్‌కు వచ్చారు. మీ నాన్న సీరియస్ పరిస్థితిలో పీజీ హాస్పిటల్‌లో చేరారు. నిన్ను కలువాలనుకుంటున్నారు అని పోలీసులు నాతో అన్నారు. ఒక నికృష్ట తరహా అబద్ధం నాకు చెప్తున్నారని నాకు వెంటనే అర్థమైంది. నాన్న ఎన్నడూ పోలీసులతో ఇలా అర్థించడు.

నేను పీజీ హాస్పిటల్‌కు చేరుకున్నా. పోలీసు భారీ బందోబస్తు వుండింది. అక్కడక్కడా కొంత మంది గుంపులు గుంపులుగా కనబడుతున్నారు. ఆయన కాబిన్ దర్వాజ నుండే నాకు కనబడిందేంటంటే నాన్న శరీరం మీద తెల్లటి దుప్పటి కప్పి వుంది. ఆయన తల కింద దిండు లేదు. అంతా ముగిసిపోయిందని నాకర్థమైంది. కానీ ఎందుకో తెలియదు నాకు కొంచెం కూడా ఏడుపు రాలేదు. గర్వంతో కూడిన ఒక భావన నా హృదయంలో నిండిపోయింది. ఆఖరికి నా తండ్రి కూడా విప్లవ వేదిక పైన తన ప్రాణాన్ని త్యాగం చేశారు.

నేను ఆయన ఛాతీ మీద వుంచిన కాగితం ముక్క పైన రాసిన 'మరణానికి కారణాల'ను జాగ్రత్తగా గుర్తు పెట్టుకున్నాను: 'ఇంచీమిక్ హార్ట్ డిసీజ్ విద్ కంజెస్టివ్ కార్డియాక్ ఫెయిల్యూర్'. నర్సులతో కూడిన ఒక సమూహం వచ్చింది. వాళ్లంతా ప్రణామం చేసి, శాంతియుతంగా శ్రద్ధాంజలి అర్పించారు. ఆయన నాకు మాత్రమే తండ్రి కాదు, ఇతరులకు కూడా పితృతుల్యుడే అనిపించింది నాకు. "మనుషులు తమ కోసమే విప్లవంలో చేరుతారు" జ్ఞానదృష్టితో కూడిన ఆయన చెప్పిన మాటలు గుర్తొచ్చాయి నాకు.

నా కుటుంబ సభ్యులు సాయంత్రానికి కోల్‌కతా చేరుకున్నారు. రాత్రి గాఢమైన అంధకారంలో భారీ పోలీసు బందోబస్తు మధ్యన కేవోర్‌తలా శ్మశానవాటికలో ఆయన పార్థివ శరీరం అగ్నికి ఆహుతి చేయబడింది. నాకు తెలుసు ఈ శోకం కేవలం నా కుటుంబానిదే కాదనీ, వేలాది ఇతరులది కూడాననీ. ఈ కుదుపుతో విప్లవ వెల్లువ ఆగిపోదని నాకు విశ్వాసం వుండింది. ఎందుకంటే ఏ వ్యక్తి కూడా విప్లవానికి అనివార్యం కాదు. నా హృదయాంతరాలలోంచి నేను విశ్వసించాను, నేడు కూడా విశ్వసిస్తున్నా విప్లవం ఓటమి లేనిది.

ఆ రోజులు గడిచిపోయి ఇప్పుడు చాలా కాలమైపోయింది. 1998లో కోల్‌కతా హై కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేయబడింది. అందులో నా తండ్రి సహా, 1970లలో చంపబడిన గొప్ప నాయకుల హత్యల గురించి న్యాయ పరిశోధన చేయాలని డిమాండ్ చేయబడింది. కానీ ఆ కేసు తిరస్కరించబడింది. ఆ తర్వాత సుప్రీం కోర్టులో కూడా. ఎవరైతే అధికారంలో వున్నారో వాళ్ల నుండి ఇందుకు భిన్నంగా మనం ఏం ఆశించగలం? మన దుఃఖాన్నంతా, ద్వేషాన్నంతా విశాలమైన ప్రజా ఆందోళనగా మార్చి ఈ పాలకులను ఓడించగలం.

ఇప్పటికి కూడా చాలా మంది వేర్వేరు సందర్భాల్లో కలిసినప్పుడు మా నాన్న పట్ల గొప్ప గౌరవాన్ని వ్యక్తం చేస్తారు. ఆయన మరణం తర్వాత నాకు లెక్కలేనన్ని ఉత్తరాలు వచ్చాయి. నేను ప్రత్యేకించి బంగ్లాదేశ్‌కు చెందిన యువ కామ్రేడ్ ఉత్తరంలోని ఆఖరి మాటలను గుర్తు చేస్తాను, "ఏ త్యాగమూ వృధాగా పోదు. మీ నాన్న మహా బలిదానం మాకు నేడు అత్యుత్తమ నిధి. అది మాకు ఆధారం."

*(..... 34వ పేజీ తరువాత)*

**సడలుతున్న నయా ఉదారవాదం, రాగల పరిణామాలు**

నాలుగు దశాబ్దాల ఆధిపత్యం తరువాత నయా ఉదారవాదం సామ్రాజ్యవాద దేశాలలో కూడా సడలుతున్నది. ఇది మరింత తరచూ మరింత ఘోరమైన ఆర్థిక, రాజకీయ సంక్షోభాన్ని సృష్టించింది. 2008 నాటి ద్రవ్య సంక్షోభం నాటి నుంచి ఉన్న సుదీర్ఘ ప్రపంచవ్యాప్త ప్రతిష్టంభనకు తోడుగా ఈ 2020లో మహా మాంద్యం కంటే ఘోరమైన సంక్షోభం ముందుకు వచ్చింది. ఫిలిప్పైన్ ఆర్థిక వ్యవస్థ మౌలిక అర్థభూస్వామ్య, పారిశ్రామిక పూర్వ స్వభావం, శ్రమశక్తిలో అధికులుగా ఉన్న రైతాంగం మరింతగా దీని బారిన పడతారన్నది స్పష్టంగా అనుకోవచ్చు.

ప్రపంచవ్యాప్త మాంద్యం, అంతర్జాతీయ రుణం తగ్గిపోవడం, హెడ్జ్ ఫండ్స్ ఉపసంహరణ, ఓఎఫ్‌డబ్ల్యుల, కాల్ సెంటర్ ఉద్యోగుల ఆదాయాలు పడిపోవడంతో, తగ్గిపోతున్న రైతాంగ జనాభాతో ఫిలిప్పైన్స్ ఒక నూతన పారిశ్రామిక దేశంగా మారుతున్నదన్న అపోహ మాసిపోతుంది.

ప్రైవేటు నిర్మాణాన్ని, కొన్ని పబ్లిక్ పనులను నిలబెట్టడానికి నిధులు తగ్గిస్తారు; వినిమయ దృక్పథ, రుణ ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిలబెడతారు; దీంతో నిరంతరం పెరుగుతున్న వ్యాపార, బడ్జెట్ వ్యాపార లోటులను, అంతర్జాతీయ బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్‌నూ పూడ్చుతారు.

ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ మరింత ఘోరమైన ప్రతిష్టంభన, మాంద్యంలోకి వెళ్లిపోయి, ఫిలిప్పైన్స్ నుంచి చౌక ముడి పదార్థాలకు, చౌక అర్ధ తయారీ సరుకులకు, చౌక శ్రమకు డిమాండ్ తగ్గిపోతే, అంతర్జాతీయ రుణం బిగుసుకుపోతే, వినిమయ దృక్పథ, రుణ ఆధారిత దేశాన్ని నిలబెట్టడం కష్టతరమైతే అప్పుడు ఫిలిప్పైన్స్ ఏమవుతుంది?

మునుపెన్నటి కంటే హింసాత్మకంగా ఫిలిప్పైన్ సామాజిక అగ్నిశిఖ బద్దలవుతుంది. సామాజిక, ఆర్థిక, రాజకీయ సంక్షోభం తీవ్రతరం అవుతున్న కొద్దీ ప్రతీఘాతుక ప్రభుత్వం, పాలక వర్గాలూ మరింత దోపిడీ పీడకంగా తయారవుతాయి. దీని ఫలితంగా, విశాల ప్రజానీకం ప్రజాయుద్ధం ద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవ పంథాలో ప్రతిఘటించేందుకు ముందుకు వస్తారు.

# మహమ్మారి సామ్రాజ్యవాద వ్యవస్థ కొనసాగినంత కాలం కరోనా మహమ్మారులు, యుద్ధాలు కొనసాగుతూనే ఉంటాయి

## మానవాళి విధ్వంసక, పర్యావరణ విధ్వంసక, సమాజ-సాంస్కృతిక విధ్వంసక, మరణశయ్య పై ఉన్న పెట్టుబడిదారీ-సామ్రాజ్యవాద వ్యవస్థను నిర్మూలించాలి.

## దానిలో భాగంగా సామ్రాజ్యవాదుల దళారీ-ఫాసిస్టు మోడీ పాలనను అంతం చేయాలి.

## ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి అందరూ సమాయత్తం కావాలి.

కరోనా వైరస్ డిసెంబర్ 31, 2019 న చైనాలో ప్రబలిన విషయం మనకు తెలిసిందే. జనవరి 30న ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) దీని ప్రమాదం గురించి అన్ని దేశాల ప్రభుత్వాలను హెచ్చరించింది. మన దేశంలో మోడీ & కంపెనీ దాని గురించి పెద్దగా పట్టించుకోలేదు. తన యజమాని, ప్రపంచ టెర్రరిస్టు ట్రంపు (కంపు) ను ఇండియాకు ఆహ్వానించి అతని పాదసేవ చేయాలనే పథకంలో ఉన్నారు. 2020 ఫిబ్రవరిలో ట్రంపును ఆహ్వానించి, తమ బానిస ప్రవృత్తికి అనుగుణంగా వ్యవహరించారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని మొత్తం ట్రంపు సేవలో దింపారు. కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. జనవరి 30న డబ్ల్యూహెచ్ఓ హెచ్చరించిన తరువాత కేంద్ర ప్రభుత్వంగానీ, రాష్ట్ర ప్రభుత్వాలు గానీ వైరస్‌ను ఎదుర్కోనే చర్యలు చేపట్టలేదు. అత్యవసర ఆసుపత్రులు, అధికార యంత్రాంగాన్ని సిద్ధచేయడం, మాస్కులు, శానిటైజేసర్స్, పి.పి.ఇ కిట్స్, వెంటిలేటర్స్‌ను ఉత్పత్తి చేయించడం, ప్రత్యేక టీములను ఏర్పాటు చేయకుండా ట్రంపు పాదసేవలో మునిగిపోయారు.

ఇక మార్చి 24న ఆకస్మాత్తుగా లాక్‌డౌన్‌ను మోడీ ప్రకటించాడు. దాదాపు 25కోట్ల మంది వలస కార్మికులు కకావికలయ్యారు. చిన్న వ్యాపారులు, చిన్న దుకాణాదారులు, చేతివృత్తులవారు, పట్టణంలో పని చేసే చిన్నపాటి ఉద్యోగుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయి. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కార్యక్రమాలు అర్థాంతరంగా ఆగిపోయాయి. కూలీల, పేద, మధ్యతరగతి రైతుల మీద పిడుగు పడినట్లయింది.

ప్రజలకు అవసరమైన వైద్యరంగాన్ని మరియు ఇతర డిపార్ట్‌మెంట్‌లను రంగంలోకి దించకుండా, పోలీసు వ్యవస్థను రంగంలోకి దింపి తమ ఫాసిస్టు స్వభావాన్ని మరొక మారు రుజువు చేసుకున్నారు. ప్రజలను ఎక్కడికక్కడ నియంత్రించమని పోలీసు వ్యవస్థకు అధికారం ఇచ్చారు. దీనితో పోలీసులు ప్రజల మీద వీరంగం వేశారు. ఇప్పటికీ ఆ దృశాలు టివీల్లో సాక్ష్యాలుగా ఉన్నాయి.

లాక్‌డౌన్ కాలంలో వలస కార్మికులు చెప్పరాని బాధలు అనుభవించారు. ఆహారం లేదు, నీళ్ళు లేవు, ప్రయాణమై తమ గ్రామాలకు పోవాలంటే రవాణావ్యవస్థ బంద్ అయ్యింది. పనులు బంద్ అయ్యాయి. నిస్సహాయులైన వలస కార్మికులు తమ గ్రామాలకు కాలినడకన బయలుదేరిన వారిలో ప్రమాదాల్లో, తిండి, నీళ్ళు లేక ఎక్కువ మంది చనిపోయారు. దారులు తెలియక రైలు పట్టాల వెంట ప్రయాణం చేస్తూ, దారి మధ్యలోనే మహారాష్ట్ర రాష్ట్రంలో 20 మంది బీహార్ కూలీలు మరణించారు. ఇలా ప్రమాదాల్లో వందల మంది చనిపోయారు. మరొక ప్రక్క మోడీ 21 రోజులలో కరోనా మీద విజయం సాధిస్తామని, ఈ యుద్ధాన్ని గెలుస్తామని, చప్పట్లు కొట్టమని, శంఖువులు ఊదమని గారడీ చర్యలతో ఏకపాత్రాభినయం చేసాడు. వైద్య, ఆరోగ్య రంగాన్ని మొత్తాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పారు. ఇక ప్రజలకు వైద్యం లేదు, మందులు లేవు. కార్పోరేట్ ఆసుపత్రులల్లో ధనవంతులకు తప్ప పేదవారికి స్థానం లేదు.

మోడీ 2014-19లో తీసుకున్న డిమానిటైజేషన్, జిఎస్‌టిని అమలు చేయటం, ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పటం, బ్యాంకులలో పెరిగిపోయిన నిరర్థక ఆస్థులు మొదలగు సమస్యల వలన దేశ ఆర్థిక వ్యవస్థ దిగజారుడు మొదలై వేగమందుకున్నది. 2019 లో కూడా అవే చర్యలు వేగవంతమయ్యాయి. కార్మికులకు ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, కనీస సౌకర్యాలు రద్దు చేశాడు. కార్మికులకున్న కనీస హక్కులను కూడా రద్దు చేశాడు. నిరుద్యోగం పెరిగిపోయింది. డిమాండు పడిపోయి, వృద్ధిరేట్ మందగించింది. జిడిపి రేట్ కూడ తగ్గిపోయింది. తన టీమ్‌లో తను ఏరికోరి నియమించుకున్న పై స్థాయి అధికారులు కూడా (అరవింద్ పనగరియా, ఉర్జిత్ పటేల్) ప్రక్కకు తప్పుకున్నారు.

బ్యాంకింగ్ రంగంలో సంస్కరణల పేరిట 10 ప్రభుత్వరంగ బ్యాంకులను కలిపి 4 పెద్ద బ్యాంకులుగా తయారు చేసి విదేశీ ద్రవ్య పెట్టుబడిదారులకు అప్పగించి, దివాలా తీసిన కంపెనీలను, ప్రభుత్వరంగ సంస్థల ఆస్తులను చౌకగా తీసుకునే విధంగా ఎఆర్‌సిలకు అనుమతి ఇచ్చారు. (ఎస్సెట్ రీ కన్‌స్ట్రక్షన్ కంపెనీ) ఎఆర్‌సీ కంపెనీలో ఎక్కువగా విదేశీ పెట్టుబడి ఉంటుంది. ఈ విధంగా మోడీ ప్రభుత్వం కంపెనీల దివాలా చట్టంలో మార్పులు చేసి కార్పొరేట్‌లకు అనుకూల ఆర్థిక వ్యవస్థను వేగంగా మార్చుకుంటూ పోతున్నది. మరోవైపున దేశవ్యాప్తంగా దుర్మార్గమైన పద్ధతుల్లో ఫాసిజాన్ని మరింతగా పెంచుతున్నాడు.

2019, ఆగస్టు లో కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని రద్దుచేసి రాష్ట్రంలో లాక్‌డౌన్ విధించాడు. మోబైల్ సేవలు, ఇంటర్‌నెట్ సేవలు రద్దు

చేశాడు. 10 లక్షల మంది సైన్యాన్ని మోహారించాడు, వేలమందిని అరెస్టు చేశారు, కస్టడీ మరణాలు, టార్చర్‌లు నిరంతరం పెరుగుతున్నాయి. కశ్మీర్ లోకి ఎవ్వరని పోనివ్వకుండ కట్టుదిట్టం చేశారు. కశ్మీర్‌ను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పాలనే పథకంలో భాగంగా అమలు చేస్తున్నారు. కశ్మీర్‌లో మానవహక్కుల హననం భారీ స్థాయిలో జరిగిందని ఐక్యరాజ్యసమితి కమిటి కూడా చెప్పింది.

దేశంలో జవహార్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ విద్యార్థుల, అధ్యాపకులపై దాడులు చేశారు. తిరిగి వీరి మీదనే కేసులు పెట్టారు. అంతకు ముందు విద్యార్థుల హాస్టల్ ఫీజులు, ఇతర ఫీజులు విపరీతంగా పెంచారు. అమిత్ షా (తలారి-2) స్వయంగా విశ్వవిద్యాలయాల మీద దాడులు చేయించి, పోలీస్ క్యాంపులుగా మార్చాడు. జామియా, జెఎన్‌యు, అలీఘడ్ ముస్లీం యూనివర్సిటీ, జాదవ్‌పూర్ యూనివర్సిటీ, హైదరాబాద్ యూనివర్సిటీ, పూనాఫీలిం ఇన్‌స్టూట్, సైన్సు, పరిశోధన సంస్థలన్నీ ఇంటలిజెన్స్ పోలీస్ కంట్రోల్ లోకి పోయాయి. విద్యార్థి, యువతరంపై దాడిని తీవ్రతరం చేశారు. ఎందరో విద్యార్థులను మాయం చేశారు. విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు చేసి నూతన విద్యా విధానం పేరిట మతమౌఢ్యాన్ని, కార్పొరేట్ భక్తిని పెంచే విధానాలను ప్రవేశపెట్టబోతున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో ఉన్న వ్యక్తులను ఏరికోరి యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్లుగా నియమిస్తున్నారు. అసలు యుజిసి హెూం మంత్రిత్వశాఖ కంట్రోల్‌లో నడుస్తున్నది.

దీనికంటే ముందు ప్రశ్నించే గొంతులను లేకుండా చేయాలనే ఉద్దేశంతో విప్లవ కవి వరవరరావు, సాయిబాబా, సుధాభరద్వాజ్, ఆనంద్ తేలు తుంబ్డే, వెర్‌నోన్ గొంజాల్వేస్, సుధీర్ దావ్లే, షోమా సేన్, గౌతమ్ నవలఖా లాంటి వాళ్ళను 12 మందిని అరెస్టు చేసి జైళ్ళో పెట్టారు. వారి మీద పెట్టిన కేసులకు ఆధారాలు లేవు. ఏ చట్టం ప్రకారం చూసిన వారి మీద కట్టుకథల కేసులే గానీ అవి కోర్టుల్లో నిలువజాలవని మీడియాలో తేలిపోయింది. విచారణ చేయటానికి ధైర్యం లేక అలాగే జైళ్ళలో కొనసాగిస్తున్నారు.

దివాళా తీసిన ఆర్థికవ్యవస్థ, విద్యార్థుల ఆగ్రహం, కార్మికుల ఆగ్రహం, రైతాంగం నిరసనలు, ఉద్యోగుల ఆదోళనల మధ్య సిఎఎ, యన్ఆర్‌సి చట్టాల రూపకల్పనతో దేశ వ్యాప్తంగా నిరసనలు పెల్లుబికాయి. ముందు అస్సాంలో, తదుపరి ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, హైదరాబాద్, బెంగుళూర్, చెన్నై, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ్‌బంగ్, కేరళ, తమిళనాడు లతో పాటు దేశవ్యాప్తంగా ఉద్యమం వ్యాపించింది. దీనిలో ముస్లింలు, హిందువులు, దళితులు, ఆదివాసీలు, కర్షకులు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు అందరూ పాల్గొన్నారు. ఏప్రిల్ నెలలో మరో పెద్ద దేశవ్యాప్త ఉద్యమానికి తయారుగా ఉన్న సమయంలో ఫాసిస్టు లాక్‌డౌన్‌ను ప్రభుత్వం తెచ్చింది. దీని వలన ప్రజలల్లో ఇంకా ఆగ్రహావేశాలు పెరిగిపోతున్నాయి.

**లాక్‌డౌన్ నిర్బంధ చర్యలు**

కరోనా వైరస్ పేరుతో అన్ని దేశాల ఫాసిస్టు పాలకులు లాక్‌డౌన్‌ను ప్రకటించారు. క్యూబా, దక్షిణ్ కొరియా వంటి దేశాలలో ఇటువంటి పద్ధతులు అనుసరించలేదు. ఈ దేశాల్లో కరోనా వైరస్ ప్రమాదంపై ప్రజలల్లో అవగాహన కల్గిస్తూ, కాంటాక్టు ట్రేసింగ్, టెస్టింగ్, ట్రీట్‌మెంట్ పద్ధతుల ద్వారా చాలా వరకు వైరస్‌ను అరికట్టారు. వియత్నాంలో వైరస్‌ను కట్టడి చేశారని తెలుస్తుంది. పాలకులు దేశ సంపదను కార్పోరేట్‌లకు దోచిపెట్టినా, ప్రజలు నిశ్శబ్దంగా ఎవరి ఇళ్ళలో వారే ఉండాలని లాక్‌డౌన్ అంతర్గత ఉద్దేశ్యం. లాక్‌డౌన్ అనగా ఫాసిస్టు నిర్బంధమని మొత్తం ప్రపంచవ్యాప్తంగా ప్రజలు గ్రహించడం మొదలుపెట్టారు. లాక్‌డౌన్‌లకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు మొదలయ్యాయి. బల్గేరియా, బ్రెజిల్, వెనెజులా, స్పెయిన్, ఫ్రాన్స్, అమెరికా, బెల్‌గ్రేడ్‌లో కూడ లాక్‌డౌన్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు. లాక్‌డౌన్ అంటే ఫాసిస్టు నిర్బంధమని అందరూ అర్థం చేసుకున్నారు.

ఒక వైపున ప్రజలు కరోనా వైరస్ భయంతోనూ, లాక్‌డౌన్‌లో వచ్చిన కష్టాలతో సతమవుతూ ఉండగా మోడీ ప్రభుత్వం కరోనా నివారణ కోసం వైద్య చర్యలు, ప్రజల కష్టాలకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వకుండా, గతంలో పోరాటాలు చేసిన ఫలితంగా ఏర్పడిన చట్టాలతో పాటు 1500 పైగా చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసింది. ఈ చట్టాలు కార్పొరేట్ల లాభాలకు ఇబ్బందిగా ఉన్నాయట! వీటిలో కొన్ని కార్మిక చట్టాలు, సంక్షేమ చట్టాలు, పర్యావరణ చట్టాలు, విద్యా వ్యవస్థకు సంబంధించినవి ఉన్నాయి. కార్మిక చట్టాలను మరల మార్పులు చేస్తూ ఆర్డినెన్సులు తెచ్చారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా, గుజరాత్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఈ చట్టాలను అమలు జరపటానికి పూనుకున్నారు. కార్మికుల యూనియన్ల రద్దు, పనిగంటలు 8 నుండి 12 గంటలకు పెంచారు. విరామ సమయం లేకుండా చేశారు. కనీస వేతనాల విషయాన్ని పక్కకు పెట్టారు. ఓవర్‌టైమ్ పని చేసినా వేతనం లేదు. ఫ్యాక్టరీలలో లెట్రిన్ వసతులు, క్యాంటీన్, మంచి నీటి వసతులు వంటి కనీస అవసరాలు తీర్చుకునే వెసులుబాటు కూడా యాజయాన్యాల దయదాక్షిణ్యాలకు వదిలి వేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక వర్గాలపై ఫాసిస్టు పద్ధతులల్లో దోపిడీ, అణచివేత పద్ధతులు అనుసరిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం బడా ఆర్థిక సంస్థల మీద పన్నులువేసి ఆదాయాన్ని సమకూర్చుకోకుండా ఉద్యోగుల జీతాలను నిర్బంధంగా కోత విధించారు. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలలో నిస్సిగ్గుగా సారా, బ్రాందీలను అమ్మి ఆదాయాన్ని సమకూర్చుకున్నాయి. మిగతా రాష్ట్రాలు కూడా ఇదే బాట పట్టాయి.

మోడీ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యాపారం ప్రతి దానిని ఆన్‌లైన్ ద్వారా పొందాలని మాట్లాడుతున్నది. ఆన్‌లైన్ విద్య ద్వారా పేద సెక్షన్లు విద్యకు దూరం అవుతారు. విద్యార్థులను ఆన్‌లైన్ ద్వారా రిమోట్ కంట్రోలు చేస్తారు. విద్యార్థులు సమాజం నుండి మరింత దూరం

జరిగి మరమనుషుల లాగా తయారవుతారు. మరో వైపున టెక్నాలజీ కార్పొరేట్ కంపెనీలు తమ దోపిడిని, సంపదను పెంచుకుంటాయి. 4వ పారిశ్రామిక విప్లవం పేరుతో కృత్రిమ మేధా, ఇంటర్‌నెట్ అప్ థింగ్స్, క్లావుడ్ కంప్యూటరింగ్ మొదలగు వాటి ద్వారా సమాజం ఉన్నత వర్గాల చేతిలో సంపదను, టెక్నాలజీని పెట్టే పథకం మోదీ ప్రభుత్వం పన్నింది. మోడీ విధానాల వలన మన దేశంలో అంబానీ, అదానీ వంటి వారికి బిలియన్ల కొద్ది ఆదాయాలు పెరిగిపోతున్నాయి. దేశంలో ఒక శాతం మంది వద్ద ఉన్న సంపద 70% మంది వద్ద సంపద కన్న 4 రెట్లు ఎక్కువ ఉన్నదని అనేక నివేదికలు వెల్లడించాయి.

ప్రజల మీద మరింత నిఘాను పెంచడానికి కొత్తగా ఇంటలిజెన్స్ గిడ్డను ఏర్పాటు చేస్తున్నారు. దీన్ని 10 కేంద్ర ఇంటలిజెన్స్ సంస్థలను కలిపి ఏర్పాటు చేస్తారు. ఈ సంస్థ కోసం రూ. 2800 కోట్ల డబ్బును కేటాయించారు. దీనిలో కేంద్ర ఇంటలిజెన్స్, ఆర్.ఎ.డబ్ల్యూ, ఎన్‌టిఆర్‌ఓ, ఎన్ఐఎ మొదలగు సంస్థలు ఉంటాయి. టెలికాం, టాక్స్‌రికార్డులు, బ్యాంక్, ఇమ్మిగ్రేషన్‌ల నుండి సమాచారాన్ని, స్థానిక పోలీస్ స్టేషన్‌ల నుండి యఫ్ఐఆర్‌లను సేకరిస్తారు. మొత్తం ప్రజల ఆలోచనలను, కదలికలను నిత్యం నిఘా వేసి ఉంటారు. దేశద్రోహ ఆయుధాన్ని ఉపయోగించి ఎవరినైన అరెస్టు చేసి జైల్లో పెట్టవచ్చు, ఎన్‌కౌంటర్ పేరుతో హత్య చేయవచ్చు.

పోలీస్ వ్యవస్థలో అజిత్ దోవల్, విజయ్ కుమార్ వంటి దుర్మార్గులైన పోలీసు అధికారులను రోల్‌మోడల్‌గా చూపి వారి బాటలో నడవమంటున్నారు. కశ్మీర్ డిజిపి, ఢిల్లీ పోలీస్ కమీషనర్, ఉత్తరపదేశ్ డిజిపిలు ఇదే విధంగా తయారయ్యారు. ఉత్తరప్రదేశ్‌లో 2 సంవత్సరాల కాలంలో 1000 ఎన్‌కౌంటర్లు జరిగాయంటే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఛత్తీస్‌ఘఢ్‌లో బస్తర్ ఐజి సుందరాజ్ మరియు జిల్లా పోలీస్ ఎస్‌పిలు తామేమి తక్కువ కాదని ప్రజల మీద దారుణ మారణ కాండను జరుపుతున్నారు.

సమాచార చట్టాన్ని పనికి రాకుండ చేశారు. ఉపా చట్టాన్ని మరింత కౄరంగా తయారు చేశారు. యన్ఐఎకు మరిన్నీ అధికారాలు ఇచ్చారు. ఎవరినైనా టెర్రరిస్టుగా ప్రకటించి వారి ఆస్తులను జప్తు చేయవచ్చు. రూ. 25000 కోట్లు ఎగనామం పెట్టి దేశం నుండి వెళ్ళిపోయి ఇంగ్లాండ్‌లో రాజభోగాలు అనుభవిస్తున్న విజయమాల్యాను కానీ, రూ. 16000 కోట్లు మోసం చేసిన నీరవ్‌మోడీని ఇంత వరకు మన దేశం తేలేకపోయారు. మోడీ, అమిత్ షా ఇద్దరికి ఈ ప్రశ్నను వేస్తే గుడ్లు మిటకరించి చూస్తున్నారు.

సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీలు కార్పొరేట్ కంపెనీలల్లో వాటాదారులయ్యారు. దోపిడి పాలకవర్గంలో కలిసి పోయారు. కోర్టులు అన్యాయ కోర్టులుగా మారిపోయాయి. మోడీ ఏది చెబితే అది చేసే విధంగా తయారయ్యాయి. విధి నిర్వహణలో కొంత వ్యక్తిత్వాన్ని ప్రదర్శించిన వారిని, విమర్శించిన వారిని, పై స్థాయి అధికారులను 100 మందికి పైగా సర్వీస్ నుండి బిజెపి ప్రభుత్వం తొలగించింది. గుజరాత్ మారణ కాండలో మోడీ పాత్రను బహిరంగ పరిచినందుకు పోలీస్ ఐజి సంజీవ్‌భట్టు మీద పాతకేసులను తిరగదోడి కోర్టు ద్వారా యావజ్జీవ శిక్షను వేయించిన నరరూప రాక్షసులు మోడీ, అమిత్ షాలు. ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం విషయంలో సుప్రీం కోర్టు బాధ్యత రహితంగా ప్రవర్తించినందుకు ప్రముఖ లాయర్ ప్రశాంత్ భూషన్ విమర్శించాడు. దీని మీద సుప్రీం కోర్టు జడ్జీ అరుణ్ మిశ్రా ఆగ్రహం వ్యక్తం చేసి కోర్టు ధిక్కార నేరం క్రింద శిక్షిస్తానని బెదిరించాడు. ఇంత పనికి మాలిన విధంగా కోర్టులు తయారయ్యాయి.

**ఆత్మ నిర్భర్ భారత్ ఆర్థిక ప్యాకేజ్ బండారం**

ఇక ఆర్థిక సంస్కరణల విషయంలో 339 ప్రభుత్వ రంగసంస్థలను ప్రైవేటైజేషన్ చేస్తామని, ప్యాకేజీలో భాగంగా ఆర్థిక మంత్రి చెప్పింది. గత సంవత్సరం ప్రభుత్వ రంగసంస్థలతో పాటు కొన్ని సంస్థలు రూ. 75 లక్షల కోట్ల లాభాన్ని తెచ్చాయి. స్టీల్ రంగం, పెట్రోలియం, గ్యాస్, విద్యుత్, మైనింగ్, రక్షణ, ఎలక్ట్రిసిటి రంగాలలోని సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తామని చెబుతున్నారు.

రక్షణ రంగంలో యఫ్‌డిఐని 74% పెంచుతున్నట్లు మంత్రి చెప్పింది. ఈ రంగాన్ని కార్పొరేటీకరణ చేస్తామని చెప్పింది. ఆయుధాల ఉత్పత్తి, పరిశోధన మొదలగు పరిశ్రమలు విదేశీ ద్రవ్య పెట్టుబడిదారుల చేతుల్లోకి పోతాయి.

బిపిసియల్ సంస్థ 2018-19 నాటికి రూ. 3.39 లక్ష కోట్ల టర్నోవరు సాధించింది. రూ. 50,576 కోట్ల లాభం సంపాదించింది. 12,000 మంది పర్మినెంట్ కార్మికులు, 20,000 మంది కాంట్రాక్టు కార్మికులు ఉన్నారు. దీనిలోకి అరామ్‌కో (సౌది అరేబియా కంపెనీ), రాస్‌నెక్ట్ (రష్యా కంపెనీ) ఇఎక్స్‌యమ్ మోబైల్ (అమెరికా) కంపెనీలు వస్తున్నాయి. వారితో పాటు దేశీయ దళారీ కంపెనీ "రిలయన్స్" వస్తుంది. 52.96% వాటాలను ఈ కంపెనీలకు ఇచ్చి మొత్తం మేనేజ్‌మెంట్‌ను కూడ వారికే అప్పజెబుతారట. కార్మికులను బయటకు నెట్టెందుకు యంత్రాలు వస్తాయి. బయటి నుండి అధిక నైపుణ్యం కలిగిన వారితో ఉత్పత్తి చేశారు. సెల్ఫ్-రిలయన్స్ ఇండియాలో రిలియన్స్ కంపెనీ మాత్రమే మిగులుతుంది.

109 రైళ్ళను ప్రైవేట్ ఆపరేటర్‌లకు ఇవ్వాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్‌లో మెట్రోరైలును కేసీఆర్ ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి విపరీతంగా చార్జీలను పెంచింది. రైల్వే రంగం లక్షల మందికి ఉపాధి కల్పిస్తుంది. ప్రైవేట్ రంగంకు మారిపోతే లక్షలాది మంది నిరుద్యోగులవుతారు. ప్రస్తుతం 15 లక్షల మంది ఉద్యోగులతో రైల్వే వ్యవస్థ కొనసాగుతోంది.

41 కోల్ బ్లాక్‌లను ప్రైవేటు కార్పోరేట్స్‌కు అప్పగించాలని ప్రతిపాదించింది. దీనితో కొన్ని వేలమంది ఉద్యోగాలు కొల్పోతారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 3 రోజుల సమ్మె జరిపి కార్మికవర్గం తమ నిరసనను తెలిపింది.

ఎన్విరాల్‌మెంట్ ఇంపాక్టు ఎసెస్‌మెంట్ – 2020ను గవర్నమెంటు ఆమోదించింది. దీని ద్వారా ఎటువంటి పర్యావరణ అనుమతులు అవసరం లేకుండానే పరిశ్రమలు స్థాపించవచ్చు. పర్యావరణాన్ని మరింత విధ్వంసం చేసే విధంగా మోడీ ప్రభుత్వం పథకం పన్నింది.

ఐ.ఎల్.ఓ లెక్కల ప్రకారం ఇండియాలో 40 కోట్ల మంది (ఇన్‌ఫార్మల్) అనియమిత రంగంలో పని చేస్తున్నారు. ప్రధానంగా వీరి మీద లాక్‌డౌన్ ప్రభావం పడి, కష్టాలు మరిన్ని పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పెట్రోల్, డిజిల్ ధరలను ప్రభుత్వం పెంచింది. అంతర్జాతీయ స్థాయిలో బ్యారల్ 25 డాలర్లకు పడిపోయిన స్థితిలో మనదేశంలో కేంద్రం వాటి సుంకాలు పెంచి, ప్రజల మీద భారం వేసింది.

ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ యోజన పేరుతో ఆర్భాటంగా లక్ష 92 వేల కోట్ల రూపాయలు ప్రకటించింది. దీనిలో ఇంతకు ముందే బడ్జెట్‌లో గ్రామీణ రోజుగార్ యోజన క్రింద ప్రకటించినవి కలిపి చెప్పారు. ప్రధాన మంత్రి కిసాన్ యోజన క్రింద చెల్లించాల్సినవి రూ. 97,000 కోట్లు. ఇవి కూడా ముందే బడ్జెట్‌లో ప్రకటించినవి కలిపి చెప్పుకున్నారు. వాస్తవంగా ప్రకటించింది రూ. 73,000 కోట్లు మాత్రమే. ఇది కూడ ఎంతవరకు అమలు అవుతుందో మనకు తెలిసిందే. ఇది జిడిపిలో 0.6% మాత్రమే. ఇవి కూడ నేరుగా ప్రజల చేతుల్లోకి పోవు. బ్యాంకుల వద్ద జమచేస్తున్నారు.

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపార, వాణిజ్య (యమ్ఎస్ఇయమ్ఎస్) సంస్థలకు రూ. 5,94,000 కోట్లు ప్రకటించింది. అసలు వాస్తవంగా రూ. 25,000 కోట్లే ప్రకటించినట్లు. ఇవి కూడ బ్యాంకుల వద్దనే జమచేస్తారు. బ్యాంకులు చిన్న వ్యాపారస్థులకు రుణాలు ఇవ్వడంలో ఎలాంటి కఠిన పద్ధతులు అమలు చేశాయో అందరికి తెలిసిందే. ప్రభుత్వం వీటికి గ్యారెంటీ లేకుండా రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం చేసిన నిర్ణయంలో కూడ అనేక అవకతవకలు ఉన్నాయి. కాబట్టి ఈ రంగంలో రుణాలు లభించడం అంత సులువేమి కాదు. అందుకని ఇటువంటి వ్యాపార వర్గాలకు వడ్డీ లేని రుణాలను, జిఎస్‌టిని ఒక సంవత్సరం వరకు వాయిదా వేస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

గ్రామీణ రోజుగార్ పథకం కోసం అదనంగా రూ. 40,000 వేల కోట్లు కేటాయించామని ఆర్భాటం చేశారు. ఇది కూడ రాష్ట్ర ప్రభుత్వాల మీద, బడ్జెట్‌లో ప్రకటింటే దాని మీద ఆధారపడి ఉంటుంది.

ద్రవ్య సరఫరా కోసం రూ. 5,70,000 కోట్లు విడుదల చేస్తామని ఆర్భాటం చేశారు. ఇది కూడ పచ్చి అబద్ధం. వివిధ పథకాల క్రింద మొత్తం కలిపి 20 లక్షల కోట్ల రూపాయాలని, ఇది జి.డి.పి లో 10% ఉంటుందని మోడీ, నిర్మల కలిసి పచ్చి అబద్దాలు చెప్పారు. వాస్తవంగా ఈ సందర్భంగా ప్రకటించినది రూ. 1,81,000 కోట్లు మాత్రమే.

గత బడ్జెట్‌లో ప్రకటించినవి, ఆర్.బి.ఐ ప్రకటించినవి, కొన్ని పాత పథకాలను కలిపి రూ. 20 లక్షల కోట్లు అని ప్రచారం చేసుకుంటున్నారు. ప్రచారం చేయడంలో మోడీకి ప్రపంచంలో మొదటి స్థానం ఇవ్వవచ్చు. దీనికి కూడ ఒక నోబెల్ ప్రైజు ప్రకటిస్తే గనుక, సామ్రాజ్యవాదులకు తను చేస్తున్న సేవలకు మోడీకే ఈ నోబెల్ ప్రైజ్ దొరకడం ఖాయం.

రోజుకొక్క పథకం, పూటకొక్క నినాదంతో ప్రచారం చేసుకుంటున్న మోడీ అండ్ కంపెనీకి చెందినవి రెండే పథకాలు. ఒక్కటి కార్పొరేట్ కళ్యాణ్ యోజన, రెండవది ఆత్మ నిర్భర్ భారత్‌లో కూడ అంబానీ, అదానీ నిర్భర్ భారత్ మాత్రమే ఉంటుంది. అంబానీ మరియు ఇతర దేశీయ దళారీ కంపెనీలకు, విదేశీ సామ్రాజ్యవాద కంపెనీలకు మాత్రమే లాభాలు ఉంటాయి. పథకాలు, నినాదాలతో మోడీ ప్రజలను నిత్యం పక్కదారి పట్టిస్తున్నాడు.

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న లోతైన సంక్షోభం - ఫాసిజం, యుద్ధం**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పెట్టుబడిదారీ మొదటి దశలో ఉన్నప్పుడు సమాజానికి కొద్ది మేరకు ఉపయోగపడింది. తరువాత యంత్రాలు, టెక్నాలజీ రావటంతో ఉత్పత్తి పెరిగింది. లాభాపేక్ష వలన పెట్టుబడి రోజు రోజుకు కార్మికుల అదనపు విలువ దోచుకుని సంపదను విపరీతంగా పెంచుకున్నది. పెట్టుబడిదారీ దేశాలైన బ్రిటన్, జపాన్, ఫ్రాన్స్ వగైరాలు ఇండియా, చైనా వంటి వెనుకబడిన దేశాలను ఆక్రమించి వనరులను, సంపదను దోచుకున్నారు.

పెట్టుబడిదారీ విధానం నిరుద్యోగాన్ని పెంచడం వలన ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి, సాధించిన ఉత్పత్తిని అమ్ముకోలేని పరిస్థితి వచ్చింది. ఆర్థిక సంక్షోభాలు వచ్చాయి. మార్క్స్, ఎంగెల్స్‌లు పెట్టుబడిదారీ విధానానికి కాలం చెల్లిందని, యంత్రాల ద్వారా లాభం రాదని, కార్మికుల శ్రమశక్తిని అనేక రూపాల ద్వారా దోచుకోవడం వలన మాత్రమే పెట్టుబడిదారులకు లాభాలు వస్తాయని, అందువలన కార్మిక వర్గం ఐక్యమై సాయుధంగా పెట్టుబడిదారీ వర్గాన్ని కూలదోసి రాజ్యాధికారాన్ని చేపట్టి సోషలిస్టు సమాజంగా మార్చాలని పిలుపునిచ్చారు.

పెట్టుబడిదారీ విధానంలో సంక్షోభాలు పరిష్కారం కాలేదు. స్వేచ్ఛాయుత పెట్టుబడిదారీ విధానం గుత్తపెట్టుబడి-సామ్రాజ్యవాదంగా మారి, బహుళజాతి సంస్థలు, సామ్రాజ్యవాద సంస్థల రూపంలో ముందుకు వచ్చింది. అయినా వారి మధ్య వైరుధ్యాలు పరిష్కారం కాకపోగా, మరింత పెరిగిపోయి ప్రపంచ యుద్ధాల ద్వారా తాత్కాలికంగా పరిష్కరించుకొని, ఆర్థిక వ్యవస్థలో తాత్కాలిక స్థిరత్వాన్ని సాధించారు. 1970ల నుండి మరల ప్రపంచ పెట్టుబడి ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలోకి పోయింది.

ద్రవ్యపెట్టుబడిదారులు ఉత్పత్తి నుండి విరమించుకొని, డబ్బుకు డబ్బును పోగుచేసుకుంటున్నారు. పెట్టుబడిదారీ మొదటి దశలో డబ్బు-సరుకు-డబ్బు[1]గా ఉండేది. ఇప్పుడు సమీకరణం డబ్బు-డబ్బు' గా మారింది.

1970ల తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వాస్తవమైన వృద్ధి జరగలేదు. ఆర్థిక ప్రతిష్టంభన, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోవడం వంటి సమస్యల వలన సమాజంలో అన్ని రంగాలలో సంక్షోభం వచ్చింది. ఆర్థిక సంక్షోభాలు, ద్రవ్య సంక్షోభాలు, రాజకీయ సంక్షోభాలు, సాంస్కృతిక సంక్షోభాలు, పర్యావరణ సంక్షోభాలు, సామాజిక సంక్షోభాల రూపంలో వ్యక్తం అవుతున్నాయి.

పెట్టుబడిదారీ విధానం నిరంతరం విస్తృతం అవుతూ ఉండాలి. నిలకడగా ఉంటే అది ఉనికిని కోల్పోతుంది. ఎందుకంటే ప్రతిక్షణం దానికి లాభాలు కావాలి. ప్రపంచీకరణలో భాగంగా అన్నీ దేశాలలో ఈ దోపిడీ పద్ధతులు తీసుకువచ్చారు. అభివృద్ధి పేరుతో ఈ విధానాలను అమలు జరుపుతున్నారు. దీనితో కార్మికుల అదనపు విలువ దోపిడీతో పాటు, ప్రకృతి విధ్వంసం వలన భూమిపై వేడి పెరుగుతూ ఉంది. నీరు కాలుష్యం అయిపోతున్నది. భూమి మీద మానవాళి ఉనికికే ప్రమాదం వచ్చిందని ఎందరో శాస్త్రవేత్తలు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకనాడు పెట్టుబడిదారీ విధానాన్ని సమర్థించిన ఆర్థికవేత్తలు, సైంటిస్టులు, ప్రముఖులు ఈ పెట్టుబడిదారీ విధానం ఇంకెంత మాత్రం పనికిరాదని అంటున్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేస్తున్నారు.

సంక్షిప్తంగా, కోవిడ్-19 సంక్షోభం ఫలానా సమయానికే వస్తోందని చెప్పలేక పోయినప్పటికీ, అది బాహ్యశక్తిగా గానీ, ఊహించలేని అరుదైన సంఘటన గాని కాదు. చారిత్రకంగా ఎన్నడులేని విధంగా తక్కువ వడ్డీరేట్ల పై విస్తరించడం, కొద్దిమంది చేతుల్లో అసాధారణంగా సంపద ప్రోగుపడడం, పెద్ద మొత్తం అప్పులు, తక్కిన ప్రపంచంలో పెట్టుబడులు వట్టిపోవటం (Drained), ద్రవ్య పెట్టుబడి స్పెక్యులేషన్ పై ఆధారపడి ఈ రోజు పెట్టుబడిదారీ విధానం ఉత్పత్తి, మదుపుల్లో మాంద్యాన్నీ ఎదుర్కొంటున్నది. సంపద, ఆదాయాల్లో అసమానతలు చరిత్రలో లేని స్థాయికి పెరిగిపోయాయి. ప్రపంచ పర్యావరణాన్ని దెబ్బతీసి మనిషి జీవించడానికి భూమి ఎంత మాత్రం అనువైన స్థలంగా లేకుండా చేయడం జరుగుచున్నది. ప్రపంచ గుత్త పెట్టుబడిదారీ, ద్రవ్య వ్యవస్థ నూతన మహామ్మారి రోగాలను అంటించే ప్రధాన వాహకంగా తయారైంది. నయావలసవాదం, నయాఫాసిజం రూపంలో ప్రభుత్వాలు పెద్ద ఎత్తున నిర్భంధాన్ని అమలు చేస్తున్నాయి.

ఈ సంక్షోభ కాలంలో ప్రపంచ ఆర్థిక వృద్ధిరేటు, అప్పులు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ప్రపంచ ఆర్థిక వృద్ధి 28 ట్రిలియన్‌ల డాలర్లు. ప్రపంచ అప్పులు 84 ట్రిలియన్‌ల డాలర్లకు పెరిగాయి. 2020లో అప్పులు 257 ట్రిలియన్ డాలర్లకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ఇది ప్రపంచ జిడిపిలో 322% శాతంగా ఉండబోతున్నది.

గత సంవత్సరం ప్రపంచ జిడిపి వృద్ధిరేటు, దానికి ముందు సంవత్సరం జిడిపి వృద్ధిరేటు 3.6 శాతం కంటే మందగించి, కేవలం 2.9 శాతంగా నమోదు అయింది. అమెరికా వృద్ధిరేటు 2.3 శాతం, బ్రిటన్, ఫ్రాన్స్‌లు 1.3 శాతం, జపాన్ 1 శాతం, జర్మనీ కేవలం 0.5 శాతం మాత్రమే, చైనా జిడిపి వృద్ధిరేటు 6.1 శాతం అయినప్పటికీ అది 1990ల నాటి నుండి పెరుగుదలతో పోలిస్తే చాల నెమ్మదించింది. ఇలా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ లోతైన సంక్షోభంలో చిక్కుకొని పోయింది.

మన దేశంలో జిడిపి వృద్ధి రేటు 2018-19 మొదటి త్రైమాసికంలో 7 శాతం కాగా, 2019-20 మూడవ త్రైమాసికంలో 4.1 శాతం మాత్రమే నమోదు అయింది. అంటే వరుస ఏడు త్రైమాసికాల్లో వృద్ధిరేటు తక్కువ నమోదు అవుతూ 7.1 శాతం నుండి 4.1 శాతానికి దిగజారి ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి నెట్టబడింది.

2020 ఏప్రిల్ నుండి దేశంలో లాక్‌డౌన్ అమల్లోకి వచ్చిన తరువాత వృద్ధిరేటు 1 శాతానికి తక్కువగా నమోదు అయింది. ప్రస్తుతం లాక్‌డౌన్‌లు ఎత్తివేసి ఆర్థిక వృద్ధిరేటును పెంచాలని చేస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు ప్రజలపై తీవ్ర దోపిడి, అణచివేతలకు దారి తీస్తున్నాయి.

కరోనా సంక్షోభాన్ని కూడ అవకాశాలుగా మలుచుకోవాలని, ఇతర దేశాలలో ఉన్న అననుకూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవాలని మోడీ మరియు అతని బృందం ఆర్భాటం చేస్తున్నారు. దీని వలన ప్రజలకు ఉపయోగం ఏమిలేదు. దేశంలోని కార్పొరేట్ కంపెనీలకు, విదేశీ సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలకు మాత్రమే వీరు చెప్పే అవకాశాలు ఉపయోగపడతాయి. అయితే అమెరికా, ఇండియా తోడు దొంగలుగా చైనాలో గల అమెరికా పెట్టుబడులను భారత దేశానికి తరలించాలనే కాంక్ష నెరవేరడం అంత సులువు కాదు. గతంలో పెట్టుబడులను వియత్నాంకు తరలించాలనే ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఎందుకంటే చైనాలో ఉత్పత్తికి అవసరమైన ముడి సరుకులు లభ్యత ఎక్కువ మరియు తక్కువ ఖర్చుతో వాటిని ప్రసెస్ చేసి ఎగుమతి చేస్తున్నారు. దాని వలన ఉత్పత్తి ఖర్చు తక్కువగా ఉంటున్నది. ఇండియాలో, వియత్నాంలలో ముడి సరుకులు ఆ స్థాయిలో దొరకవు. ఇండియాలో ముడిసరుకులను ప్రాసెస్ చేసే టెక్నాలజీ నాసి రకమైనది మరియు ఉత్పతి ధర ఎక్కువగా ఉంటుంది. విదేశీ కంపెనీలు కోరుకున్నట్లుగా నైపుణ్య కార్మికుల లభ్యత అంతగా లేకపోవటం, నాసి రకమైన ఇన్ఫ్రా స్ట్రాచర్ కలిగి ఉండటం, వంటి సమస్యల వలన చైనాలో ఉన్న విదేశీ కంపెనీలు ఇండియాకు వచ్చి వస్తూత్పత్తి రంగంలో ప్లాంట్‌లు నెలకొల్పటం జరగదని దళారీ బూర్జువా కంపెనీల యజమానులే ఒప్పుకుంటున్నారు. ఇండియాలోకి వచ్చే విదేశీ పెట్టుబడులన్ని షేర్ మార్కెట్ (యఫ్ఐఐ) లోకే వస్తున్నాయి తప్ప వస్తూత్పత్తి రంగంలోకి రావటం లేదు. పెట్టుబడులు తరలిరావడం కష్ట సాధ్యం. మోడీ ఇచ్చిన ఆత్మనిర్భర్, మేకిన్ ఇండియా నినాదాలు వాస్తవ రూపం ధరించవు.

ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాద దేశాలలో ఈ కరోనా కాలంలో లాక్‌డౌన్ల వలన జిడిపిల్లో నెగటీవ్ వృద్ధిరేట్లు కొనసాగుతున్నాయి. ఆర్థిక సంక్షోభాన్ని నూతన టెక్నాలజీ, యుద్ధాలు, కార్మికవర్గం పై ఆర్థిక భారాన్ని మోపడం ద్వారా పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. అందుకు ప్రపంచ వ్యాప్తంగా ఫాసిజాన్ని అమలు చేయడానికి పాలక వర్గాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

నేడు సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలు తీవ్రతరం అవుతున్నాయి. అమెరికా సామ్రాజ్యవాద శిబిరానికి నాయకుడుగా ఉంటూ టెర్రరిజంను అణచివేస్తామనే పేరుతో, లేని శత్రువును సృష్టించి అనేక దేశాల మీద యుద్ధం చేసింది. దేశాల మధ్య ఘర్షణలు సృష్టించి ఆయుధాలు అమ్ముకోవడం చేసింది. ఆయుధాల ఉత్పత్తిలోనూ, అమ్మడంలోనూ అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్‌లు ముందున్నాయి. ప్రపంచ దేశాల రక్షణ బడ్జెట్‌లు గత పది సంవత్సరాల్లో అత్యధికంగా 4.2 శాతంకు పెరిగాయి.

నేడు అమెరికా, చైనాల మధ్య వ్యాపారంలో మదుపులు పెట్టడం, టెక్నాలజీ, అధిపత్య ప్రాంతాల కోసం మరియు రాజకీయ పలుకుబడి వంటి విషయాలలో పోటీ జరుగుతున్నది. చైనా కూడ అమెరికా లాగానే వ్యాపార మిగులును సంపాదించి అనేక దేశాలకు అప్పులు ఇచ్చింది.

2020 ఫిబ్రవరి 26, నాటికి హార్వర్డు బిజినెస్ రివ్యూ ప్రకారం చైనా 150 దేశాలకు 1.5 ట్రిలియన్ డాలర్లను ఆఫ్రికా దేశాలకు, లాటిన్ అమెరికా దేశాలకు అప్పులు ఇచ్చింది. ఆ దేశాల నుండి చౌకగా ముడి పదార్థాలను తెచ్చుకుంటూ తయారైన వస్తువులను ఎక్కువ ధరకు ఇతర దేశాలకు ఎగుమతి చేస్తోంది. చైనా తన సామ్రాజ్యవాద ఆకాంక్షలను నేరవేర్చుకోవటానికి ప్రపంచంలోని అనేక ప్రాంతాల నుండి ముడి సరుకులను పోగుచేసుకుంటున్నది. ఎలక్ట్రానిక్సు మరియు సాఫ్ట్‌వేర్ పరిశ్రమలలో ఉపయోగించే రేర్ ఎర్త్ మెటల్స్‌ను అందరి కంటే అధికంగా పోగేసుకోవటం, దానిని ప్రాసెస్ చేయటంలో అందరి కంటే ముందు ఉన్నది.

దక్షిణ చైనా సముద్రంలో ఆయిల్, గ్యాస్ నిక్షేపాలు ఉన్నాయి. ఈ ప్రాంతం గుండా 30% ప్రపంచ వ్యాపారం జరుగుతుంది. ఈ ప్రాంతం మీద ఆధిపత్యం కోసం అమెరికా - చైనాల మధ్య పోటీ, ఘర్షణ వాతావరణం నెలకొన్నది. అమెరికా కంపెనీలు చైనాలో పెట్టుబడులు పెట్టి, అక్కడే ప్లాంట్లు నెలకొల్పాయి. చైనా కంపెనీలు అమెరికాలో పెట్టుబడులు పెట్టాయి. నేడు అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు, పెట్టుబడులు కలగలసిపోయి ఉన్నాయి. తమ వాటాల ప్రకారం దోపిడీని కొనసాగిస్తున్నాయి. ఆధిపత్యం కోసం పోటీపడుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో "మన దేశపు కంపెనీల వస్తువులనే కొనండి, మన దేశంలో తయారైన వస్తువులనే కొనండి," అని బిజెపీ కాషాయి మూకలు ప్రచారం చేస్తున్నారు, రోజు మంత్రి వర్గం విదేశీ పెట్టుబడులకు, విదేశీ కంపెనీలకు పెద్ద ఎత్తున రాయితీలు ఇచ్చి ఎర్రతీవాచీలు ఎందుకు పరుస్తున్నట్లు, మీ స్వదేశీ జాగరన్ మంచ్ ఎక్కడ దాచిపెట్టారు. మన దేశపు పెట్టుబడులతో ఒక్క కంపెనీ కూడ లేదు. ఉన్న కంపెనీలన్ని దళారీ కంపెనీలే. ఇవన్నీ సామ్రాజ్యవాద పెట్టుబడులతోనూ, టెక్నాలజీ తోనూ అంటకాగుతున్నాయి. నాటకాల మోడీ వీరికి సేవకుడు మాత్రమే. ఆయుధ బడ్జెట్‌లో అమెరికా మొదటి స్థానంలోనూ, చైనా రెండవ స్థానంలోనూ ఉన్నాయి.

ఈ పరిస్థితులల్లో కరోనా వైరస్ ప్రబలింది. ఇది చైనా సృష్టించి ప్రపంచం మీదకు వదిలిందని ట్రంపు ఆరోపించాడు. 2019 అక్టోబర్‌లో మిలిటరీ ఒలింపిక్ ఆటలు వూహాన్‌లో జరిగాయి. అమెరికా ఆ వైరస్‌ను ఆటగాళ్ళ ద్వారా వూహాన్‌లో వదలివెళ్ళారని, ఇది అమెరికా సృష్టి అని చైనా ఆరోపించింది. గతంలో ఉన్న వైరస్‌ల నుండి ఆకస్మాత్తుగా మార్పులు జరిగి ఇది పుట్టి ఉండవచ్చునని కొందరు శాస్త్రవేత్తలు అంటున్నారు. ఏది ఏమైనా సామ్రాజ్యవాదులు ప్రకృతి విధ్వంసం, సామాజిక విధ్వంసం, జీవా అణ్వాయుధ పరీక్షల వలన గతంలో అనేక వైరస్‌లు పుట్టాయి. ఇది కూడ అలాగే పుట్టింది. ఈ వైరస్ పుట్టుకకు సామ్రాజ్యవాదులే దోషులు.

అమెరికా, చైనా మీద చేసిన ఆరోపణలకు బ్రిటన్, ఆస్ట్రేలియా తప్ప ఎవరూ మద్దతూ ఇవ్వలేదు. డబ్ల్యూహెచ్ఓ చైనాకు అనుకూలంగా ఉందని, దాని నుండి వైదొలుగుతామని ట్రంపు బెదిరిస్తున్నాడు. మిగతా సామ్రాజ్యవాద దేశాలు తనకు వంత పాడలేదని జి-7 కు కాలం చెల్లిపోయిందని, జి-11 ను ఏర్పాటు చేయాలని, దళారీ మోడీ నాయకత్వం వహిస్తున్న ఇండియాను దానిలో చేర్చాలని ట్రంపు మాట్లాడుతున్నాడు. కరోనాను ఎదుర్కోవడం కోసం యూరోపియన్ యూనియన్ దేశాలల్లో ఒక నిధిని ఏర్పాటు చేయాలని చర్చలు జరుపుతునప్పటికి ఒక కొలిక్కి రాలేకపోతున్నాయి. స్పెయిన్, గ్రీసు ఇటలీ, పోర్చుగల్, తూర్పు యూరోపు దేశాల ఆర్థిక వ్యవస్థలు ఇంతకు ముందే దెబ్బతిన్నాయి. ఈ దేశాలన్ని అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. నిరుద్యోగం తారాస్థాయికి చేరుకుంది. రాజకీయ అస్థిరత కొనసాగుతున్నది. ఇదే క్రమంలో అమెరికాలో నల్లజాతి జార్జఫ్లాయిడ్ హత్యకు నిరసనగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు 150 నగరాల్లో లాక్‌డౌన్‌లను ధిక్కరించి ఆందోళనలు చేశారు. పోలీసు వ్యవస్థను రద్దు చేయాలని, తామే ప్రజల రక్షణ బాధ్యత చేపడతామని డిమాండ్ చేశారు. నల్లవారు, తెల్లవారు అందరూ ఈ ఆందోళన లల్లో పాల్గొన్నారు. గతంలో బానిసల వ్యాపారం చేసిన వారి విగ్రహాలను కూల్చి వేసారు. ఈ ఆందోళనల వెనుక వామపక్ష వాదుల ప్రమేయం ఉన్నదని ట్రంపు పేలుతున్నాడు.

యూరోపులో జర్మనీ, ఫ్రాన్స్ కంపెనీలు ఈ సంక్షోభం నుండి లాభాలు ఎలా సంపాదించాలా అని పథకాలు వేస్తున్నారు. పెట్టుబడిదారీ దేశాలన్నీ కొవిడ్-19 సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో వైఫల్యం చెందాయి. దీని కారణం ఆ దేశాలలో విద్య, వైద్యం, రవాణా మరియు ఇతర సంక్షేమ రంగాలన్ని ప్రవేటు కంపెనీల చేతులకు అప్పజెప్పటమే. సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలు సాధారణంగా పరిష్కారం కావు. యుద్ధాల ద్వారానే వారు పరిష్కారం వెతుకుతారు.

**కార్మికవర్గం, మధ్యతరగతి మీద సంక్షోభ కోతలు దాని పరిణామాలు:**

పెట్టుబడిదారీ-సామ్రాజ్యవాద దేశాలలో పెద్ద ద్రవ్యపెట్టుబడి సంస్థలు లాభాలు పెంచుకోవడమే ప్రధానమైపోయింది. దీని ఫలితంగా కార్మికుల ఆదాయాలు తగ్గిపోయాయి. మధ్యతరగతి వర్గాల మీద అతి భారం పడుతున్నది. ప్రభుత్వాలు పొదుపు చర్యల ద్వారా పెన్షన్లు, బోనస్, జీతాలు కోతల రూపంలో ఉద్యోగులు ఆదాయాలు కోల్పోతున్నారు.

ఆధునికరణ పేరుతోను, అవుట్ సోర్సింగ్ పేరుతోను, వివిధ రకాల పద్ధతులలో కార్మికవర్గం మీద ఆర్థికపరమైన, వ్యవస్థ పరమైన దాడులను కొనసాగిస్తున్నారు. కరోనా సంక్షోభం పేరుతో కార్మికుల మీద, మధ్య తరగతి మీద మరిన్నీ కోతలు పడే ప్రమాదం ఉంది. జీతాలకోత, నిరుద్యోగ భృతి తగ్గింపులు, సంక్షేమ పథకాలైన విద్య, వైద్యం, ఇంకా ఇతర సౌకర్యాల కోతలు పడి ప్రజల కష్టాలు ఇంకా పెరుగుతాయి. ఈ పరిస్థితి కార్మికవర్గం మిలిటెంట్ పోరాటాలకు తయారై ముందుకు వచ్చే అవకాశాలు ప్రబలంగా కనిపిస్తున్నాయి.

**ఇండియా, చైనా సరిహద్దు గొడవలు**

దీని వెనుక ఉన్న ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలను చూద్దాం.

ప్రపంచ సామ్రాజ్యవాద వ్యవస్థలో 1990లలో సోవియట్ సామ్రాజ్యవాదం కూలిపోయిన తరువాత అమెరికా ప్రపంచ అధిపత్య శక్తిగా పెరిగింది. దాదాపు 25 సంవత్సరాలు యుద్ధాలు చేస్తూ ప్రపంచ దేశాలను లొంగదీసుకున్నది. కొన్ని దేశాలను ప్రత్యేక్షంగానే ఆక్రమించుకున్నది. తనను ఎదిరించిన కొన్ని దేశాల నాయకులను హత్యలు చేసింది. ప్రపంచంలో ఇప్పటికి 200 చోట్ల అమెరికా సైన్యాన్ని ఉంచింది. ఫలితంగా, ముఖ్యంగా 2010 తరువాత అమెరికా ఆర్థిక పరిస్థితి క్రమంగా క్షీణిస్తూ వస్తున్నది. ఐయమ్‌యఫ్ ప్రపంచ బ్యాంకుల ద్వారా కొన్ని దేశాలకు అప్పులు ఇచ్చి తన కంట్రోల్‌లో పెట్టుకోలేకపోతున్నది. అది తీసుకున్న రాజకీయ నిర్ణయాలన్నీ వైఫల్యం చెందుతున్నాయి. దాని రాజకీయ పలుకుబడి క్రమంగా క్షీణిస్తున్నది. అయినప్పటికీ మిలిటరీ పరంగా అది ఇప్పటికీ అగ్రశక్తిగానే ఉంది.

ఇటువంటి పరిస్థితుల్లో చైనా మావో మరణానంతరం (1980) మార్కెట్ సోషలిజం పేరుతో పెట్టుబడిదారీ వ్యవస్థగా మారింది. ముఖ్యంగా 2000 తరువాత డబ్ల్యూటిఓ వంటి సంస్థలల్లో చేరి ఇతర దేశాల పెట్టుబడులను, టెక్నాలజీని ఆకర్షించింది. గత 10 సంవత్సరాలల్లో చైనా అమెరికా తరువాత రెండో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది. అన్ని రంగాలలో ఇతర సామ్రాజ్యవాద శక్తులతో పోటీ పడి నూతన సామ్రాజ్య శక్తిగా ఆవిర్భవించింది. ప్రపంచ టెర్రరిస్టుగా ఉన్న అమెరికా చైనాను కంట్రోల్ చేసే చర్యలను చేపట్టింది. 170 దేశాలను ముడివేస్తున్న చైనా చేపట్టిన ఒక బెల్ట్ ఒక రోడ్డు ఇనిషిఏటివ్ ను నష్టాపరచాలని అమెరికా పావులు కదుపుతున్నది.

2018 నుండి అమెరికా – చైనాల మధ్య వ్యాపార, వాణిజ్య యుద్ధం జరుగుతోంది. కరోనా వైరస్ సంక్షోభం వలన అమెరికాలో ట్రంపు ఘోరంగా వైఫల్యం చెందాడు. అమెరికా ఆర్థిక వ్యవస్థ మరింత సంక్షోభంలోకి కూరుకుపోయింది. ఈ సమయంలో అమెరికా యుద్ధాలను రెచ్చగొట్టి ఆయుధాలను, పాతబడిన టెక్నాలజీని అమ్ముకొని కొంత వరకు సంక్షోభాన్ని పరిష్కరించు కోవాలనుకుంటున్నది. అంతకు ముందే అమెరికా, జపాను, ఆస్ట్రేలియా, ఇండియాలతో క్వాడ్‌ను ఏర్పచింది. దీని ద్వారా ఫస్ఫిక్-ఇండియన్ సముద్ర ప్రాంతాన్ని యుద్ధరంగంగా మార్చి దాని ప్రయోజనాలు నెరవేర్చుకోవాలని అమెరికా పథకం. దీనిలో భాగంగా దళారీ మోడీ, అమెరికా ఏది చెబితే అది చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. 2019లో చైనా కంపెనీ హూవావే 5జి టెక్నాలజీని ఆవిష్కరించింది. ఈ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా 40 శాతం అర్డర్లను పొందింది. ఇండియా కూడ ఈ కంపెనీలకు అర్డర్లను ఇచ్చింది. దీనితో అమెరికాకు ఉక్రోషం పెరిగి హూవావే కంపెనీ మీద దేశ రహస్యాలను చైనా ప్రభుత్వానికి అందిస్తుందనే ఆరోపణలు చేసి ఆ కంపెనీ మీద ఆంక్షలు విధించాడు. 50 కోట్ల మధ్యతరగతి వినియోగదారులతో ఇండియా ప్రపంచంలో సాఫ్ట్‌వేర్ రంగానికి పెద్ద మార్కెట్‌గా ఉంది. దీనిని అమెరికన్ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు అప్పజెప్పులనే పథకాన్ని ట్రంపు వేశాడు. ఈ పథకంలో భాగంగానే ఇండియ-చైనా సరిహద్దు గొడవలను సృష్టించారు. దీనికి ముందే ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిఎస్‌యన్‌యల్ లోకి ప్రైవేటుపెట్టుబడులను ఆహ్వానించింది. ఈ సంస్థలోని 90,000 మంది ఉద్యోగులను విఆర్‌ఎస్ తీసుకునేలా ప్రభుత్వం వత్తిడి చేసింది. ఈ విధంగా ఈ సంస్థను నిర్వీర్య పరిచినందువల్ల వచ్చే అవకాశాలను రిలయన్స్ కంపెనీ లాభ పడేలా మోడీ ప్రభుత్వం చేస్తున్నది.

ట్రంప్ చైనా మీద కరోనా వైరస్‌ను సృష్టించిందని ప్రచారం చేశాడు. ప్రపంచంలో ఆస్ట్రేలియా, బ్రిటన్ తప్ప ఎవరూ మద్దతు ఇవ్వలేదు. తళారి మోడీ కూడ ట్రంపుకు వత్తాసుగా నిలబడ్డాడు. ఆకస్మాత్తుగా ఇండియా-చైనా సరిహద్దులో ఉద్రిక్తత నాటకాన్ని మొదలు పెట్టారు. చిన్నగా దాన్ని 20 మంది సైనికులు చనిపోయేదాకా తెచ్చారు. ఆ తరువాత దేశభక్తి నాటకాన్ని ఆడారు. చైనా వ్యతిరేక ప్రచారం మొదలై, చైనా వస్తువులు తగలబెట్టె నాటకాలు ఆడారు. మరల జూన్ 23న మన విదేశీ మంత్రి చైనా, రష్యాలతో కూర్చోని మాట్లాడాడు. అదే సమయంలో మోడీ సినిమా హిరోలాగా లద్దాఖ్‌కు వెళ్ళి చైనాకు హెచ్చరికలు చేస్తాడు. అజిత్ దోవల్‌ను రంగంలోకి దింపి చైనా మిలిటరీ అధికారులతో మాట్లాడించి ఇరుదేశాల సైనికులను వెనక్కిపోయేలా చేసాడని, మోడీని మీడియాలో పొగిడారు. ఈ హీరో ముందే చర్చలు జరిపి మన సైనికుల ప్రాణాలు కాపాడవచ్చు కదా! సరిహద్దులో ఆకస్మాత్తుగా ఘర్షణలు జరిగి, 20 మంది చనిపోయి, మరికొంత మంది గాయపడితే "దేశభక్తి" నాటకం ఆడటానికి రంగం సిద్ధం అవుతుంది.

అఖిలపక్ష సమావేశంలో మోడీకి మాటలు తడబడి, మన భూభాగాన్ని ఎవరూ ఆక్రమించలేదని మాట్లాడాడు. భారతదేశం వైపు కన్నెత్తి చూసే ధైర్యం ఎవరికిలేదని, ఉన్మాదాన్ని రెచ్చగొట్టె విధంగా ప్రగల్బాలు పలికాడు "ఈ అపర దేశభక్తుడు". మోడీకి తోడుగా అక్కడ నుండి ట్రంపు హుంకరించాడు. ఆ తరువాత దఫదఫాలుగా చైనా యొక్క 224 యాప్స్ బహిష్కరించారు. ఇదే సందర్భంలో అమెరికా కంపెనీ గూగుల్ ఇండియాలోకి ప్రవేశించింది. దేశీయ దళారీ రిలయన్స్ కంపెనీ దానితో కలిసి వ్యాపారం చేయాలని నిర్ణయించారు. వీరే 5జి టెక్నాలజీని తెస్తామని ప్రకటించారు. ఇదే సందర్భంలో మరొక దళారీ రాజ్‌నాథ్‌సింగ్ రష్యా నుండి ఎస్-400 మిస్సైళ్ళు, అమెరికా నుండి ఆ పాచి హెలికాప్టర్లు తెచ్చి సైనిక సామర్థ్యాన్ని పెంచుతున్నామని యుద్ధోన్మాద ప్రగల్బాలు పలికాడు. ఆ వెంటనే 5 రాఫెల్ యుద్ధ విమానాలు ఫ్రాన్స్ నుండి దేశానికి దిగుమతి అయ్యాయి. ఈ విధంగా వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని సామ్రాజ్యవాద ఆయుధాలను కొనుగోళ్ళ కోసం తగలబెటారు. దీనిలో మంత్రులు, మిలిటరీ పై స్థాయి అధికారులు వందల కోట్ల రూపాయలను తమ జేబుల్లో వేసుకున్నారు.

ఈ విధంగా దేశభక్తి పేరుతో సైనికులను బలిచేసి కార్పొరేట్‌ల ప్రయోజనాలు నేరవేర్చుతున్నారని సైనిక సోదరులు అర్థం చేసుకోవాలని మేం కోరుతున్నాం. సైనికుల శవాల మీద మోడీ అండ్ కంపెనీ "దేశ భక్తి" నాటకాలు ఆడుతున్నారని మేం స్పష్టం చేస్తున్నాం.

దేశంలో ఆర్థిక వ్యవస్థ పతనమైపోయిన స్థితిలో, కరోనాను ఎదుర్కోవడంలో ఘోరంగా వైఫల్యం చెందిన మోడీ, ప్రజల దృష్టిని మళ్ళించడానికి దేశభక్తిని సరుకుగా మార్చి నాటకం ఆడి ప్రజల దృష్టిని మళ్ళించటానికి ప్రయత్నించాడు. ప్రతిపక్ష పార్టీలు కూడా తామే గొప్ప దేశభక్తులమని నటించడానికి తంటాలు పడ్డారు, తప్ప వాస్తవాలను బయట పెట్టలేదు. అమ్ముడుపోయిన మీడియా, కార్పొరేట్ల ప్రయోజనాలను నెరవేర్చడానికి తాను సిద్ధంగా ఉన్నానని మరొక మారు రుజువు చేసుకుంది.

కరోనా వైరస్ ప్రభావంతో ప్రపంచమంతా అల్లకల్లోలం అవుతున్న సమయంలో, మన దేశంలో లక్షలాది మంది చనిపోతున్న పరిస్థితుల్లో, సరిహద్దులో గొడవలు సృష్టించి కొంత మంది సైనికులను బలిచేసి, యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టి, దేశభక్తి నాటకాన్ని ఆడి, అమెరికన్ కంపెనీలకు మరియు అంబానీకి దేశంలో పోటీ లేకుండా చైనా సాఫ్ట్‌వేర్ కంపెనీలను బహిష్కరించి తమ దేశ ద్రోహాన్ని బహిర్గత పరుచుకున్నారు. వీరే అసలైన దేశ ద్రోహులని ప్రజలంతా ముక్త కంఠంతో ప్రకటించాలి. మోడీ ప్రభుత్వ నిర్ణయాల వలన అంబానీ, అదానీ వంటి కంపెనీలకే ప్రయోజనాలు తప్ప, మిగిలిన దళారీ కంపెనీలకు ఏమంత ప్రయోజనం లేదు.

తలారీ మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, నీతిన్ గడ్కరి, అజిత్ దోవల్, విజయ్ కుమార్, అంబాని, అదానీ వంటి వారే నిజమైన దేశ ద్రోహులని అన్ని రంగాల, అన్ని వర్గాల ప్రజలు ముక్త కంఠంతో ప్రకటించాలి. అందరూ ఏకమై ఈ దేశ ద్రోహులను దేశం నుండి తరిమి కొట్టాలి.

"భౌతిక ఉత్పత్తి సాధనాలను తమ అదుపులో పెట్టుకున్న వర్గమే, మానసిక ఉత్పత్తి సాధనాలను (మీడియా) కూడ అదుపులో పెట్టుకొని తమ భావాలను ప్రజల భావాలుగా ప్రచారం చేస్తారని" ఏనాడో మార్క్స్ మహాశయుడు చెప్పాడు.

పియమ్ కేర్స్ ఫండ్‌ను ఏర్పాటు చేసి ఉద్యోగుల నుండి బలవంతంగా నిధులు వసూలు చేసారు. చైనా కంపెనీ మవావ్ నుండి చందాలు తీసుకున్నారు. దీని మీద సి.ఎ.జి. తనిఖీ లేదు. ఎంత వసూలు అయింది, ఎంత ఖర్చు అయింది అనే వివరాలు చెప్పకుండ దాచిపెడుతున్నారు. మరి ఈ డబ్బును కరోనా బాధితుల కోసం కూడ ఉపయోగపెట్టలేదు. తనకు అనుకూలమైన గుజరాత్ కంపెనీలకు శానిటైజర్స్ తయారు చేయమని అర్డర్ ఇచ్చారని మీడియాలో ప్రచారం అయ్యింది.

దేశభక్తి అని అరిచే ఈ ఆర్.ఎస్.ఎస్, బిజెపి కాషాయ మూకలు విదేశీ కంపెనీల నుండి నిధుల సేకరించుకుంటున్నారు. 2018–19 లో బిజెపి రూ.2300 కోట్లు మూటగట్టారని తెలుస్తున్నది. అజిత్ దోవాల్ ఏర్పాటు చేసిన వివేకానంద సంస్థ కూడ ఎన్నో కోట్ల రూపాయల విదేశీ నిధులు తెచ్చుకుంటూ, దేశ భక్తి అనే నాటకాన్ని ప్రజల ముందు ఆడి రక్తి కట్టిస్తున్నారు.

ఈ దేశంలో కొనసాగుతున్నది పచ్చి ఫాసిస్టు దమనకాండ, భారీస్థాయి దోపిడి, దేశసంపదను అభివృద్ధి–దేశభక్తి పేరుతో కార్పొరేట్‌లకు ధారాదత్తం చేయడమే దళారీ మోడీ మరియు వారి కాషాయ మూకల అసలు లక్ష్యం.

కరోనా వైరస్ సమయంలో కూడా కాశ్మీర్‌లో రోజుకు 4,5 గురు యువకులను హత్యలు చేసి టెర్రరిస్టులంటున్నారు. ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టు పార్టీ మీద "సమాధాన్" పేరిట దారుణమైన మారణకాండను కొనసాగిస్తున్నారు. ఎన్‌కౌంటర్ పేరుతో హత్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. జైళ్ళు నిండిపోతున్నాయి.

ఈ దేశంలో బూర్జువా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కూడా లేదని మధ్యతరగతి, ప్రజాస్వామికవాదులు, బూర్జువా మేధావులు గుర్తిస్తే ఉపయోగం ఉంటుంది. ఇంకా రాజ్యాంగ, చట్టబద్ధ పోరాటాలకు, అహింసాయుత పోరాటాలు అనే నియమాలు పెట్టుకొని కూర్చుంటే కాలి బూడిదైపోవటం తప్ప ప్రయోజనం ఏమి ఉండదు.

ఒకనాడు ఈ దేశంలో గ్రీన్‌హంట్ ఆపరేషన్ మొదలు పెట్టిన పోలీసు మంత్రి, నేడు దేశంలో అన్ని వ్యవస్థలు ఫాసిస్టుగా మారిపోయాయని, కోర్టులు మోడీ చేతిలో కీలుబొమ్మలయ్యాయని వ్యాసాలు రాస్తూ, మారు మనస్సు పొందిన మేధావిలాగా బాధపడిపోతున్నాడు. తన హయాంలోనే ఉపా చట్టాన్ని, గ్రీన్‌హంట్ ఆపరేషన్‌ను ప్రారంభించి ఘోరమైన తప్పుచేసానని ప్రజలకు క్షమాపణలు చెబితే కొంతైన పరువు దక్కుతుంది.

సిపియమ్ పార్టీ కేరళలో ఫాసిస్టు పాలనను అమలు జరుపుతోంది. దానిని వ్యతిరేకించిన ప్రజల మీద దాడులు చేస్తున్నది. ప్రజల పక్షం వహించిన మావోయిస్టులను హత్యలు చేస్తున్నది. రోజు రోజు ఈ ఫాసిస్టు రివిజనిస్టుల పునాది బలహీన పడుతున్నది.

సిపిఐ పార్టీ చచ్చుపుచ్చు పోరాటాలు, చట్టబద్ధ పోరాటాలతో రోజు రోజుకు బలహీనపడి పోతున్నది. మీరు వాస్తవాలను గ్రహించండి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కూడా లేనప్పుడు దానిలోనే ఉండి మీరు ఏం పోరాటాలు చేస్తారు? మిగిలిన మార్గం మిలిటెంట్ పోరాటం ఒక్కటే. ఈ విధంగానే ప్రజలలో మిగులుతారు.

ఇప్పుడున్న పరిస్థితుల్లో అన్ని పార్టీలు, సంస్థలు, వ్యక్తులు ప్రజలపక్షం వహించి, ఎక్కడికక్కడ నిర్దిష్ట కార్యక్రమం రూపొందించుకొని దాని అమలు కోసం మిలిటెంట్‌గా పోరాడాలి.

1. అసంఘటిత కార్మికులకు, వీధుల్లో వ్యాపారం చేసుకొనే వారికి, రైతు కూలీలకు, పేదరైతులకు, మధ్యతరగతి వారికి కూడ ఒక్కొక్క

మనిషికి 15 కేజీల బియ్యం మరియు గోధుమలు ఉచితంగా ఇవ్వాలి. 5 కేజీల పప్పులు ఇవ్వాలి. ఇతర అవసరాల కోసం కుటుంబానికి రూ.10 వేల వరకు ఇవ్వాలి.

2. ఉపాధిహామి పథకం 200 రోజులకు పెంచాలి. ఇతర ప్రాంతాలకు విస్తరింపచేయాలి. రోజు కూలీ కనీసం రూ.350 ఉండాలి.

3. కార్మిక చట్టాలను సవరించరాదు. వారి హక్కులతో కలిగి ఉన్న చట్టాలను అమలు పరచాలి.

4. చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతాంగ రుణాలన్ని రద్దు చేయాలి.

5. వ్యవసాయ రంగానికి తగినన్ని నిధులు కేటాయింపుల వలన గ్రామీణ ప్రాంతంలో ఉపాధి పెరిగి ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ పెరుగుతుంది.

6. సూక్ష్మ, మధ్యతరహా వ్యాపార, వాణిజ్య సంస్థలకు వడ్డీ లేని రుణాన్ని ఇవ్వాలి. ఈ సంస్థల మీద జిఎస్‌టి ఒక సంవత్సరం రద్దు చేస్తే ఆర్థిక వ్యవస్థ ఊపువచ్చి డిమాండ్ పెరుగుతుంది. నేరుగా ప్రభుత్వం వారికి సహాయం అందించాలి. బ్యాంకులు, యన్‌బియఫ్‌సి ల ద్వారా ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం వారిని మోసం చేయడమే. బ్యాంకులు కార్పొరేట్ల గుప్పిట్లో ఉన్నాయి.

7. విద్యారంగానికి 5% నిధులు కేటాయించాలి, వైద్యరంగానికి జిడిపిలో 20% కేటాయించినందువలన ప్రజలకు ఉపయోగం ఉంటుంది. కొన్ని లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి.

8. కార్పొరేట్ సంస్థలకు ఇచ్చే రాయితీలు, పన్నుల తగ్గింపు ఆపివేయాలి. వాటి మీద ఆదాయ పన్నులు పెంచి, కార్పోరేట్ టాక్స్‌లను పెంచుట ద్వారా ప్రభుత్వం నిధులను సమకూర్చుకోవాలి. సంక్షోభ సమయంలో సామ్రాజ్యవాద కంపెనీల మీద, దళారీ కార్పొరేట్ కంపెనీల మీద ప్రత్యేకంగా టాక్స్‌లు వేసి నిధులను సమకూర్చుకోవాలి.

ఉత్పత్తి అంతకంతకు సామాజికీకరణ జరుగుతున్నది కానీ సంపద వ్యక్తుల చేతుల్లో పోగుబడుతున్నది. ఈ వైరుధ్యం పరిష్కారం కావాలి. సంపద, సహజ వనరులు ప్రజలందరికీ సమానంగా దక్కాలి. ఇప్పుడు జరుగుతున్న సంపద వాటలు వేసే పద్ధతిని మార్చాలి. సమాన పంపకాలు జరగాలి. అదే సోషలిస్టు వ్యవస్థ, విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోనే ఇది సాధ్యం. నేటి పరిస్థితిల్లో ప్రపంచ కార్మిక వర్గం, ప్రజలు సోషలిస్టు సమాజం మళ్ళీ రావాలని ఎంతగానో ఆశాభావం వ్యక్తం చేస్తూ పోరాటాల్లో కదులుతున్నారు. కార్మికవర్గ నాయకత్వంలో విప్లవ పోరాటం ద్వారానే ఇది సాధ్యం.

ముందు నుండి ప్రపంచ సామ్రాజ్యవాద వ్యవస్థ సంక్షోభంలోనే ఉంది. కరోనా సందర్భంగా విప్లవ పరిస్థితి మరింత పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పోరాటాల నుండి కొత్తగా కొన్ని విప్లవ పార్టీలు పుట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికే ఉన్న పార్టీలు బలపడే అవకాశాలు ఉన్నాయి. అంతర్జాతీయంగా కార్మిక వర్గం మిలిటెంట్ పోరాటాలు కొనసాగిస్తోంది. కార్మికవర్గం సంఘటితమై బలమైన ట్రేడ్ యూనియన్ ఉద్యమంగా ముందుకొస్తోంది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ మొదలు యూరోపియన్ దేశాల్లో వరుసగా కార్మికులు పోరాటాలను మిలిటెంట్‌గా కొనసాగిస్తున్నారు. ఈ క్రమాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలి.

మన దేశంలో, ఫిలిఫైన్స్‌లో మావోయిస్టు పార్టీల నాయకత్వంలో ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థలను ఏర్పరిచి దాని విస్తరణ కోసం పోరాడుతున్నాయి. వర్గ పోరాటాలను తీవ్రతరం చేస్తూ, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని ముందుకు తీసికొని పోతున్నాయి. ప్రజాస్వామిక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్నాయి. ఈ రెండు దేశాల్లో "పియల్‌ఎ – పిఎల్‌జిఎ" లను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ ఫాసిస్టు బలగాలపై ఎదురుదాడి చేస్తూ విప్లవోద్యమాన్ని పురోగమింపజేస్తున్నాయి.

ఈ సందర్భంలో విప్లవ పార్టీలు ప్రజలకు దగ్గరగా ఉండి ప్రజలను చైతన్యపరచి పోరాటాలకు దించాలి. మరింతగా ప్రజలను పార్టీ నిర్మాణాలలోకి తీసుకురావాలి. యువకులను మిలిటెంట్ పోరాటాల వైపుకు తరలించాలి. పియల్‌జిఎను బలోపేతం చేయాలి. అన్ని పోరాటాలను ఒకే లక్ష్యం వైపు నడిచేలా ప్రయత్నం చేయాలి. రెవల్యూషనరీ పీపుల్స్ కమిటీస్ మాత్రమే ప్రత్యామ్నాయమని ప్రచారం చేయాలి. వాటి విస్తృతికి పెంచాలి. ఎన్ని ఆటంకాలు ఎదురైనా లక్ష్యం వైపు ప్రయాణం చేయాలి.

ప్రపంచవ్యాప్తంగా కార్మికవర్గానికి ఘనమైన పోరాటాల చరిత్ర ఉంది. పోరాడుకుంటూనే చరిత్రను ముందుకు నడిపిస్తున్నది. నేడు కూడా అదే మార్గమును చేపట్టాలి. అమెరికాలో జార్జి ఫ్లాయడ్ హత్య తరువాత ఎలా పోరాటాలు ప్రపంచవ్యాప్తంగా చెలరేగాయో దాని స్ఫూర్తిని తీసుకొని సామ్రాజ్యవాదాన్ని మట్టుపెట్టి సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి ముందడుగు వేయాలి.

మన దేశంలో కూడా ప్రజలకు వీరోచితమైన పోరాట చరిత్ర ఉన్నది. చరిత్రను నడిపించేది ప్రజలే. ఫాసిజాన్ని ఆశ్రయించి ప్రజా ఉద్యమాలను అణిచివేయజూస్తున్న దోపిడి వర్గాలు కొద్ది రోజులు మాత్రమే మెరిసిపోతారు. సంస్కరణ వాదాల వైపు కొట్టుకుపోకుండా దేశంలో ప్రత్యామ్నాయ వ్యవస్థను నిర్మించే క్రమంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయాలి.

మార్గం ముళ్ళతో కూడుకున్నది. మార్గం సరళంగా లేదు. మార్గం సుదీర్ఘంగా ఉంది. అయిన మరో మార్గం లేదు. ఈ మార్గంలో ప్రయాణిస్తేనే ఉజ్వలమైన భవిష్యత్తును చేరుకుంటాం. సరియైన సిద్ధాంతంతో, స్పష్టమైన కార్యక్రమంతో, ఏకీకృత, దృఢమైన నాయకత్వంతో పోరాడితే విజయం ప్రజలదే. దృఢంగా పోరాడుదాం, అంతిమ విజయం సాదిద్దాం.

# బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం!

బొగ్గు గని కార్మికుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరించేందుకు బొగ్గు గనులను ప్రవేటుపరం చేస్తున్నమంటూ మోడీ ప్రభుత్వం బూటకపు మాటలు చెబుతూ బొగ్గు గనులను ప్రైవేటికరించటానికి పూనుకుంది. మన దేశం సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడానికి హిందుత్వ మతోన్మాద మోడీ ప్రభుత్వం దూకుడుగా తన ఎజెండాను అమలు చేస్తుంది. మన దేశంలోని అనేక ఖనిజాలను (బొగ్గు, లిగ్నైట్, బాక్సైట్, క్రోమైట్, జింక్) తదితర 85 ఖనిజాలను ప్రవేటుపరం చేయటానికి పూనుకుంది. ప్రపంచంలోనే అత్యధికంగా బొగ్గును ఉత్పత్తి చేస్తూ ఎగుమతి చేస్తోన్న దేశాల్లో మన భారత్ రెండో స్థానంలో ఉంది. లక్షల కోట్ల విలువైన బొగ్గు భారత్‌లోనే లభ్యమవుతున్నది.

మన దేశంలో 3.500 లీజుల కింద 23 రాష్ట్రాల్లోని 3,16,290 హెక్టార్లలో బొగ్గు గనుల తవ్వకాలు జరుగుతున్నాయి. మధ్యప్రదేశ్లో 702, తమిళనాడులో 464, ఆంధ్రప్రదేశ్లో 453, గుజరాత్లో 432, కర్ణాటకలో 376 మైనింగ్ లీజులు కొనసాగుతున్నాయి. ఇందులో నుండి అధిక బొగ్గు ఉత్పత్తి చేసే 50 బొగ్గు గనులను వేలం వేయటానికి నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రారంభించారు. సింగరేణి వ్యాప్తంగా రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది. వేల సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నారు. దేశంలో వేలం వేయాలనుకుంటోన్న బొగ్గు గనులు అడవి, కొండ ప్రాంతాల్లోనే ఉన్నాయి. ఈ విధమైన 50 బొగ్గు గనులను ప్రైవేటుపరం చేయలని ప్రథకం తయారు చేసుకుంది. ఇందులో ప్రజల కష్ట, నష్టాలను ఏ మాత్రం ఆలోచించకుండ తన వర్గ స్వభావంతో ఆ నిర్ణయం తీసుకుంది. వాటి తవ్వకాల వల్ల ఆదివాసీ ప్రజలు ఉపాధిని కోల్పోతారు. పచ్చని ఫల, పుష్పాలు నాశనంతో పాటు అడవి ప్రాంతం మొత్తం బొందల గడ్డగా మారి పర్యావరణ సమతౌల్యత దెబ్బతింటుంది. సమీపంలో నీటి వనరులు కూడ కలుషితం అవుతాయి. నీటి కాలుష్యం అనేక రోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిసిన ఏ మాత్రం ఆలోచించటం లేదు. బొగ్గు తవ్వకాల వల్ల పర్యావరణ పరిస్థితులు దెబ్బతినడమే కాకుండా అనేక సమస్యలు తలెత్తుతాయని పర్యావరణ వేత్తలు తెలియజేసిన, లెక్క చేయడం లేదు. భూగర్భ జలాలు అడుగంటి సాగు భూములన్ని ఎడారిగా మారుతాయి. వాయు కాలుష్యంతో పశు పక్షాదులు నశించిపోతాయి. పరిసర ప్రాంత ప్రజలకు ప్రాణాంతకమైన అనేక కొత్త కొత్త రోగాలు వస్తాయి.

ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడడానికి వారి మెప్పు పొందటానికి ప్రజల ప్రాణాలను పణంగా పెడుతూ, ప్రకృతి విద్వాంసానికి పూనుకుంటూ పర్యావరణాన్ని నాశనం చేస్తూ కుట్ర పూరితంగా కార్మిక వర్గ ప్రయోజనాల కోసమే బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరణ చేస్తున్నానంటూ కార్మిక వర్గాన్ని మోసం చేస్తున్నాడు. తగదునమ్మ అంటూ కార్మిక చట్టాల సవరణ పేరుతో కార్మికులు సమరశీల పోరాటాలు చేసి కంపెనీ యాజమానుల, కార్పొరేట్ శక్తుల, ప్రభుత్వ మెడలు వంచి సాధించుకున్న హక్కులను కాలరాచి వేస్తున్నాడు.

ప్రభుత్వం కార్పోరేట్ శక్తుల ప్రయోజనాలను నెరవేర్చి వారి మెప్పులు పొందటానికి తీసుకవచ్చిన కార్మిక వర్గ, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మిక వర్గం కలిసికట్టుగా సమరశీల పోరాటాలకు సమరశఖం పూరించాలి.

బాహుళజాతి కంపెనీలను భారతదేశానికి రప్పించటానికి ప్రభుత్వం వారికనుగుణంగా కార్మిక చట్టాలను సవరించింది. పిడికెడు మంది కోసం సంపన్న వర్గాల కోసము కోట్లాది మంది కార్మికుల చట్టాలను కాలరాసింది. కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 8 గంటల పని దినాన్ని, అనేక హక్కులను సాధించుకున్నారు.

మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ పేరుతో పెన్షన్ చట్టం, పని పరిస్థితుల చట్టం, కాంట్రాక్ట్ కార్మిక రక్షణ చట్టం, కార్మిక ఆరోగ్య చట్టం, ఫ్యాక్టరీ చట్టం 1948, వంటి చట్టాలను రద్దు చేయటం, సడలించడం ద్వారా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాచి వేస్తున్నది.

మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాల వల్ల కార్పొరేట్ యజమానులు తమ ఇష్టం వచ్చినట్లుగా వేతనాలు కానీ అధిక పని గంటలు కానీ, ఎప్పుడంటే అప్పుడు ఎవరినంటే వారిని తొలగించే లేదా నియమించుకునే స్వేచ్ఛ యజమాన్యనికి ఉంటుంది. మోడీ ప్రభుత్వం చేసిన చట్టాల సవరణ ద్వారా 12 గంటలు పని చేయాల్సి ఉంటుంది. ఈ సడలింపుల వలన కార్మికులకు ప్రథమ చికిత్స, మరుగుదొడ్డు, తాగునీరు, క్యాంటీన్లు, క్రెష్‌లు, సరిపడు గాలి, వెలుతురు, పని స్థలాల్లో పరిశుభ్రత వంటివి యాజమాన్యాల బాధ్యత ఏ మాత్రం కాదు. ఎటువంటి దుర్భర పరిస్థితుల్లోనైనా సరే కార్మికులు పని చేయవల్సి ఉంటుంది. కార్మికులకు జరిగే కష్ట నష్టాలను లేబర్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసుకునే అవకాశం లేకుండా కార్మిక చట్టాలను సవరించి బడా వ్యాపార వర్గాల, సామ్రాజ్యవాద, పెట్టుబడిదారుల లాభాలు పడిపోకుండ మోడీ ప్రభుత్వం పూనుకుంది. శ్రామికులు సంపదను సృష్టిత్తే దోపిడిదారులు అనుభవిస్తున్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వర్గ వ్యతిరేక చట్టాలను రద్దు చేసేంత వరకు కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధపడాలి. ఈ దోపిడి వర్గాలను నాశనం చేయకుండ కార్మికులకు ఒరిగేది ఏమి లేదు.

నరేంద్రమోడీ జిత్తుల మారి తనం ప్రజలు గ్రహించాలి. కార్మికుల శ్రమకు తగిన ఫలితం కమ్యూనిజంలో మాత్రమే సాధ్యం. ఈ దోపిడీ వ్యవస్థ ఉన్నంత కాలం కార్మికుల బ్రతుకుల్లో మార్పు రాదు. ప్రజలందరూ నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వాములై కార్మిక వర్గ పార్టీ నాయకత్వంలో పోరాడుతూ, శ్రమకు తగిన వేతనంను, మన హక్కులను, మన సంపదలను కాపాడుకుదాం.

# వికారాబాద్ అడవుల్లో విఎల్ఎఫ్ కుంపటి

రాజధాని హైదారాబాద్‌కు 80 కిలోమీటర్ల దూరంలో వున్న ప్రాంతాలు పూడూరు, వికారాబాద్. అనేక రకాల వృక్ష జాతులు, వన్య ప్రాణులకు నెలవు. వందల యేళ్ల నాటి వృక్షాలు నేలకూలనున్నాయి. జింకలు, దుప్పులు, అడవి గొర్రెలు, తాచుపాములు సహితం ప్రాణ భయంతో ఇతర ప్రాంతాలకు వలసపోవాల్సిన పరిస్థితి. దామగుండం వద్ద 2900 ఎకరాల్లో (వికారాబాద్) అభయారణ్యంలో ఏర్పాటు కానున్న నౌకాదళం వెరీ లో ఫ్రీక్వెన్సీ (వీఎల్ఎఫ్) ట్రాన్స్‌మిషన్ కేంద్రాన్ని నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుకు ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వం 2008లోనే అన్ని రకాల అనుమతులు ఇచ్చాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించి వివరాలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రహస్యంగా వుంచాయి. 2014లో ముఖ్యమంత్రి కేసిఆర్ పూడురులోని ప్రాజెక్టు కోసం రిజర్వు ఫారెస్టు భూమిని కేటాయించిన విషయం ఎక్కడా బహిరంగంగా ప్రకటించలేదు. నౌకాదళం వెరీ లో ఫ్రీక్వెన్సీ (వీఎల్ఎఫ్) నిర్మాణమయ్యే కేంద్రం వల్ల ఇటు పర్యావరణానికి, అటు ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలుగుతుందని అమెరికా వంటి అగ్రరాజ్యాలు 2004లోనే హెచ్చరించాయి. అయినప్పటికీ మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చాయి.

ప్రపంచంలో వీఎల్ఎఫ్ టెక్నాలజీని భారత్, రష్యాలు మాత్రమే వాడుతున్నాయి. మిగిలిన దేశాలన్ని కూడా దీని కన్నా అధునాతనమైన లేజర్ పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నాయి. మన దేశంలో తొలి వీఎల్ఎఫ్ రాడర్ కేంద్రాన్ని తమిళనాడు సమీపంలోని తిరునల్వేలిలో ఐఎన్ఎస్ కట్టబొమ్మన్ వద్ద ఐదేళ్ల క్రితం ప్రారంభించారు. సముద్ర జలాల్లోపైకి కనిపించే నౌకలకు, నీటి అడుగుల నుంచి శతృవులను దెబ్బతీసే జలాంతర్గాములకు, ఇతర నౌకాదళ వాహనాలకు సంకేతాలు పంపిస్తాయి. సాధారణంగా జలాంతర్గాములు సముద్రంలో 30 నుంచి 100 మీటర్ల లోతుల్లో ప్రయాణిస్తూ వుంటాయి. కాని అది హిందూ మహాసముద్రాన్ని, బంగాళఖాతాన్ని, అరేబియా మహా సముద్రాన్ని పూర్తిగా కవర్ చేయలేదు. ఈ జలాంతర్గాములకు సంకేతాలను పంపటం కష్టమైన పని. దీనితో నౌకాదళం భౌగోళిక సర్వే జరిపి వికారాబాద్ ప్రాంతాన్ని ఎంపిక చేసింది. ఎందుకంటే దామగుండం రిజర్వు ఫారెస్టు 360 మీటర్ల ఎత్తులో వుంటుంది. భౌగోళికంగా హిందూ మహాసముద్రానికి, అరేబియా మహాసముద్రానికి సమాన దూరంలో వుండడం కారణమంటున్నారు. సమాన దూరంలో వుండడమే దీనికి కారణం. అయినా కూడా ఈ సంకేతాలను అందుకోవడానికి అప్పుడప్పుడు సముద్రజలాలపైకి వస్తూ వుండాలి.

వీఎల్ఎప్ ట్రాన్స్‌మీషన్ కేంద్రం ఏర్పాటు కోసం తొలుత రాష్ట్ర ప్రభుత్వాన్ని 1000 ఎకరాలు కావాలని కోరింది. భద్రతా కారణాల రీత్యా ఆ తర్వాత మరో 1900 ఎకరాలను అదనంగా కోరింది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. కేంద్ర పర్యావరణ శాఖ నుంచి కూడా నౌకాదళం అనుమతులు తీసుకుంది. నౌకాదళ ప్రస్తుత ప్రతిపాదనల ప్రకారం 2900 ఎకరాల చుట్టూ (ఏడు కిలోమీటర్లు వుంటుంది) ముళ్ల కంచె. అత్యాధునిక ఆయుధాలతో పహారా కాసే సైనికులు. అక్కడో అత్యంత అధునాతనమైన నౌకా సమాచార కేంద్రం. ప్రపంచంలో ఎక్కడ మన నౌకలు, జలాంతర్గాములు వున్న పసిగట్టి వాటికి సందేశాలు పంపే వ్యవస్థ. అత్యంత ఆధునికమైన అణు జలాంతర్గాములు కొన్ని నెలల పాటు సముద్రాలపైకి రాకుండా రహస్యంగా ప్రయాణించడానికి. అలాంటి అంతర్గాములకు సంకేతాలను పంపటానికి వీఎల్ఎఫ్ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. దీనిలో 3 నుంచి 30 హెక్టార్ల దాకా పౌన:పున్యంలో సంకేతాలు పంపుతాయి. అప్పుడు సంకేతాలు సముద్ర జలాల్లోకి చొచ్చుకుపోయి సంకేతాలు అందిస్తాయి.

నేవీ రాడర్ కేంద్రం వీఎల్ఎప్ ట్రాన్స్‌మీషన్ నిర్మాణం కోసం కొన్ని వేల చెట్లను కూల్చి ఆ ప్రాంతాన్ని చదును చేయాలి. ఈ నేలపై ఆధారపడి కొన్ని వేల జీవరాశులు బ్రతుకుతున్నాయి. చెట్లను కూల్చి వేస్తే జీవరాశులకు, పంటపొలాలకు ప్రమాదం ఏర్పడుతుంది. వికారాబాద్ కూడా రేడియేషన్‌కు గురయ్యే ప్రమాదం వుంది. అంతే కాకుండా వికారబాద్ అడవుల వల్ల చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో వానలు పడతాయి. వికారబాద్ అడవులు లేకుండాపోతే దాని ప్రభావం మొత్తం ప్రకృతిపైన పడుతుంది.

వెరీ లో ఫ్రీక్వెన్సీ ట్రాన్స్‌మిషన్ (వీఎల్ఎఫ్) కేంద్రాన్ని నిర్మిస్తే పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన హాని జరుగుతుందని మానవులకు హాని చేసే తరంగాలపై పరిశోధనలు చేస్తున్న డాక్టర్ అభినవ్‌గుప్త అనే శాస్త్రవేత్త, పలువురు నిపుణులు కూడా హెచ్చరిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కచేయకుండా విఎల్ఎఫ్ కేంద్ర నిర్మాణానికి పునుకుంటున్నారు.

జలాంతర్గాములకు ఉపగ్రహాలను పంపడం, లేజర్లను ఉపయోగించి సంకేతాలను పంపడం ఇవన్ని వెరీ లో ఫ్రీక్వెన్సీలోనే పంపుతారు. ఈ వెరీ లో ఫ్రీక్వెన్సీ సంకేతాల వల్ల మనుషులకు కేన్సర్ వంటి ప్రమాధకరమైన వ్యాధులు, డిప్రెషన్, అల్జీమర్స్ వంటి సమస్యలు వస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. వెరీ లో ఫ్రీక్వెన్సీ తరంగాలు జంతువులపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తాయి. అతి తక్కువ పౌన:పున్యంతో ప్రసారమయ్యే సంకేతాలను మనుషులు పసిగట్టలేరు. కానీ జంతువులు పసిగడతాయి. వీఎల్ఎఫ్ సంకేతాలతో వన్య ప్రాణులకు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో మనుషులపై కూడా ఆ ప్రభావం వుంటుంది. అమెరికాలో పెద్ద-పెద్ద ఉద్యమాలు జరిగాయి. కానీ మన రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణాన్ని దెబ్బతీసే, ప్రజల ప్రాణాలకు హాని కలిగించే ప్రాజెక్టును ప్రారంభించటం సరికాదు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నల్లమల అడవుల్లో యురేనియం తవ్వకాల కోసం సర్వే మొదలు పెట్టడంతో ఆదివాసులు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున ఉద్యమించడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పోరాటాలకు తలవొగ్గి తాత్కాలికంగా అనుమతులు బందు పెట్టుకున్నాయి. పర్యావరణాన్ని, వన్యప్రాణుల, ప్రజల ప్రాణాలకు హాని కలిగించే వీఎల్ఎఫ్ కేంద్రాన్ని రద్దు చేసేంత వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులంతా కలిసి సమరశీలంగా పోరాడుదాం. పర్యావరణాన్ని, ప్రజల ప్రాణాలను కాపాడుకుదాం. ★

# ఆదివాసీ ప్రజలకు దక్కని 'లోకల్' న్యాయం

## జీవో 3ని ఉన్నత న్యాయస్థానం కొట్టివేయడం రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ స్ఫూర్తికి విరుద్ధం

2000 జనవరి 10న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 3 ప్రకారం ట్రైబల్ (షెడ్యూల్డ్) ఏరియాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ల పోస్టులను 100 శాతం 'లోకల్ ట్రైబల్' వాసులకు మాత్రమే కేటాయించాలి. దీనికి వ్యతిరేకంగా అప్పటి హైకోర్టులో వేసిన రిట్‌కు వ్యతిరేకంగా ఆదివాసుల హక్కుల కోసం బాలగోపాల్ పోట్లాడాడు. ఇక్కడ గెలిచాక, సుప్రీంకోర్టులో వేసిన అప్పీల్‌లో వాస్తవం వీగిపోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదివాసులు అధికంగా ఉన్న ప్రాంతాలలో టీచర్ల స్థానాలు ఖాళీగానో, లేదా హాజరుకాలేని పరిస్థితిలోనో ఉండేవి. ఇప్పటికీ అదే పరిస్థితి కొనసాగుతుంది. ఈ జీవో నాటి ఉమ్మడి రాష్ట్రంలోని ఖమ్మం, విజయనగరం, శ్రీకాకుళం, అదిలాబాద్ మొదలైన జిల్లాలలోని 5938 గ్రామాలకు వర్తిస్తుంది. తీవ్రమైన టీచర్ల గైర్హాజరీతో కునారిల్లుతున్న అక్కడి సెకండరీ గ్రేడ్ స్కూల్స్‌కు సంబంధించి అప్పటి ఏపీ తీసుకున్న నిర్ణయమిది. అది గైర్హాజరీకి సంబంధించిన సమస్య మాత్రమే కాదు, లోకల్ ట్రైబల్స్ హక్కులకు సంబంధించింది.

ఆదివాసులు అంటేనే ఒక లోకల్ ఎకనామీలో బతికేవాళ్లు. 70 ఏళ్ల మించిన గిరిజన రిజర్వేషన్లు పెద్దగా సాధించింది ఏమీ లేదు. ఇప్పటి వరకు గిరిజన జనాభాలో కేవలం 4.5% మాత్రమే (కాస్ట్ సెన్సెస్ 2011 ప్రకారం) పదివేల రూపాయలకు మించి సంపాదిస్తున్నారు. ఈ తప్పుడు కుల జనాభా లెక్కల విశ్లేషణ ప్రభుత్వం పూర్తిగా బయటపెట్టడం లేదుగాని, ఇంకో స్లాబ్ 10,000 నుంచి 20,000 అని పెడితే అందులో ఇక సగానికి సగం ఈ కేటగిరీలో వచ్చే సంభావ్యతే ఉంది. ఇప్పటికి కూడా 'లోకల్ ఎకానమీ' మీద మాత్రమే బతికే ఆదివాసుల శాతమే ఈ దేశంలో ఎక్కువ. అంటే వీరి జీవన విధానం 'లోకల్ ఎకానమీ'ని దాటి వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయనే మనం అర్థం చేసుకోవాలి. షెడ్యూల్డ్ ఏరియాలలో అందుకే పంచాయతీ అధ్యక్షుల స్థానాలు పూర్తిగా ఆదివాసులు ఆదివాసులకే కేటాయించారు. సమత కేసు తర్వాత గిరిజన ప్రాంతాలలో భూములు ఆదివాసేతరులకు అమ్మడం కాని లీజుకివ్వడం కాని చేయరాదు అనే నిబంధన వచ్చిందీ అందుకే. ఆదివాసుల అస్తిత్వానికి, జీవనోపాధికి, సంస్కృతికి భంగం కలిగించకూడదన్న దృష్టితో ఇలా ఆదివాసుల ప్రాంతాల్లో కొన్ని విషయాలకు ప్రత్యేకత కల్పించబడింది.

అయితే, ఈ సెకండరీ గ్రేడ్ టీచర్ల విషయంలో 100% రిజర్వేషన్ ప్రకటిస్తే సమస్య కొత్తగా ఏమొచ్చింది? ఈ గ్రామాలలో ఎన్ని సెకండరీ గ్రేడ్ పోస్టులు సృష్టించబడుతాయి? ఎంత మంది ఆదివాసులు లాభపడుతారు అన్న ప్రశ్న వేసుకుంటే.. ఆ సంఖ్యేమీ గొప్పగా అనిపించదు. కానీ ఈ చిన్న సంఖ్య కూడా ఆదివాసులకు ఉపయోగపడేలా ఉండడం సుప్రీంకోర్టుకు ఇష్టం లేదనిపిస్తుంది.

రిజర్వేషన్లు 50% మించరాదని సుప్రీంకోర్టు నిర్ణయించింది వాస్తవమే. ఈ 50% రిజర్వేషన్లు ఎంత వరకు అమలు చేయబడ్డాయి? లోక్‌సభలో సమర్పించిన ఒక రిపోర్టు ప్రకారం ఢిల్లీ యూనివర్సిటీల్లో సుమారు 270 మంది ప్రొఫెసర్లలో ఎస్సీల నుంచి కేవలం ముగ్గురు ప్రొఫెసర్లు ఉండగా, ఆదివాసుల నుండి ఒక్కరు కూడా లేరు. అదే విధంగా 270 అసోసియేట్ ప్రొఫెసర్లలో షెడ్యూల్డ్ కాస్ట్ నుండి ఏడుగురు ఉండగా ఆదివాసుల నుండి ఒక్కరు మాత్రమే ఉన్నారు. రిజర్వేషన్లు ఇలా అమలు చేసే ప్రజాస్వామ్యంలో 'లోకల్ ఎకానమీ'కి పరిమితమైన ఆదివాసులకు 100% రిజర్వేషన్లు ఇవ్వటం వలన, మొత్తం రిజర్వేషన్లలో ఆదివాసుల ప్రాతినిధ్యం 7.5% దాటే ప్రసక్తే లేదు. ఈ ప్రాతిపదిక మీద రూలింగ్ ఇచ్చే ముందు సుప్రీంకోర్టు ఆంధ్రప్రదేశ్ మొత్తంలో రిజర్వేషన్ అమలులో ఆదివాసులు ఎంతమంది ఉన్నారు, ఎన్ని పోస్టులకు నియామకాలు అయ్యాయి, ఈ 'లోకల్ ట్రైబల్' రిజర్వేషన్ వలన ఎన్ని పోస్టులు అదనంగా భర్తీ చేయబడతాయి. అప్పుడు మొత్తంగా రిజర్వేషన్ ఎంత అవుతుంది అని ఒక అంచనాకు రాకుండా, 50% రిజర్వేషన్ అనే సూత్రాన్ని సైంటిఫిక్‌గా అర్థం చేసుకోవడంలో విఫలమైంది. ఆ డేటాను నిశీలించిన తర్వాత ఏ నిర్ణయం తీసుకున్నా, అది 100 శాతం కానీ, 50 శాతం కానీ, 25 శాతం కానీ ఏదైనా సరే అర్థవంతంగా ఉండేది. కానీ కనీస విశ్లేషణకు తావు లేకుండా, సరైన సమర్థన లేకుండా, యాంత్రికంగా రాజ్యాంగ సూత్రాలను అన్వయించింది.

### రాజ్యాంగ స్ఫూర్తిలేని సుప్రీంకోర్టు తీర్పు

ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో ఉపాధ్యాయ, ఉద్యోగ నియామకాలు వంద శాతం స్థానిక షెడ్యూల్ తెగల వారికే కల్పిస్తూ 1986లో ఆదివాసీ పక్షపాత ఐఎఎస్ అధికారులైన ఎస్.ఆర్. శంకరన్, బి.డి. శర్మ, ఇ.ఎ.ఎస్. శర్మ, ఎస్.కె. శాస్త్రి వంటి వారు రాజ్యాంగ నియమాలను అనుసరించి 275 జీవోకు రూపకల్పన చేసి అమలు చేయించారు. ఆదివాసేతరులు హైకోర్టుకు వెళ్లడం వలన ఆ జీవోను కొట్టివేయడంతో, ఆదివాసీల గొంతుక, ప్రజా న్యాయవాది అయిన బాలగోపాల్ ఆదివాసీల పక్షాన హైకోర్టులో కేసు వేసి గెలవడంతో 2000 అక్టోబర్ 1వ తేదీ నుండి 275 స్థానంలో 3వ నెం. జీవో వచ్చింది. నిజానికి, పాలకులు కంటితుడుపు చర్యగా ఈ జీవోను కేవలం గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడిచే కొన్ని పాఠశాలలకు మాత్రమే పరిమితం చేసి మిగిలిన గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఈ జీవోని అమలు చేయని కారణంగా షెడ్యూల్డ్ ఏరియాలో వందలాది మంది ఎస్టీలకు ఉద్యోగాలు దక్కలేదు.

# కామ్రేడ్ మ్యాదరి బిక్షపతి (విజేందర్) జీవిత చరిత్ర

*(..... 46వ పేజీ తరువాయి)*

శత్రువు కల్పిన విషాహారం తిని కామ్రేడ్ విజేందర్ (భిక్షపతి) 2021 జనవరి 18న సాయంత్రం 6 గం॥లకు తుదిశ్వాస విడిచాడు.

కామ్రేడ్ విజేందర్ ఒడితెల గ్రామం, చిట్యాల మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా. నిరుపేద దళిత కుటుంబం మ్యాదరి ముత్తయ్య, సమ్మక్కల నలుగురు సంతానంలో కామ్రేడ్ భిక్షపతి ఒకరు. కామ్రేడ్ భిక్షపతికి ఒక అక్క, ఇద్దరు తమ్ముళ్ళు ఉన్నారు. కామ్రేడ్ భిక్షపతి డిగ్రీ వరకు చదువుకున్నాడు. విద్యార్థి దశ నుండే కామ్రేడ్ భిక్షపతి ప్రజాస్వామిక తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కానీ నిరుద్యోగుల సమస్యలు, విద్యార్థుల సమస్యలు పరిష్కారము కాలేదు. ప్రజాస్వామిక తెలంగాణ నినాదంతో మళ్ళీ గలమెత్తటం ప్రారంభించాడు. యువజన సంఘాలలో, బంధుమిత్రుల కమిటీలో ఉంటూ టీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మిలిటెంట్ పోరాటాలు కొనసాగించాడు. నూతన వ్యవస్థ రాకుండా పీడిత ప్రజల సమస్యలు పరిష్కారం కావని ఆలోచించి తన బావ అమరుడు సింగరేణి ఆర్గనైజర్ కామ్రేడ్ బండారి రఘుపతి బాటలో నడవాలని విప్లవ మార్గాన్ని ఎంచుకున్నాడు.

2018లో మావోయిస్టు పార్టీ, పీఎల్‌జీఏ లోకి భర్తీ అయ్యాడు. సైద్ధాంతిక, రాజకీయ జ్ఞానాన్ని పెంచుకొంటూ, మిలిటరీ ట్రైనింగ్‌ను పొందుతూ మొదటగా దళంలో టీచర్ బాధ్యతలను నిర్వహించాడు. అందరికీ చదువు నేర్పాడు. ఏ పని చెప్పిన ఎంతో బాధ్యతగా చేసేవాడు. 2019లో ఏటూర్‌నాగారం-మహదేవ్‌పూర్ దళానికి బదిలీ చేయడం జరిగింది. ఈ ప్రాంతంలో పార్టీని బలోపేతం చేయటానికి ప్రజలతో సంబంధాలు కొనసాగిస్తూ, తీవ్ర నిర్బంధంలో ఎలాంటి ఊగిసలాట లేకుండా ఉద్యమ అభివృద్ధే ధ్యేయంగా పట్టుదలతో పనిని కొనసాగించాడు. ధైర్యం, సాహసాలతో శత్రువు చేసిన అనేక దాడుల నుండి తృటిలో తప్పించుకున్నాడు. 2021 నవంబర్ 18న ఉదయం 9గం॥లకు పెద్దంపేట వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో దళం కామ్రేడ్స్‌తో పాటు శత్రువుపై దాడి చేస్తూ క్షేమంగా రిట్రీట్ అయ్యారు. కామ్రేడ్ విజేందర్‌ను రాబోయే మీటింగ్‌లో ఏసీయమ్‌గా ప్రమోట్ చేయాలని జిల్లా కమిటి నిర్ణయించుకున్నది. తెలంగాణ ఉద్యమంలో ఎదుగుతున్న కామ్రేడ్స్‌లో కామ్రేడ్ భిక్షపతి ఒకరు.



**కామ్రేడ్ విజేందర్**

శత్రువు దాడులను సాహసోపేతంగా పోరాడుతూ తప్పించుకుంటున్న దళాన్ని నిర్మూలించటానికి శత్రువు నిసిగ్గుగా విష ప్రయోగం చేశాడు. నమ్మిన వ్యక్తే ద్రోహిగా మారి విషాహారాన్ని దళానికి చేరవేయగ దాన్ని తిన్న వెంటనే కామ్రేడ్ భిక్షపతి తీవ్ర అనారోగ్యానికి గురై సాయంత్రం 6గం॥కు 2021 జనవరి 10 తారీఖున తుదిశ్వాస విడిచాడు.

కామ్రేడ్ విజేందర్ మరణం జేయమ్‌డబ్ల్యూపీ ఉద్యమానికి తెలంగాణ ఉద్యమానికి తీవ్ర నష్టం కలిగింది. కామ్రేడ్ విజేందర్ కామ్రేడ్స్ అందరికి ఎంతో ఆదర్శంగా ఉండేవాడు. విప్లవ యువకిరణం నేలరాలిపోవడం వెంటనే మనం భర్తీ చేయలేని స్థితి. అయితే కొనసాగుతున్న ప్రజా ఉద్యమం తప్పకుండా కామ్రేడ్ విజేందర్ స్థానాన్ని భర్తీ చేస్తుంది. వెను వేల విప్లవ కిరణాలను సృష్టిస్తుంది. విప్లవ కారుల మరణం వృధా కాదు - అంతిమ విజయం ప్రజలదే. కామ్రేడ్ విజేందర్ ఆశయాలను చివరి వరకు కొనసాగిద్దాం. ★

---

జీవో 3 అమలు అసలు లక్ష్యం రాజ్యాంగంలోని అధికరణలు 46, 29, 5-ఎలలో షెడ్యూల్డ్ తెగల విద్య, భాషా, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కాపాడుతూ వారిని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, సమానత్వం పొందే విధంగా అభివృద్ధి చేయడం. అధికరణం 29 దేశంలోని ఒక ప్రదేశంలో నివసిస్తున్న పౌర సమాజానికి చెందిన ఏదేని వర్గం వారు తమ ప్రత్యేక భాష, లిపి, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కాపాడుకునే హక్కు కల్పిస్తుంది. ప్రాథమిక స్థాయిలో విద్యా బోధనకు అవకాశం కల్పించటం, భాషాపరంగా ఆదివాసీ వర్గాలకు చెందిన పిల్లలకు ప్రాథమిక స్థాయిలో వారి మాతృభాషలోనే విద్యా బోధన చేయుటకు ప్రతి రాష్ట్ర ప్రభుత్వం అలాగే స్థానిక సాధికార సంస్థ ఆ రాష్ట్రంలో వసతులు సమకూర్చాలని అధికరణం 350ఏ తెలుపుతుంది. అందులో భాగంగానే, 2004-05 విద్యా సంవత్సరం నుండి ఎనిమిది గిరిజన భాషల్లో (గోండీ, కొలామి, కోయ, బంజారా, ఆదివాసి, ఒరియా, కొండ, కువి) ప్రాథమిక స్థాయిలో విద్యా బోధన ఆరంభమైంది. తత్ఫలితంగా షెడ్యూల్డ్ ఏరియాలోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం గణనీయంగా పెరిగింది. గిరిజన ప్రాంతాల్లో స్థానిక భాషలో విద్యా బోధన జరుగుతుండటం వలన బడి మానివేసే విద్యార్థుల సంఖ్య అప్పటివరకూ 60 శాతం వరకూ ఉండేది. ప్రాథమిక స్థాయి పాఠశాలల్లో మాతృభాషలో విద్యా బోధన చేయాలన్నా, మాట్లాడాలన్నా, స్థానికంగా ఉండి విద్యనందించే ఆదివాసి ఉపాధ్యాయునికే సాధ్యమవుతుంది. ఆదివాసీ ఉపాధ్యాయులే బోధకులుగా ఉన్నప్పుడు 'మా సారు' అనే భావనతో పాఠశాలకు క్రమం తప్పకుండా రావడానికి ఇష్టపడతారు. వారికంటూ మాతృభాషలో భావనా ప్రపంచమొకటి ఉంటుంది. ఈ పనిని ఆదివాసియేతర ఉపాధ్యాయులు చేయలేరు.

నిర్దిష్టమైన, విస్తృతమైన లక్ష్యంతో పుట్టుకొచ్చిన జీవో 3 ని ఉన్నత న్యాస్థానం కొట్టివేయడం ఆదివాసీ సమాజాన్ని తల్లివంటి మాతృభాష నుండి, బడి నుండి దూరం చేయడమే. చట్టాల్లో లోపాలుంటే సరిదిద్దాలి కానీ, ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను, జీవోలను లొసుగులను అడ్డం పెట్టుకొని రద్దు చేయడం ఆదివాసీల హక్కులను కాలరాయడమే కాక, రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ స్ఫూర్తికి విరుద్ధం కూడా.

రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిద్దాం. ఐదవ షెడ్యూల్డ్‌లో రూపొందించిన అంశాల అమలుకు ఉద్యమిద్దాం. ★

సిద్ధాంత వ్యాసం

# మార్క్సిజం యొక్క మూడు మూలాధారాలూ, మూడు అంశీభూత భాగాలూ

మార్క్స్ ఉపదేశాలు నాగరిక ప్రపంచమంతటా బూర్జువా విజ్ఞాన శాస్త్రానికి (అధికారయుతమైన, ఉదారవాద విజ్ఞానశాస్త్రానికి కూడ) అత్యంత శత్రు భావాన్నీ, ద్వేశాన్నీ ఉత్పన్నం చేస్తున్నాయి. అవి మార్క్సిజాన్ని ఒక రకమైన "హానికరమైన పక్షం"గా పరిగణిస్తున్నాయి. అవి వేరొక వైఖరిని ప్రదర్శిస్తాయని ఆశించలేము, ఎందుకంటే వర్గ పోరాటం ప్రాతిపదికగా ఏర్పడిన సమాజంలో "నిష్పాక్షిక"మైన సామాజికశాస్త్రం అనేది ఏదీ వుండజాలదు. అధికారయుతమైన, ఉదారవాద విజ్ఞానశాస్త్రం అంతా ఏదో విధంగా వేతన బానిసత్వాన్ని సమర్థిస్తూ వుంటే, మార్క్సిజం ఆ వేతన బానిసత్వం మీద సడలుబాటు లేని యుద్ధాన్ని ప్రకటించింది. వేతన బానిస సమాజంలో విజ్ఞానశాస్త్రం నిష్పాక్షికంగా వుంటుందని ఆశించడం పెట్టుబడిదార్ల లాభాలను తగ్గించుకుని కార్మికుల వేతనాలను పెంచే సమస్యమీద ఉత్పత్తిదారులు నిష్పాక్షికంగా వుంటారని ఆశించడమంతటి తెలివితక్కువ అమాయకత్వమే అవుతుంది.

అంతేకాదు. తత్వశాస్త్ర చరిత్ర, సమజికశాస్త్ర చరిత్ర అత్యంత స్పష్టంగా తెలుపుతున్నది ఏమిటంటే, ప్రపంచ నాగరికతాభివృద్ధి రాజమార్గానికి దూరంగా ఎక్కడో ఉత్పన్నమైన ఏదో ఒక కుంచితమూ, శిలీభూతమూ అయిన సిద్ధాంతం అనే అర్థంలో మార్క్సిజంలో "ఒంటెత్తువాదా"న్ని పోలిన లక్షణం కించిత్తు కూడా లేదు. తద్భిన్నంగా మానవ జాతిలో అగ్రశ్రేణికి చెందిన భావులకు ఇదివరకే లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలను ఇవ్వడంలోనే మార్క్స్ ప్రతిభ వుంది. తత్వశాస్త్రంలోనూ, అర్థశాస్త్రంలోనూ, సోషలిజంలోనూ మహాపండితులైన వారి బోధలకు సూటి అయిన తక్షణమైన కొనసాగింపుగానే మార్క్స్ సిద్ధాంతం ఉద్భవించింది.

మార్క్సిస్టు సిద్ధాంతం సర్వశక్తివంతమైనది, ఎందుకంటే అది సత్యమైనది. అది సమగ్రమైనది, సమరసమైనది, ఏ రకమైన మూఢనమ్మకంతో గానీ, అభివృద్ధి నిరోధకత్వంతో గానీ, బూర్జువా పీడనను సమర్థించడంతో గానీ రాజీ పడని పరిపూర్ణమైన ప్రపంచ దృక్పథాన్ని మానవులకు సమకూరుస్తుంది. అది జర్మన్ తత్వశాస్త్రంలోనూ, ఇంగీషు అర్థశాస్త్రంలోనూ, ఫ్రెంచి సోషలిజంలోనూ వ్యక్తమైన విధంగా పందొమ్మిదవ శతాబ్దంలో మానవాళి సృజించినదానిలో ఉత్తమమైన దానికి న్యాయమైన వారసులు.

మార్క్సిజం యొక్క యీ మూడు మూలాధారాలను గురించీ, దాని అంశీభూతములు కూడా అయిన మూడు భాగాలను గురించీ మేమిప్పుడు క్లుప్తంగా వివరిస్తాం.

మార్క్సిజపు తత్వశాస్త్రం భౌతికవాదం. యూరప్ ఖండం యొక్క ఆధునిక చరిత్ర అంతటిలోనూ, అందులో ప్రత్యేకించి పద్దెనిమిదవ శతాబ్దం చివరిలో మధ్యయుగం నాటి అన్ని రకాల చెత్తకూ వ్యతిరేకంగానూ, సంస్థలలోనూ భావాలలోనూ వుండిన ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగానూ కృతనిశ్చితమైన పోరాటం సాగిన ఫ్రాన్సులో ప్రకృతిశాస్త్రాల బోధలన్నిటికీ తగినట్టుగానూ, మూఢనమ్మకాలకూ, డాంబికాలు వగైరాలకూ వ్యతిరేకంగానూ నిరంతరాయంగా ఎదిరించి నిలబడగలిగిన ఒకే ఒక తత్వశాస్త్రం భైతికవాదమేనని రుజువైంది. అందుచేత ప్రజాస్వామ్యానికి శత్రువులైనవారు భౌతికవాదాన్ని "పూర్వపక్షం" చేయడానికీ, దాన్ని బలహీనపరచి, అపఖ్యాతి పాలుచచేయడానికీ ఎల్లప్పుడూ తమ సర్వశక్తులనూ వినియోగించారు; ఎల్లప్పుడూ ఏదో విధంగా మతాన్ని సమర్థించేవి, లేక బలపర్చేవి అయిన రకరకాల తాత్విక భావవాద రూపాలను ప్రోత్సహిస్తూనే వచ్చారు.

మార్క్స్, ఎంగెల్సులు తాత్విక భౌతికవాదాన్ని అత్యంత దృఢనిశ్చయంతో సమర్థించి యీ ప్రాతిపదిక నుంచి వైదొలగిన పెడమార్గం ప్రతీది ఎంత తీవ్రమైన పొరపాటో పదేపదే వివరించారు. ఎంగెల్స్ రచించిన "లుడ్విగ్ ఫొయెర్‌బాఖ్," "యాంటి డ్యూరింగ్" అనే గ్రంథాలలో వారి భావాలు అత్యంత స్పష్టంగానూ విపులంగానూ వివరించబడ్డాయి. ఇవి "కమ్యూనిస్టు ప్రణాళిక" లాగానే వర్గ చైతన్యం కలిగిన ప్రతి కార్మికునికీ పాఠ్య గ్రంథాలు.

అయితే, మార్క్స్ పద్దెనిమిదవ శతాబ్దపు భౌతికవాదంతోనే ఆగిపోలేదు: ఆయన తత్వశాస్త్రాన్ని ముందుకు తీసుకుపోయాడు. ఆయన దానిని జర్మన్ సాంప్రదాయిక తత్వశాస్త్రం సాధించిన విజయాలతో, అందులోనూ ముఖ్యంగా హేగెల్ సిద్ధాంతంతో పరిపుష్టం చేశాడు. ఈ హేగెల్ సిద్ధాంతం ఫొయెర్‌బాఖ్ భైతికవాదానికి దారితీసింది. అందులో ప్రధానమైన చేర్పు గతితర్కం, అంటే, అభివృద్ధిని దాని పరిపూర్ణమైన, ప్రగాఢమైన, అత్యంత సమగ్రమైన రూపంలో చూపించే సిద్ధాంతం, నిత్యం అభివృద్ధి చెందే పదార్థం యొక్క ప్రతిబింబాన్ని మనకు ప్రదర్శించే మానవ విజ్ఞానపు సాపేక్షిత గురించిన సిద్ధాంతం. పకృతి శాస్త్రంలో రేడియం, ఎలక్ట్రానులు, మూల ద్రవ్యాలు వేరు పదార్థాలుగా మారిపోవడం మొదలైన ఇటీవలి ఆవిష్కరణలు, పాత కాలపు మృతి చెందిన భావవాదానికి తిరిగివెళ్లి బూర్జువా తత్వశాస్త్రజ్ఞులు చేసే "నూతన" బోధనలన్నీ విఫలం చెందగా, మార్క్స్ యొక్క గతితార్కిక భౌతికవాదానికి అద్భుతమైన ధ్రువీకరణలు.

మార్క్స్ తాత్విక భౌతికవాదాన్ని ప్రగాఢమొనర్చి, పూర్తిగా అభివృద్ధి చేసి, ప్రకృతిని గురించిన ప్రజ్ఞానాన్ని మానవ సమాజం గురించిన ప్రజ్ఞానానికి కూడా వర్యించేట్టు విస్తృతపర్చాడు. ఆయన చారిత్రక భౌతికవాదం శాస్త్రీయ చింతన సాధించిన ఒక మహత్తర విజయం. చరిత్రను, రాజకీయాలను గురించిన అభిప్రాయాలలో అంతకు పూర్వం ప్రబలంగా వుండిన అవ్యక్తస్థితి, నియమరహితస్థితి స్థానంలో ఉత్పాదక శక్తుల పెరుగుదల ఫలితంగా సామాజిక జీవితపు ఒక వ్యవస్థ నుండి మరొక ఉన్నత వ్యవస్థ ఎలా అభివృద్ధి చెందుతుందో ఉదాహరణకు ఫ్యూడలిజం నుంచి పెట్టుబడిదారీ వ్యవస్థ ఎలా ఉత్పన్నమవుతుందో నిరూపించే ఆశ్చర్యకరమైనంత పరిపూర్ణమైన సమరసమైన శాస్త్రీయ సిద్ధాంతం వచ్చింది.

మానవుని ఇష్టానిష్టాలతో నిమిత్తం లేకుండా స్వతంత్రంగా ఉనికిలోవున్న ప్రకృతిని (అంటే, అభివృద్ధి చెందే పదార్థాన్ని) అతని జ్ఞానం ఏవిధంగా ప్రతిబింబిస్తుందో అలాగే మానవుని సామాజిక జ్ఞానం (అంటే, అతనికున్న తాత్విక, మత, రాజకీయ భావాలూ, సిద్ధాంతాలూ వగైరా) సమాజపు ఆర్థిక వ్యవస్థను ప్రతిబింబిస్తుంది. రాజకీయ సంస్థలు ఆర్థిక పునాది మీద నిర్మింపబడిన ఉపనిర్మాణం. ఉదాహరణకు, ఆధునిక యూరపియన్ రాజ్యాల యొక్క వివిధ రాజకీయ రూపాలు శ్రామికవర్గంపై బూర్జువా వర్గపు అధికారాన్ని పటిష్టం చేసేటందుకు ఉపయోగపడుతుండటాన్ని మనం చూస్తున్నాం.

మార్క్స్ తత్వశాస్త్రం మానవజాతికి, అందులోనూ ముఖ్యంగా కార్మికవర్గానికి శక్తివంతమైన జ్ఞాన సాధనాలను సమకూర్చిన పరిపూర్ణమైన తాత్విక భౌతికవాదమే.

II

ఆర్థిక వ్యవస్థ పునాదిపైనే రాజకీయ ఉపనిర్మాణం లేస్తుందనే విషయాన్ని గుర్తించి, మార్క్స్ యీ ఆర్థిక వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించడానికి ఎక్కువ శ్రద్ధ వహించాడు. మార్క్స్ తన ప్రధాన గ్రంథం అయిన "పెట్టుబడి"లో ఆధునిక సమాజపు, అంటే పెట్టుబడిదారీ సమాజపు, ఆర్థిక వ్యవస్థను గురించి పరిశీలన జరిపాడు. మార్క్స్ పూర్వపు సాంప్రదాయిక అర్థశాస్త్రం, పెట్టుబడిదారీ దేశాలలో కల్లా అత్యంత అభివృద్ధి చెందిన ఇంగ్లండులో ఉత్పన్నం అయింది. ఆడమ్ స్మిత్, డేవిడ్ రికార్డోలు ఆర్థిక వ్యవస్థను పరిశీలించి విలువ శ్రమ సిద్ధాంతానికి పునాదులు వేశారు. వారి కృషిని మార్క్స్ కొనసాగించాడు; ఆయన ఆ సిద్ధాంతానికి రుజువును సమకూర్చి దానిని సుసంగతంగా అభివృద్ధి చేశాడు. ప్రతి సరుకుయొక్క విలువా దానిని ఉత్పత్తి చేయడానికి ఖర్చు చేయబడే సామాజికంగా అవసరమైన శ్రమ కాలాన్నిబట్టి నిర్ణయం అవుతుందని నిరూపించాడు.

బూర్జువా అర్థశాస్త్రజ్ఞులు వస్తువుల మధ్య గల సంబంధాన్ని (ఒక సరుకుతో మరొక సరుకును మారకం చేసుకోవడమనే సంబంధాన్ని) గుర్తించగా మార్క్స్ మనుష్యుల మధ్యగల సంబంధాన్ని బైటపెట్టాడు. సరుకుల మారకం మార్కెట్ ద్వారా వ్యక్తిగత ఉత్పత్తిదారుల మధ్య ఉండే సంబంధాన్ని వ్యక్తం చేస్తుంది. ఈ సంబంధం అంతకంతకు మరింత సన్నిహితం అవుతూ వుండడాన్ని, విడి ఉత్పత్తిదారుల ఆర్థిక జీవితం యావత్తునూ ఒకటిగా, విడదీయరాని విధంగా ఏకం చెయ్యడాన్ని ధనం తెలియజేస్తుంది. ఈ సంబంధం మరింత అభివృద్ధి చెందడాన్ని – మానవ శ్రమశక్తి ఒక సరుకుగా తయారవడాన్ని – పెట్టుబడి తెలియజేస్తుంది. వేతన కార్మికుడు తన శ్రమశక్తిని భూమిని, ఫ్యాక్టరీలనూ, శ్రమ పరికరాలనూ కలిగివున్న యజమానికి అమ్ముకుంటాడు. కార్మికుడు తాను పని చేసే రోజులో ఒక భాగాన్ని తననూ, తన కుటుంబాన్ని పోషించుకోవడానికి అయే ఖర్చుల సంపాదనకు (వేతనానికి) వినియోగిస్తాడు, ఆ రోజులో రెండవ భాగాన్ని ఎలాంటి ప్రతిఫలం లేకుండా పెట్టుబడిదారుని లాభానికి మూలాధారం అయిన అదనపు విలువను సృష్టించడానికి వినియోగిస్తాడు. ఈ అదనపు విలువే పెట్టుబడిదారీ వర్గపు సంపదకు మూలాధారం.

అదనపు విలువ సిద్ధాంతం మార్క్స్ ఆర్థిక సిద్ధాంతానికి పునాది రాయి.

కార్మికుని శ్రమ సృష్టించిన పెట్టుబడి, చిన్న ఉత్పత్తిదారులను నాశనం చేయడం ద్వారానూ, నిరుద్యోగుల సైన్యాన్ని సృష్టించడం ద్వారానూ కార్మికుణ్ణే అణచివేస్తుంది. కాని వ్యవసాయ రంగంలో కూడా ఇదే పరిణామం సంభవిస్తోందని గ్రహించాలి. అక్కడ భారీస్థాయి పెట్టుబడిదారీ వ్యవసాయపు ఆధిక్యత పెరుగుతోంది. యంత్రాల వినియోగం హెచ్చు అవుతోంది, డబ్బు పెట్టుబడి గుప్పెట్లోపడి రైతాంగ ఆర్థిక వ్యవస్థ పతనం చెందుతోంది, సాంకేతిక పరిజ్ఞానపు వెనుకబాటుతనం భారం కింద క్రుంగి నాశనం అవుతోంది. సన్నకారు ఉత్పత్తి యొక్క క్షయం వ్యవసాయ రంగంలో వివిధ రూపాలను ధరిస్తోంది, కాని అది క్షీణించిపోతోందన్న విషయం మాత్రం నిర్వివాదం.

సన్నకారు ఉత్పత్తిని నాశనం చేయడం ద్వారా పెట్టుబడి శ్రమ ఉత్పాదకత పెరుగుదలకూ, బడా పెట్టుబడిదారుల సంఘాలు గుత్తాధిపత్య స్థితిని నెలకొల్పడానికీ దారితీస్తుంది. ఉత్పత్తియే అంతకంతకు ఎక్కువ సామాజికం అవుతుంది–లక్షలాది, కోట్లాది కార్మికులు ఒక క్రమబద్ధమైన ఆర్థిక నిర్మాణంగా కట్టుబాటు అవుతారు–కాని యీ సమిష్టి శ్రమ ఫలితం మాత్రం పిడికెడు మంది పెట్టుబడిదారులచే భుక్తం చేసుకోబడుతుంది. ఉత్పత్తిలో అరాజకత్వం, సంక్షోభాలు, మార్కెట్ల కోసం ఉగ్రమైన వేట, జన బాహుళ్యపు ఉనికికే భద్రత లేకపోవడం తీవ్రమైపోతాయి.

కార్మికులు పెట్టుబడి మీద ఆధారపడి వుండే స్థితిని అంతకంతకు అధికం చేయడం మూలంగా పెట్టుబడిదారీ విధానం సమైక్య శ్రమ యొక్క మహత్తర శక్తిని సృష్టిస్తుంది.

సరుకుల ఉత్పత్తి మీద ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ అంకుర దశ నుంచి, సరళ మారకం దశ నుంచి దాని అత్యున్నత రూపాల వరకూ భారీస్థాయి ఉత్పత్తి వరకూ పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధిని మార్క్స్ వివరించాడు.

పాతవి కొత్తవి, అన్ని పెట్టుబడిదారీ దేశాల అనుభవం అంతకంతకు ఎక్కువ మంది కార్మికులకు ఆయేటికాయేడు ఈ మార్క్స్ సిద్ధాంతంలోని సత్యాన్ని మరింత కళ్లకు కట్టినట్టుగా చూపిస్తుంది.

పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచమంతటా విజయం పొందింది, కాని యీ విజయం పెట్టుబడి మీద శ్రమ సాధించబోయే విజయానికి నాంది మాత్రమే.

III

ఫ్యూడల్ వ్యవస్థ కూలదోయబడి ప్రపంచంలో "స్వేచ్ఛాయుత" పెట్టుబడిదారీ సమాజం రావడంతోనే యీ స్వేచ్ఛ అంటే శ్రామిక ప్రజలను పీడించి దోచుకనే ఒక కొత్త పద్ధతి మాత్రమే అనేది వెంటనే స్పష్టం అయిపోయింది. ఈ పీడనకు ప్రతివర్తనగానూ అసమ్మతిగానూ రకరకాల సోషలిస్టు సిద్ధాంతాలు తక్షణమే తల ఎత్తాయి. కాని ఆదిలో వచ్చిన సోషలిజం ఊహాజనిత సోషలిజంగానే వుండిపోయింది. అది పెట్టుబడిదారీ సమాజాన్ని విమర్శించి, దానిని ఖండించి తిట్టింది,

దాని నాశనాన్ని గురించి అది కలలు కంది, అది ఉత్తమ సమాజ వ్యవస్థను గురించి వూహించింది, దోపిడి యొక్క నీతి రాహిత్యాన్ని గురించి ధనికులకు నచ్చచెప్పి ఒప్పించడానికి ప్రయత్నించింది.

కాని ఊహాజనిత సోషలిజం నిజమైన పరిష్కార మార్గాన్ని చూపించలేకపోయింది. పెట్టుబడిదారీ వ్యవస్థలో వేతన బానిసత్వపు సారం ఏమిటో అది వివరించలేకపోయింది, పెట్టుబడిదారీ అభివృద్ధి నియమాలను బైటపెట్టడం గాని ఏ జమాజిక శక్తి నూతన సమాజ సృష్టికర్త కాగల సామర్థ్యం కలిగి వుందో చూపడం గాని చేయలేకపోయింది.

ఇది ఇలా వుండగా ఫ్యూడల్ వ్యవస్థ, భూదాస్య వ్యవస్థ పతనం చెందిన వెనువెంటనే యూరఫ్‌లో ప్రతిచోటా, ముఖ్యంగా ఫ్రాన్స్‌లో, వచ్చిన ఉధృతమైన విప్లవాలు, యీ పరిణామానికంతటికీ ప్రాతిపదికా, చోదకశక్తీ వర్గ పోరాటమే అన్న విషయాన్ని అంతకంతకు మరింత స్పష్టంగా బైటపెట్టాయి.

ఫ్యూడల్ వర్గంపై సాధింపబడిన రాజకీయ స్వాతంత్ర్య సంబంధమైన ఏ ఒక్క విజయమూ కూడా తెంపరితనంతో కూడిన ప్రతిఘటనను ఎదుర్కొకుండా లభించలేదు. ఏ ఒక్క పెట్టుబడిదారీ దేశమూ కూడ, పెట్టుబడిదారీ సమాజంలో వివిధ వర్గాల మధ్య జీవన్మరణ పోరాటం తప్ప కొద్దో గొప్పో స్వేచ్ఛాయుత, ప్రజాస్వామిక ప్రాతిపదికపై వికసించలేదు.

దీన్నుంచి, ప్రపంచ చర్నిత బోధించే యీ గుణపాఠాన్ని మొట్టమొదటి సారిగా గ్రహించి, ఆ గుణపాఠాన్ని సుసంగతంగా అన్వయించడంలోనే మార్క్స్ ప్రతిభ వుంది. ఈ గుణపాఠమే వర్గపోరాట సిద్ధాంతం.

ప్రజలు ఎల్లప్పుడూ రాజకీయాలలో వంచనకూ ఆత్మవంచనకూ తెలివి తక్కువగా బలి అవుతూనే వున్నారు, అన్ని నైతిక, మత, రాజకీయ, సాంఘీక పదజాలాల, ప్రకటనల, వాగ్దానాల వెనుక ఏదో ఒక వర్గం యొక్క ప్రయోజనాలు దాగివున్నాయనే విషయాన్ని గ్రహించేటంత వరకూ వారలా బలి అవుతూనే వుంటారు. ప్రతి పురాతన సంస్థా, అది ఎంత అనాగరికమైనదిగానూ, కుళ్ళిపోయినది గానూ కనబడినప్పటికీ పాలకవర్గాలకు చెందిన కొన్ని శక్తులు దాన్ని నిలబెడుతున్నాయన్న విషయాన్ని గ్రహించకుండా వున్నంత వరకూ సంస్కరణవాదులూ, అభివృద్ధి కాముకులూ పాత వ్యవస్థను సమర్థించే వారి చేత ఎల్లప్పుడూ మోసగించబడుతూనే వుంటారు. ఆ వర్గాల ప్రతిఘటనను పటా పంచలు చేయడానికి ఒకే ఒక మార్గం వుంది, అదేమిటంటే మన చుట్టూ వున్న సమాజంలోనే పాతను తుడిచివేసి కొత్తను సృష్టించే సామర్థ్యం గలిగివున్న శక్తులను–సమాజంలో వాటి స్థానాన్ని బట్టి ఆ పని చేసి తీరవలసిన శక్తులను – వెలికి తెచ్చి పోరాటం కోసం ఆ శక్తులను విజ్ఞానవంతులను చేసి సంఘటిత పర్చడం.

పీడిత వర్గాలన్నీ తామింతవరకూ పిడిమగ్గుగూన్న ఆత్మిక బానిసత్వం నుంచి బైటపడే మార్గాన్ని శ్రామిక వర్గానికి చూపినది మార్క్స్ బోధించిన తాత్విక భౌతికవాదం ఒక్కటే. పెట్టుబడిదారీ విధానపు సాధారణ వ్యవస్థలో శ్రామికవర్గం యొక్క నిజమైన స్థానం ఏదో వివరించినది మార్క్స్ ఆర్థిక సిద్ధాంతం ఒక్కటే.

అమెరికా మొదలు జపాను వరకు, స్వీడన్ మొదలు దక్షిణాఫ్రికా వరకు ప్రపంచమంతటా శ్రామికవర్గపు స్వతంత్ర సంఘాలు వృద్ధి అవుతున్నాయి. తన వర్గపోరాటాన్ని సాగించడం ద్వారా శ్రామికవర్గం విజ్ఞానాన్నీ, వికాసాన్నీ పొందుతోంది; అది బూర్జువా సమాజపు దుర్భ్రమలను వదిలించుకుంటొంది; అది తన శ్రేణులను మరింత సన్నిహితంగా సమీకరించుకుంటోంది, తన విజయాల ప్రమాణాన్ని అంచనా వేయడం నేర్చుకుటోంది; అది తన బలాలను పటిష్టం చేసుకుంటోంది, అప్రతిహతంగా అభివృద్ధి చెందుతోంది. ప్ర

**మనం ప్రజలతో మాట్లాడటం నేర్చుకోవాలి. గ్రాంథిక భాషలో కాదు, ప్రజల, ఆశయాల కోసం పోరాడే యోధుల భాషలో మాట్లాడాలి, వారి ప్రతి మాట, ప్రతి ఆవం, కోట్లాది ప్రజల ఆశయాలను, మనోభావాలరు ప్రతిబింబిస్తాయి. అంతే కాక మనం ప్రజలకు అర్థమయ్యే భాషలో మాట్లాడటం నేర్చుకోకపోతే ప్రజలు మన నిర్ణయాలను జీర్ణం చేసుకోలేరు.**

**రాసిన ప్రతిసారి, మాట్లాడిన ప్రతిసారి పార్టీ శ్రేణులను దృష్టిలో పెట్టుకోండి. వారు నిన్ను అర్థం చేసుకోవాలి, నీ పిలుపును విశ్వసించి, నిన్ను అనుసరించడానికి సిద్ధపడాలి: నువ్వు ఎవరికోసమైతే రాస్తున్నావో, ఎవరికోసమైతే మాట్లాడుతున్నావో, వారిని దృష్టిలో పెట్టుకోవాలి.**

**కామ్రేడ్ మావో**

# ఫిలిప్పైన్ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత స్వభావం

**2020 ఏప్రిల్ 26**

**– జోస్ మారియా సిసాన్**

ఫిలిప్పైన్స్‌ను 'నూతనంగా పారిశ్రామికీకరణ చెందుతున్న దేశం'గాను, 'ఆవిర్భవిస్తున్న మార్కెట్'గానూ ఫిలిప్పైన్ ప్రతీఘాతుక రాజ్య ఆర్థికవేత్తలు, గణాంకవేత్తలు, అంతర్జాతీయ ద్రవ్య నిధి చెబుతున్నది. ఉత్పత్తి ఫలంలో వ్యవసాయం, ఉపాధిలో వాటాను తక్కువ చేయడం ద్వారా, పరిశ్రమ, సేవల వాటాలను ఎక్కువ చేయడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతున్నదన్న భ్రమను సృష్టిస్తున్నారు. ముఖ్యంగా ఈ రెండో దానిని బట్టి ఫిలిప్పైన్స్‌లో లేని పారిశ్రామిక అభివృద్ధిని గురించి చెబుతున్నారు.

**అభివృద్ధి లేమి, నిరుద్యోగం, మూకుమ్మడి పేదరికం**

నిజానికి గడచిన నాలుగు దశాబ్దాల నయా ఉదారవాద విధానంలో అభివృద్ధి చెందని ఫిలిప్పైన్స్ ఆర్థిక వ్యవస్థ పారిశ్రామిక పూర్వ, అర్ధభూస్వామ్య స్వభావం మరింత హెచ్చింది, తీవ్రతరమయింది. ఇది దేశంలో మరింతగా వినిమయ దృక్పథాన్ని, దిగుమతి సామగ్రిపై, వినిమయ ఉత్పత్తులపై ఆధీనతనూ పెంచింది. విదేశీ రుణం, పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల అనిశ్చిత ప్రవాహాలు, వలస కార్మికుల విదేశీ మారక ద్రవ్య మొత్తాలు, కాల్ సెంటర్‌ల ఆదాయాలూ పెరుగుతున్నాయి.

2019లో జీడీపీ 376 బిలియన్ అమెరికా డాలర్‌లు. దీన్ని 109 మిలియన్‌లుగా ఉన్న జనాభాతో విభజిస్తే తలసరి జీడీపీ వస్తుంది. 2018 నాటికి వివిధ రంగాలలో జీడీపీ వాటాలు ఈ విధంగా ఉన్నాయి – వ్యవసాయం 7.4 శాతం, పరిశ్రమ 34 శాతం, సేవా రంగం 58.6 శాతం. నాలుగున్నర కోట్ల శ్రమశక్తి ఈ రకంగా విభజించి ఉన్నది – సేవా రంగం 58.9 శాతం, వ్యవసాయం 22.0 శాతం, పరిశ్రమ 19.1 శాతం. రంగాలవారీ ఉత్పత్తి, ఉపాధికి సంబంధించిన ఈ లెక్కలు అవిశ్వసనీమైనది. మరింత పరిశోధన చేసి వీటిని సరిదిద్దవలసి ఉన్నది.

తలసరి జీడీపీని లెక్కగట్టడానికి జీడీపీని జనాభా సంఖ్యతో విభజించడం, దారిద్ర్యరేఖను నిర్ణయించడానికి రోజుకు 3.20 అమెరికా డాలర్‌లను మాత్రమే ఉపయోగించి పేద ప్రజలను 16.6 శాతంగా ఉన్నారని తక్కువ చేసి చెప్పడం, తీవ్ర అసమానతను కప్పి పుచ్చే దొంగదారి. విదేశీ గుత్తాధిపత్య కార్పొరేషన్‌లు అధిక లాభాలు పొందుతున్నాయి. బడా దళారులు, భూస్వాములతో కూడుకుని ఉన్న 1 శాతం కంటే తక్కువగా ఉన్న జనాభా 90 శాతం కంటే ఎక్కువగా ఉన్న జనాభాను నష్టపరుస్తూ అధిక ఉత్పత్తిని లాక్కుంటుంది.

నిరుద్యోగ రేటు కేవలం 4.5 శాతంగా ఉన్నదని ప్రతీఘాతుక ప్రభుత్వం చెప్పుకుంటుంది. అయితే శ్రమశక్తిలో కోటి మంది నిరుద్యోగులుగా ఉన్నారని కొందరు అధికారులు ఒప్పుకుంటారు. నాలుగున్నర కోట్ల శ్రమశక్తిలో ఇది 22 శాతం అవుతుంది. దీనికి విదేశాలలో ఉద్యోగాల కోసం వెళ్లిన 2.2 కోట్ల వలస కార్మికులను (లెక్కకు రాని, లేదా కాంట్రాక్ట్‌లో లేని వారిని మినహాయించి) కలిపితే దాదాపు 50 శాతం శ్రమశక్తి నిరుద్యోగంలో ఉన్నదని చెప్పవచ్చు.

**వ్యవసాయ రంగం, రైతాంగం**

2020లో అంచనా కట్టిన జీడీపీలో వ్యవసాయం వాటా కేవలం 7.4 శాతం అతి తక్కువని చెప్పాలి. రైతాంగం, భూస్వాములు, వర్తకులూ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ విలువను పూర్తిగా ప్రకటించరు. గణాంకవేత్తలు ప్రధానంగా అంచనాలు, వ్యవసాయ క్షేత్రాల వైమానిక సర్వే, పరిమితమైన కచ్చిత డేటాపై ఆధారపడి చెబుతారు. ఆహార పంటలలో చాలా వరకు రైతాంగం తింటారు కాబట్టి మార్కెట్‌కు చేరుకోదని ఇక్కడ గుర్తు పెట్టుకోవాలి. పోడు వ్యవసాయం, గృహ పశుసంవర్ధకం, స్థానిక చేపల వేట, చేతివృత్తులు, వడ్రంగం, స్థానిక అమ్మకాల వంటి ఇతర చిన్న వృత్తులను కూడా లెక్కకు తీసుకోలేదు.

ఉపాధిలో వ్యవసాయం వాటా నాలుగున్నర కోట్ల శ్రమశక్తిలో 22 శాతం మాత్రమే ఉందంటున్నారు. అధికారిక గణాంకాల ప్రకారం కూడా వ్యవసాయంలో ఉపాధి మరో మౌలిక ఉత్పాదక రంగమైన పారిశ్రామిక రంగంతో పోల్చుకున్నప్పుడు ఇప్పటికీ 53 శాతం కంటే ఎక్కువగా ఉన్నది. కోటి మంది ఫిలిపినో రైతులు ఉన్నారంటున్నారు. ఇది ఎలా లెక్క కట్టారో, వ్యవసాయ కుటుంబ పెద్దలను మాత్రమే లెక్కలోకి తీసుకున్నారా అన్నది అస్పష్టంగా ఉన్నది. విదేశాలలో ఉన్న ఫిలిపినో వలస కార్మికుల సంఖ్య దాన్ని మించి 2.2 కోట్లు ఉన్నదంటే ఇది స్పష్టంగా తప్పుడు అంకె. పది సంవత్సరాలు, అంతకంటే తక్కువ వయసు ఉన్న పిల్లలతో సహా రైతాంగ కుటుంబాలు వ్యవసాయంలో ఉత్పాదక యూనిట్‌గా పని చేస్తాయన్న వాస్తవం మనకు తెలుసు.

రైతాంగ కుటుంబ, లేదా కుటుంబ సభ్యుల సగటు పరిమాణం కుటుంబానికి 4.4 సభ్యులుగా ఉన్న దేశీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నది. కనీసం 4.4 కోట్ల రైతులు ఉండాలి. వ్యక్తిగతంగా లాంఛనంగా ఉపాధి పొంది ఆ తరువాత ఫ్యాక్టరీలలో అసెంబ్లీ లైన్ పనిలో ఉన్న కార్మికుల మాదిరిగా రైతులను లెక్క గట్టలేం. రైతాంగ కుటుంబం సమిష్టిగా వ్యవసాయము, ఇతర కొన్ని చిన్నపాటి వృత్తులూ చేయడం అవసరం.

జీవనోపాధి, ఇతర సంబంధిత కొలమానాలను బట్టే యావత్తు రైతాంగ కుటుంబాలు గానీ కుటుంబ సభ్యులు గానీ ఒక సామాజిక వర్గం కిందకు వస్తారు. ఆ వర్గంలో కుటుంబ సభ్యులలో ఒకరు ఒక పద్ధతిలో ఆ వర్గాన్ని విడిచిపెడితే తప్ప ఇతర వర్గాల కుటుంబాలకు కూడా ఇదే వర్తిస్తుంది.

రైతాంగం సంఖ్యను తగ్గించడానికి క్రమబద్ధ ప్రయత్నం దృష్ట్యా జనాభా వర్గ విశ్లేషణలో ఇది ఒక ముఖ్యమైన అంశం. ఒక రైతు పారిశ్రామిక కార్మికుడిగా, ఒక ధనిక రైతు వర్తక వడ్డీ కార్యకలాపాల ద్వారా చిన్న భూస్వామిగా, లేదా అతని కొడుకు ఉన్నత విద్య చదివి పట్టణ పెటీ బూర్జువా వర్గంగా మారడం మాదిరిగా రైతాంగ కుటుంబంలో ఒక వ్యక్తి మరో వర్గంలోకి మారితే తప్ప, అతను లేదా ఆమె సీజనల్ వ్యవసాయ కార్మికులుగా పని చేసినా, నిరుద్యోగులుగానో చిరుద్యోగులుగానో ముద్ర పడినా రైతాంగ వర్గానికే చెంది ఉంటారు. వ్యవసాయం ద్వారా సరిపోయినంతగా లేని ఆదాయాన్ని పెంచుకోవడానికి పేద, దిగువ మధ్య తరగతి రైతాంగం పెద్ద సంఖ్యలో ఇతరుల భూమిలో సీజనల్ వ్యవసాయ కార్మికులుగా వెళుతుంటారు, లేదా పట్టణ ప్రాంతాలలో సీజనల్‌గా వెళ్లి దొరికిన పని చేస్తుంటారు.

### పరిశ్రమ, సేవా రంగాలు

బడా విదేశీ బ్యాంకులు, సంస్థలతో కలిసి దళారీ బడా బూర్జువా వర్గము, నిరంకుశ పెట్టుబడిదారులూ నిర్మాణ బూమ్‌ల ద్వారా, పెరిగిన గని తవ్వకాలు, పారిశ్రామిక రంగంలో అర్థ తయారీల ద్వారా అత్యంత లాభాలు సంపాదించారు. ఫిలిప్పైన్ పరిశ్రమగా చెబుతున్నది యంత్ర సామగ్రిని కాని, వ్యూహాత్మక ప్రాధాన్యత ఉన్న అనేక లోహాలు, రసాయనాలను కానీ ఉత్పత్తి చేయదు. దిగుమతి చేసుకున్న సామగ్రి, విడి భాగాలపై ఆధారపడ్డ అర్థ తయారీ కూడా క్షీణించింది.

ఫిలిప్పైన్ పరిశ్రమలో సమస్త ఉపరంగాలూ సామగ్రి, చమురు, ఇతర విడి భాగాల దిగుమతిపైన, ఖనిజ పదార్థాల, కొన్ని అర్థ తయారీ సరుకుల, పళ్ల పంటల, రబ్బర్, పామ్ ఆయిల్ ఎగుమతిపైనా ఆధారపడి ఉన్నాయి. పన్ను చెల్లింపులను తగ్గించడం కోసం ఖనిజ ఉత్పత్తుల విలువలు అత్యంత తక్కువకు నిర్ణయించడంతో బడా దళారులు, వారి విదేశీ భాగస్వాములకు గని తవ్వకం అత్యంత లాభదాయకంగా ఉన్నది. ఫిలిప్పైన్ పోర్టులలో నిర్ణయించిన విలువలకు, విదేశీ పోర్టులలో వాటికి తీవ్రమైన తేడాలు ఉన్నాయి.

ఫిలిప్పైన్స్‌లో ఉన్న సేవా రంగం అతిగా అభివృద్ధి చెందిన దేశంలో పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థ విస్తరణో లేదా పారిశ్రామికానంతర ఆర్థిక వ్యవస్థో కాదు. ఇది పారిశ్రామిక పూర్వ, అర్థభూస్వామ్య ఆర్థిక వ్యవస్థ. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలకు అభివృద్ధి చెందని దేశంగా ఫిలిప్పైన్స్ లొంగి ఉండడం పైననే హోల్‌సేల్, రీటెయిల్ వ్యాపారాలు, బ్యాంకులు, హోటళ్లు, పర్యాటకం, మనోల్లాసం, విద్య, మీడియా, కమ్యూనికేషన్‌లు, కంప్యూటర్ సేవలు, చేతివృత్తులు, రిపెయిర్ దుకాణాలు, నగరం, గ్యాస్, నీటి సరఫరాలూ ఏర్పడ్డాయి.

బడా దళారీ సంస్థలు తమ పెద్ద సేవా సంస్థలతో సేవా రంగంలో నిలదొక్కుకుంటాయి. మౌలిక ఉత్పాదక రంగాలన్నీ కలిపి ఔట్‌పుట్ విలువలు, ఉపాధీ 42 శాతంగా ఉంటే దాని కంటే చాలా ఎక్కువగా ఈ సంస్థలలో 58 శాతానికి మించి ఉన్నాయి. బడా సంస్థలు సేవా రంగాన్ని కావలసినంత పెంచాయి. అయితే చిన్న, మధ్య తరహా సేవా సంస్థలలో ఔట్‌పుట్ విలువలు, ఉపాధిపై అంచనాలతో, పెటీ అమ్మకాలు, ఏదో ఒక పని, వివిధ రకాల స్వయం ఉపాధులతో అది మరింతగా పెరిగింది.

### దిగజారుతున్న నిరుద్యోగ పరిస్థితులు

పట్టణ మురికివాడలలోను, గ్రామీణ ప్రాంతాలలోనూ అదనపు జనాభా లేదా శ్రామిక రిజర్వు సైన్యం వేగంగా పెరిగింది. మురికివాడలలో మునుపటి నిరుద్యోగులు, దొరికిన పనల్లా చేసే వాళ్లు తమ లాంటి వారిని సృష్టిస్తారు. గ్రామీణ ప్రాంతాలు నిరంతరం పట్టణ ప్రాంతాలకు నూతన నిరుద్యోగ వెల్లువలను, దొరికిన పని చేసే వారినీ అందిస్తుంటాయి. వీరు కాక వ్యవసాయ క్షేత్రాల్లో, తోటల్లో అటవీ ప్రాంతాలలో కొండ వాలులలో పోడు వ్యవసాయం వంటి తగ్గిపోతున్న చిన్నపాటి ఉద్యోగాలు చేయాలని గ్రామీణ ప్రాంతంలోనే ఉండిపోయేవారు ఉంటారు.

నిజమైన భూసంస్కరణ, జాతీయ పారిశ్రామికీకరణలు లేకపోవడంతో వ్యవసాయంలో మౌలిక ఉత్పాదక రంగాలలో ప్రతిష్టంభన, క్షీణత, ఆర్థిక వ్యవస్థ అర్థభూస్వామ్య, పారిశ్రామిక పూర్వ స్వభావం తీవ్రతరమయ్యాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో జనాభా వృద్ధితో అదనపు జనాభా, లేదా నిరుద్యోగులు వేగంగా పెరిగారు.

2008 నాటి ద్రవ్య సంక్షోభం నాటి నుంచి ఏర్పడిన ప్రపంచ ఆర్థిక ప్రతిష్టంభన వెలుగులో ఫిలిప్పైన్ ఎగుమతులకు డిమాండ్ బలహీనపడింది. వ్యాపార, బడ్జెట్ లోటులు పెరిగాయి. పేరుకుపోయిన విదేశీ రుణాన్ని తీర్చడం, నూతన రుణాలు పొందడం మరింత కష్టతరమయింది. అభివృద్ధి లేమి, నిరుద్యోగం, మూకుమ్మడి పేదరిక పరిస్థితులు మరింత దిగజారుతున్నాయి.

కోవిడ్-19కు ముందు నెలలలో ఆసియాలో అత్యంత అధికంగా 6-7 శాతం ఆర్థిక వృద్ధి రేటును సాధించినట్టు, నిరుద్యోగ రేటు కేవలం 4.5 శాతంగా ఉన్నట్టు, ఇది అనేక మరింత అభివృద్ధి చెందిన దేశాలలో నిరుద్యోగ రేటు కంటే మెరుగైనదనీ డుటర్టె ప్రభుత్వం చెప్పుకుంది. అయితే మహమ్మారి ప్రభావం, పరిణామాలూ ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ, ఫిలిప్పైన్స్ అర్థవలస, అర్థభూస్వామ్య పాలక వ్యవస్థ సంక్షోభ ముసుగును తీసిపారేసాయి, తీవ్రతరం చేశాయి.

*(మిగతాది 16వ పేజీలో.....)*

# అమెరికా అగ్రరాజ్యంలో నల్లజాతీయులపై శ్వేత జాతి దురహంకార దాడులు

అమెరికా ప్రజల నిరసన జ్వాలలతో రగిలిపోతోంది. జార్జ్ ఫ్లాయిడ్ అనే ఒక నల్ల జాతీయున్ని ఒక పోలీసు అధికారి గొంతుపై కాలు పెట్టి తొక్కి చంపినందుకు నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. మినియా పొలిస్‌లో రాజుకున్న అగ్ని జ్వాలలు అమెరికాలోని ఇతర నగరాలకు కూడా వ్యాపించాయి. జార్జ్ ఫ్లాయిడ్ అనే ...షోర్స్ అమెరికన్‌ను శ్వేతజాతి పోలీస్ అధికారులు పొట్టన పెట్టుకోవడంతో నిరసన చెలరేగిన అల్లర్లతో అమెరికా అట్టుడికిపోతోంది. పోలీసులతో ఆందోళనకారులు బాహాబాహి కొట్లాటలకు దిగి వాషింగ్‌టన్‌లో షాపులు, ఆఫీసులు, వాహనాలకు నిప్పుపెట్టారు. ఆందోళనకారులు అధ్యక్ష భవనం సమీపంలో చెత్తకుప్పకు నిప్పుపెట్టి ఆందోళనకు దిగారు. మినియ పొలిస్‌లో పోలిస్టేషన్ చుట్టముట్టిన ఆందోళనకారులను చెదరగొట్టడానికి పోలీసులు టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించారు. అయినప్పటికీ ఆందోళనకారులు వెనుకకు తగ్గకపోవడంతో అమెరికా ప్రభుత్వం నాలుగు వేల నేషనల్ గార్డులను రంగంలోకి దించింది. ఆందోళనకారులకు, పోలీసులకు జరిగిన కొట్లాటలో ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. న్యూయార్క్‌లో వీధుల్లోకి వచ్చిన ఆందోళనకారులను అదుపు చేయడానికి పోలీసులు ప్రయత్నించడంతో కొట్లాటకు దారితీసింది. పోలీసులు 22 నగరాలలోని ఆందోళనకారులను 2000 మందిని అరెస్టు చేశారు. లాస్ ఎంజిల్స్ నగరంలో నిరసనకారులు భవనాలకు, వాహనాలకు నిప్పు పెట్టారు. దీనితో ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. అట్లాంట, డెన్వర్, లాస్ ఎంజిల్స్, మినియ పొలిస్, శాన్‌ఫ్రాన్‌సిస్కో, సియాటెల్, న్యూయార్క్, వాషింగ్టన్ పన్నెండు నగరాలకుపైగా కర్ఫ్యూ విధించారు.

ఆఫ్రో అమెరికన్ జార్జ్ ఫ్లాయిడ్ హత్యకు నిరసనగా చెలరేగిన అల్లర్లతో అమెరికా అట్టుడుకుతుంది. పోలీసు అధికారి తన మెడ మీద కాలు వేసి తొక్కుతుంటే నిస్సాయ స్థితిలో నాకు ఊపిరి ఆడట్లేదు (ఐ కాంట్ బ్రీత్) అంటూ రోధించిన జార్జ్ ఫ్లాయిడ్ చివరి మాటలే నినాదంగా అమెరికన్ యువత ఉద్యమిస్తున్నదది. వేల సంఖ్యలో రోడ్ల మీదకు వచ్చి విధ్వంసానికి పాల్పడుతూ పోలీసులపై తమ కోపాన్ని చాటుతున్నారు. ఫిలాడెల్ఫియాల్ పోలీసులకు, ఆందోళనకారులకు జరిగిన ఘర్షణలో 13 మంది పోలీసు అధికారులు తీవ్రంగా గాయపడ్డారు. నల్లజాతి వారిని చంపడం ఇకనైనా మానుకోవాలని ప్రజలు పెద్ద ఎత్తున నినదిస్తూ రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిజేస్తూ కర్ఫ్యూను కూడా లెక్క చేయకుండా విధ్వంసాన్ని కొనసాగిస్తున్నారు. దీనితో ప్రభుత్వము కాలిఫోర్నియా, జార్జియా, మిన్నె సోటా, వోహియో తదితర 11 రాష్ట్రాల్లో కర్ఫ్యూ విధించి నేషనల్ గార్డ్సను రంగంలోకి దించింది. నిరసనకారులు అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ వద్ద పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనను చేపట్టారు. ఆందోళనకారుల ప్రదర్శనను రిపోర్ట్ చేసేందుకు వెళ్ళిన రిపోర్టర్లను, మీడియా, ఫొటో గ్రాఫర్లను, పాత్రికేయులను తరిమికొట్టారు. అమెరికాలో ఎక్కడ చూసిన భవనాల గోడలపై, వాహనాల అద్దాలపై, కార్లపై, ప్లకార్డులపై అన్ని చోట్ల ఒకే నినాదం. అందరి నోట ఒకేమాట. జార్జ్ ఫ్లాయిడ్ చివరి మాటలే వినపడుతున్నాయి. (ఐ కాంట్ బ్రీత్).

నల్లజాతి వారిపై పోలీసుల దాష్టీకాలు అలవాటుగా మారాయని నిరసిస్తూ పలు ప్రాంతాల్లో నిరసనకారులు పోలీసుల వాహనాలను, భవనాలను తగులబెట్టారు. అక్కడి నుండి బయలుదేరి అమెరికా రాజధాని వాషింగ్‌టన్ డీసీలో లింకన్, రెండో ప్రపంచ యుద్ధ స్మారకాలను ధ్వంసం చేశారు. పురాతన సెయింట్ జాన్స్ చర్చిని తగులబెట్టారు. అక్కడితో ఆగక శ్వేత సౌధాన్నే ముట్టడించడంతో ప్రెసిడెంట్ ట్రంప్ (ఆందోళనకారులు అమెరికా ప్రెసిడెంట్ నివాసమైన) భయాందోళనతో బంకర్లోకి వెళ్లి దాక్కున్నాడు. నిరసనకారుల నినాదాలతో శ్వేత సౌధం ఏరియా మొత్తం నినాదాలతో మారు మ్రోగింది. మరునాడు శ్వేత సౌధంలోని రోజ్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రంప్ జాతినుద్దేశించి మాట్లాడుతూ నిరసనకారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారిపై ఉక్కుపాదం మోపాలని ఈ నిరసనలు అడ్డుకోవడంలో రాష్ట్రాలు విఫలమైతే సైన్యాన్ని దింపుతామని హెచ్చరిస్తూ అమెరికా ఇటీవలి కాలంలో నేరస్థులు, దుండగులు, విధ్వంసకారుల చేతుల్లో బంధీ అయిపోయిందని ఇది స్థానిక ఉగ్రవాదమేనని, ఇవి శాంతియుత నిరసనలు కావని దేశీయ ఉగ్రవాద చర్యలని ధ్వజమెత్తారు. స్టేట్ ఆఫ్ డిజాస్టర్ ఎమర్జెన్సీ విధించాడు.

ట్రంప్ ప్రసంగాన్ని వ్యతిరేకిస్తూ హ్యూస్టన్ పోలీస్ చీఫ్ ఆర్ట్ అకేవెడో అమెరికాలోని పోలీస్ చీఫ్‌లందరి తరఫున అధ్యక్షుడికి ఓ మాట చెపుతున్నాం అంటూ 'నిర్మాణాత్మకంగా మాట్లాడడం చేతకాకపోతే దయచేసి ఆయన నోరు మూసుకొని వుండాలని' ప్రకటించారు. ఫ్లాయిడ్ మృతికి కారణమైన పోలీస్ డెరెక్ చౌవిమ్‌పై హత్యానేరం మోపారు. మరో ముగ్గురు పోలీసులను ఉద్యోగం నుండి తొలగించారు. పోస్టుమార్టం నివేదికలో ఫ్లాయిడ్ మెడపై పోలీసు మోకాలితో నొక్కడం వల్లే చనిపోయాడని నిర్ధారించారు.

2014 జూలై 17న అమెరికాలోని న్యూయార్క్‌లో ఎరిక్‌గార్నర్ అనే నల్ల జాతీయున్ని పోలీసులు పట్టుకున్నారు. పన్ను ముద్రలులేని సిగరేట్ ప్యాకెట్ల నుంచి బీడి, సిగరేట్లు అమ్ముతున్నాడనే అనుమానంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. విడి సిగరెట్లను అమ్మట్లేదని ఎంత చెప్పినా వినిపించుకోలేదు. ఎరిక్‌ను అరెస్టు చేసే క్రమంలో డేనియో పాంటాలియో అనే పోలీస్ అధికారి ఎరిక్‌ని కింద పడేసి అతడి మెడచుట్టు చేయి వేసి గట్టిగా పట్టుకున్నాడు. పోలీసు అధికారి పట్టును విడిపించుకోవడానికి విశ్వ ప్రయత్నం చేసిన ఎరిక్ నాకు ఊపిరి ఆడట్లేదు అని 11 సార్లు వేడుకున్నాడు. అయినప్పటికీ అధికారి మాత్రం పట్టు సడలించలేదు. దీనితో ఊపిరాడక ఎరిక్ స్పృహతప్పి

పడిపోయాడు. అప్పుడు కాని ఆ అధికారి ఎరిక్ మెడ మీద నుండి చెయ్యిని తీసాడు. స్పృహతప్పిన ఎరిక్‌ని వెంటనే హాస్పత్రికి తరలించినప్పటికీ అప్పటికే ఎరిక్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై అమెరికా వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి. 2015లో ఎరిక్ కుటుంబానికి న్యూయార్క్ పోలీస్ విభాగం 5.9 మిలియన్ డాలర్లు నష్టపరిహారం చెల్లించింది. 2019 ఆగష్టు 19న పోలీస్ అధికారి అయిన డెనియల్ పాంటాలియోను విధుల నుంచి తొలగించారు. ఎరిక్ మరణించిన 6 యేళ్ల తర్వాత జార్జ్ ఫ్లాయిడ్ కూడా పోలీస్ దౌష్ట్యానికి గురయి ఎరక్ లాగానే నాకు ఊపిరి ఆడట్లేదు అని వేడుకుంటూనే ప్రాణాలు కోల్పోయాడు. నల్ల జాతీయులపై అమెరికన్ శ్వేత జాతీయుల దురహంకారానికి ఇది ఒక మచ్చుతునక మాత్రమే.

నిరసనకారులకు మద్దతుగా గాంధీ మహల్ రెస్టారెంట్ యజమాని రూహేల్ ఇస్లామ్ నిలిచారు. ఆందోళనకారులు తన రెస్టారెంట్‌ను తగులబెట్టారు. దీని వల్ల తనకు తీవ్ర నష్టం జరిగినా సరే ఫ్లాయిడ్‌కు న్యాయం జరగాలని ఆ పోలీస్ అధికారిని జైల్లో పెట్టాలని రెస్టారెంట్ యజమాని రూహేల్ పేర్కొన్నారు. ఈ ఘటనపై రూహేల్ కుమార్తె హప్సా ఫేస్‌బుక్‌లో ఒక పోస్టు పెట్టింది. ఆ రోజు నాన్న పక్కనే కూర్చొని టీవీలో వార్తలు చూస్తున్న, నాన్న ఎవరితోనో ఫోన్లో నా బిల్డింగ్‌ను తగలబడనివ్వండి బాధితులకు మాత్రం న్యాయం దక్కాలి. బాధ్యులను జైల్లో పెట్టాలి అని అంటుండగా విన్నాను. మాకు నష్టం జరిగినా సరే పొరుగు వారికి సాయంగా బాసటగా నిలవాలన్న మా సంకల్పం ఏమాత్రం సడలదు అని ఫేస్‌బుక్‌లో పోస్టులో హప్సా పేర్కొంది.

**జాత్యాహంకారంపై మండి పడుతున్న క్రీడాకారులు:**

అమెరికాలో నల్ల జాతీయుడు జార్జ్ ఫ్లాయిడ్ మృతి పట్ల సర్వత్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ క్రీడాకారులు జాత్యాహంకారంపై గళం విప్పుతున్నారు. జాతి వివక్షతకు వ్యతిరేకంగా గళం విప్పాలని ఐసిసి ఇతర క్రికెట్ బోర్డులకు వెస్టిండీస్ మాజీ కెప్టెన్ డారెన్ సామి విజ్ఞప్తి చేశాడు. క్రిస్‌గేల్ శ్రీలంక మాజీ ఆటగాడు సంగక్కర్ కూడా సంఘీభావం ప్రకటించాడు. ఒక్క అమెరికాలోనే కాదు అంతటా ఇదే జాడ్యం. ఎన్నో యేళ్లుగా నల్ల జాతీయులు వివక్షను ఎదుర్కొంటూనే వున్నారు. ఇది మౌనంగా వుండే సమయం కాదు. క్రీడల్లో కూడా వివక్ష కొనసాగుతుంది. క్రికెట్ కూడా దీనికి మినహాయింపేమి కాదని గేల్ ఇన్‌స్టాలో పోస్టు చేశాడు. వివక్ష రూపుమాపే సంస్కృతి సమాజంలో రావాలని సంగక్కర్ భిన్నత్వంలో ఏకత్వం కోసం నిలబడతాం, జాతి వివక్షకు వ్యతిరేకంగా నిలుస్తాం అని ఇంగ్లాడ్ జట్టు ట్వీట్ చేసింది. బాక్సర్ ఫ్లాయిడ్ మేవెదర్ జూనియర్ జార్జ్ స్వస్థలం హ్యూస్టన్ నగరంలో అంత్యక్రియలు నిర్వహించేదుకు జార్జ్ కుటుంబానికి మేవెదర్ 66.52 లక్షల చెక్కును పంపించాడు. జార్జ్ మరణానికి నిరసనగా అమెరికా మొత్తం నిరసనలతో అట్టుడుకుతుండగా క్రిడాకారులు సహితం ఈ అమానవీయ ఉదాంతాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. ప్రముఖ గోల్ఫర్ టైగర్ హుడ్స్, ఫార్ములా వన్ రేసర్ హెూమిల్‌టన్ సంతాపం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి)తో పాటు సభ్య దేశాలన్ని ఈ దారుణ దురాగతాన్ని ఖండించాలి. లేదంటే ఈ జాత్యాహంకారంలో వీళ్లంతా భాగస్వాములేనని భావించాల్సి వస్తుందని తీవ్ర స్థాయిలో ట్వీట్ చేశారు. ఇది కేవలం అమెరికాకే పరిమితం కాలేదని జాతి వివక్ష అనేది ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సామాజిక పిశాచి, పక్షపాతానికి, జాత్యాహంకారానికి చోటులేని సంస్కృతి కోసం మనమంతా కృషి చేయాలి. నిజమైన స్వేచ్ఛా సమానత్వం వున్న ప్రపంచాన్ని నిర్మించాలని శ్రీలంక మాజీ కేప్టెన్ సంగక్కర్ మాట్లాడారు.

అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) నిరసన గళమెత్తే ఆటగాళ్ళను నిరోధించరాదని, మ్యాచ్‌లకు అనుమతించాలని కోరింది. ప్రజల్లో బలమైన ఈ సెంటిమెంట్‌ను అణచివేయరాదని కోరింది. జర్మనీలో జరుగబోయే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఆటగాళ్ళు జార్జ్‌కు న్యాయం చేయాలని నల్లరిబ్బన్లతో బరిలోకి దిగనున్నారు. అమెరికాలో జాత్యాహంకారానికి వ్యతిరేకంగా ఎగిసిపడుతున్న నిరసన జ్వాలలు మనందరికి ఒక గుణపాఠం లాంటిది. మన దేశంలో ప్రతిరోజు హిందుత్వ జాత్యాహంకార మతోన్మాదులు ఆదివాసులపై, దళితులపై, ముస్లీంలపై దాడులు చేస్తున్న మనం స్పందించకపోవడం మానవత్వానికే మాయని మచ్చ లాంటిది. శ్వేత జాతీయులు జాత్యాహంకారంతో నల్ల జాతులపై దాడులు చేస్తుంటే, నల్ల జాతీయులతో పాటు తెల్ల జాతీయులు కూడా నిరసనలో పాల్గొని తమ గళాలను విప్పుతూ నల్ల జాతీయులకు అండగా నిలబడడం చూసైనా మనం మానవులుగా మరో మానవుడిపై జాత్యాహంకారంతో దాడులు చేస్తున్న వారిని వ్యతిరేకిస్తూ మత మైనార్టీలకు అండగా వుండాల్సిన అవసరం ఎంతైనా వుంది. ★

*(.... 55వ పేజీ తరువాయి)*

## దళితుల ధర్నా

**మంచిర్యాల:** భారత్ రాజ్యాంగ నిర్మాత బాబసాహెబ్ అంబేద్కర్‌కు చెందిన ముంబైలోని రాజగృహంపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని జిల్లాలోని దళితులు నల్ల బ్యాడ్జీలతో ధర్నా నిర్వహించారు. బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాదులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని, వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రపంచం నలుమూలల నుంచి ఎందరో సందర్శనకు వస్తారని, ఎంతో పవిత్రంగా భావించే ఇంటిపై దాడి చేసిన వారిపై కేంద్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు.

**మందమర్రి టౌన్:** ముంబైలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ నివాసంపై దాడి అమానుషమని అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాత ఇంటిపై దాడి యావత్ దేశంపై దాడి అని, దీనిని అందరు ఖండించాలని కోరారు.

## అంబేద్కర్ విగ్రహాల వద్ద ధర్నా

అంబేద్కర్ ఇంటికి పాలకులు రక్షణ కల్పించకపోవడం సరికాదని బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాద శక్తులు జరిపిన ఈ దాడికి నిరసనగా అంబేద్కర్ విగ్రహాల వద్ద దళితులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. ★

డాక్టర్ సలహా

# రోగాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు (Prevention)

మన చుట్టూ ఉండే వాతావరణంలో ఎన్నో రకాల వైరస్‌లు, బాక్టీరియా, ఫంగస్, Parasites లాంటివి అదృశ్యంగా దాగివుండి ఆహారంతో పాటు మన శరీరంలోకి ప్రవేశించటానికి తహతహ పడుతుంటాయి.

సాధారణ జలుబు నుండి ఫ్లూ దాకా ఎన్నో వ్యాధులు గాలిలో తేలియాడే వైరస్‌ల మూలంగానే సోకుతాయి. వీటి బారి నుండి శరీరాన్ని రక్షించేది మన శరీరంలో వుండే రోగనిరోధక వ్యవస్థ! ఈ రోగనిరోధక వ్యవస్థను పటిష్ఠ పరచుకోవటం ద్వారా శరీరాన్ని మనం రోగాల బారి నుండి రక్షించుకున్న వాళ్ళమవుతాము. మనల్ని మనం ఆరోగ్యంగా ఉంచుకున్న వాళ్ళమవుతాము.

ఆరోగ్యం గురించి ఆలోచించదల్చుకున్నప్పుడు మొదట రోగనిరోధక వ్యవస్థ మీద దృష్టి నిలపాల్సి వుంటుంది. మాటిమాటికి ఇన్‌ఫెక్షన్స్‌కి గురవుతూ మీ శరీరం రోగాల బారిన పడుతుంటే మీలోని రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుందనీ, దానిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అర్థం చేసుకోవాలి.

**ఎక్సర్ సైజ్‌లు**

– రోగనిరోధక వ్యవస్థను పటిష్ఠ పరచుకోవటానికి ఎక్సర్ సైజ్‌లు చక్కగా ఉపకరిస్తాయి. ఎక్సర్ సైజ్‌లు చేయటం మూలంగా మీలో రోగనిరోధక సామర్థ్యం పెరగటమే కాకుండా శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. గుండె, ఊపిరితిత్తుల కండరాలు బలపడతాయి.

– వయస్సు పెరుగుతున్న కొద్ది సహజంగానే మనలో రోగాల్ని తట్టుకునే శక్తి తరిగిపోతుంటుంది. కాని ఎక్సర్ సైజ్‌లు ఈ తరిగిపోవటాన్ని అడ్డుకుటాయి.

– అమెరికాలో జరిపిన ఒక పరిశీలనలో రెగ్యులర్‌గా ఎక్సర్ సైజ్‌లు చేస్తూ తగు ఫిట్‌నెస్‌లో వున్న 70 ఏళ్ళ పైబడ్డ అమ్మమ్మలలో రోగాల్ని నిలువరించే శక్తి (Immune system) వాళ్ళలో సగం వయస్సు ఉన్న స్త్రీల స్థాయిలో వున్నట్లుగా తేలింది.

– అంతేకాదు ఏ పనీ పాటు చేయని అదే వయస్సులో వున్న మిగతా ముసలి వాళ్ళ కంటే 55 శాతం హెచ్చు స్థితిలోనూ ఉన్నదట.

– మరో విషయం ఏమిటంటే మంచి ఫిట్‌నెస్‌లో వున్న 70 ఏళ్ళ పైబడ్డ ఈ ముసలమ్మలంతా కూడా 60 ఏళ్ళు పైబడ్డాక ఎక్సర్ సైజ్‌ల్ని ప్రారంభించారట. దానిని బట్టి అర్థమయ్యేది ఏమిటంటే ఎక్సర్ సైజ్‌ల్ని ప్రారంభించటానికి, వాటి నుండి బెనిఫిట్స్‌ని పొందటానికీ ఒక వయస్సంటూ ఏమీలేదు. ఏ వయస్సు నుంచైనా, ముసలి వాళ్లయ్యాక కూడా ప్రారంభించవచ్చు.

– ఇదొక అద్భుతమైన మంచి వార్త!!

**అతిగా చెయొద్దు!**

– కొంతమంది క్రీడాకారులు, ముఖ్యంగా పరుగుపందాలలో పాల్గొనే వాళ్ళు ఎక్కువగా శ్వాస సంబంధమైన ఇన్‌ఫెక్షన్స్‌కి గురవుతుండటం కనిపిస్తుంటుంది. దీనికి కారణం వాళ్ళు అతిగా ట్రెయినింగ్‌లో పాల్గొనటం తప్ప మరొకటి కాదు. రోగనిరోధక వ్యవస్థను కుంగదీసేది ఎక్సర్ సైజ్‌లు కావు, ఆ ఎక్సర్‌సైజ్‌లలోని తీవ్రత!

– ఎక్సర్ సైజ్‌ల విషయంలో ఎప్పుడైనా మితాన్ని పాటించడం మంచిది. అయితే మితమంటే ఎంత??

– వారంలో అయిదు రోజుల పాటు తడవకు 45 నిమిషాల చొప్పున చురుకైన ఎక్సర్‌సైజ్‌లను పాటించే వాళ్ళను సరిపడా ఎక్సర్‌సైజ్‌లు చేస్తున్న వాళ్ళకింద తీసుకోవచ్చు. ఇలాంటి వాళ్ళ రక్తాన్ని లేబొరేటరీలో పరీక్షించినప్పుడు అందులో ఇన్‌ఫెక్షన్స్‌తో పోరాడే తెల్ల రక్త కణాలు చాలా చురుకుగా పనిచేస్తున్నట్లు వెల్లడైంది!

– అమెరికాలో జరిగిన మరొక పరిశోధనలో ఎయిడ్స్ తాలూకు హెచ్.ఐ.వితో బాధపడుతున్న వ్యక్తుల్ని పది వారాల పాటు సాధారణ ఎక్సర్‌సైజ్ ప్రోగ్రాముల్లో పాల్గొనేటట్లుగా చేసినప్పుడు వాళ్ళలో టి–సెల్ కణాల సంఖ్య పెరిగినట్లుగా వెల్లడైంది.

(రోగనిరోధక వ్యవస్థలో ఈ టి–సెల్స్ చాలా ముఖ్యమైనవి. ఇవి శరీరంలో రోగాల్తో పోరాడే గుణాల్ని క్రమబద్ధీకరించటమే కాకుడా వైరల్ ఇన్‌ఫెక్షన్స్‌ని పారద్రోలటానికి కూడా ఉపకరిస్తాయి. ఈ కణాల సంఖ్య పడిపోవటం ఎయిడ్స్ వ్యాధి ప్రధాన లక్షణం)

**జలుబు–ఫ్లూ**

– జలుబు, ఫ్లూ లాంటి అంటువ్యాధులు గాలిలోని వైరస్‌ల ద్వారా సోకుతాయి. మనకు ఇతరుల నుంచి చాలా త్వరగా సంక్రమించే అంటువ్యాధులివి. (ఎక్కువగా ఇవి చలికాలంలో సోకుతుంటాయి). ఇందుకు కారణం ఏమిటంటే చలి కాలంలో మనం తలుపులన్నీ వేసేసుకుని అందరం లోపలనే వుండి (ఆఫీసులలో గానీ ఇళ్ళలో గానీ) ఒకరి గాలిని ఒకళ్ళం పీల్చుకుంటూ వైరస్‌ల వ్యాప్తికి తోడ్పడుతుంటాము.

– ఇలాంటి రోజుల్లో కిటికి తలుపులన్నీ తెరచి వుంచుకొని లోపలికి గాలి ధారళంగా వచ్చేట్లు చూసుకుంటే జలుబు అంత తేలికగా అంటుకోదు.

**తెల్ల రక్త కణాలు**

మన రోగనిరోధక శక్తి యొక్క ప్రధాన ఆయుధం–రక్తంలో వుండే Leucocytes అనబడే తెల్లరక్త కణాలు. ఇవి శరీరంలోకి ప్రవేశించిన శత్రువును (వైరస్ కావచ్చు, బాక్టీరియా కావచ్చు, ఫంగి Parasites ఏవైనా గానీ) నిర్మూలించటానికి వివిధ రకాలుగా పని చేస్తాయి.

**ఎమోషన్స్ రోగనిరోధక వ్యవస్థ**

మనస్సు పొందే వివిధ రకాలైన భావోద్వేగాలు శరీరంలోని ఏఏ గ్రంథుల మీద ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయో ఇక్కడ తెలుసుకోవచ్చు.

**1. లింఫ్ గ్రంథులు (Lymph nodes):** చిక్కుడు గింజల షేపులో వుండే ఈ చిన్ని గ్రంథులు మెడ భాగానా, చంకలలోనూ, పొత్తి కడుపు, గజ్జలలోనూ వుండి తెల్ల రక్త కణాలను నిలవ చేసి వుంచే అరల (Storage compartments) కింద ఉపయోగిస్తాయి.

**2. థైమస్ (Thymus): T-cells** అనబడే ఒక రకం తెల్ల రక్త కణాలకు ఇది Training ground కింద ఉపయోగిస్తుంది. ఎముకల మూలుగ (Bone marrow)లో తయారయ్యే ఈ కణాలు థైమస్‌లోకి వలస వచ్చి అక్కడే పరిపక్వత చెంది శరీరంలోకి ప్రవేశించే సూక్ష్మ క్రిములతో పోరాడటానికి తర్ఫీదు పొందుతాయి. సానబెట్టబడతాయి.

**3. ఎముకల మూలుగ:** ఎముకలలో వుండే మృదువైన పదార్థములో తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి.

**4. ప్లీహము (Spleen):** పిడికిలి రూపంలో వుండే ఈ గ్రంథి తెల్ల రక్త కణాలకు Storage tank ఉపయోగిస్తుంది. పరిపక్వతకు వచ్చిన తెల్ల రక్త కణాలు అవసరం వచ్చినప్పుడు Actionలోకి దిగటానికి వీలుగా ఇక్కడ సిద్ధంగా ఉంటాయి.

**5. లింఫ్ నాళాలు (Lymphatic vessels):** Lymphtic vessels అనబడే ఈ రక్త నాళాల ద్వారా తెల్ల రక్త కణాలు శరీరమంతటా కలయ తిరుగుతుంటాయి. లింఫ్ గ్రంథులకీ మిగతా రోగనిరోధక అవయవాలకూ ఈ రక్త నాళాలు లింక్‌లా ఉపయోగిస్తాయి.

- కొన్ని తెల్ల రక్త కణాలు శత్రువును చుట్టుముట్టి నాశనం చేయటానికి ప్రయత్నిస్తే మరికొన్ని ప్రత్యేకమైన యాంటిబాడీస్‌ని తయారు చేసి వాటి ద్వారా నాశనం చేయటానికి ప్రయత్నిస్తాయి. ఈ ప్రక్రియ గురించి ప్రారంభ అధ్యాయంలో వివరంగా చదివే వున్నారు.

- Leucocytes రక్త ప్రవాహంతో పాటు మన శరీరమంతా కలయతిరుగుతూ, సూక్ష్మాతి సూక్ష్మ రక్తనాళాల ద్వారా శరీర కణాలలోకి ప్రవహించి శత్రు నిర్మూలన కోసం గస్తీ తిరుగుతాయి. అవసరం లేనప్పుడు లింఫ్ గ్రంథులతో కనెక్టు అయివుండే లింఫ్ నాళాలలోకి చేరుకుటాయి. మెడ, మొల, చంకల వద్ద వుండే ఈ లింఫ్ గ్రంథులు ఇన్‌ఫెక్షన్‌కి గురయానప్పుడు ఉబ్బి గదవ బిళ్ళ, గజ్జల్లో బిళ్ళకింద కనిపిస్తాయి మనకు.

**పరీక్షల రోజుల్లో జ్వరాలు**

కొందరు మాటిమాటికీ స్వరం జలుబుల్తో బాధపడుతుంటే కొందరు జ్వరం జలుబులలాంటి ఇన్‌ఫెక్షన్స్ ఏమీ లేకుండా సదా ఆరోగ్యంగా ఉటారు. ఇందుకు కారణమేమిటంటే -

- మానసిక వొత్తిళ్ళు (Stress) ముఖ్య కారణంగా చెప్పాల్సి వుంటుది. మానసిక వొత్తిళ్ళ కింద నలిగిపోయే వాళ్ళు ఎక్కువగా జబ్బుల బారిన పడుతుంటారు. మరో మాటలో చెప్పాలంటే మానసిక వొత్తిడి మనిషిలోని రోగనిరోధక వ్యవస్థను బలహీన పరుస్తుంటుంది!

- ఇందుకు ఉదాహరణగా పరీక్షల రోజుల్లో వచ్చే జ్వరాల్ని చెప్పవచ్చు. కొందరు రీసెర్చర్స్ పరీక్షలయి పోయాక సెలవల్ని గడిపి తిరిగివచ్చిన విద్యార్థుల రక్తాన్నీ, పరీక్షల రోజుల్లో అదే విద్యార్థుల రక్తాన్నీ పరీక్ష చేసి చూసినప్పుడు వాళ్ళలో పరీక్షల రోజుల్లో రోగనిరోధక శక్తి బలహీనంగానూ, సెలవలయిపోయిన తర్వాతి రోజుల్లో బలీయంగానూ ఉన్నట్లు వెల్లడైంది. అంటే పరీక్షల తాలూకు మానసిక వొత్తిడి వాళ్ళ రోగనిరోధక శక్తిని దెబ్బ తీస్తోందన్న మాట!

- పరీక్షల్ని సీరియస్‌గా తీసుకనే విద్యార్థుల విషయంలోనే ఈ మానసిక వొత్తిడి అధికంగా వుండి ఏదో ఒక జ్వరం సోకుతుంటుంది. పరీక్షల్ని లెక్కచేయని, చదువు పట్ల ధ్యాస అంతగా లేని వాళ్ళలో పరీక్షల తాలూకు మానసిక వొత్తిడి అంతగా వుండక వాళ్ళ ఆరోగ్యాలు పరీక్షల రోజుల్లో కూడా సక్రమంగానే వుటాయి.

**రోగనిరోధక శక్తిని పెంచుకునే మార్గాలు**

- వారానికి మూడు రోజులు, తడవకు, 20 నిమిషాల పాటు ఎక్సర్‌సైజుల్ని చేయాలి. Stretch చేయటం, శరీరాన్ని బలపరిచే మిగతా ఎక్సర్‌సైజుల్ని కూడా మరవకూడదు.

- ఎప్పుడూ మంచి మూడ్‌లో ఉల్లాసంగా వుండటాన్ని అలవరుచుకోవాలి.

- రిలాక్సేషన్ టెక్నిక్స్‌ని నేర్చుకోవాలి.

- ఏదో ఒక హాబీని అలవరుచుకుని తరచుగా అందులో నిమగ్నం కావాలి.

- వారానికి ఒకసారి రాత్రి పెందరాళే పడుకోవాలి. బాగా అలసిపోయినప్పుడే ఇన్‌ఫెక్షన్స్ (Infections) మనల్ని కమ్ముకుంటాయి. వొత్తిళ్ళలో వున్నప్పుడు ఎక్కువసేపు మేలుకొని ఉండటం వల్ల ఇలా జరుగుతుంది. అందుకని అప్పుడప్పుడూ పడక మీద ఎక్కువసేపు రెస్టు తీసుకోవటం మంచిది.

- జ్వరం, జలుబు, ఫ్లూ లాంటివి వచ్చినప్పుడు తగ్గీ తగ్గగానే పనుల్లో పాల్గొనకూడదు. అలా చేయటం వల్ల డిప్రెషన్, కొన్నాళ్ళపాటు అలసట (Post-viral fatigue) మిమ్మల్ని వేధిస్తాయి. దానితో మళ్ళీ మీరు మరింత త్వరగా ఇన్‌ఫెక్షన్ బారిన పడే అవకాశం వుంటుంది.

- పొగ త్రాగకూడదు. పొగ తాగే వాళ్ళకు మరింత న్యూమోనియో, ఫ్లూ లాంటి వ్యాధులూ, దగ్గు జలుబు లాంటి శ్వాస సంబంధ ఇన్‌ఫెక్షన్‌లూ అంటుకునే అవకాశం వుంది. పొగతాగే అలవాటు తీవ్రంగా వున్న వాళ్ళు మిగతా వాళ్ళ కంటే 40 శాతం అధికంగా 'సి' విటమిన్‌ను తీసుకోవాల్సిన అవసరం వుంది.

- సున్నితమైన స్వభావులు-అంటే వొత్తిళ్ళకు తేలికగా లొంగిపోయే వాళ్ళను జలుబు జ్వరాలు ఎప్పుడు పడితే అప్పుడు తేలికగా పీడిస్తుండటాన్ని మనం చూస్తూనే వుంటాము.

**మూడ్స్ ప్రభావం**

- రోగనిరోధక వ్యవస్థ మీద మన మూడ్ ప్రభావం కూడా చెప్పుకోదగ్గ రీతిలోనే వుంటుంది.

- ఎప్పుడూ కోపంతో చిరాకుగా వుండేవాళ్ళు, తనకు తాను ప్రాముఖ్యతను ఫీలయ్యే Self-centre వ్యక్తులు మాటిమాటికీ జ్వరం, జలుబు బారిన పడుతుంటారు. అలాగే టెన్షన్‌ని ఫీలయ్యే వాళ్ళు కూడా.

- ఎప్పుడూ ఉల్లాసంగా వుండేవాళ్ళు, పాజిటివ్‌గా స్పందించే వాళ్ళు, ప్రతి విషయాన్ని తేలికగా తీసుకునే వాళ్ళు చీదటమనేది ఎరగకుండా ఆరోగ్యంగా వుంటారు.

- అదే విధంగా డిప్రెషన్‌తో వుండే వాళ్ళు గుండె జబ్బులకు లోనవుతారు.

– ఎమోషన్స్‌ని అణచుకుటూ పైకి ప్రశాంత చిత్తంతో కనిపింప జూసే వాళ్ళు క్యాన్సర్ బారిన పడటానికి అవకాశలెక్కువ వున్నాయి.

**రిలాక్సేషన్**

– Stress (మానసిక వొత్తిళ్ళ)ను అధిగమించటానికి ఎక్సర్‌సైజుల్ని చేయటం ఒక పద్ధతి అయితే మనస్సును ప్రశాంత పరచే రిలాక్సేషన్ పద్ధతులను పాటించటం మరో పద్ధతి.

– రిలాక్సేషన్, ముఖ్యంగా Transcendental meditation – రోగాల్ని జయించే స్థయిర్యాన్ని అందిస్తుంది మనకు. ఉబ్బుసం, డయాబెటిస్, Angina, అలర్జీలు మొదలైన వాటి నుంచి తట్టుకునే శక్తిని ప్రసాదిస్తుంది.

– మెడిటేషన్ దాకా కూడా పోవాల్సిన పని లేదు, విశ్రాంతిగా టీవీ ముందు కూర్చుని కామెడీ సినిమాలను చూస్తూ హాయిగా నవ్వుకోవటం కూడా రోగనిరోధక శక్తిని పెంపొందించటానికి ఉపకరిస్తుంది.

– జబ్బు నుంచి త్వరగా కోలుకోవటానికి నవ్వు ఎంతగానో దోహదపడుతుందని పరిశీలనలు చెబుతున్నాయి.

– నిరాశవాదుల కంటే, ఆశా జీవులు (Optimists) సర్జరీ నుంచి త్వరగా కోలుకోవడాన్ని డాక్టర్లు ఎరుగుదురు. పేషెంట్ నవ్వటం మొదలెట్టగానే అతనిక కోలుకునే మార్గంలో పడ్డాడని సైకోథెరపిస్టులు అర్థం చేసుకుంటారు.

– ఇబ్బందల్లా ఎక్కడంటే వత్తిళ్ళకు లోనుకాగానే మనిషి జీవనశైలిలో క్రమబద్ధత లోపిస్తుంది. ఉదాహరణకు వీళ్ళు ఎక్సర్‌సైజులు చేయటాన్ని మానేస్తారు. స్నేహితులు, కుటుంబ సభ్యులతో మానసికంగా ఎడంగా వుండటాన్ని ప్రారంభిస్తారు. సరదా కాలక్షేపానికి తిలోదకాలిస్తారు. కాఫీ, టీ, సిగరెట్లు, తీపి పదార్థాలు, ఆల్కహాల్ మొదలైన వాటిని అధికంగా ఆశ్రయిస్తారు. ఇవన్నీ రోగనిరోధక శక్తిని బలహీన పరిచేవి!

**పోషకాహారం**

– రోగాలు రాకుండా ఉండటానికి, అంటే రోగనిరోధక వ్యవస్థ పటిష్ఠపడటానికి అన్నింటిలోకీ శక్తివంతమైన ఆయుధం సరయిన పోషకాహారాన్ని తీసుకోవటం!

**ఆటో ఇమ్యూన్ డిసీజ్**

కొన్ని సమయాలలో మన శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ శరీరం బయటి నుంచి లోపలికి చేరుకున్న ప్రోటీన్లను, శరీరం తాలూకు ప్రోటీన్లనూ విడివిడిగా గుర్తించే గుణాన్ని కోల్పోయి తన యాంటీబాడీస్ (Auto-antibodies)తో తన శరీర కణాల మీదనే దాడి చేయటం ప్రారంభిస్తుంది. దీనినే ఆటో ఇమ్యూన్ డిసీజ్ (Auto-Immune disease) అంటారు.

ఈ కోవలోకి వచ్చే Rheumatoid arthritis, systemic lupus erythematosus లాంటి వ్యాధులు మనిషికి సాధారణంగా వారసత్వంగా వస్తాయి. కాని అవి అభివృద్ధి చెందటానికి మాత్రం పరిసరాల స్థితిగతులు (Environmental factors) ముఖ్య పాత్ర వహిస్తాయి.

– సరయిన ఆహారాన్ని తీసుకోకపోవటం వల్ల రకరకాల జబ్బులు మన శరీరాన్ని లొంగదీసుకుంటాయి. గుండె జబ్బులు, పక్షవాతం, బ్రెస్ట్ క్యాన్సర్, పేగుల క్యాన్సర్, దంతక్షయం, డయాబెటిస్, మలబద్ధకం, Osteoporosis మొదలైనవన్నీ....

– అయితే పోషకాహారాన్ని తీసుకోవడం వల్ల నిజంగా రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది??

– 'పోషకాహార లోపం' వల్ల రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుందన్నది మాత్రం ఖచ్చితంగా నిజం!

– హేతుబద్ధమైన రీతిలో ప్రొటీన్లను తీసుకోవటం అవసరమే గాని దానికి విటమిన్‌లు, మినరల్స్ కలిపినంత మాత్రాన రోగనిరోధక శక్తి హెచ్చుతుందనుకోవటం మాత్రం సందేహాస్పదం అంటున్నాడు ఆక్స్‌ఫర్డ్‌లోని జాన్ రాడ్‌క్లిఫ్ (John Radcliffe) హాస్పిటల్‌కి చెందిన కన్సల్‌టెంట్ ఇమ్యునాలజిస్ట్ డాక్టర్ గ్రాహం బర్డ్.

– అయితే గుండె జబ్బులు, క్యాన్సర్ నుంచి కాపాడుకోవటానికి Anti-oxidant విటమిన్‌లు అయిన 'C' 'E' beta caroteneను తీసుకోవటం చాలా ముఖ్యమన్నది మాత్రం అందరూ వొప్పుకుటారు.

– బలమైన రోగనిరోధక వ్యవస్థకు కొన్ని ఖనిజ లవణాలు (Minerals) కూడా అవసరమే.

**చలిలో మనం వణుకుతామెందుకని ?**

మనం భరించరాని చలిలో వున్నప్పుడు మన శరీరం వణకుతుంది. దంతాలు కటకటా కొట్టుకుంటాయి.

– శరీరం వణకటమూ, దంతాలు కటకటా కొట్టుకోవటమూ మన శరీరంలో వేడి ఉత్పత్తి కావటానికి జరిగే చర్యలు. బయట నుంచి వచ్చే చలిని తట్టుకోవటానికి వీలుగా మన శరీరంలో ఉష్ణం ఉత్పత్తి కావాలి.

– మన దవడ కండరాలు, శరీరంలోని మిగతా కండరాలూ వణకటం ద్వారా ఉష్ణాన్ని ఉత్పత్తి చేయటానికి ప్రయత్నిస్తాయి. అలా పుట్టిన ఉష్ణం బయటి చలిని తట్టుకోవటానికి ఉపకరిస్తుంది.

– మరీ చల్లటి నీళ్ళలో స్నానం చేస్తున్నప్పుడు కూడా మన కండరాలు ఇలాగే వణుకుతాయి గమనించండి.

– ఇదే విధంగా మలేరియా, మూత్రనాళ ఇన్‌ఫెక్షన్స్‌కి సంబంధించిన జ్వరం లాంటి కొన్ని జ్వరాలలో కూడా మన శరీరపు టెంపరేచర్ బాగా పెరుగుతున్నప్పుడు ఇలా జరుగుతుంది.

– ఇక్కడ కారణం కూడా ఇదే.

– మన శరీరంలో వృద్ధి చెందుతున్న రోగ క్రిముల వ్యాప్తిని అరికట్టటానికి శరీరానికి ఉష్ణం బాగా కావాల్సి ఉంటుంది. వణకటం ద్వారా మనం ఈ ఉష్ణాన్ని సంపాదించుకుంటాము.

# కామ్రేడ్ శంకర్



కామ్రేడ్ దూది దేవాల్

కామ్రేడ్ శంకర్ అనారోగ్యం తీవ్రం కావటంతో, తప్పనిసరి పరిస్థితుల్లో ట్రీట్‌మెంట్ కోసం హాస్పటల్‌కు వెళ్ళినప్పుడు శత్రువు పట్టుకొని చిత్రహింసలకు గురిచేసి సెప్టెంబర్ 3వ తేదిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల మండలం, దేవర్ల గూడెం గ్రామ సమీపన క్రూరులైన టీఆర్ఎస్ ప్రభుత్వం, పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్లో హత్య చేశారు.

కామ్రేడ్ శంకర్‌కు తల్లిదండ్రులు పెట్టుకున్న పేరు దూది దేవాల్ గ్రామం అర్లపల్లి, సుక్మా జిల్లా, కుంట ఏరియా. కామ్రేడ్ శంకర్ గ్రామంలో ఉంటూ కుటుంబం పని చేస్తూ, మిలీషియాలో పని చేశాడు. పని చేస్తున్న క్రమంలో మిలీషియాలో చాలా యాక్టివ్‌గా పని చేసేవాడు. 2012 జూన్‌లో దళంలోకి రిక్రూట్ అయ్యాడు. దళంలో రిక్రూట్ అయిన 6 నెలల తర్వాత 2013లో పార్టీ నిర్ణయం మేరకు తెలంగాణ దళానికి బదిలీ అయ్యాడు. వెంటనే తెలంగాణ రాష్ట్ర కార్యదర్శికి గార్డ్‌గా నియమించడం జరిగింది. 2013 నుండి 2019 వరకు గార్డ్‌గా ఉన్నాడు. గార్డ్‌గా ఉంటూనే అన్ని యుద్ధ విద్యలు నేర్చుకుంటూ, క్రమశిక్షణగా పని చేసేవాడు. కామ్రేడ్ శంకర్ ఏసీఎంగా ప్రమోట్ అయ్యి, దళం డిప్యూటి కమాండర్‌గా ఉంటూ బాధ్యతలు చేపట్టాడు. దళంలో క్రమశిక్షకు, ధైర్యసాహసాలకు, చొరవతో పనులు నిర్వహించడంలో శంకర్‌కు పెట్టింది పేరు.

కామ్రేడ్ శంకర్ ఇంటి వద్ద 3వ తరగతి వరకు చదువుకున్నాడు. ఆ కొద్ది పాటి చదువుతోనే పట్టుదలతో దళంలో గార్డ్‌గా ఉంటూనే తెలుగు మరియు ఇంగ్లీష్ నేర్చుకున్నాడు. కామ్రేడ్ శంకర్ నేర్చుకుంటూ దళంలోని కామ్రేడ్స్‌కు చదువు నేర్పేవాడు. కామ్రేడ్ శంకర్ తన తెలివి తేటలతో కమ్యూనికేషన్‌పై మంచి పట్టును సాధించాడు. శంకర్‌కు అనారోగ్యం ఉన్నప్పటికి నేను ఈ పని చేయలేను అని ఏ రోజు చెప్పలేదు. కామ్రేడ్ శంకర్ గార్డుగా ఎంతో బాధ్యతగా, అలర్ట్‌గా ఉంటూ బాధ్యునికి రక్షణ కవచంగా ఉండేవాడు. కామ్రేడ్ శంకర్ బొట్టెం, తదితర ఫైరింగ్‌లలో ముందు వరసలో ఉండి శత్రువుపై ఫైరింగ్ చేస్తూ రక్షణ కల్పిస్తూ వీరోచితంగా పోరాడేవాడు. ఇతర బాధ్యులు, సంఘాల నాయకులు, దళం వద్దకు వచ్చినప్పుడు వాళ్ళకు రక్షణ కల్పిస్తూ వాళ్ళతో వినయంగా, గౌరవంగా ఉండేవాడు. దానితో వాళ్ళంత కామ్రేడ్ శంకర్ యొక్క బాధ్యతను గుర్తించి ఎంతో మెచ్చుకొనేవాళ్ళు. తెలంగాణలోని జెయమ్‌డబ్ల్యూపి, భద్రాద్రి కొత్తగూడెం మరియు తెలంగాణ ఆర్గనైజేషన్ దళాలకు ఆ ప్రాంతాలకు వెళ్ళి తనవంతు సహాయాన్ని అందించాడు.

ఈ 7 సంవత్సరాల కాలంలో తెలంగాణలో పార్టీ నాయకత్వాన కొనసాగిన పోరాటాలలో తనవంతు పాత్ర ఉంది. గోదావరి నదిని దాటించడానికి తానే ధైర్యంగా ముందుండి దాటించాడు. ఎప్పుడు కూడా ఎదుటి కామ్రేడ్స్‌ని నొప్పించని కామ్రేడ్ శంకర్ అందరితో ఎంతో కల్పుగోలుగా ఉండేవాడు. ఎంత బరువునైనా, ఎంత కష్టాన్నైనా తనపైనే వేసుకొని మోసేవాడు. పోలీసులపై నిర్వహించిన మినప, జారపాడు తదితర దాడులలో చురుకుగా పాల్గొన్నాడు. శత్రువుపై చేసే దాడులల్లో మరియు శత్రువు మనపై చేసే దాడిలో ఎక్కడ చూసిన శంకర్ నిలబడి శత్రువుతో పోరాడే తత్వంను చూసి 2019లో యాక్షన్ టీంకు బదిలీ చేయడం జరిగింది.

కామ్రేడ్ శంకర్ శత్రువు దొంగ ఎదురు కాల్పులల్లో హత్యకు గురై మనకు భౌతికంగా దూరమయ్యాడు. కానీ కామ్రేడ్ శంకర్ మనకు అందించిన ఆశయాలు, ఆదర్శాలు, ధైర్య సాహసాలు, ఓపిక, కల్పుగోలుతనం, పట్టుదలతో పని చేయడం, గార్డ్ ఎలా ఉండాలో, రక్షణ ఎలా కల్పించాలో మనకు నేర్పాడు. శత్రువుకు ఎలాంటి రహస్యాలు చెప్పకుండా నూతన సమాజం కోసం, సమసమాజం కోసం తమ అమూల్యమైన ప్రాణాలను చిరునవ్వుతో త్యాగం చేశాడు. కామ్రేడ్ శంకర్ ఆశయాలను కొనసాగిద్దాం!

# కామ్రేడ్ శ్రీను



కామ్రేడ్ కోవాసీ జోగాలు

కామ్రేడ్ శ్రీను శత్రువు మోసపు దాడిలో సెప్టెంబర్ 7వ తారీకున పూసుగుప్ప గ్రామా సమీపంలో గ్రామ సంఘ నాయకుడైన ప్రభాకర్ (ఐతు)తో సివిల్ దుస్తుల్లో కలిసి పోతుండగా దారిలో మాటుగాసిన శత్రువు (పోలీసులు) ఇద్దర్ని పట్టుకొని తీవ్ర చిత్రహింసలకు గురి చేసి, నిరాయుధంగా ఉన్న వారిని బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్య చేశాడు.

శ్రీను అసలు పేరు కోవాసీ జోగాలు, గ్రామం జగ్గారం, మండలం చింతూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. కామ్రేడ్ శ్రీను 2010లో చర్ల-శబరి దళంలోకి భర్తీ అయ్యాడు. కామ్రేడ్ శ్రీను, కామ్రేడ్ చందు అనే రెండు పేర్లతో పార్టీలో పని చేశాడు. కామ్రేడ్ శ్రీను దళసభ్యుడుగా, గార్డ్‌గా, దళానికి కమాండర్‌గా బాధ్యతలు చేపట్టాడు. 2013లో శ్రీను అనారోగ్యంతో ఇంటికి వెళ్ళాడు ఆ సమయంలో పోలీసులు అరెస్టు చేసి వరంగల్ జైళ్ళో పెట్టారు. జైలు నుండి విడుదలైన తర్వాత 2015లో తిరిగి దళంలోకి వచ్చాడు.

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో పని చేస్తూ తిరిగి రాష్ట్ర కమిటీ దళంలోకి బదిలీ అయ్యాడు. ఆ క్రమంలో శ్రీను పని శైలిని చూసి దళానికి కమాండర్‌గా నియమించడం జరిగింది. అంతేకాకుండా

దళంలోని కామ్రేడ్స్‌కు టీచర్‌గా చదువు నేర్పడంతో పాటు క్రమశిక్షణ, మిలటరీ పద్ధతులను నిరంతరం నేర్పేవాడు. డాక్టర్‌గా కూడా పని చేస్తూ అనారోగ్యంతో ఉన్న వారికి చాలా సహాయంగా ఉంటూ తన మద్దతును అందించేవాడు. శ్రీను క్రేటివిటీగా ఆలోచిస్తూ అప్పగించిన పనులను బాధ్యతగా చేసేవాడు. ఈ పనులను చేస్తూనే కోరియరింగ్ పనులను నిర్వహించాడు. కోరియరింగ్ పని చేసే సమయంలో చాలా జాగ్రత్తగా శత్రువు నుండి తప్పించుకుంటూ టెక్నికల్ జాగ్రత్తలు పాటించేవాడు. జేఎండబ్ల్యూపి, బికే, టీజీ ఆర్గనైజేషన్ దళాలకు మద్దతుగా తనవంతు సహకారాన్ని అందించాడు. అంతేకాకుండా శత్రువుపై చేసే ఆంబూస్‌లల్లో కూడా పాల్గొన్నాడు. 2013 సంవత్సరం టీసీఓసీలో భాగంగా మినప ఆంబూస్‌లో మరియు 2018 సంవత్సరం జారపాడులో పోలీసులపై జరిపిన ఆంబూస్‌లో కూడా పాల్గొన్నాడు. బార్డర్‌లో శత్రువు నెట్‌వర్క్‌ను ధ్వంసం చేయడంలో తన వంతు పాత్రను పోషించాడు. ఈ విధంగా కామ్రేడ్ శ్రీనుకు ఏ పని అప్పగించినా బాధ్యత, నిబద్ధతతో చాక చక్యంగా నిర్వహించేవాడు.

కామ్రేడ్ శ్రీనును హత్య చేసి ప్రజా ఉద్యమాన్ని ఆపాలనుకుంటున్నాడు. కానీ, అది పెను ఉప్పెనలా దూసుకొస్తుందని శత్రువుకు తెలియదు. ఆ ప్రజా ఉప్పెనలో దోపిడీదార్లు అంతంకాక తప్పదు. అంతిమంగా పీడిత ప్రజలదే విజయం, కామ్రేడ్ శ్రీను ఆశయాలను కొనసాగిద్దాం.

## కామ్రేడ్ ఐతు (ప్రభాకర్)

కామ్రేడ్ ప్రభాకర్ ముఖ్యమైన పనులను నిర్వహిస్తుండంతో కుట్రపన్నిన టీఆర్‌ఎస్ ప్రభుత్వం, పోలీసులు ప్రభాకర్‌ను ఎలాగైనా ఖతం చేయాలని పథకం వేసుకున్నారు. నమ్మిన వాళ్ళ ద్వారానే కబురు పంపి దారిలో పోలీసులు మాటు వేసుకొని ఉండి కామ్రేడ్ శ్రీనుతో పాటు కామ్రేడ్ ప్రభాకర్‌ను చిత్రహింసలకు గురిచేసి బూటకపు ఎన్‌కౌంటర్‌లో పూసుగుప్ప-వద్దిపేట గ్రామాల మధ్య హత్య చేశారు.

కామ్రేడ్ ప్రభాకర్ అసలుపేరు మడకం ఐతు. ఇతని స్వగ్రామం రాంపురం, ఊసూరు బ్లాకు, బీజాపుర్ జిల్లా, చత్తీష్‌గడ్ రాష్ట్రం. ప్రభాకర్ చిన్నతనం నుండే బాలల సంఘంలో పనిచేస్తూ పెద్దవాడు అయిన తరువాత మిలీషియాలో పని చేశాడు. మిలీషియాలో ఉంటూ ప్రజాసైన్యం లేకుండా ప్రజలకు ఏమి ఉండదని తన లాంటి యువతరం పియల్‌జిఎలోకి భర్తీ కావాలని నిర్ణయించుకున్నాడు. ఆ తరువాత దళంలోకి 2006 సంవత్సరంలో భర్తీ అయ్యాడు. దళ సభ్యుడిగా, గార్డ్‌గా పని చేశాడు. 3 సంవత్సరాల తర్వాత తిరిగి ఇంటికి వెళ్ళాడు. ఇంటికి వెళ్ళిన తరువాత కూడా శత్రువుకు లొంగిపోకుండా గ్రామ సంఘంలో ఉండి పని చేయటం మొదలుపెట్టాడు. ప్రభాకర్‌కున్న అనుభవంతో గ్రామ మిలీషియా కమాండర్‌గా ఉంటూ పోలీసుల కూంబింగ్‌ను ఆపడానికి సెంట్రీలు నిర్వహిస్తూ ప్రజలకు, ఆర్‌పీసీ లకు తన వంతు కర్తవ్యంగా రక్షణ కల్పించాడు. కామ్రేడ్ ప్రభాకర్‌కు భార్య, ఒక కొడుకు, బిడ్డ ఉన్నారు.


కామ్రేడ్ ఐతు (ప్రభాకర్)

తెలంగాణ బార్డర్‌లో ఇతని గ్రామం ఉండడంతో బయటి నుండి వచ్చిపోయే వాళ్ళకు షెల్టర్ ఇచ్చేవాడు. సమస్యలు ఉన్న బయటి ప్రజలు ప్రభాకర్ ద్వారానే పార్టీకి సమస్యలు చెప్పుకొని పరిష్కరించుకొనేవాళ్ళు. ఇలా ప్రతి పని కోసం ప్రభాకర్ దళానికి వారధిగా ఉండి ఎన్నో పనులు నిర్వహించాడు. ఈ విధంగా బార్డర్‌లో మావోయిస్టు పార్టీకి ప్రభాకర్ కేరాఫ్ అయ్యాడు.

ప్రభాకర్‌కు ఏ పని అప్పగించిన ఎంతో బాధ్యతగా, వేగంగా చేసేవాడు. శత్రువు ప్రతి కదలికను నిరంతరం దళానికి అందించేవాడు. దీనితో కుట్ర పన్నిన శత్రువు ప్రభాకర్‌ను హత్య గావించడంతో మనం ఒక ముఖ్య శక్తిని కోల్పోయాం. తీవ్రమైన నష్టం జరిగింది. అతని స్థానాన్ని వెంటనే భర్తీ చేయలేము. అయితే ప్రజాశక్తి చాలా గొప్పది. ఇలాంటి నష్టాలను తిరిగి పూరిస్తుంది. శత్రువును నిర్మూలిస్తుంది. చివరికి ప్రజా రాజ్యాన్ని నిర్మిస్తుంది. కామ్రేడ్ ప్రభాకర్ అమరహే.

## కా॥ సుక్కాలు

కా॥ సుక్కాలు 2003లో సెప్టెంబర్ నెలలో జన్మించాడు. అతను అమరుడయ్యే నాటికి దాదాపు 18 సం॥రాలు. గ్రామం గొమ్ముం. బ్లాక్ ఊసూర్, ఏరియా పామెడ్, జిల్లా బీజాపూర్, రాష్ట్రం ఛత్తీస్‌ఘడ్. దండకారణ్యంలో విప్లవోద్యమం విస్తరించినప్పటి నుండి ఎందరో వీరులు-వీర వనితలను అందించిన పల్లెతల్లి. వీళ్ల గ్రామానికి ఒక నేపథ్యం వుంది. ఈ పోరుతల్లి ఒడిలో పోరు పాటల, త్యాగాల గాథలు వింటూ పెరిగాడు. కా॥ సుక్కాలు నిరుపేద ఆదివాసి కుటుంబంలో జన్మించాడు. తల్లి ఓయం భీమే, తండ్రి ఓయం దుదువ. ఇతనికి తల్లిదండ్రులు పెట్టిన పేరు సుక్కా, పార్టీలో అందరూ సుక్కాలుగా పిలిచేవారు. ఇతను 4గురు తోబుట్టువుల్లో మూడవ కుమారిడిగా పుట్టాడు. చిన్ననాటి నుండి వీళ్ల వూరికి 15 కి.మి దూరంలో వున్న పామెడ్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసించాడు. 8వ తరగతి వరకు చదువుకున్నాడు. విద్యలో, ఆశ్రమ పాఠశాలలో చెలాకిగా వుండేవాడు. చాతుర్యతా, చొరవతో చక్కగా పనులు నేర్చుకొనేవాడు. అక్కడ విద్యార్థి సంఘం (బాలల) లో వుండి బడిలోని విద్యార్థుల సమస్యలపై ఫుడ్ ఫంక్షనింగ్‌లో సరిగా అమలు కానప్పుడు వాటి అమలుకై ఆందోళనలు కొనసాగించేవాడు. (అన్నంలో పురుగులు వున్నా, రాళ్లు వున్నా సరిగ్గా వండకపోయినా, కేటాయింపు ప్రకారం



**కా॥ సుక్కాలు**

డైట్ ఇవ్వకపోయిన నిరసనలతోటి విద్యార్థులలో తాను ఒకడిగా పాల్గొనేవాడు.) చిన్ననాడే విప్లవోద్యమాన్ని అంటిపెట్టుకొని వున్నాడు. చేతనా నాట్యమంచ్‌లో, బాలల సంఘంలో చేరి తనకు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చాడు. సంఘం తరపున రాజకీయ, నిర్మాణ కృషి కొనసాగించాడు.

సెలవులలో గ్రామాలకు వచ్చినప్పుడు పార్టీ కమిటీల నిర్ణయానికి కట్టుబడి జనతనా సర్కార్ సమిష్టి పనులలో పాల్గొనేవాడు. కుటుంబ జీవన పోషణకై కూలి పనులు, తునికాకు, ఉపాధి పనులకు వెళ్లి వచ్చేవాడు. పీఎల్‌జీఏ చేసిన రాజకీయ, నిర్మాణ ప్రజాయుద్ధ చర్యలను ఆకలింపు చేసుకొన్నాడు. కసాల్‌పాడ్, బుర్కపాల్, తొండమర్క గెరిల్లా సమరాలకు ఎంతో ఉత్సాహ భరితుడయ్యాడు. దీర్ఘకాలిక సాయుధ ప్రజాయుద్ధ పంథాలో భూస్వామ్య, దళారీ నిరంకుశ, పెట్టుబడిదారి సామ్రాజ్యవాదుల వ్యవస్థను కూల్చడం ద్వారానే భారత దేశం విముక్తి అవుతుందని,సాయుధ విప్లవోద్యమమే మార్గం అని విశ్వసించాడు. 2018లో పార్టీలోకి పూర్తికాలం కార్యకర్తగా భర్తి అయ్యాడు. తనకు అప్పజెప్పిన వివిధ ప్రతిఘటన చర్యలలో (ఆంబుష్, బూబిట్రాప్, కొరియర్, రెక్కి) పాల్గొన్నాడు. 2018 జనవరిలో పార్టీ విస్తీర్ణ పిలుపులో భాగంగా ఇతర ప్రాంతాలకు వెళ్లాలి అని 9వ, రెండవ కాంగ్రెస్ కేంద్ర కర్తవ్యం వెలుగులో పార్టీ విస్తృతంకై, స్థానిక కమిటీల నిర్ణయాలకు కట్టుబడి విస్తీర్ణ జోన్లకు వెళ్లాడు. ఈ క్రమంలో నడక తీవ్రతలో కాళ్ల నొప్పులు రావడంతో తెలంగాన ప్రాంతానికి పోతానని తన ఆకాంక్షను పార్టీ కమిటీల ముందు పెట్టి తను ఉద్యమ విస్తీర్ణలో భాగం అయ్యాడు. కొమురంభీం, మంచిర్యాల విప్లవోద్యయమంలో గత 3 యేండ్లుగా పని చేశాడు. భారత నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికై తెలంగాణ ఉద్యమ విస్తరణకై ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో కార్య దీక్ష చేపట్టి కృర నిర్భంధంలో సహితం తన విప్లవ కార్యాచరణను కొనసాగించాడు. 2020 సెప్టెంబర్ 18వ తేదిన పనుల రీత్యా వెళ్లి వస్తున్న క్రమంలో సాయంత్రం 8-9గం॥ సమయంలో గ్రేహౌండ్స్ పోలీసులు చేత చిక్కి తీవ్రమైన చిత్రహింసలకు గురయ్యారు. కృూరమైన హంసలు పెట్టిన దళం ఆచూకి (తెలిసిన) చెప్పకుండా పార్టీ రహస్యాన్ని పాటిస్తూ ధృఢ నిశ్చయంతో శతృవుకు జవాబు ఇస్తూ నునులేత ప్రణాలు ఇచ్చాడే తప్పా చెప్పలేదు. చివరి వరకు నాయకత్వాన్ని అంటిపెట్టుకొని వుండి అప్పజెప్పిన విధులు నిర్వర్తించేవాడు. తను అమరత్వం, అంకిత భావం, త్యాగనిరతితో కామ్రేడ్స్‌కు ఆదర్శంగా నిలిపారు. అక్కడి ప్రజల్లో విశ్వాసాన్ని, అభిమానాన్ని చురగొన్నాడు. అప్పటి నుండి మడమ తిప్పకుండా తనకు కేటాయించిన ప్రాంతంలోనే బాధ్యతలు నెరవేర్చాడు. స్వార్థపరులు, దిగజారుడు గాళ్లు, పార్టీని వదిలి పారిపోయినా ధృఢ దీక్షతో కఠిన స్థితిలో కూడా విప్లవ కృషిని అలవర్చుకున్నాడు. 2019 నవంబర్‌లో పార్టీ సభ్యత్వం పొందాడు. తనకు విధులను హక్కులను వినియోగించి పార్టీ రహస్య పని పద్ధతులను అలవర్చుకున్నాడు. దళం కార్యాచరణలో బాధ్యతలు నెరవేర్చాడు. దిన చర్యను స్టాండింగ్ ఆర్డర్స్‌ను టెక్ జాగ్రత్తలను పార్టీ కమాండ్ ఆదేశాలను కఠినమైన పరిస్థితిలో కూడా తూచా తప్పకుండా పాటించాడు. సూటితత్వం విమర్శనాత్మక పని పరిశీలన పార్టీ పటిష్టంగా నిలబడడానికై నిర్బంధం మధ్యలో కఠీన శ్రమను కొనసాగించాడు.

ఎన్నో రాత్రులు, పగలు నిద్ర, ఆకలి, దప్పికలకు ఓర్చి ఎన్నో కిలో మీటర్లు ప్రయాణించి వాగులు, వంకలు నిండు గంగలా పారిన అవలీలగా ఈదేవాడు. శతృవు కావల్చుకొని ప్రాజెక్టు నీళ్ళు విడిచి దళం దాటకుండా అడ్డుకట్ట వేశాడు. ప్రవాహ వేగాన్ని పెంచాడు. అలాంటి సమయంలో ఆపధ్భాందవుడిలా గంగాలా పొంగుతున్న వాగులోకి రాత్రిపూట దిగి ఈత కొడుతూ ఏటికి ఎదురీదుతూ ప్రవాహ వేగాన్ని చూసి వచ్చి ఈ ప్రవాహం దాటలేము చాలా వేగంగా ఎక్కువ లోతుల్లో పోతున్నది అని ఏటికి ఎదురీదిన సాహస గెరిల్లా సలహా ఎన్నటికి మరచిపోలేని జ్ఞాపకం. అందరిలో ఒకరిగా కలిసిపోయి నవ్వడం, నవ్వించడం చేసేవాడు. ఏ ప్రాంతానికి పోయిన అక్కడి యాస భాషలు నేర్చుకొని కొత్తవారు అయిన పరిచయస్తుడిలా మాట్లాడేవాడు. వారిలో కలిసిపోయేవాడు. శతృవు ముఖా-ముఖి ఎదురుపడిన తృటిలో దాడులు తప్పుకుంటూ, దాగుడు మూతల దండకోరులా వెళుతున్న క్రమంలో ఆకలి క్షోభతో వున్న కామ్రేడ్స్‌కు (మైదాన ప్రాంతంలో సేదతీర్చుకుంటున్న దళం) తెస్తున్న సమయంలో 18 సాయంత్రం 9 గం॥ల ప్రాంతంలో శతృవులు వారిని మాటుగాసి పట్టుకొని హింసలు పెట్టి సెల్టర్ పక్కన వున్న పత్తిసేన్లో సిలేటిగూడ వద్ద కాల్చి చంపారు. అసువులు బాసిన కామ్రేడ్స్‌ను కడంబా అడవిలో ఎదురుకాల్పులు జరిగాయని 19వ తేదిన బూటకపు ఎన్‌కౌంటర్ కట్టుకథ ఎప్పటిలాగే టీఆర్ఎస్ పాలక, ప్రతిఘాతుక ప్రభుత్వం దాని కావలి కుక్కలైన గ్రేహౌండ్స్ పోలీసులు ప్రచురించారు. నిస్వార్థంగా పని చేసిన గుండాదూర్ వారసుడు మన మధ్య లేకపోవడం మన ఏరియా, జిల్లా ఉద్యమానికి, విప్లవ ప్రజానికానికి తీరని నష్టం. ఇతని కఠోర శ్రమను ఆదర్శంగా తీసుకొని ప్రజాయుద్ధంలో అసువులు బాసిన వారి ఆశయాలను కొనియాడుతుంది. ఉద్యమాన్ని బలోపేతం చేయడమే నిజమైన నివాళి. కా॥ సుక్కా అమర్ హై.

**ప్రజాసైన్య యోధులు**
**పార్టీ పంథాపట్ల అంకిత భావంతో**
**కమ్యూనిజాన్ని స్వప్నిస్తూ**
**తమ జీవితాలను త్యాగం చేసిన వీర యోధులు**
**తమ రక్తంతో ఎర్రజెండాను ఎరుపెక్కించినవారు**
**కమ్యూనిజం ఆశయం కోసం**
**సమస్త పీడిత సామాజిక సమూహాల**
**స్వేచ్ఛ కోసం పోరాడినవారు**

# కా॥ జగనక బాదిరావు

కా॥ బాదిరావు జగనక ఇంటిలో తండ్రి భూమయ్య, తల్లి చిన్ను బాయిల కడుపు పంటగా ముగ్గురు తోబుట్టులకు తొలి కుమారిడిగా జన్మించాడు కామ్రేడ్ బాదిరావు. తన స్వగ్రామంలోనే 3వ తరగతి వరకు చదువున్నాడు. బాలల సంఘంలో పని చేశాడు.

బాల్యంలోనే తండ్రి భూమయ్య చనిపోమడంతో కొన్నాళ్లకు తల్లి చిన్ను బాయి రెండవ వివాహం చేసుకుంది. తల్లి కుమాడితో పాటు వుంటూ ఇంటి పనులు వ్యవసాయం చేసేది. ఆ పనులన్ని కా॥ బాదిరావు మీద పడినవి. ఆ నాటి నుండి కుటుంబ భారాన్ని మోస్తూ పశు పోషణ వ్యవసాయం చేయ్యసాగాడు. ఈ క్రమంలో ఆనాటి స్థితిలో సామ్రాజ్యవాదులు, దళారీ నిరంకుశ పెట్టుబడిదారులు పర్యావరణాన్ని విషతుల్యం చేయడంతో అతివృష్టి - అనావృష్టిలతో కాలం కాటు వేసింది. పంటలు పండలేదు. వ్యవసాయం కుదేలు అయింది. ఆర్థిక పరిస్థితి దిగజారింది. రసాయన పదార్థాల ప్రయోగంతో కరోనా వైరస్ మహమ్మారి పెంచడంతో రోగపీడితులై వైద్యం అందలేక పనులు చేయలేక ఉపాధి దొరకలేక కరువు ఏర్పడ్డది. ఈ స్థితి తనను వలస కూలిగా మార్చింది. బతకు దెరువు కోసం నిర్మల్ పట్టణానికి వలస వెళ్లాడు. అక్కడ లారి క్లీనర్గా, మెకానిక్గా కొన్ని సందర్భాలలో చికెన్ సెంటర్లలో, బోరింగ్ బండ్ల మీద, రోడ్డు పనులకు వలస కార్మికుడుగా వెల్లినాడు. చాలి చాలని ఉపాధితో పొట్ట పోషించుకునేవాడు, పని స్థలాలో అన్యాయాలను, అక్రమాలను, అవినీతిని చూసి ఈసడించుకొని తిరిగి పల్లె బాట పట్టాడు.

ఆది నుండి భూమిని నమ్ముకొని బతికిన జీవితాలు చిన్నాభిన్నం అయిపోయాయి. వ్యవసాయం చేస్తే పెట్టుబడి లేదు. పెట్టిన పంట చేతికి రాలేదు. పండిన ధాన్యానికి గిట్టుబాటు లేదు. అప్పుల తిప్పలు తీరేది ఎట్లా అనే ఆయన ఆలోచనలో ఆర్థిక ఇబ్బందులు, మరో దిక్కు సమాజ పీడన, అవినీతి, లంచగొండితనం, దోపిడి దౌర్జన్యాలు పెరిగాయి. అన్యాయాలు, అక్రమాలు పెరిగాయి. హత్యలు, అత్యాచారాలు తీవ్రమైనాయి. ఈ సమాజం పల్లె నుడి పట్టణం వరకు కుల్లి కంపుకొడుతున్న సంస్కృతి చూసి చలించిన బాదిరావు.

బిజేపి, టిఆర్ఎస్ దోపిడి ప్రతిఘాతుక పాలక రాజకీయ నాయకుల అవినీతి మాటలను నమ్మలేకపోయాడు, అడవే ఆధారంగా జీవిస్తున్న ఆదివాసులపై, దోపిడి, దౌర్జన్యాలు పెరిగాయి. దొంగల రాజ్యం, ఫారెస్టు జులుంతో, భూమిని, హరితహారం పేరుతో గుంజుకోవడం, గ్రామలు తరలించడం, పోలీసు జులంతో నిర్భంధాలు పెంచి, జైళ్లో వేయడం కా॥ బాదిరావుకు ఆగ్రహం పుట్టించాయి.

ఈ వ్యవస్థ, ఈ రాజ్యం ధ్వంసం కానిదే నూతన సమాజం ఉద్భవించదని జీవిత అనుభవాల నుండి నేర్చుకున్నాడు. ఈ కష్టాలు పోవాలంటే పోరాటం ఒక్కటే మార్గమని తన బాటయే పోరుబాట అని గ్రామంలోని యువతి-యువకులను ఏకం చేశాడు. నిత్యం గ్రామంలో ఫారెస్టు అధికారులు (చేరేదార్, చౌకిదార్) బృందం క్యాంపు వేసి ప్రజలను వేధిస్తున్నారు. ఎండు కట్టెపుల్లలు ఏరిన చెట్టు కొట్టిన, కంచె కట్ట పబ్బులు, కొమ్మలు కొట్టిన, వెదురు నరికిన, తునికాకు తెంపిన, చేపలు పట్టిన, పశువులు మేపిన, ఫారెస్టు అధికారుల అనుమతి లేనిదే అడవిలోకి రావద్దని ఒకవేళ ఫారెస్టు నిబంధనాలు ఉల్లంఘిస్తే పిడీయాక్టు కేసులు పెట్టి జైళ్లో వేయడం చేస్తున్నారు. ఇవి తన కండ్లకు కంటగింపుగా అనిపించాయి. అప్పటికే 2020 జనవరి, ఫిబ్రవరి మాసాలలో మహారాష్ట్ర అడవుల్లో నుండి సిరొంచ ప్రాణహిత నది పరివాహకాన్ని దాటి సిర్పూర్, కాగజ్నగర్ అడవుల్లో నుండి దక్కన్ పీఠభూమి అయిన కొమురం భీం మంగి కొండల్లోకి విప్లవోద్యమం ప్రవేశించింది. తొలి నాళ్లలోనే సమస్యలు ఎన్నో ఎదుర్కొంటున్నప్పటికీ అది ప్రజా సమస్యలు చేపట్టి ఉద్యమంలోకి ప్రజలను సమీకరించడంతో పాటు ఫారెస్టు పోలీస్ జూలుంకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం విశాల అడవుల్లోని ఉమ్మడి ఆదివాసులకు ఉద్యమ వార్తలు దావనాలంలా వ్యాపించడంతో పీడిత ఆదివాసి ప్రజలకు విప్లవోద్యమంపై విశ్వాసం పెంచుకున్నారు. అండగా నిలుస్తుందని జిల్లా ప్రజల్లో నెలకొంది. ఆదివాసి అనేక సమస్యలకు తోడుగా ప్రతిఘాతుక ప్రభుత్వాల ఆధిపత్యంలో నలిగి-నలిగి నాశనమవుతున్న దుస్థితి వుండడం ఈ సమయంలోనే విప్లవోద్యమం గ్రామాలకు వచ్చి వారికి పరిచయం కావడంతో వారిలో కొత్త ఆశలు చిగురించాయి. వారి జీవన సమరానికి నూతన దారులు తెరుచుకున్నాయి. కామ్రేడ్ బాదిరావు ఒక రోజు రాత్రి యువతి-యువకుల చేరదీసి ఫారెస్టు క్యాంపుపై గ్రామ యువజనులతో కలిసి రాళ్ళ వర్షం కురిపించారు. దీనికి బాదిరావు నాయకత్వం వహించాడు. పుట్టిన ఊరిలోనే ఫారెస్టు జూలుంకు వ్యతిరేకంగా పోరాడి కేసులు ఎదుర్కొంటున్నప్పటికీ ఫారెస్టు జూలుం నశించాలి, క్యాంపు ఎత్తివేలయాని నినాదించాడు. యువతను ముక్త కంఠంతో నినాదింప చేశాడు. అలా పోరులో భాగమై వర్గ ఉద్యమంలో ఒకడిగా 5-9-2020న పూర్తికాలం కార్యకర్తగా చేరాడు. అతని వయసు 19సం॥రాలు. గ్రామం అద్దాల తిమ్మాపూర్ మండలం నేరడిగొండ జిల్లా అదిలాబాద్ తెలంగాణ రాష్ట్రం. ఇతని పార్టీలో పేరు శేఖర్గా పిలవబడ్డాడు. వచ్చిన కొత్తలోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ నిఘా పేరుతో శతృవులు నిరంతరం అడవులు, గ్రామాలు, పట్టణాలు, సెనులు, సెలకలు జల్లెడ పడుతూ నిరంతరంగా సమాధాన్ అమలు చేస్తున్నాడు. మావోయిస్టులు అంతర్గత భద్రతకు పెనుముప్పు అంటూ కేంద్ర ఇంటలీజెన్సీ సలహాదారు విజయ్ కుమార్ నేతృత్వంలో కేంద్ర, రాష్ట్ర సమన్వయంలో నిర్మూలనే అక్ష్యంగా కూంబింగ్ చేస్తున్నారు. ఈ



కా॥ జగనక బాదిరావు

సమయంలోనే నిర్బంధాలు, నిషేధాలు విప్లవాన్ని అణచలేవని నిరూపంచడమే ధ్యేయంగా నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంకై ప్రయాణించాడు. కొంత కాలమే అయిన తను నమ్మిన ఆశయంకై ప్రాణాలు అర్పించే వరకు తన కృషి కొనసాగించాడు.

వచ్చిన కొత్తలోనే టెక్ మెలకువలను తూచా తప్పకుండా పాటించాలని, రహస్య పని విధానాన్ని అలవర్చుకున్నాడు. చలాకీగా, చొరవతో ఎంతటి కఠినమైన శ్రమకోర్చి పని చేసేవాడు. శతృవు నిత్య నిర్బంధంలో ముఖా-ముఖి ఎదురుపడిన తృటిలో దాడులు తప్పుకుంటూ, శతృవుకు కునికిపాటు లేకుండా కంట్లో నలుసులా తిరిగేవారు. ఈక్రమంలో ఆకలి క్షోభతో వున్న కామ్రేడ్స్‌కు (మైదాన ప్రాంతంలో సేదతీర్చుకుంటున్న దళం) తెస్తున్న సమయంలో 18 సాయంత్రం 9 గం॥ల ప్రాంతంలో శతృవులు వారిని మాటుగాసి పట్టుకొని హింసలు పెట్టి సెల్టర్ పక్కన వున్న పత్తిసేన్లో సిలేటిగూడ వద్ద కాల్చి చంపారు. అసువులు బాసిన కామ్రేడ్స్‌ను కడంబా అడవిలో ఎదురుకాల్పులు జరిగాయని 19వ తేదిన బూటకపు ఎన్‌కౌంటర్ కట్టుకథ ఎప్పటిలాగే టీఆర్ఎస్ పాలక ప్రతిఘాతుక ప్రభుత్వం దాని కావలి కుక్కలైన గ్రేహౌండ్స్ పోలీసులు ప్రచురించారు. ఈ కౄర నిర్బంధ కాండలో అమరులైన వీరులు, ఈ కష్ట కాలంలో కామ్రేడ్స్‌ను కోల్పోవడం ఏరియా, జిల్లా ఉద్యమానికి తీరని నష్టం వాటిల్లింది. వారి అమరత్వం మరొకసారి జిల్లా ఉద్యమ ప్రాంతాన్ని పోరు పథంలో ఎరుపెక్కించింది. ఈ అమర వీరుల ఆశయ బాటలో నడవడమే వారికి ఇవ్వాల్సిన నిజమైన నివాళి. అమర వీరులకు జోహార్లు.

## కామ్రేడ్ సోడి జోగాల్



కామ్రేడ్ సోడీ జోగాలు

కామ్రేడ్ సోడి జోగాల్ సుక్మా జిల్లా దక్షిణ బస్తర్ డివిజన్ కిష్టారం ఏరియా డోకుపాడు గ్రామంలో ఆదివాసి పేద రైతు కుటుంబంలో 28 సం॥రాల క్రితం జన్మించాడు కా॥ జోగాల్ తల్లిదండ్రులు నందే, సోమడాల్‌ల కుటుంబంలో ఐదుగురి సంతానంలో రెండోవాడు. కా॥జోగాల్ 10వ తరగతి చదువుతున్న సమయంలో ప్రభుత్వం సల్వాజుడుం పేరుతో గ్రామాలపై దాడులు చేస్తూ ప్రజల ఆస్తులను, ఇండ్లను ధ్వంసం చేసి వారు గ్రామాలలో జీవించలేని పరిస్థితులు కల్పించింది. మరోవైపు ప్రభుత్వ సాయుధ బలగాలు నిరంతరం ఆదివాసీ ప్రజలపై కొనసాగిస్తున్న దాడులు, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను చూసిన కా॥జోగాల్ చదువుని మధ్యలోనే ఆపివేసి ప్రజా రక్షణ కోసం కోకుపాడు జన్‌మిలీషియాలో చేరాడు.

సల్వాజుడుం సమయంలో ప్రజలకు రక్షణగా ఉంటూ రోజు సెంట్రీలు, పెట్రోలింగ్ చేస్తూ శత్రువు సమాచారం ప్రజలకి, పార్టీకి చేరవేయడమే గాకా, పోలీసులపై మిలీషియా చేసిన అనేక దాడుల్లో పాల్గొన్నాడు. ఎంతో పట్టుదలతో బాధ్యతగా ప్రతి పని చేసేవాడు. కా॥జోగాల్‌కు బార్య ఇద్దరు కుమరులు. తర్వాత కొంత కాలానికి చర్ల మండలంలోని కిష్టారంపాడు గ్రామానికి వలసపోయి తన కుటుంబం స్థిరపడింది. 2016లో కా॥ జోగాల్ పార్టీలో పూర్తికాలం పని చేయడానికి నిర్ణయించుకొన్నాడు. అప్పటి నుండి మిలీషియాలో ఉండి పని చేసాడు. మిలీషియా సభ్యునిగా ఎంతో చొరవతో పని చేసి ప్రజలకు మద్దతుగా ఉండేవాడు. కా॥ జోగాల్ క్రమశిక్షణతో పని చేస్తూ మిలీషియా కమాండర్‌గా ఎదిగాడు. శత్రు నిర్బంధం వల్ల చర్ల మండలంలో ఉన్న మిలీషియా కమిటీలు దెబ్బతిని ఉన్న సమయంలో కా॥ జోగాల్ వాటిని తిరిగి నిర్మాణం చేసి చొరవతో పని చేసే విధంగా రాజకీయంగా కమిటీలను నిలబెట్టాడు. దళానికి ప్రజలకు మద్దతుగా ఉంటూ రాజకీయ ప్రోగాంలను ఏరియాలో ప్రచారం చేయడంలో మందు ఉండేవాడు. పోలీసులు నిత్యం గ్రామాలపై దాడులు చేయడాన్ని పార్టీకి వ్యతిరేకంగా శత్రు చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడుతూ ప్రజలను, మిలీషియాను సంఘటితం చేస్తూ ప్రజల్లో ధైర్యన్ని నింపేవాడు.

కా॥ జోగాల్ ప్రజలో రాజకీయాలను ప్రచారం చేస్తూ యువతి, యువకులను మిలీషియాలోకి భర్తీ చేసేవాడు. తనతోటి సభ్యులను రాజకీయంగా, మిలటరీ పరంగా ఎదిగించడంలో తన వంతు కృషి చేసాడు. కా॥ జోగాల్ ప్రజలందరితో కలిసిమెలిసి ఉండేవాడు.

శత్రువు పార్టీకి వ్యతిరేకంగా చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడుతూ శత్రువుని దెబ్బతీయడానికి తిప్పాపురంలో మిలీషియా మైన్‌పేల్చి నలుగురు పోలీసులను గాయపర్చిన ఘటనలో కా॥ జోగాల్ ముందు ఉన్నాడు. కలివేరు పోలీస్ స్టేషన్‌పై మైన్‌పేల్చి శత్రువుని గందరగోళపర్చి వాడి రవాణా, కమ్యూనికేషన్‌ని ధ్వంసం చేయడంలో కా॥ జోగాల్ మిలీషియాకు నాయకత్వం వహించాడు. ప్రజలను శత్రువువైపు పోకుండా పార్టీ రాజకీయాలతో చైతన్య పర్చేవాడు శత్రువు మిలీషియా కార్యక్రమాలను అడ్డుకోవడానికి కా॥ జోగాల్‌ని ప్రజలకు దూరం చేయడానికి తప్పుడు ప్రచారం చేస్తే వాటిని క్రమశిక్షణతో నిజాయితీగా ప్రజల్లో పని చేసి అందరి మన్ననలు పొందాడు. ఇన్‌ఫార్మర్స్‌ను శిక్షించి ప్రజలకు మద్దతుగా ఉండేవాడు. 2019లో ఎల్‌జీఎస్‌లోకి బదిలీ అయ్యాడు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ దళంలో అందరితో ఆప్యాయంగా ఉంటూ మంచి పేరు తెచ్చుకున్నాడు. కా॥ జోగాల్

తనవైపు జరిగిన తప్పులను నిజాయితీగా ఒప్పుకొని సరిదిద్దుకొనేవాడు. ఎన్ని కాష్టాలు ఎదురైన ధైర్యంగా ఎదుర్కొనేవాడు.

కా॥ జోగాల్‌ని 2020 సం॥రంలో ఏసీలోకి తీసుకొని మణుగూరు ఎల్‌జీఎస్ డిప్యూటీ కమాండర్‌గా పై కమిటీ బదిలీ చేసింది. సంతోషంగా ఆ ప్రాంతానికి పోయి అక్కడ ప్రజలతో పరిచయాలు పెంపొందించుకుంటూ అందరితో కలిసిమెలిసి ఉండేవాడు కా॥ జోగాల్. సెప్టెంబర్ 2020 దళం అవసరాల రీత్యా గుండ్లమడుగు అనే గ్రామానికి పోయినప్పుడు ప్రజాద్రోహి ఇచ్చిన సమాచారంతో పోలీసులు కా॥ జోగాల్‌ను తనతో పాటు మరో ఇద్దరు మహిళ కామ్రేడ్స్‌ను పట్టుకొని చిత్రహింసలు పెట్టి చర్ల మండలంలోని చెన్నాపురం అటవీ ప్రాంతంలోకి తీసుకువెళ్లి బూటకపు ఎన్‌కౌంటర్ చేసారు. శత్రువు ఎన్ని చిత్రహింసలు పెట్టినా దృఢంగా ఉండి రహస్యాలను కాపాడి అమరుడయ్యాడు. కా॥ జోగాల్ అమరత్వం ఖమ్మం జిల్లా ఉద్యమానికి నష్టం. కా॥ జోగాల్ చాలా సాధారణంగా ఉంటూ పార్టీ రాజకీయాలతో ఎంతో ఆదర్శవంతంగా జీవించాడు. కా॥ జోగాల్ ఆశయాలను కొనసాగిద్దాం.

## కామ్రేడ్ ముసకీ రామాలు (సుధీర్)

కా॥ ముసకీ రామాలు దంతెవాడ జిల్లా దర్భ డివిజన్ దబ్బం గ్రామంలో ముసకీ వారి ఇంటిలో 23 సం॥రాల క్రితం జన్మించాడు. కా॥ రామాలు తల్లిదండ్రులు ఒడ్డె మాసాలు, అడమేలకు ఆరుగురు సంతానంలో మూడోవాడు. కా॥ సుధీర్ మొదట బలల సంఘంలో పని చేసాడు. దళం గ్రామానికి వచ్చినప్పుడు కా॥ సుధీర్ వారికోసం అన్నం, నీళ్ళు తెచ్చి సమిష్టి పనులలో పాల్గొనేవాడు. కా॥ సుధీర్ 2007లో పార్టీలోకి వచ్చాడు. కా॥ సుధీర్‌ని నాయకత్వ కామ్రేడ్స్ రక్షణ కోసం గార్డుగా పార్టీ నియమించింది. కా॥ సుధీర్ గార్డుగా ఉండి అన్ని పనులలో పాల్గొంటూ చదువు నేర్చుకున్నాడు. రెండు సంవత్సరాలు గార్డుగా పని చేసి తర్వాత ఆ దళానికి కమాండర్‌గా బాధ్యతలు నిర్వహించాడు. కా॥ సుధీర్ క్యాడర్‌తో కలిసిమెలిసి ఉంటూ వారికి రోజు స్కూల్ నేర్పేవాడు. కా॥ సుధీర్ ఎప్పుడు నవ్వుతూ నవ్విస్తూ దళాన్ని ఉత్సాహంగా ఉంచేవాడు. నాయకత్వ రక్షణ బాధ్యతలు నిర్వహిస్తూనే మిలటరీ విషయాలను నేర్చుకొని తన తోటి సభ్యులకు మిలటరీ పరమైన డ్రిల్స్ అందరికి నేర్పేవాడు కా॥ సుధీర్ అన్ని పనులలో ముందుంటూ అందరికి ఆదర్శంగా ఉండేవాడు. కా॥ సుధీర్ 5 సం॥రం నాయకత్వ రక్షణ దళంలో పని చేసాడు. కా॥ సుధీర్ ఆ దళంలోనే పని చేసే సంగీతని పెళ్లి చేసుకున్నాడు.

పార్టీ 2012లో కా॥ సుధీర్‌ను ఆదిలాబాద్ ఉద్యమ అవసరాల రీత్యా బదిలీ చేసింది. అక్కడ 3 సం॥రాలు పని చేసాడు. తర్వాత కా॥ సుధీర్ ఇంద్రవెల్లి డిప్యూటీ కమాండర్‌గా బాధ్యతలు నిర్వహించాడు. అక్కడ ప్రజల భాషను నేర్చుకుని వారికి పార్టీ రాజకీయాలు చెప్పేవాడు. కమిటీల్లో పని చేసే విధంగా చైతన్య పరిచేవాడు. అక్కడ టెర్రయిన్ పై మంచి పట్టును సంపాదించాడు. అదిలాబాద్ జిల్లాలో దెబ్బతిన్న ఉద్యమాన్ని పునర్ నిర్మాణం చేయడంలో ఎంతో కృషి చేసాడు కా॥ సుధీర్ డిప్యూటీ కమాండర్‌గా అందరి మన్ననలు పొందాడు. ఏ గ్రామానికి వెళినా అక్కడ ప్రజలతో తొందరగా కలిసిపోయేవాడు నిర్బంధంలో శత్రువుకి దొరకకుండా దళాన్ని తిప్పడంలో, రక్షణలో బాధ్యులకి సహాయాన్ని అందించేవాడు. అక్కడ నిర్బంధాన్ని తట్టుకోలేక భయంతో ఎంతో మంది కామ్రేడ్స్ పార్టీని వదిలి వెళ్లిపోయినా, మరికొంత మంది కామ్రేడ్స్ అమరులైనా కా॥ సుధీర్ మాత్రం భయపడకుండా మరింత ధైర్యంగా అమరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ ముందుకు సాగాడు.



**కామ్రేడ్ సుధీర్**

కా॥ సుధీర్ తర్వాత ఖమ్మం జిల్లాకు బదిలీ అయ్యి మణుగూరు కమాండర్‌గా అక్కడ ఉద్యమంలో భాగస్వామ్యయ్యాడు. శత్రువు నిర్బంధంలో కూడా ఏరియాలో తిరుగుతూ ప్రజలను పార్టీ నిర్మాణాలోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేసేవాడు. ఫారెస్టు, పోడు భూముల సమస్యలపై ప్రజలను రాజకీయంగా చైతన్య పరిచి పోరాటాలలోకి కదిలించి సంఘటితం చేసేవాడు. ఏకొత్త ప్రాంతానికి పోయినా అక్కడ ప్రజలలోకి చొరవగా పోయి పరిచయాలు పెంచుకొని కలిసిపోయే స్వభావం. పోలీసులు ప్రజలను, సంఘ నాయకులను అన్యాయంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టడం విని బాగా చలించిపోయేవాడు. కా॥ సుధీర్ 28 జూలై 2020 ఖమ్మంతోగు, మల్లేపల్లితోగు అడవిలో దళం సమాచారం తెలుసుకొని దేరాకి వస్తున్న శత్రువును ముందే గమనించి వారిపై ఫైరింగ్ చేసి ఒక పోలీసుని గాయపర్చి దళాన్ని సురక్షితంగా రిట్రీట్ చేసాడు. దళాన్ని ముట్టుబెట్టడానికి పోలీసులు అనేక బ్యాచ్‌లతో విస్తృతమైన కుంబింగ్‌లు జరిపినప్పుడు దళాన్ని, నాయకత్వాన్ని కా॥ సుధీర్ ప్రజల మద్దతుతో చాకచక్యంగా కాపాడేవాడు. అక్టోబర్ 18, 2020న తిమ్మాపురం గ్రామంలో ఇన్‌ఫార్మర్ ఇచ్చిన సమాచారంతో ముసలమ్మగుట్ట అడవిలో దళం ఉన్న దేరా సమీపంలో పొంచి ఉన్న పోలీసులు పెట్రోలింగ్ పోయివస్తున్న సమయంలో కాల్పులు జరపడంతో కా॥ సుధీర్ కా॥ లక్మాల్‌లు శత్రువుతో వీరోచితంగా పోరాడుతూ అమరులైనారు.

## కామ్రేడ్ మడకం రాజె (మల్లె)



కామ్రేడ్ రాజె

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని చెన్నాపురం గ్రామంలోని ఆదివాసి మధ్య తరగతి కుటుంబంలో కా॥ రాజె జన్మించింది. కా॥ రాజె తల్లిదండ్రులు మడకం ఉంగీ, బండీ, కా॥ రాజెకి తల్లిదండ్రులు ఇంటి దగ్గర ముద్దుగా పెట్టుకున్న పేరు మల్లె. కా॥ రాజె 2019లో మిలీషియాలో చేరి పని చేసింది. కా॥ రాజె 2 సం॥రాలు మిలీషియాలో పనిచేసి తర్వాత నాయకత్వ కామ్రేడ్స్‌కు గార్డుగా ఒక సంవత్సరం పని చేసింది. కా॥ రాజె మిలీషియాలో ఉండగా అన్ని పనుల్లో చురుగ్గా పాల్గొనేది. ప్రజలకు రక్షణగా ఉండి పెట్రోలింగ్, సెంట్రీలు నిర్వహించేది. అందులో కా॥ రాజె చొరవగా పాల్గొనేది. మిలీషియా నిర్వహించే చిన్న చిన్న చర్యల్లో పాల్గొంటూ, మిలటరీ పరంగా డ్రిల్స్ ప్రాక్టిస్ చేస్తూ రాజకీయలను ఎదుటి వారి నుండి నేర్చుకొనేది. అందరితో కలిసిమెలిసి ఉంటూ ఎప్పుడు ఉత్సాహంగా ఉండేది కా॥ రాజె పార్టీలోకి వచ్చిన తర్వాత చదువు నేర్చుకుంది. తెలియని విషయాలను తోటి కామ్రేడ్స్‌ని అడిగి నేర్చుకునేది. పార్టీ తనకి అప్పగించిన పనులను చేస్తూ బాధ్యతగా ఉండేది. ఉద్యమ అవసరాల రీత్యా సెప్టెంబర్ 2020లో గుండ్లమడుగు గ్రామానికి వెళ్లినప్పుడు శత్రువు ఏజెంట్ ఇచ్చిన సమాచారంతో సివిల్‌ల్లో ఉన్న కా॥ రాజెను తనతో పాటు మరో ఇద్దరు కామ్రేడ్స్‌ను పోలీసులు పట్టుకొని చెన్నాపురం అడవిలోకి తీసుకుపోయి తీవ్రంగా చిత్రహింసలు పెట్టి బూటకపు ఎన్‌కౌంటర్ చేయడంలో అమరురాలైంది.

## కామ్రేడ్ కలుము లలిత (మంగి)



కామ్రేడ్ మడకం లలిత

కా॥ కలుము లలిత సుక్మాజిల్లా కుంట ఏరియాలోని బాడశెట్టి గ్రామంలో పేద ఆదివాసీ కుటుంబంలో 1999లో జన్మించింది. తల్లిదండ్రులు ఇంటి దగ్గర ప్రేమతో పెట్టిన పేరు మంగి. కా॥ లలితకు ఒక అక్క, తమ్ముడు ఉన్నారు. తర్వాత 2005 సం॥రంలో ఆంధ్రప్రదేశ్‌లో తూర్పుగోదావరి జిల్లా కుక్కునూరు మండలం బోనగిరి గ్రామానికి బతుకుదెరువు కోసం వలస పోయారు. కా॥లలిత 2019లో పార్టీలో భర్తీ అయ్యి మిలీషియాలో పని చర్ల ఎల్ఓఎస్‌లోకి బదిలీ అయ్యింది. పార్టీ అవసరాల రీత్యా కామ్రేడ్ లలితను మణుగూరు, పాల్వంచ ఏరియాకు బదిలీ చేసింది. దళంలో ఎంతో క్రమశిక్షణతో ఉంటూ పట్టుదలతో పని చేసింది. పార్టీలోకి వచ్చిన తర్వాత చదువు నేర్చుకుంది. కమాండర్ చెప్పిన ప్రతి పనిని ఎంతో బాధ్యతగా చేసేది. శత్రు నిర్బంధంలో ధైర్యంగా పని చేసేది. 2020 సెప్టెంబర్‌లో పని మీద వెళ్లిన కా॥ లలితను గుండ్లంమడుగు గ్రామంలో ఇన్‌ఫార్మర్ ఇచ్చిన సమాచారంతో గ్రేహౌండ్స్ పోలీసులు పట్టుకొని చిత్రహింసలు పెట్టి చెన్నాపురం అడవిలో బూటకపు ఎన్‌కౌంటర్ చేసి చంపారు.

## కామ్రేడ్ మడకం లక్మాల్



కామ్రేడ్ మడకం లక్మాల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో తిప్పాపురం గ్రామ పంచాయితీ చెన్నాపురం గ్రామంలో పేద ఆదివాసీ కుటుంబంలో 20 సం॥రాల క్రితం కా॥ లక్మాల్ జన్మించాడు. కా॥ లక్మాల్ తల్లిదండ్రులు మడకం ఇడిమే, మడకం జోగాల్‌లకు ఐదుగురు సంతానంలో నాలుగోవాడు. కా॥ లక్మాల్ బాలల సంఘంలో పని చేసాడు. తర్వాత కొంత కాలం మిలీషియాలో పని చేసాడు. మిలీషియాలో ఉండగా గ్రామ రక్షణలో పాల్గొనేవాడు. శత్రువుపై చేసే చిన్నచిన్న చర్యల్లో పాల్గొన్నాడు. రెండు సంవత్సరాలు మిలీషియాలో పని చేసాడు. కా॥ లక్మాల్ తర్వాత మణుగూరు ఎల్‌జీఎస్‌లో ఒక సంవత్సరం పాటు పని చేసాడు. ఎక్కడ పని చేసినా ఆ ప్రాంతంలో ప్రజలు మాట్లాడే భాషను నేర్చుకొని వారి భాషలోనే మాట్లాడేవాడు ప్రజలందరితో కలిసిపోయి చాలా చొరవతో ఉత్సాంగా ఉంటూ అందరిని మాటల్లోకి దించేవాడు. అక్కడ టెర్రయిన్‌పై పట్టు సంపాదించి పైలెట్‌గా ఉండేవాడు. మిలటరీ పరంగా అనేక వాటిని నేర్చుకునేవాడు. మిలటరీ పరమైన జాగ్రత్తలను పాటించేవాడు. అన్ని సమిష్టి పనుల్లో భాగస్వామ్యం ఉండేటట్లు చూసుకునేవాడు. తను ఉత్సాహంగా ఉంటూ తనతోటి కామ్రేడ్స్‌ను ఉత్సాహంతో ఉంచేవాడు. కా॥ లక్మాల్ పార్టీలోకి వచ్చిన తర్వాత చదువు నేర్చుకొని అందరికి చదువు నేర్పేవాడు. ఏ పనినైనా కేంద్రీకరించి దృష్టిపెట్టి నేర్చుకునేవాడు. కా॥ లక్మాల్ ఖమ్మంతోగు ఫైరింగ్‌లో భయపడకుండా తప్పించుకున్నాడు. 2020 అక్టోబర్ 18లో మణుగూరు ఏరియాలో ముసలమ్మగుట్ట ఎన్‌కౌంటర్‌లో పోలీసులతో హోరాహోరీగా పోరాడుతూ కమాండర్ కా॥ సుధీర్‌తో పాటు కా॥ లక్మాల్ అమరుడైనాడు. *(మిగతాది 29వ పేజీలో.....)*

# పీఎల్‌జీఏ 20వ వార్షికోత్సవాలను 2020 డిసెంబర్ నుండి 2021 డిసెంబర్ వరకు విప్లవోత్సాహంతో, ఘనంగా జరపండి!

## దేశవ్యాప్తంగా విప్లవ వర్గ పోరాటాన్ని

## - గెరిల్లా యుద్ధాన్ని విస్తృతం- తీవ్రతరం చేయండి!

### భారత విప్లవోద్యమ నిర్మూలనకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతక 'సమాధాన్' వ్యూహాత్మక దాడిని క్రియాశీలక ఆత్మరక్షణా యుద్ధం ద్వారా తిప్పికొట్టండి

**ప్రియమైన ప్రజలారా!**

పీఎల్‌జీఏ ద్విదశాబ్ది వార్షికోత్సవాల సందర్భంగా గత రెండు దశాబ్దాలలో మన పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఏ మా-లే-మా ఎర్రపతాకను ఎత్తిపడుతూ పీడిత వర్గాల, సెక్షన్ల ప్రజల ప్రయోజనాలనే తన ప్రయోజనాలుగా ఎంచి, గుండె నెత్తురులు తర్పణ చేస్తూ సాధించిన విజయాలను ఎత్తిపట్టండి. ప్రజా సైన్యం లేకుండా ప్రజలకుండేదేమి లేదని బలంగా చాటిచెప్పండి. సామ్రాజ్యవాదుల, వారి దళారీ పాలకుల పాలనలో ప్రజలకు దోపిడీ, పీడన, అణచివేత, అత్యాచారాలతో కూడిన దుర్భర జీవితం, పరాధీనత, మరణం తప్ప మరేమీ దక్కదు. ప్రజలకు విప్లవం తప్ప మరో మార్గం లేదు. కనుక, పిడికెడు మందిగా వున్న సామ్రాజ్యవాదులు, వారి దళారీలకు వ్యతిరేకంగా విశాల ప్రజారాశులను సమైక్యం చేద్దాం.

దేశంలో సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య దోపిడీ, పీడనలను నిర్మూలించి నూతన ప్రజాస్వామిక భారతాన్ని నిర్మించడం కోసం, దేశాన్ని హిందుత్వ ఫాసిస్టుల నుండి కాపాడడం కోసం విస్తృతంగా కదలాలని, సమైక్యం-సంఘటితం కావాలని, సమరశీలంగా పోరాడాలనీ పెద్ద ఎత్తున పీఎల్‌జీఏలోకి భర్తీ కావాల్సిందిగా సీఎమ్‌సీ దేశ ప్రజలకు పిలుపునిస్తోంది.

దేశవ్యాప్తంగా పీడిత వర్గ ప్రజలపై, పీడిత సాంఘిక సముదాయాలపై హిందుత్వ ఫాసిస్టు మూకల దాడులు పెచ్చరిల్లుతున్నాయి. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో ఈశాన్య ఢిల్లీలో పౌరసత్వ సవరణ చట్టానికి (సీఏఏ) వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిరసనకారులపై హిందుత్వ ఫాసిస్టు మూకలు దాడి చేసి 53 మందిని ఊచకోత కోశాయి. కోర్టులతో సహా మొత్తం రాజ్య వ్యవస్థ హిందుత్వ ఫాసిస్టుల ఎజెండా అమలుకు తోడ్పడుతున్న స్థితిలో శాంతియుత నిరసనలు పీడిత ప్రజలను, పీడిత సాంఘిక సముదాయాలను రక్షించలేవు. అందుకే బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులకు వ్యతిరేకంగా దళితులు, ఆదివాసులు, మత మైనారిటీలందరూ మిలిటెంట్ ప్రతిఘటనకు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం.

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడానికి తీసుక వచ్చిన నూతన కార్మిక చట్టాలతో కార్మికులు ఉద్యోగ భద్రతను కోల్పోయి దేశ-విదేశీ కార్పొరేట్ చేతుల్లో తీవ్రమైన శ్రమ దోపిడీకి గురవుతారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూ సింగరేణి కార్మికులను నిరుద్యోగులుగా మారుస్తున్న ఓపెన్ కాస్టులకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం.

కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో రూపొందించిన రైతు వ్యతిరేక చట్టాలతో దేశవ్యాప్తంగా రైతాంగం మరింత సంక్షోభం పాలవుతారు. స్వదేశీ, విదేశీ కార్పొరేట్ల కార్పొరేట్ వ్యవసాయం ఫలితంగా కోట్లాది మంది రైతాంగం తమ భూముల్ని కోల్పోయి కూలీలుగా మారిపోతారు. అందుకే కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా, తమ భూముల్ని కాపాడుకోవడం కోసం సాయుధ రైతాంగ పోరాటాలకు సిద్ధం కావాల్సిందిగా రైతాంగానికి పిలుపునిస్తున్నాం.

నూతన విద్యా విధానం పేరుతో విద్యను ఒక సరుకుగా మార్చి, విద్యారంగాన్ని ప్రైవేటీకరించి, సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అనుగుణంగా మార్చడానికి తోడ్పడంతో పాటు పేద విద్యార్థులకు, దళిత, ఆదివాసీ, మత మైనారిటీ విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తుంది. అశాస్త్రీయమైన హిందు మత భావాలతో పాఠ్యాంశాలన్నింటిని తిరగరాసి మధ్యయుగాల నాటి భూస్వామ్య సంస్కృతిని నిలబెడుతుంది. అశాస్త్రీయమైన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ శాస్త్రీయ విద్యా విదానానికై పోరాడాలని విద్యార్థులకు పిలుపునిస్తున్నాం.

దేశవ్యాప్తంగా సామ్రాజ్యవాదులు, దళారీ నిరంకుశ పెట్టుబడిదారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ఒప్పందాలు కుదుర్చుకుని ప్రాకృతిక సంపదలను దోచుకెళ్తున్నందున లక్షలాది మంది ఆదివాసులు, రైతాంగం విస్థాపితులవుతున్నారు. పర్యావరణం తీవ్రంగా ధ్వంసమైపోతున్నది. కాబట్టి తమ అడవుల్ని, భూముల్ని, గ్రామాల్ని కాపాడుకోవడం కోసం సమస్త ప్రాకృతిక సంపదలను కాపాడుకోవడం కోసం విస్థాపనకు గురయ్యే ప్రజానీకం సాయుధ ప్రతిఘటనకు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం.

ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదులు, వారి దళారీ పాలకవర్గాల ప్రకృతి వ్యతిరేక, పర్యావరణ వ్యతిరేక విధ్వంసక విధానాలకు వ్యతిరేకంగా పర్యావరణ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా యావత్తు భారత పీడిత ప్రజలు విశాల పోరాటాలు చేపట్టాలని కోరుతున్నాం.

## భారత విప్లవోద్యమానికి నిస్వార్థంగా వీర పుత్రున్ని అందించిన తల్లిదండ్రులకు విప్లవ వందనాలు

**ప్రజల కోసం పోరాడుతున్న తమ రక్తం పంచుక పుట్టిన పుత్రున్ని కల్లారా చూసుకోని గుండెలకు అద్దుకోవాలని ఎదురు చూసి కనుమూసిన తల్లిదండ్రులకి విప్రమంగా నివాళ్ళు అర్పిద్దాం.**



ఉపాధ్యాయుడు (పెద్దపల్లి జూనియర్ కళాశాల విభాగంలో హెడ్ మాస్టర్‌గా పని చేస్తూ 1992లో రిటైర్ అయ్యాడు) గా పని చేస్తూ కష్టాలు, కన్నీళ్ళు, బాధలు చవిచూస్తూ కన్న బిడ్డలను అల్లారుముద్దుగా పెంచి పెద్దచేసి విద్యాబుద్ధులు నేర్పించి వారిని వ్యక్తిత్వంతో మలిచి మహోత్తర కమ్యూనిజం ఆశయం కోసం పోరాడడానికి భారత విప్లవోద్యమానికి వీర పుత్రున్ని అందించిన మాతృ మూర్తులు ........ కామ్రేడ్ పుల్లూరి శ్రీనివాసరావు (86 సంIIరాలు) అనారోగ్యంతో పెద్దపల్లిలోని కూతురు ఇంటిలో తుది శ్వాస విడిచాడు.

ప్రభుత్వ ఫాసిస్టు నిర్బంధంలో ప్రజల కొరకు పోరాడుతున్న తమ పుత్రున్ని కడసారి చూపుకు నోచుకోకుండానే కన్ను మూసినారు.

నవమాసాలు మోసి జన్మనిచ్చి కంటికి రెప్పలా కాపాడుతూ అల్లారు ముద్దుగా పెంచి పెద్దచేసి చేతికి అందివచ్చిన వీర పుత్రున్ని నిస్వార్థంగా భారత విప్లవోద్యమానికి అందించిన తల్లిదండ్రులు-కామ్రేడ్ శ్రీనివాసరావులు త్యాగధనులు మహోన్నతులు. వీరికి మరొకసారి వినమ్రంగా నివాళ్లు అర్పిద్దాం.

---

బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులు నిర్మిస్తున్న 'నయాభారత్'కు వ్యతిరేకంగా దేశంలోని మొత్తం పీడిత వర్గాలు, పీడిత సాంఘీక సముదాయాలు, పీడిత జాతులు సమైక్యమై, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిస్తున్నాం.

దోపిడి పాలక వర్గాలకు ఒక సైన్యం ఉంది. ప్రజలకు ఒక సైన్యం కావాలి. దోపిడీ పాలక వర్గాల అధికారాన్ని కూలదోసి ప్రజా అధికారాన్ని స్థాపించడానికి ప్రజా సైన్యం కావాలి. సీపీఐ (మావోయిస్టు) నాయకత్వంలో కొయ్యూరు అమరుల స్ఫూర్తితో వేలాది అమరుల కళలను సాకారం చేయడానికి 2000 డిసెంబర్ 2న పీఎల్‌జీఏ నిర్మాణమయింది. 2020 డిసెంబర్ 2 నాటికి 20 ఏళ్లు నిండుతాయి. యువతి-యువకుల్లారా పెద్ద సంఖ్యలో పీఎల్‌జీఏలో చేరండి చేర్పించండి ప్రజా సైన్యాన్ని బలోపేతం చేయండి.

శత్రువు వ్యూహాత్మక 'సమాధాన్' పథకాన్ని సాహసోపేతంగా ఎదుర్కోండి. సోషలిజం-కమ్యూనిజం లక్ష్యంతో దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాలో విప్లవోద్యమాన్ని మరిన్ని విజయాలు సాధించే వైపు పురోగమింపజేయండి. అంతిమ విజయం నిశ్చితంగా ప్రజలదే!

★ **ప్రజాసైన్యం లేకుండా ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు!**

★ **పీఎల్‌జీఏలో పెద్ద సంఖ్యలో యువతీ-యువకులను భర్తీ చేయండి!**

★ **సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయండి!**

★ **బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా సాగుతున్న ప్రజా పోరాటాలను విస్తృతం చేయండి, సమైక్యం చేయండి!**

★ **మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వర్ధిల్లాలి!**

★ **పోరాడితే పోయేది ఏమి లేదు బానిస సంకెళ్ళు తప్పా!**

★ **మనం గెలుచుకోవడానికి ఒక ప్రపంచం వుంది.!**

★ **ఒక మానవున్ని మరో మానవుడు దోచుకోనటువంటి నవ సమాజాన్ని నిర్మిద్దాం!**

★ **సోషలిజం- అంతిమంగా కమ్యూనిజాన్ని నిర్మిద్దాం!**

★ **పీఎల్‌జీఏ వర్ధిల్లాలి!**

★ **సీపీఐ (మావోయిస్టు) వర్ధిల్లాలి!**

★ **నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి!**

**విప్లవాభినందనలతో,**

**సెంట్రల్ మిలటరీ కమిషన్,**

**సీపీఐ (మావోయిస్టు)**

# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
# కేంద్ర కమిటీ

**పత్రికా ప్రకటన**

**తేదీ : 15 జనవరి, 2021.**

## భారతదేశ రైతులారా! న్యాయమైన మీ డిమాండ్లను సాధించుకునే వరకు రాజీలేని పోరాటాన్ని కొనసాగించండి!

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై గత ఆరు మాసాలకు పైగా భారత ప్రభుత్వంతో అలుపెరుగని పోరు సలుపుతున్న భారత రైతాంగానికి, వారికి అండగా నిలిచిన సమస్త శక్తులకు, సంస్థలకు మా పార్టీ కేంద్ర కమిటీ తరపున విప్లవ జేజేలు. భారత ప్రభుత్వం తన నయా ఉదారవాద ఆర్థిక విధానాలలో భాగంగా జూన్‌లో ముందుకు తెచ్చిన మూడు వ్యవసాయ బిల్లులను భారత రైతాంగం నిర్ద్వంద్వంగా వ్యతిరేకించింది. కానీ, సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను ఈడేర్చే మన దేశ దోపిడీ పాలక వర్గాలకు ప్రాతినిధ్యం వహించే కేంద్ర పాలకులు, ముఖ్యంగా అన్నదాతలైన రైతుల డిమాండ్లను పెడచెవిన పెడుతూ ఆ బిల్లులను లోకసభలో కనీసం చర్చకైనా పెట్టకుండా, ప్రతిపక్షాలతో సంప్రదించకుండా సెప్టెంబర్‌లో చట్టాలుగా మార్చారు. తమ పార్టీకి చట్ట సభలలోనున్న మెజార్టీని దుర్వినియోగపరుస్తూ సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల ప్రయోజనాల కోసం రూపొందించిన వ్యవసాయ బిల్లులను చట్టాలుగా మార్చిన నిరంకుశ మోదీ ప్రభుత్వం అవి రైతుల సంక్షేమం కోసమేనంటూ తెగ ప్రచారం చేపట్టింది. కానీ తొలి నుండి ఆ వ్యవసాయ బిల్లులను వ్యతిరేకిస్తున్న భారత రైతాంగం మాత్రం ఎలాంటి పట్టు సడలకుండా ఆ చట్టాలనూ వ్యతిరేకిస్తూ అపూర్వ స్థాయిలో రాజధాని ఢిల్లీని దిగ్బంధించారు. మా పార్టీ తొలి నుండి రైతుల డిమాండ్‌లను నిర్ద్వంద్వంగా బలపరుస్తున్నది. దేశ వ్యాపితంగా వివిధ రాష్ట్రాలలో పని చేస్తున్న మా విప్లవ రైతు కూలీ సంఘాలకు దేశ రైతుల పోరాటంతో భుజం భుజం కలిపి నడవాలనీ పిలుపునిచ్చింది. రైతుల పోరాటాలను నీరు కార్చడానికి మోదీ ప్రభుత్వం చేయని కుట్ర లేదు. వారి ఐక్యతను దెబ్బ తీయడానికి అనేక పాచికలు విసిరింది. ప్రజా పోరాటాలతో దృఢంగా నిలిచి తమ పూర్తి సమర్థనను తెలుపుతున్న మేధావీ, ప్రజాస్వామిక శక్తులను అర్బన్ నక్సలైట్లంటూ, టెర్రరిస్టులంటూ మోదీ అండ్ కంపెనీ నిందించడాన్ని యావత్తు భారతదేశ ప్రజలు ఖండించాలి.

మొదట రైతుల డిమాండ్‌లను బలపరిచి పోరాటంలో పాలు పంచుకున్న భారతీయ జనతా పార్టీ అనుబంధ రైతు సంఘాలు మధ్యలోనే పోరాటాన్ని విరమించి రైతు ద్రోహానికి, దేశ ద్రోహానికీ తలపడ్డాయి. అయినప్పటికీ రైతులు రాజధాని ముట్టడిని విరమించుకోలేదు. రైతులను రాజధాని నుండి వెనక్కి పంపించడానికి అరెస్టులు, లాఠీచార్జీలు, తీవ్రమైన చలికాలంలో చల్లటి నీటిని వారిపై జల్లడం వంటి క్రూరమైన చర్యలకు పాల్పడి భద్రతా బలగాలు అనేక సార్లు వారి నైతికస్థైర్యాన్ని దెబ్బతీయడానికి, వారిని భీతావహుల్ని చేయడానికి ప్రయత్నించాయి. కానీ, రైతులు సంఘటితంగానే నిలిచి వాటిని ఎదుర్కొన్నారు. భారత సైన్యంలోని రైతు బిడ్డలు దేశ రైతాంగ సమస్యల పట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా తమ అవార్డులను తిప్పి కొట్టారు. శరీరం గడ్డ కట్టుకపోయే ఉత్తర భారత చలి గాలులను తట్టుకోలేక దాదాపు 40 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. అయినప్పటికి వారు చలించలేదు. వారి న్యాయమైన డిమాండ్లను సమర్థిస్తూ దేశ, విదేశాల నుండి అపారమైన మద్దతు లభించింది. మోదీ ప్రభుత్వ యంత్రాంగమంతా, మంత్రివర్యులందరూ కట్ట కట్టుకొని ఎన్ని కట్టుకతలల్లుతూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చినా రైతుల ఆగ్రహాన్ని చల్లార్చలేక పోయారు. రైతుల పక్షాన దేశం మొత్తం నిలిచింది. రాజధానిలో సనమీకృతులైన రైతులకు అక్కడి ప్రజలు అండగా నిలిచి వారి అవసరాలు, ఆకలి దప్పులూ తీర్చారు. రైతుల, రైతాంగేతర ప్రజల మధ్య నుండే ఐక్యతానుబంధాన్ని చాటారు. యావత్తు భారతం ఒక్కటై నిలవడంతో ఖంగుతిన్న పాలక ముఠాకు రైతు దేశంలో రైతుల వ్యతిరేకత మధ్య రాజధాని దిగ్బంధనంలో బూటకపు గణతంత్ర దిన వేడుకల నిర్వహణ ఒక సవాలుగా మారింది. ఇలాంటి దిక్కుతోచని పరిస్థితులలో మోదీ ప్రభుత్వానికి దేశ అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన చట్టాల నిలుపుల ఆదేశాలు ఊపిరి పోశాయి. నిజానికి ఆ ఆదేశాలు రైతుల పట్టుదలను నిర్వీర్యం చేయడానికేనన్నది ఒక వాస్తవం. ఆ ఆదేశాలు ప్రభుత్వ కుట్రలకు వంత పాడేవే తప్ప మరేం కావు. రైతులను రాజధాని ఢిల్లీనుండి వెనక్కి పంపే కుట్ర తప్ప ఆ నిలుపుదల ఆదేశాలు రైతు మేలు కోరి కానే కావు. ఆ ఆదేశాలకు మోసపోకుండా చట్టాల పూర్తి ఉపసంహరణ వరకు భారత రైతాంగం రాజీ లేకుండా పోరాడాలని మా పార్టీ పిలుపునిస్తోంది.

2015లో తొలి విడుత మోదీ ప్రభుత్వం భూ సేకరణ బిల్లును తీసుకురాగ భారత రైతాంగం ఒక్కటై నిలిచి ఆ బిల్లులను చట్టం

కానివ్వలేదు. నేటి రైతాంగం మరింత దృఢంగా నిలిచి చట్టాల ఉపసంహరణకై ద్విగుణీకృత పట్టుదలతో పోరాడాల్సిన ఆవశ్యకత ఉంది. లేని పక్షంలో వ్యవసాయ దేశంలోని భారత రైతులే కాకుండా సంపూర్ణ భారతదేశం బహుళజాతి కార్పొరేషన్‌లకు బలి కాక తప్పదు. కాబట్టి రైతులతో పీడిత తాడిత ప్రజలంతా సమైక్యమై పోరాడాలని మా పార్టీ పిలుపునిస్తోంది. నేడు భారత రైతాంగం ముందు ఒకే ఒక మార్గం ఉంది. అది తమ వ్యవసాయాన్ని కాపాడుకోవడానికి వారు ఈ దేశం నుండి బహుళ జాతి కార్పోరేషన్‌లను తన్ని తరుమడమే! భారత రైతులు, అన్ని సెక్షన్‌ల ప్రజలు పోరాడి భారత వ్యవసాయాన్నీ, దేశాన్నీ కాపాడుకోవాలి. వారితో మా పార్టీ దృఢంగా నిలుస్తుంది. దేశ రైతాంగ పోరాటాలతో మా రైతు సంఘాలు భుజం భుజం కలిపి నడుస్తాయి. రైతు దేశంలో, రైతాంగ సమస్యలను పరిష్కరించని దోపిడీ ప్రభుత్వాలు, వారి జీవితాలను ప్రపంచ మార్కెట్టులో వేలం వేస్తున్న సామ్రాజ్యవాదుల తొత్తు సర్కారులు ఘనంగా జరుపుకునే గణతంత్ర దిన వేడుకలను బహిష్కరించాల్సిందిగా మాపార్టీ రైతులకు పిలుపునిస్తోంది.

**భారతదేశ రైతులకు, సంస్థలకు, వారితో భుజం భుజం కలిపి పోరాడుతున్న సమస్త శక్తులకు మా విజ్ఞప్తి!**

నేడు ప్రపంచం కొరోనా మహమ్మారీతో తల్లడిల్లుతోంది. సంక్షోభ సుడిగుండంలో చిక్కుకొని బయటపడలేకపోతున్న సామ్రాజ్యవాదులు, వారి తైనాతీలు కొరోనా మహమ్మారీని కూడా వినియోగించుకుని తమ ప్రయోజనాలను నెరవేర్చుకుంటూ దోపిడీని తీవ్రతరం చేస్తున్నారు. వ్యవసాయాన్ని ఛిద్రం చేసి ప్రపంచ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా దాన్ని మలచడం కోసం మోదీ ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలలో భాగమే నేటి వ్యవసాయ చట్టాలు. మోదీ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసమే ఈ చట్టాలు తీసుకొచ్చామని చెబుతూ, వాస్తవానికి సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలతో కుమ్మక్కై 'ఆధునికత' పేరుతో టెక్నాలజీని రుద్దుతూ వ్యవసాయాన్ని కార్పొరేటీకరిస్తున్నది. నేడు మన దేశంతో సహ ప్రపంచ ప్రజలు చేసే పోరాటాలన్నీ ఈ సామ్రాజ్యవాద ప్రాయోజిత విధానాలను ఓడించేవరకు కొనసాగించాల్సే ఉంటుందనీ మా పార్టీ స్పష్టం చేస్తోంది. ఈ వ్యవస్థలోని ఏ కోర్టులైనా ఆ విధానాలను సమర్థించేవే తప్ప వాటిని తప్పుగా, ప్రజా వ్యతిరేకమైనవిగా తీర్పులిచ్చేవి కావు. ఇటీవలి సంవత్సరాలలో మన దేశ సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పులను నిశితంగా పరిశీలిస్తే అదే విషయం స్పష్టమవుతుంది. దళిత ఆదివాసీల అత్యాచార నిరోధక చట్టం, నూతన అటవీ చట్టం-2006, బాబ్రీ మసీదు కూల్చివేత మున్నగు అనేక సుప్రీంకోర్టు తీర్పులు ప్రభుత్వ విధానాలను ఎత్తిపడుతూ వెలువరించినవే తప్ప ప్రజల పక్షం వహించి చెప్పినవి కావు. మోదీ ప్రభుత్వం రూపొందించిన కార్పొరేట్ అనుకూల వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాపితంగా పోరాడుతున్న రైతులతో, వారి సంస్థలతో కేంద్రం ఎన్నిసార్లు చర్చలు చేసినప్పటికీ అవన్నీ వారి పోరాట పటిమను, సమైక్యతను దెబ్బతీయడానికే తప్ప వారి డిమాండ్లను అంగీకరించడానికి ససేమిరా కాదన్నది తేలిపోయింది. కాబట్టి రైతులు మరింత సమైక్యంగా, సమరశీలంగా నిలిచి తమ డిమాండ్లు నెరవేరేంత వరకూ పోరాటాన్ని కొనసాగించాలనీ, రైతుల పోరాటానికి దేశంలోని యావత్తు కార్మికులు, విద్యార్థి, మేధావులు తదితర పీడిత ప్రజలు, పీడిత సామాజిక సెక్షన్లు మద్దతుగా నిలవాల్సిందిగా మా పార్టీ కేంద్ర కమిటీ విజ్ఞప్తి చేస్తోంది.

- ✦ భారత బూటకపు గణతంత్ర దిన వేడుకలను బహిష్కరించండి.
- ✦ దేశ రైతాంగ డిమాండ్ల సాధనకై సమైక్యంగా పోరాడండి.
- ✦ విప్లవ రైతు సంస్థలన్నీ దేశ రైతులతో భుజం భుజం కలిపి పోరాడాలి.
- ✦ ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం రైతు పోరాటాలకు అండగా నిలవాలి.

*(..... 11వ పేజీ తరువాయి)*

హస్తగతం చేసే ప్రయత్నాలను ప్రతిఘటిస్తున్న ఉద్యమం.

ఇవాళ ఈ ఉద్యమం దళారీ నిరంకుశ పెట్టుబడిదార్లు (కార్పొరేట్లు) సామ్రాజ్యవాదులకు వీరితో మిలాకత్ అయిన భారత పాలకులకు వ్యతిరేకంగా కొనసాగుతున్న ఉద్యమం.

**రైతాంగానికి నిజమైన విముక్తి మార్గం ఏది?÷** వాస్తవానికి మన భారతదేశం నయావలస రూపంలోని సామ్రాజ్యవాద పరోక్షపాలన, దోపిడి అజమాయిషీ కింద ఉండే అర్ధ వలస-అర్ధ భూస్వామ్య దేశం. దళారీ నిరంకుశ పెట్టుబడిదారులు, బడా భూస్వాములు సామ్రాజ్యవాదుల అండ దండలతో వాళ్ళకు సేవలు చేస్తూ ఐఎంఎఫ్ ప్రపంచ బ్యాంక్, డబ్ల్యుటిఓ సామ్రాజ్యవాదుల సంస్థల ఆదేశాల మేరకు రాజ్యం అండతో భారత పీడిత ప్రజలను, జాతులను అణచివేస్తూ దోపిడి కొనసాగిస్తున్నారు. ఈ ముగ్గురు మనకు శత్రువులు వీళ్ళకు వ్యతిరేకంగా రైతాంగం, కార్మికులు, పెటీబూర్జువా వర్గం, జాతీయ బూర్జువా వర్గాలు మిలిటెంట్ పోరాటాలు కొనసాగిస్తూ సాయుధం అవుతూ ముగ్గురు శత్రువులను ఓడించాలి!ఓడిద్దాం!

వ్యవసాయిక విప్లవం ఇరుసుగా ఉన్న నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నెలకొల్పుదాం. భారత దేశ నలుమూలల నుండి అధికారాన్ని హస్తగతం చేసుకొంటూ ఎర్రకోటపై లాల్‌జెండాను ఎగురవేద్దాం. నిజమైన విముక్తిని కలిగించే కార్మిక-కర్షక రైతు రాజ్యాన్ని స్థాపిద్దాం.

మూడు నూతన వ్యవసాయ చట్టాల రద్దు కోసం కొనసాగుతున్న పోరాటానికి సమస్త ప్రజలు అండగా ఉంటూ చివరి వరకు పోరాడాలని, మావోయిస్టు పార్టీ అండగా ఉంటుందని పిలుపునిస్తున్నాం.

పోరాడితే తప్పకుండా హక్కులను సాధించుకుంటాం. అంతిమ విజయం ప్రజలదే!

# భీమాకొరేగాంలో బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదుల కుట్ర కేసులు అసత్యాలే

## సైబర్ దాడిలో బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాదుల ఓటమి ప్రజా శక్తుల గెలుపు

సామాజిక, హక్కుల కార్యకర్తలు, ప్రజాస్వామిక వాదులు, ప్రభుత్వా విమర్శకులపై పాలకులు కుట్రపూరితంగా ఉగ్రవాదులు, అర్బన్ మావోయిస్టులు, దేశ ద్రోహులంటూ ఉగ్రవాద నిరోధక చట్టాలైన ఊపా, సప్టా లాంటి నల్ల చట్టాలను ప్రయోగించి అక్రమంగా వేలాది మందిని జైళ్ళలో బంధించారు.

ప్రధాని మోడీ హత్యకు, ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్రపన్నారన్న ఆరోపణలతో, భీమాకోరేగాం కేసులో 2017లో రోనావిల్సన్‌తో పాటు విప్లవకవి వరవరరావు, సుధాభరద్వాజ్, వెర్నన్ గోంసాల్వెజ్, అరుణ్‌పెరీరా, గౌతమ్ నవ్‌లఖా, సురేంద్రగాడ్లింగ్, సుధీర్ ధవాలే, సోమాసేన్, ఆనంద్ తేల్‌తుబ్డే, హనీబాబు, స్టైన్‌స్వామితో పాటు 23 మంది హక్కుల కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి జైళ్ళో పెట్టారు. రెండున్నర సంవత్సరాలుగా వెలువడుతున్న అబద్ధపు ఆరోపణలన్నీ ఆ వాస్తవాలని తేలింది. అమెరికాలోని మసాచు సెట్స్‌కు చెందిన ఆర్సెనాల్ కన్సల్టింగ్ అనే డిజిటల్ ఫోరెన్సిక్స్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ సంస్థ ఫిబ్రవరి 10వ తారీకున ఒక రిపోర్టు విడుదల చేసింది.

అత్యున్నత్త సాంకేతిక పరిజ్ఞానంతో, తిరుగులేని వాదనాలతో అబద్ధపు సాక్ష్యాధారాలను ఎట్లా ఎప్పుడు సృష్టించడం జరిగిందో తేటతెల్లం చేసింది. భీమాకోరేగాం కేసులో నిందితుడైన రోనా విల్సన్ దగ్గర స్వాధీనం చేసుకున్నామని పోలీసులు చెపుతున్న కంప్యూటర్ హార్డిస్క్ మీద ఈ సంస్థ అనేక సాంకేతిక పరీక్షలు జరిపి పదహారు పేజీల నివేదిక తయారు చేసింది. భీమాకోరేగాం కేసు తానింతవరకూ చూసిన వాటిలో కెల్లా అత్యంత తీవ్రమైన సాక్ష్యాధారాల తారుమారు ఘటనల్లో ఒకటని ఆ సంస్థ వాక్యానించింది. తాము పరిశీలించిన హార్డ్‌డిస్క్‌లోకి 20 జూన్ 13న ఒక మాల్‌వేర్ ద్వారా ఆగంతకులు జొరబడి రిమోట్ ఆక్సెస్ ట్రోజన్‌ను ప్రవేశ పెట్టారని ఆ సంస్థ కనిపెట్టింది. మాల్‌వేర్ అంటే మెయిల్ ద్వారా ఉద్దేశపూర్వకంగా పంపే చొరబాటు సాఫ్టువేర్. అది మెయిల్‌లో అటాచ్‌మెంట్ రూపంలో వస్తుంది. సాధారణంగా గ్రహీత కుతూహలాన్ని పెంచే పేరుతో ఉండే అటాచ్‌మెంట్ మీద క్లిక్ చేయగానే మాల్‌వేర్ కంప్యూటర్‌లో ప్రవేశిస్తుంది. ఆ కంప్యూటర్‌కు సంబంధించిన యూజర్ నేమ్‌లను, పాస్‌వర్డ్‌లను, ప్రోగ్రాంలను తన అదుపులోకి తీసుకుంటుంది. తద్వారా చొరబాటుదారు సుదూరం నుంచి కూడా ఈ కంప్యూటర్ మీద పని చేయడానికి, కంప్యూటర్‌లో మార్పులు, చేర్పులు చేయడానికి సొంతదారు చేసిన పనులను వీక్షించడానికి వీలు కలుగుతుంది.

రిమోట్ ఆక్సెస్ ట్రోజన్ సహాయంతో 2016 జూన్ ఓ మధ్యహ్నం వేళ అగంతకులు రోనా విల్సన్‌కు అతని స్నేహితుడైన ఓ హక్కుల కార్యకర్త పేరుతో (డూబ్‌పేరుతో) వరుసుగా ఈ మెయిల్స్ వచ్చాయి. తాను ఓ లింక్ పంపుతున్నానని, ఓ పౌర సంస్థ తాలూకు వివరాలు, ఇతర అంశాలు అందులో ఉన్నాయని, లింక్‌ను డౌన్‌లోడ్ చేసి చూడవలసినదని సదరు కార్యకర్త పేరుతో మెయిల్‌లో పేర్కొన్నాడు. నిజమేననుకొని రోనా విల్సన్ లింక్‌ను క్లిక్ చేసి ఓపెన్ చేయగానే సైబర్‌దాడి చేసిన వ్యక్తికి విల్సన్ కంప్యూటర్ అందుబాటులోకి వచ్చేసింది. విల్సన్ ఉపయెగించే కీస్ట్రోక్స్ పాస్ వర్డ్‌లు, బ్రౌజింగ్ యాక్టివిటీ మొత్తం తెలిసిపోయింది. అంతే.. వాటి ఆధారంగా ఆ అటాకర్ హిడెన్ పోల్డర్‌ను సృష్టించి, అందులో 10 లేఖలను జొప్పించాడు. వీటిని ఇంప్లాంట్ చేసిన విషయం కేసు మొదలయే దాకా రోనా విల్సన్‌కే తెలియదు. ఆలేఖలను మైక్రోసాఫ్ట్ వర్డ్ కొత్త వెర్షన్‌తో పెట్టారు. అవి విల్సన్ సిస్టమ్‌లో లేనివని ఆర్సెనెల్ తెలిపింది. సైబర్‌దాడి చేసిన వ్యక్తి చాలా పకడ్బందీగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించాడని, ఎవరికీ అనుమానం రాకుండా జొప్పించాడని, హిడెన్ పోల్డర్‌ను వెలికి తీసి విశ్లేషించడానికి తమకు 300 గంటల సమయం పట్టిందని ఆర్సెనెల్ సంస్థ వెల్లడించింది. (సంస్థ అధ్యక్షుడు మార్క్ స్పెన్సర్) చెప్పారు.

2018 మార్చ్ 14న విల్సన్ తన పెన్‌డ్రైవ్ ను వాడుతున్నప్పుడు లాప్‌టాప్‌లోని అదృశ్య పోల్డర్‌ను చొరబాటు దారులు ఆపెన్‌డ్రైవ్‌లోకి నరహంతక మోడీపై హత్యా ప్రయత్నం, ప్రభుత్వ కూల్చివేత, ఆయుధ సేకరణ వంటి ఆరోపణలు ఉన్న 10 లేఖలను చొప్పించారు. పది ఉత్తరాలలో ఎనిమిది ఇంగ్లీష్‌లో రాసినవి. రెండు హిందీలో రాసినవి ఉన్నాయి.

ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి కంప్యూటర్ హార్డ్‌డిస్క్‌లను కూడా పరీక్షిస్తే ఈ చొరబాటు ఎంత విస్తృతంగా, ఎంత లోతుగా జరిగిందో మరిన్ని వివరాలు తెలుస్తాయి. సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులు కొందరు ప్రస్తుత న్యాయమూర్తులు, స్వతంత్ర పరిశీలకులు, పత్రికా రచయితలు ఎందరో ఈ కేసులో సాక్ష్యాధారాలుగా చూపుతున్నవి అబద్ధమనీ, పోలీసుల సృష్టి అనీ వాదనలు వినిపించారు.

జైల్లో ఉన్నవారికి లీగల్‌గా సహాయపడుతున్న ముగ్గురు ప్రముఖుల మీద కూడ సైబర్ దాడి జరిగింది. 2019లో ఎన్ఎస్ఓ గ్రూపుకు చెందిన పెగాసెస్' అనే స్పైవేర్‌ని ఉపయోగించే వారిపై దాడి చేసారు. ఈ దాడి ప్రభుత్వ యంత్రాంగమే చేసిందని ఆమ్‌ఎస్టీ ఇంటర్నేషనల్ బహిరంగంగా ప్రకటించింది. ఇదే విషయం మీద పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీ క్యాబినెట్ మంత్రిని ప్రశ్నిస్తే బుకాయించి తప్పుకున్నాడు. ఈ చర్య ప్రభుత్వ యంత్రాంగాందే నని, దుర్మార్గమైన కుట్రతో కూడుకున్నదని ఆర్సెనెల్ సంస్థ తెలియజేసింది.

భీమాకొరేగాం కుట్ర కేసులో స్పందిస్తూ అమెరికన్ బార్ అసోసియేషన్, ఐక్యరాజ్య సమితి, మానవహక్కుల కమీషన్, అమెరికాలోని పార్లమెంటు సభ్యులు మోడీ చర్యలను ఖండించారు. జైల్లోని వారిని విడుదల చేయాలని కోరారు.

బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాద బీజేపీకి, సంఘ్ పరివార్ శక్తులకు కుట్రలు, కుతంత్రాలు, దుర్మార్గాలు, అత్యాచారాలు, హత్యలు చేయడం వెన్నతో పెట్టిన విద్య. భీమాకోరేగాం కేసు మొదటిది కాదు చివరిది కాదు. దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాద శక్తులు బాబ్రీమసీదులో రాముని విగ్రహాలు పెట్టి రామ మందిర్ ఇదేనంటూ ప్రచారం చేస్తూ బాబ్రీమసీదును కూల్చివేశారు. ఈ అల్లర్లలో వేలాది మంది చనిపోయారు. గోద్రలో రైలు బోగిని తగలపెట్టి కరసేవకులు చచ్చారని గగ్గోలు పెడుతూ గుజరాత్‌లో మతకలహాలను సృష్టించి వేలాది మంది ముస్లింలను హత్య చేసింది ఒడిస్సాలోని కందమాల్ ప్రాంతంలో ఇల్లకు నిప్పు పెట్టి దళిత క్రిస్టియన్‌లను కాల్చి చంపారు. సామాజిక కార్యకర్తలు, హేతువాదులు, రచయితలు గోవింద పన్సారే, ఎంఎం కల్బూర్గి, నరేంద్ర దబోల్కర్, గౌరిలంకేష్‌లను సంఘ్‌పరివార్ శక్తులు హత్య చేసాయి. ఇవి కొన్ని మచ్చుకు మాత్రమే. వీరి దుర్మార్గాలు రాసుకుంటు పోతే జీవిత కాలం సరిపోదు.

2019 ఎన్నికలకు ముందు నరహంతక నరేంద్రమోడీ, అమిత్‌షా, అజిత్‌దోబాల్ నాయకత్వంలో పుల్వామా దాడికి పథక రచన చేసి, దేవేందర్ సింగ్ డీఎస్‌పీ ద్వారా పేలుడు పదార్థాలను సరెండర్ అయిన మిలిటెంట్‌లకు సరఫరా చేయించి వారి ద్వారా పుల్వామాలో సీఆర్‌పీఎఫ్ వ్యాన్‌పై దాడిని జరిపించి 40 మందికి పైగా పోలీసులను బలి ఇచ్చి ప్రజలను దేశభక్తి పేరుతో ఉద్వేగ, ఉన్మాదులను రెచ్చగొట్టి మళ్లీ ఎన్నికల్లో గెలిచింది. ఫాసిస్టు నరహంతకుడు అమిత్‌షా కేసులను విచారిస్తున్న న్యాయమూర్తి లోయాను హత్య చేసిన నరహంతకులు వీరే.

బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాద బీజేపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే దేశంలోనే కీలకమైన వైమానిక, నావిక పదాతి (పారామిలటరీ) దళాలను, న్యాయవ్యవస్థలలో బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాద శక్తులను చొప్పించి కీలకమైన అన్ని రంగాలను తమ గుప్పెట్లో బంధించారు. దేశంలో బావోద్వేగాలను, జాత్యోన్మాదలను రెచ్చగొడుతున్నది. జమ్ముకాశ్మీర్‌కు స్వయం నిర్ణయాధికార హక్కులను కల్పించే 370, 35 ఏలను రద్దు చేసి జమ్ము కశ్మీర్, లదక్‌లను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడగొట్టి కశ్మీర్ ప్రజలను పారామిలటరీ బలగాలతో సాయుధంగా అణిచివేస్తుంది. ఈశాన్య పీడిత జాతులపై బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాదులు ఫాసిస్టు దమనకాండ కొనసాగిస్తున్నారు.

బాబ్రీమసీదు అయోధ్య కేసులో పూర్తి పక్షపాతంతో తీర్పు వెలువరించుకుంది. జై శ్రీరామ్, భారత్ మాతాకీ జై అంటూ దళితులను, ముస్లింలను హత్యలు చేస్తూ సజీవ ధహనాలు చేస్తున్నారు. సీఏఎ, ఎన్‌పిఆర్, ఎన్ఆర్‌సీ చట్టాలను తీసుకవచ్చి దేశంలో దళితులకు, ఆదివాసులకు, ముస్లీం మత మైనార్టీలకు పౌరసత్వాన్ని నిరాకరించే కుట్ర చేస్తున్నది. హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుతున్న జామియా యూనివర్సిటీ, జేఎన్‌యూ విద్యార్థులపై దాడులు చేస్తున్నారు.

కరోనా చీకట్లో 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోడ్‌లుగా మార్చారు. నూతన వ్యవసాయ చట్టాల పేరుతో రైతాంగానికి ద్రోహం తలపెట్టారు. ప్రజావ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పోరాడుతున్న వందలాది మంది సామాజిక కార్యకర్తలను, మేధావులను, కార్మిక, రైతాంగా, విద్యార్థి ఉద్యమ నాయకులను దేశద్రోహులుగా చిత్రీకరించి జైళ్ళో పెట్టారు. మావోయిస్టు ఉద్యమ ప్రాంతాల్లో పారామిలటరీ బలగాలను దించి ఆదివాసీ గ్రామాలపై దాడులు చేస్తూ మహిళలపై హత్యచారాలు, హత్యలు చేస్తూ, 2022 నాటికి మావోయిస్టు ఉద్యమాన్ని నిర్మూలిస్తామని ఫాసిస్టు దమనకాండ కొనసాగిస్తున్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో అజిత్ దోవల్, విజయ్‌కుమార్ నాయకత్వంలో ప్రజాస్వామిక, ప్రగతిశీల శక్తుల మీద దాడి చేస్తున్నారు.

తెలుగు రాష్ట్రాలలో అధికారాన్ని కైవసం చేసుకోవడానికి బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాద బీజేపి ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలపై దాడులు చేస్తూ గగ్గోలు పెడుతుంది. తెలంగాణలో మత కలహాలు సృష్టించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది.

దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామికవాదులు భీమాకోరేగాం కేసులో అక్రమంగా అరెస్టు చేసిన హక్కుల కార్యకర్తలు అనారోగ్యలతో, వయోభారంతో ఉన్నారని బేషరతుగా విడుదల చేయాలని నిరసనలు, బందలు పాటించారు. అయినా బ్రాహ్మణీయ హిందుమతోన్మాదులు, ఫాసిస్టులు కనీస మానవత్వ దృక్పథాన్ని చాటడంలేదు. సుప్రీంకోర్టు భీమాకోరేగాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి పట్ల ప్రభుత్వం వెంటనే ఏదైనా నిర్ణయం తీసుకోవాలని తెలియజేసినప్పటికీ మోడీ సర్కార్ ఏ మాత్రం పట్టించుకోకుండా జైళ్ళలోనే చంపివేయడానికి కుట్రలు పన్నుతున్నది.

ఇన్ని మలుపులు తిరిగిన ఆర్సెనాల్ కన్సల్టింగ్ నివేదిక సాక్ష్యాధారాలతో సహా కుట్రలను బహిర్గతం చేసింది. ఫోరెన్సిక్ నిపుణులు ధృవికరించారని, ఆర్సెనాల్ నివేదిక బయటకు రాగానే ప్రభుత్వం డిఫెన్స్‌లో పడి రోనావిల్సన్ హర్డ్ డిస్క్‌లో నేరానికి తగిన మౌళిక సాక్ష్యాధారాలు ఉన్నాయని జాతీయ పరిశోదన సంస్థ (ఎన్ఐఏ) ప్రతినిధి జయరాయ్ గోబెల్స్ ప్రచారాలే చేస్తున్నారు. మోడీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలకు పాల్పడిన నిప్పు లాంటి నిజమైన ప్రజాపోరాట వెల్లువలో పడిచావక తప్పదు. ఎన్నో కుట్రలతో ప్రజా నాయకులను జైళ్ళో బంధించినా ప్రజా ఉద్యమాలు జైళ్ళ నుండి విడిపించుకుంటాయి. ప్రజాసైన్యంగా ఏర్పడి జైళ్ళను ధ్వంసం చేసి విడిపించుకొంటాయి. భీమాకోరేగాం రాజకీయ ఖైదీలకు ప్రపంచవ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అండగా ఉన్నారని మరోమారు తెలియజేస్తున్నారు. నిజం గెలుస్తుంది. చెరసాలలు ఉరికొయ్యలు విప్లవాన్ని ఆపలేవు. భీమాకోరేగాం సామాజిక కార్యకర్తలు కన్న కళలను ప్రజలు నిజం చేస్తారు.

## సెప్టెంబర్ 21 పార్టీ పుట్టిన దినం

పూజారి కాంకేర్ ఆర్‌పీసీ పరిధిలో తెలంగాణలో తీవ్ర నిర్బంధాన్ని కొనసాగిస్తున్న పార్టీని నిర్మూలిస్తామంటూ మన దళాలపై ఒక వైపు దాడులు, బూటకపు ఎన్‌కౌంటర్లు కొనసాగిస్తుంటే ప్రజలు, దళాలు ధైర్యంగా పార్టీ పుట్టిన దినాన్ని పురస్కరించుకోవాలని ఈరోజు మనం పార్టీని బలోపేతం చేయాలని పార్టీ సభ్యత్వాన్ని పెంచుకోవాలని పార్టీ అవగాహనను పెంచడానికి తీవ్రంగా కృషి చేశారు. పూజారి కాంకేర్ ఆర్‌పీసీ పరిధిలో 10 గ్రామాల నుండి 400 మంది ప్రజలు పార్టీ పుట్టిన దినం మీటింగ్‌కు హాజరై విజయవంతం చేశారు. మీటింగ్‌లో ఏసీఎస్, డీసీఎం, ఆర్‌పీసీ అధ్యక్షులు, కంపెనీ కమాండర్‌లు హాజరై ప్రసంగించారు. మీలీషియా, దళం రక్షణలో మీటింగ్ విజయవంతం అయ్యింది. జేఎన్‌ఎం కళాకారులతో ఆట, పాటలు కొనసాగాయి.

## చెన్నాపురం ఏరియా పరిధిలో సెప్టెంబర్ 21 మీటింగ్ విజయవంతం.

12 గ్రామాల నుండి 650 మంది ప్రజలు మీటింగ్‌కు హాజరైనారు. ఎల్‌ఓఎస్ కమాండర్, రైతుకూలీ సంఘల అధ్యక్షుడు, పిఎల్ కమాండర్లు, ఇతరులు పార్టీ ఆవశ్యకత గురించి ప్రసంగించారు. పార్టీని బలోపేతం చేయాలని, రహస్య పార్టీని నిర్మిచాలని సమాధాన్ దాడికి వ్యతిరేకంగా పోరాడాలని ఈ మధ్యకాలంలో తెలంగాణలో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్లు దేవార్లగూడెం, పూసుగుప్ప, కడంబ, చెన్నాపురం ఎన్‌కౌంటర్ల బూటకమని చెప్పుతూ గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో యువతి, యువకులు భర్తీకావాలని, సంఘా నిర్మాణాలు, సెల్సును నిర్మిస్తూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. రాష్ట్ర కమిటీ, ఏసీ కమిటీలు, జిల్లా కమిటీలు సెప్టెంబర్ 21 అవస్యకతను తెలుపుతూ ప్రజలకు పిలుపునిస్తూ ఈ రోజు అధికారాన్ని కొనసాగిస్తూ ప్రజలను దోపిడీ చేస్తున్న భూస్వామ్యాన్ని దళారీ నిరంకుశ, సామ్రాజ్యవాదులను, బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదులను కూల్చివేసి పీడిత ప్రజలైన కార్మిక, రైతాంగ, పెట్టిబూర్జువా, జాతీయ బూర్జువా వర్గాలలో......నూతన ప్రజాస్వామిక రాజ్యాన్ని స్థాపించి అంతిమంగా సోషలిజం-కమ్యూనిజంను స్థాపిద్దాంటూ పిలుపునివ్వడం జరిగింది.

## పత్రిక ప్రకటనలు-ప్రచారం

జూలై 25న కాII వరవరరావు సార్ విడుదల కోసం, తెలంగాణలో కొనసాగుతున్న నిర్బంధానికి వ్యతిరేకంగా టీఎస్‌సీ తెలంగాణ బంద్ పిలుపు ఇచ్చింది. బంద్ ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు, మేధావులు, ప్రజాస్వామికవాదులు స్పందించారు. సార్‌ను విడుదల చేయాలని రకరకాలుగా పోరాటాలు కొనసాగించారు.

బూటకపు ఎన్‌కౌంటర్లకు (దేవార్లగూడెం, పూసుగుప్ప కడంబా, చెన్నాపురం) నిరసనగా సెప్టెంబర్ 26న తెలంగాణ బంద్ పిలుపు టీఎస్‌సీ ఇచ్చింది. ఉత్తర తెలంగాణ జిల్లాలలో బంద్ కొనసాగింది. మిగిలిన ప్రాంతంలో పాక్షికంగా కొనసాగింది.

జీఓనెం3 జల్, జంగల్, జమీన్, అధికారం కోసం ఆదివాసులు పోరాడాలని పిలుపునిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. జిల్లా కమిటీలు, ఏసీలు కూడా పోస్టర్లు, స్టేట్‌మెంట్స్ ద్వారా ప్రచారం చేశాయి. బయట ఆదివాసీ సంఘాలు, ప్రజాసంఘాలు అక్టోబర్ 29న ఇచ్చిన బంద్ విజయవంతం అయ్యింది.

భద్రాద్రి కొత్తగూడెం నుండి మొదలు ఉమ్మడి ఆదిలాబాద్ వరకు మండల ఆఫీసుల ముందు ధర్నాలు, నిరహార దీక్షలు కొనసాగించారు.

ఎల్ఆర్ఎస్ (ధరణ్, కొత్తభూసర్వే సాధాబైమాను) చట్టం, కొత్త రెవెన్యూ చట్టం, కేంద్ర నూతన వ్యవసాయ చట్టం వీటికి వ్యతిరేకంగా ఆదివాసీ సంఘాలు ఇతర సంఘాలు ప్రతిపక్ష బూర్జువా పార్టీలు కూడా ర్యాలీలు, ధర్నాలు కొనసాగించాయి.

## సింగరేణిలో ప్రచారం

ఉమ్మడి ఆదిలాబాద్ జన్నారం, దండేపల్లి మరియు సింగరేణిలోని జయశంకర్ భూపాలపల్లి, అసిఫాబాద్ కొమురం భీం మంచిర్యాల జిల్లాల్లో బెల్లంపల్లి, మందమర్రి, మంచిర్యాల, శ్రీరాంపూర్ మరియు పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని, సెంటనరికాలని, బెగంపేట ఫైఇంక్లైన్, నైన్‌ఇంక్లైన్ ఏరియాలో పోస్టర్లు మరియు సీఎంసీ పేరుతో పీఎల్‌జీఏ కరపత్రాలను పంచి ప్రచారం చేయడం జరిగింది.

## అరెస్టులు

అక్టోబర్ 28న ఆదివాసి విద్యార్థి సంఘం నాయకులను తోటి ఇంటి వద్దనే అక్రమంగా అరెస్టులు చేసి మావోయిస్టుల పిలుపు మేరకు కార్యక్రమాలు చేస్తున్నారంటూ ఉపా కేసు పెట్టి వరంగల్ జైల్లో పెట్టారు.

కామ్రేడ్ జిల్లాలు ఎస్‌జీఎస్ కమాండర్, కాII దేవి సభ్యురాలు వీళ్ళు ముసలమ్మగుట్ట ఫైరింగ్ నుండి విడిగా పోయి పినపాక మండలంలోని దాదాల గూడెం తిర్లపురంకు పోయి సివిల్లో ఉన్నారు. ఆ గ్రామంలోని ఇన్‌ఫార్మర్ పోలీసులకు చెప్పడంతో అరెస్టు చేసి నవంబర్ 1వ తారీకున జైల్లో పెట్టారు.

## ఇన్‌ఫార్మార్ ఖతం

వెంకటాపురం మండలం ఆల్బాక గ్రామంలో బీస్మేశ్వర్‌రావు అనే పురుగు మందుల వ్యాపారి, భూస్వామి టీఆర్ఎస్ నాయకుడు వీడు ఆదివాసులను దోచుకోవడం, పోలీసులకు పట్టించడం చేసేవాడు. ఎన్ని సార్లు హెచ్చరించిన తన పద్దతి మార్చుకోకపోవడంతో అక్టోబర్ 11వ తారీకున ఖతం చేయడం జరిగింది.

కామ్రేడ్ శ్రీను, కామ్రేడ్ ప్రభాకర్‌లను పోలీసులకు పట్టించిన ద్రోహి ఈశ్వర్‌ను పీఎల్‌జీఏ ఖతం చేసింది.

## ఎన్‌కౌంటర్ పేరు పోలీసుల హత్యలు.

కామ్రేడ్ శంకర్ (ఏసీఎం) తీవ్రమైన అనారోగ్యం కారణంగా హాస్పటల్ వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ద్రోహి ఇచ్చిన సమాచారంతో పోలీసులు పట్టుకొని చిత్రహింసలు పెట్టి హత్య చేసి ఎన్‌కౌంటర్ అని శత్రువు ప్రకటించాడు.

కామ్రేడ్ శ్రీను (ఏసీఎం) కామ్రేడ్ ప్రభాకర్ పని మీద వెళ్తుంటే మధ్యలో నమ్మిన మనిషే ద్రోహం చేసి పోలీసులకు పట్టించ్చాడు. కామ్రేడ్ శ్రినును కా॥ ప్రభాకర్‌ను నాయకత్వ సమాచారం కోసం చిత్రహింసలు పెట్టి హత్య చేసి పూసుగుప్ప, వద్దిపేట్ల మధ్యలో శవాలను వేసి ఎన్‌కౌంటర్ అని ప్రకటించ్చాడు.

2020 సెప్టెంబర్‌లో దళం అవసరాల రీత్యా సివిల్‌లో గుండ్లమడుగు గ్రామానికి పోయినప్పుడు ప్రజా ద్రోహి ఇచ్చిన సమాచారంతో కామ్రేడ్ జోగాల్‌ను కామ్రేడ్ రాజె కామ్రేడ్ లలితలను పోలీసులు పట్టుకొని చిత్రహింసలు పెట్టి చర్ల మండలంలోని అటవీ ప్రాంతంలోకి తీసుకవెళ్లి హత్య చేశారు.

సెప్టెంబర్ 18 తారీకున దళం కోసం అన్నం తీసుకురావడానికి కామ్రేడ్ సుక్కలు, బాధిరావ్ గ్రామంలోకి వెళ్లి అన్నం తీసుకొని వస్తున్న క్రమంలో మాటుగాచి వున్న పోలీసులు ఇద్దరు కామ్రేడ్స్‌ను పట్టుకొని సాయంత్రం వరకు చిత్రహింసలు పెట్టి రాత్రి 9గంలకు అసిపాబాద్ దగ్గర లోని సిలేటిగూడ వద్ద కాల్చి చంపి సిర్పూర్ ఏరియాలోని కడంబ అడవుల్లో ఎదురు కాల్పుల్లో మరణించారని ప్రకటించారు.

## ఎన్‌కౌంటర్స్

జూన్‌లో దళం గోదావరి నదిని దాటి తెలంగాణలోకి అడుగు పెట్టగానే శత్రువుకు సమాచారం తెలిసి దళాన్ని వెంటాడుతూ జూలై 15 తారీకు ఉదయం 9 గం॥ల 20 నిమిషాలకు మల్లెపల్లితొగు దగ్గరకు వస్తున్న పోలీసులను సెంట్రి ముందే గమనించి ఫైరింగ్ చేసి ఒక పోలీసును గాయపర్చి దళం అక్కడ నుంచి క్షేమంగా తప్పుకుంది.

అక్టోబర్ 18 తారీకున తిమ్మపురం గ్రామంలోని ద్రోహి ఇచ్చిన సమాచారంతో ముసలమ్మగుట్ట అడవిలో దళం వున్న డేరాను చుట్టుముట్టిన పోలీసులకు పెట్రోలింగ్ పోయి వస్తున్న కామ్రేడ్ సుధీర్ కామ్రేడ్ లక్మాలును చూసిన పోలీసులు ఫైరింగ్ చేయడంతో పోలీసులతో పోరాడుతూనే ఇద్దరు కామ్రేడ్స్ అమరులైనారు.

నవంబర్ 10 ఉదయం 9 గం॥ల 40 నిమిషాలకు ఎనుకపల్లి వద్ద దళం దగ్గరికి వస్తున్న పోలీసులను సెంట్రీ ముందుగానే గమనించి ఫైరింగ్ చేయడంతో శత్రువు కూడా ఫైరింగ్ చేసాడు. ఈ ఫైరింగ్ 5 నిమిషాలు జరిగింది. ఆ ఫైరింగ్ నుండి దళం క్షేమంగా తప్పుకుంది.

## భయందోళనతో పోలీసుల కాల్పులు, ఎన్‌కౌంటర్ అని కట్టుకథ

జూలైలో కూంభింగ్‌కు వచ్చిన పోలీసులు టోక్కిగూడెం దగ్గర అర్ధరాత్రి భయంతో కాల్పులు జరిపి గ్రామాన్ని చుట్టుముట్టి ఇళ్ళలోని సామాన్లను ధ్వంసం చేసి పిల్లలను, మహిళలను, వృద్దులను ఇష్టం వచ్చినటు కొడుతూ అన్నలెక్కడరా అంటూ గ్రామ పటెల్‌ను పట్టుకొని చిత్తక బాదుతూ పట్టుకొని వెళ్లి తప్పుడు కేసులు పెట్టినారు. టోక్కిగూడెంలో జరిగిన ఎన్‌కౌంటర్ నుండి దళం తప్పించుకునదని ప్రకటించాడు.

## ధాన్యం కొనుగోళ్లపై రైతుల ఆగ్రహం

చెన్నూర్ మండలంలోని కొనుగోలు కేంద్రాలలో వున్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. గత మూడు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి కేంద్రాలలో వున్న ధాన్యం తడిసిపోయిందని తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మండలంలోని కాంబోజిపేట గ్రామ సమీపంలో మంచిర్యాల, చెన్నూర్ ప్రధాన రహదారిపై రైతులు బైటాయించారు. అనంతరం ఊరుగింపుగా వెళ్లి తహసిల్దారుకు వినతా పత్రం అందజేశారు.

బెల్లంపల్లి మండలంలో వరిధాన్యం కొనుగోళ్లపై అధికారులు, పాలకుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రాష్ట్రీయ రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ తమ సమస్యలపై బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నోసార్లు విన్నవించుకున్నా, జిల్లా ఉన్నతాధికార్లకు, బెల్లంపల్లి ఎమ్ఎల్ఏ దృష్టికి తీసుకు వెళ్ళినా పట్టించుకోకపోవడంతో తమ ఆగ్రహాన్ని వెల్లబుచ్చారు. వర్షానికి ధాన్యం తడిసిపోవడంతో రైతులు నష్టపోతున్న కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తూకంలో రెండు కిలోల తరుగు తీసేస్తూ మోసం చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు. దీనితో తహసిల్దార్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు.

**నెన్నల:** ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ గంగారం ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధర్నాకు దిగారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తుండడంతో వర్షాలకు ధాన్యం తడిసిపోతుందని రైతులు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించకుండ కేంద్రాలలోనే ఉంచడంతో భారీగా నష్టం జరిగిందని ఆందోళనకు దిగారు. ఆవుడం, భీమారం రహదారిపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. దీనితో అధికారులు ఆందోళన చేస్తున్న రైతుల దగ్గరకు వచ్చి రెండు రోజులలో సమస్యను పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

## ఎమ్మెల్యే అండదండలతో భూములు ఖబ్జా

టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ భూములు ఖబ్జాకు గురవుతూనే వున్నాయి. హైదరాబాద్ నగరంతో సహ ఉమ్మడి 10 జిల్లాల్లో కూడా టీఆర్ఎస్ ఎమ్మెల్యేలే భూ మాఫియాగా అవతారమెత్తి ప్రభుత్వ భూములను ఖబ్జా చేస్తున్నారు. దీనితో నేనేం తక్కువనా అంటూ ఎమ్మెల్యే రేఖా నాయక్ కడెంలో ప్రభుత్వ భూమిని ఖబ్జా చేసింది. కడెం మండలం కన్నాపూర్ శివారులోని 200ల 66 సర్వే నెంబర్‌గల ప్రభుత్వ భూమిని రేఖా నాయక్ అండదండలతో చెన్నూని రాజన్న రియల్ ఎస్టేట్ వ్యాపారి ఖబ్జా చేసి అక్రమంగా కట్టడాలు నిర్మిస్తున్నారు. సర్వే నెంబర్ 266 ప్రభుత్వ భూమిని ఎవ్వరికి ఇవ్వలేదని, రెవిన్యూ అధికారులు స్పష్టం చేసినప్పటికీ కన్నాపూర్ శివారులో అసైన్డ్ భూమిని రియలెస్టేట్ వ్యాపారి ఎమ్మెల్యే అండదండలతో

భూమిని ఖబ్జా చేసిందు. దీనితో భమి ఖబ్జాను వ్యతిరేకిస్తూ కన్నాపూర్ గ్రామ ప్రజలు భూమి ఖబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని నిరసనకు దిగారు.

## చెలరేగుతున్న భూ మాఫియాలు

మంచిర్యాల జిల్లా కేంద్రంలో రియలెస్టేట్ (భూ మాఫియాలు) వ్యాపారుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇప్పటికే జిల్లా కేంద్రంలోని దాముని చెరువు, పోచెమ్మ చెరువు, సాయికుంట చెరువులను మాయం చేశారు. తాజాగా తిలక్ నగర్‌లోని కొత్త చెరువుకు చెందిన భూములపై కన్నేశారు. రాత్రి వేళల్లో టిప్పర్లు, ట్రాక్టర్లతో మట్టి తరలిస్తూ పూడుస్తున్నారు. నీటి పారుదల శాఖ అధికారులు తిలక్ నగర్ చెరువును మూడు వైపుల సిమెంట్ స్థంబాలు నిర్మించి హద్దులు పెట్టారు. అయినప్పటికీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికార పార్టీ ఎమ్మెల్యేల అండదండలతో రాత్రికి రాత్రే టిప్పర్లతో, ట్రాక్టర్లతో మట్టి పోసి చెరువును పూడ్చుతున్నారు. గతంలో కలెక్టర్ ఆర్వి కర్ణన్ ఆదేశాలతో అన్ని చెరువులకు హద్దులను ఏర్పాటు చేశాడు. అయినప్పటికీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ స్థలాలను, చెరువులను, నాళలను (కాల్వలు) రాజకీయ నాయకుల అండదండలతో ఖబ్జాలు చేస్తున్నారు. ప్రభుత్వ భూములు చెరువులు ఖబ్జాకు గురవుతున్న పోలీసులు ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు. అధికార పార్టీ నాయకుల (టీఆర్ఎస్) అండదండలతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెలరేగిపోవడంతో స్థానిక ప్రజలు భూములను ఖబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శిక్షించాలంటూ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు.

### ఓయూ భూములను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే

హైదారాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ భూములను కాపాడే బాధ్యత ప్రభుత్వాదే. కాని కొందరు అక్రమార్కులు భూముల ఖబ్జాకు తెర తీశారు. కోట్లు విలువ చేసే ఓయూ భూములను అప్పనంగా కాజేయదానికి ప్రభుత్వ సహకారంతో ప్రయత్నాలు చేస్తున్నారు. బాధ్యత కల్గిన ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీ భూములు ఖబ్జాకు గురి కాకుండా చర్యలు తీసుకోవడంలో మీనా మేషాలు లెక్కిస్తుంది. భూ ఖబ్జాలకు పాల్పడుతున్న అక్రమార్కులను వదిలి వ్యతిరేకంగా పోరాడుతున్న విద్యార్థులు, అధ్యాపకులపై అక్రమ కేసులు పెడుతున్నారు. ఇప్పటికైనా భూములు కాపాడి భూ ఖబ్జాలను అరికట్టాలని లేకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని విద్యార్థులు, అధ్యాపకులు హెచ్చరించారు.

### ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బొగ్గు గనుల ప్రైవేటీకరణను అడ్డుకుందామని కార్మికులు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఓసీపి గనులపై నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఒకపక్క దేశంలో కరోనా కేసులు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, వలస కూలీలు, కార్మికులు పనలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సమయంలో వారిని ఆదుకోవడానికి చర్యలు చేపట్టక 'ఉద్దీపన ప్యాకేజీ' పేరు చెప్పి బడా కార్పొరేట్ సంస్థల జేబులు నింపే ప్యాకేజీలను మోడీ సర్కార్ తీసుకువచ్చిందని ఆరోపించారు. ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కరువైందన్నారు. ఇప్పుడు బొగ్గు పరిశ్రమతో పాటు, ఎయిర్ పోర్టులు, ఇస్రో, డీఆర్డీవో వంటి అత్యుత్తమ దేశ భద్రకు సంబంధించిన సంస్థల్లో కూడా ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే రక్షణ రంగాన్ని ప్రైవేటుపరం చేశారని మండిపడ్డారు. మోడీ సర్కారు వచ్చిన తర్వాత దేశ భద్రతకే ప్రమాదం వాటిల్లిందన్నారు. ముఖ్యంగా కార్మికవర్గాన్ని నాశనం చేసే చర్యలే చేపడుతున్నారని ఆరోపించారు. కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేకంగా సింగరేణి కార్మికులు గనులపై నిరసనలు చేపట్టారు.

## ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జర్నలిస్టుల నిరసన

**మంచిర్యాల:** జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా టీయూడబ్ల్యూ జే-ఐజేయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. తెలంగాణ అమరుల స్థూపం వద్ద తెలంగాణ అమర వీరులు, కరోనా మృతులకు నివాళులర్పించారు. అనంతరం నల్లగుడ్డలు ధరించి నిరసన తెలిపారు.

**బెల్లంపల్లి:** జర్నలిస్టు సమస్యలు పరిష్కరించాలని బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేస్తానని హామి ఇచ్చినప్పటికీ నేటి వరకు ఇది జరగలేదని, కరోనా నేపథ్యంలో జర్నలిస్టులకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని డిమాండ్ చేశారు.

### వేతనాలు చెల్లించాలని నిరసనలు

అదిలాబాద్ పట్టణంలో మే నెల వేతనం పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధ్యాయులు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. లాక్‌డౌన్ నేపథ్యంలో ప్రభుత్వం గత రెండు నెలలుగా వేతనంలో 50% కోత విధించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సంఘ భవనం ఎదుట ప్లకార్డులతో నిరసన చేపట్టారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ధనిక రాష్ట్రాలైన తెలంగాణలో వేతనాల్లో కోత విధించడం సరికాదన్నారు. కేంద్రం ప్రకటించిన మారటోరియంను బ్యాంకులు పూర్తిగా అమలు చేయకపోవడం, వచ్చిన నగం జీతం నుంచి ఈఎంఐ మినాహాయించడంతో చేతికి చిల్లిగవ్వ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కరీంనగర్‌లో ఓ ఉపాధ్యాయుడు కూడా ఆత్మహత్య చేసుకున్నాడని నిరసన వ్యక్తం చేశారు. లాక్‌డౌన్ కోత విధించిన రెండు నెలల బకాయిలతో పాటు మే నెల పూర్తిస్థాయి వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

*(మిగతాది 36వ పేజీలో.....)*

# కొయ్యూరు అమరుడు కామ్రేడ్ ఎర్రం రెడ్డి సంతోష్ రెడ్డి (జీవన్-మహేష్) స్మృతిలో...

కామ్రేడ్ మహేష్ సాధారణంగా కనిపించే అసాధారణ వ్యక్తిత్వంగల మనిషి. అప్పటి (1985 వరంగ్ జైల్ సూపరింటెండెంట్ ఎం.ఆర్. అహ్మద్ లాఠీచార్జి చేస్తుంటే దెబ్బలు తింటూ తనిచ్చిన నినాదాలు ఇప్పటికి సజీవంగా వినపడుతున్నవి. నాలుగు సంవత్సరాల పాటు నాయకత్వాన్ని జైలు కమ్యూన్ నుండి వేరు చేసి ప్రతేక సెల్స్‌లో వేసి వుంచినారు. 5వ సంవత్సరంలో మమ్మల్ని కూడ సెల్స్‌లో కలిపారు. ఖమ్మం కోర్టు పేశీకి పోయేటప్పుడు 15 రోజులకో, నెలకో, ఒక్కోసారి మూడు నెలలకో ఒక పగలంతా కలిసి ఉండేవాళ్ళం.



అది 1986-90 మధ్యకాలం వరంగల్ నగరంలో పార్టీ కార్యకలాపాలు బహిరంగంగా ఎంత మాత్రమూ లేకుండె. వరంగల్ జైలుగేటు దాటగానే పోలీస్ ఎస్కార్ట్ వ్యాన్‌లో నినాదాలతో మా ప్రచారం షురూ అయ్యేది. వరంగల్-ఖమ్మం రోడ్డుపై వరంగల్ నగర శివార్ల వరకు ప్రచారం సాగేది. వ్యాన్ ఆగితే కొద్దిగా పాటలూ, నినాదాలు. ఆ తర్వాత రోడ్ పొడవునా ఎస్కార్టు జవాన్లు మాతో పాటలు పాడించుకునే వారు. పాత వాసనలు గల ఒకరిద్దరు జవాన్లు కూడా పాట ఎత్తుకునే వారు. పాటలు ఆగగానే కామ్రేడ్ జీవన్ (ఖమ్మం జిల్లాలో కామ్రేడ్ మహేష్ పేరు) మాట, ముచ్చట్లతో జవాన్ల సమస్యలు, స్థితిగతులు తెలుసుకునేవాడు.

జీవనన్నా "మా నడుం బెల్టుకు కట్టుకున్న మీ బేడీల గొలుసులు, పెండ్లాం మెడలో తాళి వంటివేనే. ఈ గొలుసులు తెంచి మిమ్మల్ని విడిపించుకుపోతే మా మెడలో తాళితెంపినట్లేనే. మా నౌఖరిపోతదే" అన్నాడో ఎస్కార్టు జవాను.

"మీరు ఫికరు పడకుండ్రి. ఇంకెన్నాళ్లు ఈ గులాం బతుకులు. మన పార్టీ మీకు ఊర్లలో భూములు చూపెడుతది. ఒకనికి లొంగకుండా, అన్యాయాన్ని ఎదిరించి పది మంది కోసం బతకడమే అసలు బతుకంటే" అని ముచ్చట్లతో రాజకీయాలను జోడించి జవాన్లను ఒప్పించేవాడు జీవనన్న.

ఖమ్మం పట్టణ శివార్ల నుండి జిల్లా కోర్టు ఆవరణ దాకా నినాదాలు, పాటలతో తిరిగి ప్రచారం. వ్యాన్ దిగగానే అక్కడ గుమిగూడిన ప్రజలను ఉద్దేశించి సూటిగా కొన్ని విషయాలు అవకాశాన్ని బట్టి మాట్లాడడం. తిరుగు ప్రయాణంలో జైలు కమ్యూన్‌కు వచ్చే దేశ-విదేశీ పత్రికల సమాచారం లోని సారంశంపై, కమ్యూన్ సమస్యలపై చర్చ. ప్రశ్నలు-సమాధానాలు. ఇదీ కోర్టు ప్రయాణంలో మా కార్యక్రమం. ఏవైనా చెప్పకూడనివి, తనకు తెలియనివి మేం అడిగితే తనకు కూడ తెలవదని మనవాళ్ళను అడిగి తెలుసుకుందాం అనేవాడు. నిరంతరం ఎడ్యూకేషన్-రీ ఎడ్యూకేషన్ ఓపికగా ఒప్పించడం ఇదీ ఆయన పద్ధతి. కోర్టు పేశీకి పోయి వచ్చినంక కోలుకోవడానికి మాకు రెండు రోజులు పట్టేది. బాగా అలిసిపోయేవాళ్లం. ఇట్లా అయిదు సంవత్సరాలు జైల్లో వున్నట్లే అనిపించలేదు.

జైలు పాఠశాలగా ఉపయోగపడ్డది. ఆర్గనైజరు, మిలిటెంట్లు, రైతాంగ కామ్రేడ్స్‌కు మూడు స్థాయిల్లో ఫండమెంటల్స్‌పై, ఇతర రాజకీయ...సిద్ధాంత విషయాలపై సంవత్సరంలో పది నెలలు రోజుకు రెండు గంటల చొప్పున క్లాసులు జరిగేవి దాదాపు 90 శాతం క్యాడర్లు ఉద్యమంలోకి తిరిగి వెళ్ళిపోయిండ్రు, ఎందరో అమరులైండ్రు. ఈ కృషిలో కామ్రేడ్ మహేష్ మమ్మల్ని అయిదు సంవత్సరాలు గైడ్ చేసిండు.

ఒకరోజు ఉదయాన్నే పేశీకి పోతుండగా నిర్మానుష్యమైందనుకున్న వరంగల్ నగరం ఎర్ర తోరణాలతో కళకళలాడుతూ కనిపించింది. అవి 1990, మే రైతుకూలీ సంఘ మహాసభలకు ముందటి రోజులు. ఇతర జిల్లాల నుండి బ్యానర్లు కడుతుంటే, పోస్టర్స్ వేస్తుంటే ఎస్కార్ట్ వ్యాన్ నుండి చూసి మురిసిపోయాం. మా నోటి నుండి పాటలు, నినాదాలు రాలేదు. ఆనందంతో కండ్లారా చూస్తుండి పోయాం. మా అవసరం తీరిపోయింది. నగరాన్ని మహాసభలకు వచ్చిన 10 లక్షల మంది జన ప్రవాహం ముంచెత్తింది.

1985-89 నిర్భంధకాలంలో పల్లెలో, కార్మిక వావల్లో, నగరాల్లో అడుగడుగునా నెత్తురోడుతూ ప్రజలను అంటిపెట్టుకొని నూతన ఎత్తుగడలతో ప్రజా వెల్లువ సృష్టించి అమరులైన దళాలకు, పార్టీ నాయకత్వ క్యాడర్లకు, విప్లవ ప్రజలకు జోహారు.

**- జైలు సహచరుడు.**